సంపుటము XIII
నెం. 4

18 మార్చి, 1991,
సోమవారం,
(శక సం. 1912,
ఫాల్గుణ 0-27).

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

అధికార నివేదిక

విషయ సూచిక

పేజీ.నెం.

1. ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు. .. 371

2. విశేషాధికారముల సమస్య :

- భారత ప్రధాన న్యాయమూర్తి గారి వాఖ్యను గురించి. .. 417

3. అర్జీల సమర్పణ :

1. వృత్తి విద్యా పాఠశాలలో ఉపాధ్యాయుల పోస్టు టెన్మ్ పరిగణన గురించి. .. 426

2. నర్సాపూర్ నియోజకవర్గంలో పోలీసు దాడుల గురించి. .. 427

3. పాలలో కల్తీ గురించి. .. 428

4. సభా కార్యక్రమము. .. 429

5. అర్జీల సమర్పణ:

కార్వాన్ నియోజకవర్గములో హరిజనులు, బలహీన వర్గాలపై బెదిరింపు గురించి. .. 433

(తరువాయి 3వ కవరులో

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది
1991.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధానాధికారులు

సభాపతి	:	.. .. ..
ఉపసభాపతి	:	శ్రీ ఏ. ధర్మారావు
అధ్యక్షుల పేర్ల పట్టిక	:	శ్రీ కె. ప్రభాకరరావు
	:	శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి
	:	శ్రీ డి. శ్రీపాదరావు
	:	శ్రీమతి కె. ప్రతిభాభారతి
	:	శ్రీ పి. రామయ్య
	:	డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి
కార్యదర్శి	:	శ్రీ ఎ.వి.జి. కృష్ణమూర్తి
సంయుక్త కార్యదర్శి	:	శ్రీ షి. సత్యనారాయణ శాస్త్రి
ఉపకార్యదర్శులు	:	శ్రీమతి ఎస్. జి. సుమిత్రాబాయి
	:	శ్రీ ఎ. పద్మనాభన్
	:	శ్రీ జి. సూర్యనారాయణ రెడ్డి
	:	శ్రీమతి ఎం.వి.ఎస్. జయలక్ష్మి
సహాయ కార్యదర్శులు	:	శ్రీ జి. రంగారెడ్డి
	:	శ్రీ కె. శౌరిరెడ్డి
	:	శ్రీ ఏ. సత్యనారాయణ మూర్తి
	:	శ్రీ డి. సుబ్రహ్మణ్యం
	:	శ్రీ ఏ.డి. భాస్కరరెడ్డి
	:	శ్రీ బి. శ్రీనివాసులు
	:	శ్రీ టి.ఎస్. రామచంద్రరావు
	:	శ్రీ ఏ. వెంకట్రావు
	:	శ్రీ ఎన్. స్వామి
	:	శ్రీ వై. వెంకటేశ్వరరావు
చీఫ్ రిపోర్టరు	:	శ్రీ పి. మల్లికార్జున సింగ్

సోమవారం, 18 మార్చి, 1991

(సభ ఉదయం 8.30 గంటలకు సమావేశమైనది)

(ఉపసభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

పంచాయతీ భూములను కౌలుకిచ్చు అధికారము

21– *2858–శ్రీ పి. పెంచలయ్య (సూళ్ళూరుపేట):– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) పంచాయతులకు చెందిన రోడ్లు స్థలాలను అక్రమంగా ఆక్రమించుకొని యున్న ఆక్రమణదారులకు, వాటిని మార్కెటు రేటునకు విక్రయించు లేక కౌలుకిచ్చు అధికారములు గ్రామ పంచాయతులకు అప్పగింపబడినవా;

(ఆ) ఈ విషయమై మంత్రిగారికి ఏవైనా విజ్ఞప్తి అందినదా: అయినచో అందుపై తీసికొన్న చర్య ఏమి?

ముఖ్యమంత్రి తరఫున రవాణా శాఖామాత్యులు (శ్రీ పి. సాంబశివరాజు):–

(అ) లేదండీ.

(ఆ) లేదండీ. అయితే నాయుడుపేట పంచాయతీకి సంబంధించిన ఆక్రమణలు గురించి శాసనసభ్యులు శ్రీ పి. పెంచలయ్య 4–6–90న పంపిన లేఖ ప్రభుత్వానికి అందింది.

శ్రీ పి. పెంచలయ్య:– గ్రామ పంచాయతీలకు చెందిన రోడ్లు, స్థలాలకు న్యాయవిరుద్ధంగా ఆక్రమించుకున్నటి ఆక్రమణదారులకు ఆ స్థలాలను మార్కెటు రేటే ప్రకారం

*An asterisk before the name indicates confirmation by the Member.

విక్రయించే, లేదా కౌలుకిచ్చే అధికారాలు గ్రామ పంచాయతీలకు యిచ్చారా అని ప్రశ్నిస్తే మంత్రిగారు లేదని సమాధానం యిచ్చారు. అందుకు చాలా సంతోషం. నాయుడుపేట పంచాయతీకి సంబంధించి ఆక్రమించినటువంటి భూములకు ఆక్రమణదారులకు ఎక్జిక్యూటివ్ ఆఫీసరు అమ్ముకోవడం జరుగుతున్నది. కొన్ని అమ్మడం జరిగినది. నివేదిక పంపడం జరిగింది. వివరాలు వివరించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి. సాంబశివరాజు:– ఎక్జిక్యూటివ్ ఆఫీసరు మీద చర్యలు తీసుకోవడం జరుగుతున్నది. ఈ రోజు సాయంకాలం లోపల తగు చర్యలు తీసుకొని సభ్యులకు తెలియయచేయడం జరుగుతుంది.

శ్రీ యన్. రాఘవరెడ్డి (నక్కికల్):– పంచాయతీరాజ్‌కు సంబంధించి జిల్లా పరిషత్తులలో, పంచాయతులలో, రోడ్ల పనైతే యివ్వబడినవో గిఫ్ట్‌గా కాంపెన్‌సేషను లేకుండా యివ్వబడినవో అవి పట్టాలు లేకుండా అట్లాగే ఉంటున్నవి. వాటిని తిరిగి పట్టాదారులు తిరిగి స్వాధీనము చేసుకోవడానికి ఆటంకాలు చేస్తున్నారు. దీని మీద జనరల్ ఆర్డరు యిస్తారా? వేసినటువంటి రోడ్డుకు సంబంధించి పంచాయతీరాజ్‌కు చెందినటువంటివని నమోదు చేయడానికి గవర్నమెంటు చర్యలు తీసుకుంటుందా?

శ్రీ పి. సాంబశివరాజు:– చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ డి. చినమల్లయ్య(ఇందుర్తి):– రాఘవరెడ్డి గారు చెప్పినటువంటి మొదటి విషయం – పట్టాదారులు యిచ్చినటువంటి భూములు తిరిగి ఆక్రమించుకునే అవకాశం ఉంది. రెండవ విషయం ఏమిటంటే – రోడ్ల కూడలుల ఆనుకుని ఉన్న స్థలాలను ఆక్రమించుకోవడం వలన గ్రామ పంచాయితీలలో ఇరుకు ఏర్పడి ప్రమాదాలు జరిగి అనేక నష్టాలు జరుగుతున్నవి. దీని మీద ప్రభుత్వము కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడానికి ఆలోచన చేస్తుందా?

శ్రీ పి. సాంబశివరాజు:– ప్రభుత్వము చర్యలు తీసుకోవడం మొదలు పెట్టింది. పంచాయతీరాజ్ డిపార్టుమెంటును రెవిన్యూ డిపార్టుమెంటు అడగడం జరుగుతున్నది.

శ్రీ కె. విద్యాధరరావు (చింతలపూడి):– పంచాయతీలకు – It is a little out of the question but it is the right of the Minister to answer. There are Cashew plantations raised by the Social

Forestry - rest with the Panchayats. రిసెంట్‌గా యిచ్చినవి. రూలు 12 క్రింద వారు పబ్లిక్ ఆక్షను ద్వారా they have to be auctioned - auctioned to the public. ఆక్షను చేయడానికిIs the Panchayats vested with the powers to lease out or auction to public? If so, what action the Government propose to take for auctioning?

శ్రీ పి. సాంబశివరాజు:– దీనికి సపరేట్ క్వశ్చన్ వేయండి. సపరేట్ క్వశ్చను వేస్తే జవాబు చెబుతాను.

రాష్ట్ర ఛేంబర్ ఆఫ్ పంచాయతీరాజ్‌చే పుస్తకముల ముద్రణ

22–

*2612–శ్రీ వి. రాంభూపాల్ చౌదరి (కర్నూలు):– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) వివిధ జిల్లా పరిషత్తులకు, పంచాయతులకు అవసరమైన పుస్తకాల (స్టేషనరీ)ను రాష్ట్ర ఛేంబర్ ఆఫ్ పంచాయతీరాజ్ ముద్రించి, ఆ సంస్థలకు వాటిని అమ్ముచున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అవసరమైన దాని కంటె హెచ్చుగా స్టేషనరీని ఆ ఛేంబర్ ముద్రించి, వాటిని నిల్వచేసిన విషయం వాస్తవమేనా;

(ఇ) ఆ పుస్తకాలు నాసిరకమునకు చెందిన విషయం కూడా వాస్తవమేనా?

శ్రీ పి. సాంబశివ రాజు:–

(అ) అవునండి.

(ఆ) కాదండి.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:– రాష్ట్ర పంచాయతీ రాజ్ చాంబరు ద్వారా జిల్లా పరిషత్తులకు, మండల ప్రజా పరిషత్తులకు, పంచాయతీలకు అవసరమైనటువంటి పుస్తకాలను సప్లయి చేయాలని జి.ఒ.యం.యస్. 81 ద్వారా 1974 సంవత్సరములో ఇస్యూ చేసిన జి.ఒ. ను గుర్తు చేసుకుంటే– ఆ జి.ఒ. లో క్లియరుగా రాష్ట్ర పంచాయతీ రాజ్ చాంబరు వారు

తమకున్న ప్రింటింగు మెషినరీ మోతాదులో తగినటువంటి స్టేషనరీ ప్రింటు చేసి, డైరక్టరు ఆఫ్ ప్రింటింగు ద్వారా రేటు ఫిక్స్ చేసుకొని జి.ఓ.లో ఆదేశాల ప్రకారం ఆ రేట్లుతో సప్లయి చేయాలని ఆదేశాలు ఉన్నవి. రాష్ట్ర పంచాయతీరాజ్ చాంబరు వారి ప్రెస్ పని చేస్తున్నదా? వారు కావలసినంత స్టేషనరీ ముద్రించి సప్లయి చేస్తున్నారు? ప్రయివేటు ప్రెస్ వారికి యివ్వడం వలన వారు సబ్ స్టాండర్డు మెటీరియల్ సప్లయి చేస్తున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చినదా? సబ్ స్టాండర్డు మెటీరియల్ అని పంపిచారు. ఎసిబి ఎంక్వైరీ కండక్టు చేశారా? ఎసిబి రిపోర్టు సమర్పించిందా?

శ్రీ పి. సాంబశివరాజు:– సబ్ స్టాండర్డు అని ప్రభుత్వమునకు ఏమీ వినతి పత్రాలు రాలేదండి. రాష్ట్ర పంచాయతీరాజ్ చాంబరులో కొన్ని యంత్రాలు ఉన్నవి. అవి ముద్రించడం జరుగుతున్నది. ప్రయివేటు ప్రెస్‌లకు సంబంధించి టెండర్సు పిలవడం జరుగుతుంది. పంచాయతీరాజ్‌కు సంబంధించిన పి.ఎ., మెంబరు శకటరి కమిటీలో ఉంటారు. ఆ కమిటీ వారు టెండరు పరిశీలించి ఫైనల్ చేయడం జరుగుతుంది. జి.ఓ. ప్రకారం స్టేషనరీ పంచాయతీరాజ్ – చాంబరునుంచి కొనాలి. కాని అనుకున్న విధంగా వారు స్పందించడం లేదు. పంచాయతీరాజ్ చాంబరు వారికి ఆదేశాలు యివ్వడం జరిగింది. టెండర్సు ఎప్రూవ్ చేయడం జరిగింది. కమిటీ వారు బాగా ఉన్నాయని చెప్పిన తరువాతనే సప్లయి చేయడం జరుగుతున్నది.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:– ప్రతీది మెటీరియల్ సబ్ స్టాండర్డు ఉంది. ప్రయివేటు ప్రెస్ వారి మెటీరియల్ చూసినట్లయితే 25 సంవత్సరాలు క్రిందట మెటీరియల్‌లాగ ఉంటుంది. పెన్ పెడితే చిరిగిపోతున్నది. ఆ విధముగా ఉంది ప్రయివేటు ప్రెస్ మెటీరియల్. సబ్ స్టాండర్డుగా ఉన్నది. తమరికి పంపుతున్నాను. ఈ విషయం గురించి ఆలోచిస్తారా? 35 పర్సంటు కమీషను అఫిషియల్స్ తీసుకుంటున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? దీని మీద ప్రభుత్వము తగు చర్యలు తీసుకుంటుందా?

శ్రీ పి. సాంబశివరాజు:– కంప్లయింటు రాలేదండి. స్పెసిఫిక్ కంప్లయింటు ఉంటే ఎంక్వైరీ చేయించడం జరుగుతుంది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:– సబ్ స్టాండర్డుగా ఉందని వారు అంటున్నారు.

శ్రీ యం. ఓంకార్ (నర్సంపేట్):– చాలా విపరీతమైన విషయం. సంవత్సరానికి ఒక కోటి 40 లక్షల ప్రింటు అయితే ఇక కోటి 15 లక్షలు ఖర్చు అవుతున్నది. అటువంటిది 70 లక్షల అప్పులో ఉండవలసిన పరిస్థితి ఎందుకు వచ్చింది? ఈ విషయాలు ప్రభుత్వము ఆలోచించాలి. సబ్ స్టాండరుడ్ లేకపోతే ఎ.సి.బి. ఎంక్వైరీ ఎందుకు వచ్చింది? ఎ.సి.బి. బాధ్యులన్న వారిని అప్పగించాలి. ఎప్పుడు వేశారు? ఎప్పటివరకు రిపోర్టు వస్తుంది?

శ్రీ పి.సాంబశివరాజు:– ఎ.సి.బి. ఎంక్వయిరీ వేయలేదు. రిపోర్టు రావడం అనే ప్రశ్న లేదు.

శ్రీ ఎం. ఓంకార్:– ఇప్పుడు ఎ.సి.బి. ఎంక్వయిరీ వేయలేదంటున్నారు. రిపోర్టు రాలేదంటున్నారు. మంత్రిగారు చాలా సీనియర్ సభ్యులే కనీ మంత్రి పదవికి క్రొత్త కాబట్టి వారిని ప్రివిలేజ్ కిందకు ఖచ్చితంగా వచ్చేట్లు మిస్‌లీడ్ చేశారు. సరే ఆ సంగతి తరువాత చూద్దాము. ఇప్పుడు ప్రతి సంవత్సరం 1 కోటి 40 లక్షల రూపాయల ఆదాయాన్ని ఆర్జించే ఈ పంచాయతీ రాజ్ ఛేంబర్స్ రూ. 15 లక్షలు ఖర్చుల కిందపోయినా రూ. 1 కోటి 25 లక్షలు నికరంగా పోయినా పైన వున్న 25 లక్షలు తీసివేసినా 1 కోటి రూపాయలకు తగ్గకుండా నికరమైన ఆదాయం పొందుతున్న ఈ ఛేంబరు ఇప్పుడు రూ. 75 లక్షల అప్పులలో ఎందుకు వున్నది. కారణాలు ఏమిటి?

శ్రీ పి. సాంబశివరాజు:– ప్రింటింగ్ విషయంలో ఈ ప్రశ్న వచ్చింది.

శ్రీ ఎం. ఓంకార్:– దీనిలో మాకు ఏమీ నష్టం లేదు. ప్రింటింగ్‌కు సంబంధించినదే నేను అడుగుతున్నాను. 22 జిల్లా ప్రజాపరిషత్తులు, 1100 మండలాలు, 20 వేల గ్రామ పంచాయితీలు, ఇంజనీరింగుకు సంబంధించినవి 100 ఈ సంఖ్యకు అవసరమయిన సామాను అంతా లెక్క చేస్తే సుమారు రూ. 4 కోట్లు దీని మీద వస్తుంది. ఈ రూ. 4 కోట్లలో పంచాయతీరాజ్‌కు ఛేంబర్ ఖర్చు కిందరూ. 15 లక్షలు పోయినా మిగతా డబ్బు ప్రింటింగ్‌కు పోను ఇంకా రూ. 1 కోటి 25 లక్షల నికర ఆదాయం పూర్తిగా ప్రింటింగ్ మీదనే మిగులుతుంది. ఇప్పుడు రూ. 70 లక్షల నష్టం ఏమిటంటే ముద్రించిన పుస్తకాలు, లిటరేచర్ అమ్మడు పోలేదు. ఎందుకు అమ్మడు పోలేదు? దాని మూలంగా ఈ నష్టం ఏర్పడ్డది. దాని కారణాలు ఏమిటి?

శ్రీ పి. సాంబశివరాజు:– ఇప్పుడు మనకు 1100 చిల్లర మండలాలు వున్నాయి. 22 జిల్లా పరిషత్‌లు వున్నాయి. కానీ

అందరు మనకు ఛేర్ చాంబర్ పంచాయతీ రాజ్‌కు ఆర్డర్స్ యివ్వడం లేదు. వారు ప్రభుత్వం ఇచ్చిన జి.ఓ.ను ఉల్లంఘించి నారు. అందుకని ఈ మధ్యన ఏమీ చేశామంటే ఇక్కడనే పుస్తకాలు కొనాలి, మొత్తం టెన్ఫ్స్ 240 ఫారమ్స్ కొనాలని నిర్బంధించి వ్రాయడం కూడా జరిగింది. లేనప్పుడు ఆ మండల ప్రజా పరిషత్ ఎం.డి.ఓ.ను కానీ, జిల్లా పరిషత్ బి.డి.ఓ. ముందు కానీ యాక్షన్ తీసుకోడానికి చర్యలు కూడా తీసుకొంటా మని వారికి తెలియపరచడం జరిగింది. వారందరు ఇక్కడే ఆర్డర్స్ పాస్ చేసినట్లయితే మనం ఇంకా లాభాలతో వుండే అవకాశం వుంటుందని మనవిచేస్తున్నాను. ఓంకార్‌గారు చెప్పినట్లు ఏమయినా జరిగి వుంటే మరల తక్కిన చర్యలు తీసుకొంటాము.

శ్రీ డి. రాజగోపాల్ (ఆచంట):– అధ్యక్షా, రాష్ట్రం మొత్తం మీద జిల్లా పరిషత్తులు, మండలాలు ఎక్కువగా వున్నాయి కాబట్టి భవిష్యత్‌లో ప్రభుత్వం ఏదయినా బాధ్యత తీసుకొని ప్రయివేట్ ప్రెస్‌లో ప్రింట్ కాకుండా ప్రభుత్వమే బాధ్యత తీసుకొని ప్రింట్ చేస్తుందా? తక్కువ క్వాలిటీ సప్లయి చేసిన వాళ్ళ మీద యాక్షన్ తీసుకొంటారా? హౌస్ కమిటీ వేసి ఎంక్వయిరీ చేయిస్తారా?

శ్రీ పి. సాంబశివరాజు:– ఇప్పుడున్న భవనం చాలా చిన్నది. క్రొత్త భవనం ఏప్రిల్ నెలాఖరులో పూర్తి అవుతుంది. దానిని రూ. 75 లక్షల ఖర్చుతో కడుతున్నాము. అందులో ప్రెవాళ్ళకు యివ్వకుండా ఛేంబరే ప్రింట్ చేసుకొనే విధంగా అన్ని మిషనులు ఫిక్స్ చేయడం జరుగుతుంది. సబ్ స్టాండర్డ్ గురించి వేరే చెప్ప వలసిన అవసరం లేదు.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:– అధ్యక్షా, ఈ రాష్ట్ర ఛేంబర్ ఆఫ్ పంచాయతీ రాజ్ అనేది ఎందుకు పెట్టారు? వాటి తాలూకు ఉద్దేశ్యం ఏమిటి? ఈ రోజు మంత్రిగారు సమాధానం చెప్పేప్పుడు మండల ప్రజా పరిషత్‌లు కానీ, జిల్లా ప్రజా పరిషత్తులు కానీ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ కానీ రాష్ట్ర పంచాయతీ రాజ్ ఛేంబర్స్ దగ్గరే పర్‌ఛేజ్ చేయమని, అన్ని ఇండెంట్ ఇమ్మని ప్రభుత్వం జి.ఓ. ఇచ్చినప్పటికి కూడా దానిని ఉల్లంఘిస్తున్నారు. అలాం టప్పుడు మరి ప్రభుత్వం ఎందుకు జి.ఓ.లు ఇవ్వాలి. అసలు ఒక ఉద్దేశ్యం తోటి ప్రభుత్వం దీనిని స్థాపించడం జరిగింది. చాలా మంది మండల్ ప్రజా పరిషత్తులు ఏమి చేస్తున్నారంటే ఇక్కడయితే కమీషన్స్ వుండవని చెప్పి వాళ్ళు మేము ఇండెంట్ పంపినా సకాలంలో పంపలేదని ఆరోపణ చేస్తున్నాయి. అది కూడా ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవాలి. మేము ఇండెంట్‌లు ఇస్తున్నాము. వాళ్ళు మాత్రం సకాలంలో పంపించడం లేదు.

కాబట్టి మేము ప్రయివేట్ టెండర్స్ ద్వారా కొనుగోలు చేస్తున్నామన్నారు. కాబట్టి దానికి స్వస్తి చెప్పి నిర్దిష్టంగా మండల్ ప్రజా పరిషత్‌కు ఏమి కావాలి, జిల్లా ప్రజా పరిషత్తుకు ఏమి కావాలి, ఇంజనీర్స్‌కు ఏమి కావాలి అనేది వారు ఐడెంటిఫై చేసి దాని స్పేషనరీని పర్‌ఛేజ్ చేసి ఎందుకు సప్లయి చేయలేక పోతున్నారు? అలా చేయనప్పుడు రాష్ట్ర పంచాయతీ రాజ్ ఛేంబర్‌ను ఎత్తి వేయవచ్చు గదా? దాని ఉద్దేశ్యాలు, దాని మౌలిక లక్ష్యాలు సాధించనప్పుడు అది వుండి ఏమీ లాభం? ప్రభుత్వ జి.ఓ.లను ఉల్లంఘించిన ఏ డిపార్ట్‌మెంట్ అయినా సరే, ఎవరయినా సరే వారి మీద యాక్షన్ తీసుకోడానికి చర్యలు మొదలు పెడతారా?

శ్రీ పి. సాంబశివరాజు:– వారికి మొన్ననే మేము ఆదేశాలు యివ్వడం జరిగింది. ఎవరయినా ఆదేశాలు పాటించనప్పుడు, వారి మీద చర్య తీసుకుంటామని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– మంత్రిగారి దృష్టికి వీళ్ల దగ్గర ఎన్ని జిల్లా పరిషత్‌లు స్టేషనరీ కొన్నట్లు వచ్చినాయి? ఎన్ని మండలాలు కొన్నవి? ఎన్ని కొనలేదు. సబ్ స్టాండర్డ్‌గా వాళ్లు ప్రింట్ చేయకపోతే తప్పకుండా కొనే వాళ్లు. అది సబ్ స్టాండర్డ్‌గా ప్రింట్ చేయడం వల్ల కొనకుండా ఆగిపోయిన మాట వాస్తవమేనా? ఇప్పుడు ఎన్ని కొన్నవి, ఎన్ని కొనలేదో, ఆ కొనని కారణాలు కూడా వారికి తెలిస్తే దయచేసి విచారించడానికి ఏదయినా ఏర్పాటు చేస్తారా?

శ్రీ పి. సాంబశివరాజు:– సమాచారం వున్నది. మనకు వున్న 1092 మండల్స్‌లో 308 మండల్స్‌కు ఆర్డర్స్ ప్లేస్ చేయడం జరిగింది. అందుకే మొన్నటి రోజున వారికి కూడా తిరిగి ఆదేశాలు యివ్వడం జరిగింది. ఏ మండల్స్ అయితే ఆర్డర్స్ యివ్వలేదో వాటి మీద చర్య తీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:– ఛేంబర్ ఆఫ్ పంచాయతీ రాజ్ వాళ్లే జి.ఓ.ఎం.ఎస్ నం. 81, తేదీ. 5–2–74ను వయలేట్ చేస్తున్నారు. ఆ జి.ఓ.లో క్లియర్‌గా ఛేంబర్ ఆఫ్ పంచాయతీ రాజ్ ఏ మేరకు ప్రింట్ చేయగలుగుతుందో ఆ మేరకే సప్లయ్ చేయాలని వున్నది. రేట్ల విషయంలో కూడా డైరెక్టర్ ఆఫ్ ప్రింటింగ్ అండ్ స్టేషనరీ మరియు స్టోర్స్ వాళ్లతో కన్‌సల్ట్ చేసి రేటు ఫిక్స్ చేయాలని వున్నది. దాని గురించి మంత్రిగారు ఏమి చెబుతారు?

శ్రీ వి. సాంబశివరాజు:– ఇప్పుడు ఏమీ లేదు. మాకు సుమారు 50 లక్షల స్టాక్ వున్నది. అవే కూడా మార్చి లోపల యివ్వడం జరుగుతుంది. ఏదయినా వారు స్పెసిఫిక్ ఇన్సిడెంట్ చెబితే దాని మీద చర్య తీసుకోవడం జరుగుతుంది.

తుఫాను బాధితుల నుండి అక్రమ వసూళ్లు

23–

*2658–సర్వశ్రీ బి. వెంకటేశ్వర రావు (మధిర), యన్. రాఘవరెడ్డి, డి. రాజగోపాల్, కె. రాములు (ఇబ్రహీమ్ పట్నం):– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) మే, 1990లో వచ్చిన తుఫాను సందర్భంగా నష్ట పరిహారము చెల్లించుటలో అక్రమ వసూళ్లను గురించి గుంటూరు జిల్లా, బాపట్లకు చెందిన వీరమల్లు చంద్రమౌళి నుండి ఏదైనా విజ్ఞాపన పత్రము ప్రభుత్వమునకు అందినదా;

(ఆ) ఈ విషయములో ఏమైనా విచారణ జరిపించినారా; అయినచో ఆ విచారణలో కనుగొన్న విషయాలెవ్వి?

భారీపరిశ్రమలశాఖ మంత్రి (శ్రీ వి. రామచంద్రారెడ్డి):–

(అ) అవునండీ,

(ఆ) గుంటూరు కలెక్టరు ఆ విజ్ఞాపనపై విచారణ జరిపించారు. పిటీషనుదారు శ్రీ వీరమల్లు చంద్రమౌళి పెంపుడు తండ్రి అయిన శ్రీ వీరమల్లు బాదర్ 1990, మే నెలలో సంభవించిన తుఫాను కారణంగా 11–5–90 తేదీన మరణించినట్లు విచారణలో తేలింది. మరణించిన వ్యక్తికి సంపాదన ఏదీ లేనందున, 60 సంవత్సరాలు వయసు కలిగి వున్నందున 12–1–1989 తేదీ రెవెన్యూ శాఖ ఎం.ఎస్. నెం.28 జి.ఓ. ప్రకారం పిటిషను దారుకు రూ. 2,000/– ఎక్స్‌గ్రేషియాను చెల్లించడమయింది. రూ. 5,000/– ఎక్స్‌గ్రేషియాను పొందాలన్న ఉద్దేశంతో పిటిషనుదారు ఈ విజ్ఞాపనను దాఖలు చేశాడనీ, దానికి మరణించిన వ్యక్తి అర్హుడు కాడనీ, పిటిషనులో పేర్కొన్న విషయాలు రుజువు కాలేదనీ కూడా విచారణలో తెలియవచ్చింది. ఎర్నింగ్ మెంబర్ అయితే రూ.5,000లు, ఎర్నింగ్ మెంబర్ కాకపోతే రూ.2,000లు వారి డిపెండెంట్‌కు యివ్వాలనీ గవర్నమెంట్ రూల్సు వున్నాయి. ఆయన ఎర్నింగ్ మెంబర్ కాదు కాబట్టి అంతకన్నా ఎక్కువ అర్హుడు కాడని న్యాయం నిర్ణయించడమయినది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– ఎర్నింగ్ మెంబర్ కాదనే ప్రశ్న కాదు. ఇంత డబ్బు ఇస్తేనే విచారిస్తామని, లేకపోతే లేదనే దానిమీద వారు విజ్ఞాపన పత్రం యిచ్చారు. ఆ విజ్ఞాపన మీద ప్రభుత్వం ఏమి చర్య తీసుకున్నదనేది ఇక్కడ సమస్య. ఎందుకని అంటే కె. అప్పారావు, డిప్యూటీ తహశీల్దారు, వెలుగోడు సత్య నారాయణ, సీనియర్ అసిస్టెంట్, తాతా జనార్ధన్ రావు, మండల్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ వీరు ముగ్గురు వెళ్లినారు. వీరు ముగ్గురు రూ. 2 వేలు ఇస్తే గనుక మేము రూ. 5,000 వచ్చేటట్లు చూస్తామని, లేకపోతే లేదని చెప్పారనేది అతని పిటీషన్ సారాంశం. దీని మీద అసలు విచారణ జరిపారా? అసలు వారు ఆ విధంగా అన్నట్లు అయితే ఎంత మంది దగ్గర ఈ విధంగా చేసినారనేది కూడా ప్రభుత్వం ఏమయినా విచారణ జరిపిందా?

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– అధ్యక్షా, వారి రిప్రజెంటేషన్లో రూ. 5 వేలు విషయం వుంది. రూ. 5 వేలే యివ్వండని కలెక్టర్ కూడా వ్రాసారు. వారు ఈ విధంగా అడుగుతున్నారనేది రుజువు చేయడం కష్టం. నమ్మడం కష్టం. కలెక్టర్ దగ్గర వరకు ఈ రిప్రజెంటేషన్ వెళ్లినది. ఆ విషయంలో కూడా కలెక్టర్ గారు విచారణ చేసినారు. రూ. 1,000 ఇస్తే ఇంకా ఎక్కువ ఇస్తామని లేక ఇంకా ఈ రూ. 2 వేలు, వెయ్యి పట్టుకొని నేరాలు ఏవయితే వున్నవో వాటిని కూడా విచారణ చేసి రుజువు కాలేదని కలెక్టర్ స్థాయిలో నిర్ణయం అయింది. ఈ విధంగా ఇస్తేనే ఇస్తామనేది చాలా కష్టమయిన పని. 60 యేళ్లు లేకుండా, ఎర్నింగ్ మెంబర్, లేక ఎక్కడయినా ఉద్యోగం చేస్తూ వుంటే, అది చూపిస్తే సుమారు రూ. 5,000 వరకు యివ్వవచ్చని రూల్స్లో వున్నది. అది రుజువు చేస్తే ఇస్తారు. దానిని రుజువు చేయకుండా డబ్బు అడుగుతూనే ఇవ్వాలనేది రూల్స్లో లేదు.

శ్రీ డి. రాజగోపాల్:– అధ్యక్షా, తుఫాను సందర్భంలో పేద వాళ్లకు ఆర్థిక సహాయం ప్రభుత్వం కొంత ఇస్తుంది. ఇది రాష్ట్రం మొత్తం మీద ఏ జిల్లాలో అయినా ఇలాంటి పరిస్థితులు వున్నట్లు మీకు సమాచారం అందిందా? చాలా జిల్లాల్లో మండల్ రెవిన్యూ అధికారులు అవినీతికి పాల్పడి చాలా అవకతవకలు చేసిన సంగతి ప్రూవ్ చేస్తాము. దాని గురించి ఏమయినా యాక్షన్ తీసుకొంటారా?

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– ఈ దేశంలో చాలా మంది – ప్రభుత్వోద్యోగులు కావచ్చు, పొలిటీషియన్స్ కావచ్చు, వ్యాపారస్థులు కావచ్చు, ఆనెస్టీ పీపుల్ వున్నారు. కొంత మంది ఇలాంటి తప్పు చేసినప్పుడు పై అధికారులకు కంప్లయింట్ వచ్చినట్లయితే తక్షణమే విచారణ చేసి చర్య తీసుకొంటారు. ఇలాంటి

సందర్భాలు వున్నట్లయితే, వ్రాతపూర్వకంగా ఇచ్చినట్లయితే విచారణ చేసి తప్పకుండా చర్య తీసుకోబడుతుంది.

శ్రీ డి. శివరామరాజు (అత్తిలి):– గుంటూరు జిల్లా బాపట్లకే కాదు ఈ తుఫాను, వరదల వల్ల టుంగ్‌భద్ర వ్యాధులు వచ్చినప్పుడు రైతులకు యిచ్చే నష్టపరిహారంలో విపరీతంగా లంచాలు గుంజుతున్నారు. దీని మీద ఏమయినా కంప్లెయింట్స్ వచ్చి వుంటే వాటిని అరికట్టడానికి మీరు తీసుకున్న చర్యలు ఏమిటి?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– జనరలైజ్ చేసి అడుగుతున్నారు. ఎక్స్‌గ్రేషియా పే చేయడంలో లంచాలు డిమాండ్ చేస్తున్నారని, దీని మీద ఏమయినా చెప్పగలిగితే చెప్పండి.

Sri P. Ashok Gajapathi Raju (Vizianagaram):– He asked as to how many complaints are received by the Government.

Sri P. Ramachandra Reddy:– This is a question pertaining to Mr. Chandramouli, S/o Mallu belonging to Bapatla. Where is the question of all these things?

(Interruptions)

(Sri K. Vidyadhara Rao, Sri P. Ashok Gajapathi Raju, Sri D. Sivarama Raju and some other TDP Members rose from their seats and tried to speak)

Sri K. Vidyadhara Rao:– He has clearly stated regarding illegal collections while paying compensation during cyclone of May, 1990. అనుబంధ ప్రశ్న క్రింద స్మెక్లోన్ ప్లేస్ ఇల్లీగల్ కలెక్షన్ గురించి కానీ, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పేమెంట్ గురించి కానీ అడిగే అవకాశం ప్రతిపక్షాలకు ఉన్నది. మీరు కేవలం ఆ ఒక్క వ్యక్తి గురించే అడగాలని అది సీనియర్ మంత్రిగారు– If he wants to take shelter, it is not justice. It, It is the right of opposition to know

whether it is a fact that while paying compensation whether fraud has taken place? Did the Government receive any complaint that the number of cases of compensation paid to the beneficiaries in certain villages out-number the actual number of houses in the village? గ్రామాలలో వుండే ఇండ్ల కంటే ఎక్కువ ఇండ్లకు నష్టపరిహారం ఇచ్చిన సందర్భాలు వున్నాయి. గుంటూరు జిల్లాలో ప్రత్యేకంగా బెరకుపల్లి మండలంలో ఇటువంటిది ఏమయినా జరిగి వుంటే దాని పైన చర్య ఏమి తీసుకున్నారు.

Mr. Deputy Speaker:- Ultimately, it was narrowed down only to Mr. Chandramouli.

Sri K. Vidyadhara Rao:- Not necessary. It is pertaining to illegal collection of money while paying compensation during the cyclone of 1990.

Mr. Deputy Speaker:- It is illegal collection pertaining to Mr. Chandramouli.

Sri K. Vidyadhara Rao:- Exactly. You are very correct. But once it is said illegal collections in paying compensation during cyclone of 1990, it is the prerogative of the opposition to ask about the illegal collections. It is a pertinent question and it is the duty of the Government to answer. They cannot take shelter.

Sri P. Ramachandra Reddy:- It is a simple affair. The Hon. Members need not support Mr. Raju. He is a capable man to defend himself.

Sri K. Vidyadhara Rao:- I don't have to support anybody. I am asserting the right of the Opposition.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– విద్యాధరరావుగారు ప్రతి దానికి ఇలా పట్టుబదల వుండకూడదు. బలాధ్యుడైన రాజుగారికి మీ అందరి సహకారం అవసరం లేదు. వారి శక్తి సామర్థ్యాలు నాకు తెలుసు అన్నాను. అందుకు కూడా లేచి సమాధానం చెబితే ఎలా. ఇలాంటి సందర్భాలలో డబ్బు కలెక్ట్ చేసినారు, లేక సమయం ఇవ్వలేదనే అవకతవకల గురించి ఫిర్యాదులు వస్తాయో అవి రిలేషన్ కమీషనర్ వరకు కూడా కంప్లెయింట్స్ ఇచ్చుకోవచ్చు. కంప్లెయింట్స్ ఇచ్చిన తరువాత విచారణ జరుపుతారు. చాలా చోట్ల ఇలాంటి కంప్లెయింట్స్ వచ్చిన జిల్లాలు వున్నాయి. విచారణ జరుపుతున్నారు. ఇక్కడి నుంచి ప్రతి ఆఫీసరు, రిలేషన్ కమీషనర్, రెవిన్యూ కమీషనర్ వెళ్లి దానిని సరిచేసి వచ్చినారు. ఎక్కడయితే పట్టుబడ్డారో అక్కడ చర్య కూడా తీసుకోబడింది. ఈ ఇండివిజ్యువల్ కేసు కొంత డిఫరెంట్‌గా వున్నది. రాజుగారు అడిగినట్లు ఇంకా ఎక్కడనోవున్న విషయాలు కూడా ఇదివరకు పర్‌ష్యూ చేసి తీర్పు చెప్పినారని అనుకొంటున్నాను. అలా చెప్పనిచో ఎక్స్‌పిడెంట్ చేయమని చెప్పాను. దీనిని ఇంతకన్నా ఎక్కువ లాగవద్దు.

శ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం):– ఇది చాలా స్పష్టమైన ఎలిగేషన్. ఒకసారి పిటీషన్ కూడా చూస్తే డిస్క్రిమినరీ పవర్ ఎప్పుడయితే వున్నదో డెఫినెట్‌గా లంచాలు తీసుకోవడం జరుగుతూ వున్నది. ఈ స్కాంకు సందర్భంగా మనకు అనేక దృష్టాంతరాలు కనపడుతున్నాయి. అది నిజం. డెత్స్ జరిగిన సందర్భాలలో కూడా కొంత మంది డబ్బు కలెక్ట్ చేస్తున్నారు. ఇక్కడ స్పెసిఫిక్‌గా ఫిర్యాదు ఇచ్చినారు. అది మీకు పంపిస్తున్నాను. రూ. 5000 ఇచ్చిన దగ్గర రూ. 2000, రూ. 2000 ఇచ్చిన దగ్గర రూ. 1000లు పై ముగ్గురు ఆఫీసర్లు వసూలు చేశారు అనేది చాలా స్పష్టమైన ఎలిగేషన్ –వున్నది. కానీ వారు కాదని అంటున్నారు. సరే ఏదయినా కానీ మేము రుజువు చేయడానికి సిద్ధంగా వున్నాము. రెండవది ఈ పిటీషన్‌లో అసలు చనిపోకున్నా కూడా చచ్చిపోయినట్లు దొంగ పేర్లు పెట్టి డబ్బు తీసుకున్నారనేది కూడా వున్నది. వారు ఏదో వచ్చిన రిప్లయ్ చదివే పరిస్థితి వుండకూడదు. కాబట్టి దీనికి జవాబు ఇవ్వాలి.

తరువాత ఎర్నింగ్ మెంబర్, నాన్ ఎర్నింగ్ మెంబర్ అంటున్నారు. ఇది కూడా డిస్కస్ అయింది. 60 యేళ్లు దాటిన తరువాత పని చేయడం లేదన్నారు. 65 యేళ్లు అయినా కూలి చేసుకొనే వాళ్లు వున్నారు. ఇదీ అందరికి తెలుసు. నేను గతంలో వున్న ముఖ్యమంత్రిగారికి, ఇప్పుడున్న ముఖ్యమంత్రిగారికి కూడా చెప్పాను. ఎవరయితే కూలి చేసుకొంటున్నారో, వ్యవసాయం చేసుకొంటున్నారో అక్కడ 60 యేళ్లు దాటిన ఆయన చనిపోతే

రూ. 2000 అర్హుడు అయినట్లు చేసినది వాస్తవంగా లేదు. ఏదో 15 సంవత్సరాలకు తక్కువ వున్న వారు ఎర్నింగ్ మెంబర్ కాదంటే వాస్తవంగా వుంటుంది. కాబట్టి ఇప్పుడయినా ఆలోచించి సరి చేస్తారా? దాని మీద విచారణ చేస్తారా? ఆనాడు దేవీలాల్ గారు అందరికి కలిపి రూ. 25 లక్షలు పంపిస్తే ఒక్కొక్కరికి రూ. 10 వేలు ఇస్తామని అన్నారు. డబ్బు వుందనే అన్నారు. ఆ డబ్బు వెనక్కు పంపడం లేదని చెప్పారు. ఆ డబ్బు వుంటే యివ్వ వచ్చు గదా. ఈ స్పెసిఫిక్ కేసు ఎంక్వయిరీ చేయిస్తారా?

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– అతడు చదువుకున్న వాడు. పిటీషన్‌లో సంతకం పెట్టినారు. వెయ్యి, రెండు వేలు చదువగలిగే అతను చదవకుండా సంతకం పెట్టడు. కాబట్టి దీనిలో మోసం జరిగిందని మేము అనుకోము. రసీదు మాత్రం రెండు వేలకు వున్నది. ఆ రోజు ఈ గ్రామంలో 5000 రూపాయలు, 2000 రూపాయలు ఎంత మందికి ఇచ్చినది సంఖ్య కూడా వున్నది. రసీదులు కూడా పొందబడ్డవి. 60 యేళ్ళ కంటే ఎక్కువ వయస్సు వున్న వాళ్ళు కూడా ఎర్నింగ్ మెంబర్‌గా వుంటారని సలహా యిచ్చినారు. కానీ స్కెకలోన్ రిలీఫ్ యాక్ట్ క్రింద రూల్స్‌లో ప్రస్తుతం మాత్రం 60 సంవత్సరాలనే నిబంధన వున్నది. ఇప్పుడు మీరు చెప్పినది మాత్రం చేయలేము. భవిష్యత్‌లో చూడబడును.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– ఇప్పటికయినా మంత్రిగారిని విచారణ చేయమనండి. అప్పుడు ఏది వాస్తవమో, ఏది అవాస్తవమో తెలుస్తుంది. కేవలం రసీదు రూ. 2000కు వున్నదనే మాట కాదు. సంతకం పెట్టకపోతే ఆ వెయ్యి రూపాయలు కూడా యివ్వని పరిస్థితి వస్తున్నది గనుక సంతకం చేసినారు. బినామీ పేర్లు వ్రాసినారనే విషయం. చచ్చిపోయినట్లు వ్రాసినారనే ఇలాంటివి విచారణ చేయిస్తారా? దానితో ఇది కూడా ఫ్రూవ్ అవుతుంది.

శ్రీ డి. రామచంద్రారెడ్డి:– అధ్యక్షా, ఈ మొత్తం బాపట్లలో 22 డెత్ కేసులు వున్నాయి. In all 22 cases of deaths occured in Bapatla Mandal. Exgratia of Rs. 5,000/- paid in 8 cases and Rs. 2,000/- paid in 13 cases. ఇంత చిన్న సంఖ్యలో అంత పెద్ద అవక తవకలు అనేది కూడా అనుమానాస్పదంగా వున్నది. విచారణ తరువాతనే నిర్ణయానికి వచ్చినారు. ఎవరితో ఏ విధంగా కలెక్ట్ చేయలేదు.

శ్రీ కె. విద్యాధరరావు:– అధ్యక్షా, మంత్రిగారు నేను అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ చాలా కేసులలో ఫిర్యాదులు వచ్చినాయి. ఇక్కడి నుంచి కూడా వెళ్ళి వెరిఫై చేశారు. చర్య తీసుకున్నాము అన్నారు. ఎన్ని ఫిర్యాదులు వచ్చినాయి? ఎన్ని కేసుల మీద ఇక్కడి నుంచి వెళ్ళి విచారణ చేశారు? రెండవది గత రెవిన్యూ శాఖామాత్యులు దీని మీద చెబుతూ దాదాపు 103 కోట్ల రూపాయల ప్లెచిలుకు రిలీఫ్ కాంపెన్‌జేషన్ క్రింద యివ్వడం జరిగిందన్నారు. Compensation towards deserted houses, partly damaged houses, deaths.– వీటికి యివ్వడం జరిగింది. ఇది భారీ సంఖ్యలో జరిగింది. అనేక గ్రామాలలో ఫ్లెరింగ్‌లు, గొడవలు జరిగాయి. ఉదాహరణకు కనగాల, ఆరంబాక, బడేవారిపాలెం, చెరుకుపల్లి మండలాల్లో ఇండ్ల సంఖ్య కంటే ఎక్కువ ఇండ్లకు నష్టపరిహారం ఇచ్చారు. ఈ విధంగా అవకతవకలు భారీ సంఖ్యలో జరిగాయి. దీని మీద సమగ్రమైన విచారణ జరపడానికి ఈ ప్రభుత్వం ముందుకు వస్తుందా?

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– ఇది సపరేట్ క్వశ్చన్, అడిగినట్లయితే వివరంగా సమాచారం తెల్పబడును.

Sri K. Vidyadhara Rao:- Minister himself said number of people have gone from Hyderabad to enquire. ఎన్ని కేసులని అంటే వారు ఎందుకు చెప్పరు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– విషయమేమో జనరల్ ఎఫ్లెర్. ఫ్లెకలోన్ రిలీఫ్ అయిన తరువాత ఒక సెషన్ జరిగింది. ఆ సెషన్‌లో చర్చ జరిగిపోయింది. మరల ఇప్పుడు ఇన్‌సిస్ట్ చేస్తే చాలా కష్టము.

Sri K. Vidyadhara Rao:- Minister himself has categorically stated that people have gone from Hyderabad to enquire on the complaints and action has taken against the erring. In how many cases people have gone from Hyderabad? In how many cases corruption has taken place?

Sri P. Ramachandra Reddy:- At present I have no information. I will be happy to inform

the Hon'ble Member if a separate question is given, even short notice question.

గద్వాల కళాశాల ప్రిన్సిపాలుపై బాంబు దాడి

24–

*1552–సర్వశ్రీ బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్), సిపెచ్. విద్యాసాగర రావు (మెట్‌పల్లి):– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) 1990 సం. మార్చి 6వ తేదీ ఉదయం ఆరుమంది ముసుగులలో దాగుకొని గద్వాల కళాశాలలోనికి ప్రవేశించి, సూపరింటెండెంటును కొట్టి, ప్రిన్సిపాలు గదిపై బాంబును విసిరిన విషయం వాస్తవమేనా;

(ఆ) గద్వాల రాడికల్ విద్యార్థుల తరఫున చేసిన కోర్కెలను ఆ నేరస్థులు క్యాంటీను మేనేజరుకు అందజేసినారా;

(ఇ) అయినచో, అందుపై తీసికొన్న చర్య ఏమి?

ముఖ్యమంత్రి తరఫున రోడ్లు, భవనాల శాఖామంత్రి (శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి):–

(అ) అవునండీ.

(ఆ) అవునండీ.

(ఇ) గద్వాల్ టౌన్ పోలీసు స్టేషనులో నేరం. నెం. 21/90గా ఒక కేసు రిజిస్టరు చేశారు. అది దర్యాప్తులో వుంది. విద్యార్థులందరికి స్కాలర్‌షిప్పులను అందజేశారు.

శ్రీ బి. బాల్‌రెడ్డి:– అధ్యక్షా, ఈ సంఘటన జరిగి సంవత్సరం అవుతూ వున్నది. మరి కేసు దర్యాప్తులో వున్నది అంటున్నారు. ముసుగులు ధరించిన ఆరుగురు వ్యక్తులను ఇంత వరకు పట్టుకోకపోవడానికి కారణం ఏమిటి? ఇక డిమాండ్లు అంటున్నారు. ఇవి కేవలం స్కాలర్‌షిప్ డిమాండ్ల గురించి ఈ దారుణానికి ఒడిగట్టినది. అక్కడున్న పోలీసులు కేవలం కెప్రిమ్ నంబరు ఇచ్చి చేతులు దులుపుకుంటూ కూర్చున్నారు. ఆ ముసుగులు వేసుకున్న వ్యక్తుల పేర్లు, వివరాలతో తెలుపగలుగుతారా?

శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి:– అధ్యక్షా, క్వెశ్చన్ నెంబరు ఇచ్చి కేవలం చేతులు దులుపుకొంటూ కూర్చోవడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా లేదు. ఇందులో ఆరుగురికి సంబంధం వున్నట్లుగా గుర్తించి, అందులో ముగ్గురిని అరెస్ట్ కూడా చేయడం జరిగింది. రిమాండ్ చేయడం జరిగింది. మళ్లీ బెయిల్ మీద విడుదల అయ్యారు. అందులో అరెస్ట్ అయిన వాళ్లు గడ్డం మద్దిలేటి ఏలియాస్ సన్ ఆఫ్ చంద్రయ్య, రెసిడెంట్ ఆఫ్ పెద్దమర్రూర్, విష్ణుగండ్ల మండలం. అదేవిధంగా గోదె భాస్కర్ గౌడ్ సన్ ఆఫ్ నారాయణ గౌడ్, రెసిడెంట్ ఆఫ్ కార్చరావల్ చెరువు, మల్దాతల్ మండలం. అదేవిధంగా సుల్తాన్‌మీయా ఏలియాస్ సాగర్ సన్ ఆఫ్ కాసిమ్‌సాబ్, పింజారి కాస్ట, రెసిడెంట్ ఆఫ్ బోర్‌వెల్,ర ఆలంపూర్ తాలూకా. ఇంకా ముగ్గురి కోరకు గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. అదే విధంగా డిమాండ్ విషయం అడిగారు. స్కాలర్‌షిప్‌లు యివ్వడం జరిగింది.

శ్రీ బి. బాల్‌రెడ్డి:– అధ్యక్షా, ఇక్కడ స్పష్టంగా చెబుతున్నారు. ఇప్పుడు ప్రజా ప్రతినిధుల ఆస్తులకు, వాళ్ల ప్రాణాలకే రక్షణ లేదు. ఇప్పుడు స్కూల్స్‌కు కానీ, కాలేజీలకు కానీ రక్షణ లేకుండా పోతున్నది. అలాంటప్పుడు మన హోమ్ మంత్రిగారు ఇప్పుడు జవాబు చెబుతున్నారు గదా. వారి ఇంటిని కూడా ధ్వంసం చేశారు. చెన్నారెడ్డిగారి ఇంటిని, నర్సిరెడ్డిగారి ఇంటిని ధ్వంసం చేస్తూ పోతున్నారు. అక్కడక్కడ రాడికల్స్, నక్సలైట్స్ పేరుతో ఈ రకంగా చేస్తున్న వాళ్లకు బెయిల్ దొరికిందని అంటే ఇది ఎంతవరకు సమంజసం. ప్లాత పట్టణంలో ఏ కేసులకు సంబంధంలేని వారిని కూడా "టాడా" క్రింద బుక్ చేసినారు. ఇప్పటివరకు వందలాది మంది జైళ్లలో వున్నారు. అలాంటప్పుడు ఇక్కడ టాడా క్రింద ఎందుకు బుక్ చేయలేదు? వాళ్లకు బెయిల్ ఎలా దొరికింది? బెయిల్ దొరకడానికి కారకులు ఎవరు? వాళ్లను ఏ సెక్షన్ క్రింద బుక్ చేసినారు?ర వాళ్లకు ఎందుకు భయపడుతున్నారు?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– వాళ్లకు బెయిల్ దొరకడానికి ప్రభుత్వం ఏమయినా చర్య తీసుకున్నదా?

శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి:– వాళ్ల మీద కేసులు నమోదు చేయడం జరిగింది. అరెస్ట్ చేశాము. సెక్షన్ 147, 323, 427 ఐ.పి.సి. అదే విధంగా సెక్షన్ 3 అండ్ 5 (ఇ.ఎస్.) యాక్ట్ క్రింద పెట్టడం జరిగింది. తప్పనిసరిగా వాళ్ల మీద చర్యలు తీసుకొంటాము.

శ్రీ బి. బాల్‌రెడ్డి:– "టాడా" క్రింద ఎందుకు బుక్ చేయలేదు? సామాన్య ప్రజల మీద "టాడా" బుక్ చేస్తున్నారు.

రాడికల్స్, నక్సలైట్స్ మీద "టాడా" బుక్ చేయడానికి ఎందుకు భయపడుతున్నారు? ప్రజా ప్రతినిధుల ప్రాణాలకే రక్షణ లేనప్పుడు ఇక సామాన్య ప్రజలకు రక్షణ ఎక్కడ వున్నది.

శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి:– అధ్యక్షా, నార్మల్ లాగా కేసు బుక్ చేశాము. ఇక "టాడా" పెట్టవలసిన అవసరం వుంటే అది కూడా పెడతాము. ఎంత చేయవలయునో అంతా చేశాము కాబట్టి నబ్యులకు తృప్తి వుంటుందని ఆశిస్తున్నాను.

శ్రీ బి. బాల్‌రెడ్డి:– అధ్యక్షా, ఈ ప్రభుత్వం రాడికల్స్ మీద, నక్సలైట్స్ మీద "టాడా" పెట్టలేదు. సామాన్య ప్రజల మీద "టాడా" పెడుతుంది. "టాడా" పెట్టవలసిన వాళ్ల మీద పెట్ట కుండా కేవలం అమాయకులను మాత్రం చిత్రహింసలు చేస్తున్నది. ఈ విధంగా హింసను ప్రోత్సహించే పద్ధతి మాత్రం మంచిది కాదు. వీరు ఈ రకంగా చేయడానికి కారణం ఏమిటి?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:– మీరు మూడు సార్లు అడిగారు. మూడు సార్లు సమాధానం చెప్పారు. మీకు కావలసిన విధంగా ఎలా వస్తుంది. దాని మీద చర్య తీసుకున్నారు.

శ్రీ బి. బాల్‌రెడ్డి:– "టాడా" క్రింద ఎందుకు బుక్ చేయ లేదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:– మీకు కావలసిన ప్రకారం సమా ధానం రాదు.

శ్రీ బి. బాల్‌రెడ్డి:– బాంబులు వేసినారు. బాంబులు వేస్తే ఎందుకు బుక్ చేయలేదు.

Mr. Dy. Speaker:- You cannot argue here. Please resume your seat. Now, the Hon'ble Minister for Transport.

శ్రీ బి. బాల్‌రెడ్డి:– అధ్యక్షా, దయచేసి చెప్పండి, "టాడా" క్రింద ఎందుకు బుక్ చేయలేదు?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:– బుక్ చేయదగిన కేసు కాదన్నారు.

శ్రీ బి. బాల్‌రెడ్డి:– మీ ప్రభుత్వం ఎందుకు భయపడు తోంది. "టాడా" క్రింద ఎందుకు బుక్ చేయలేదు?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:– మీ ప్రశ్నకు సమాధానం సంపూర్ణంగా వచ్చింది. మీరు అనుకున్నట్లు రాలేదంటే అది సాధ్యం కాదు.

శ్రీ బి. బాల్‌రెడ్డి:– "టూడా" క్రింద ఎందుకు పెట్టలేదు? ఇప్పుడు పెట్టండి...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– దీనికి సంబంధించిన సెక్షన్స్ పెట్టారు. సంవత్సరం దాటి గడిచిపోయాక ఇప్పుడు పెట్టమంటే ఎలాగ?

శ్రీ బి. బాల్‌రెడ్డి:– జైళ్ళో ఉన్నాక కూడా మార్చి పెడుతున్నారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:– అవసరమైన కేసులలో "టాడా" పెడతామన్నారు. Please leave it there.

శ్రీ బి. బాల్‌రెడ్డి:– జైళ్ళో పెట్టాక కూడా మార్చి పెడుతున్నారు. తరువాత అయినా "టాడా" వేరిపైన ఎందుకు పెట్టలేదు.

Mr. Dy. Speaker:–It is a different issue. I do not allow it.

గుంటూరు జిల్లా; రెంటచింతల మండలం, గోలిగ్రామ పంచాయత్ సర్పంచ్‌చే నిధుల దుర్వినియోగం

25–

*1703–సర్వశ్రీ ఎ. రాంబాబు (రేపల్లె), కె.వి. నర్సిరెడ్డి (గురజాల):– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) గుంటూరు జిల్లా, రెంటచింతల మండలం, గోలిగ్రామ పంచాయతీ సర్పంచ్ పనులు చేయకుండానే దాదాపు 12 లక్షల రూపాయలను డ్రా చేసుకొన్న విషయము వాస్తవమేనా;

(ఆ) అయినచో, అతని మీద ఇంతవరకు తీసికొన్న చర్య ఏమి?

శ్రీ సి. సాంబశివరాజు:– సమాధానము సభా సమక్షములో ఉంచడమైనది

(అ) గుంటూరు జిల్లా, రెంటచింతల మండలం, గోలి గ్రామ పంచాయతీ సర్పంచ్ 11 లక్షల 34 వేల 940 రూపాయలను డ్రా చేసి, 3 లక్షల 67 వేల 347 రూపాయల విలువ గల 23 పనులను అమలు జరిపారు. సర్పంచ్ మిగతా మొత్తానికి సంబంధించిన రికార్డులను, అకౌంట్లను సమర్పించలేదు.

(ఆ) సర్పంచ్ 1988 మే నుంచి 1988 సెప్టెంబరు వరకు 6 లక్షల 1 వేయి 924 రూపాయలు 10 పైసల మొత్తాన్ని డ్రా చేసుకొని రికార్డులను, అకౌంట్లను సమర్పించలేక పోయినందున గుంటూరు జిల్లా కలెక్టరు 16-9-1988 తేదీ నుంచి మూడు నెలలపాటు ఆయనను సస్పెన్షనులో ఉంచారు. సర్పంచ్ పైకాలను డ్రా చేయడాన్ని నిషేధిస్తూ గుంటూరు జిల్లా పంచాయతీ అధికారి 16-9-1988 తేదీన ఉత్తరువులు జారిచేశారు. సర్పంచ్ 14432/88 నెంబరు రిట్ పిటీషను దాఖలు చేసి 26-9-1988 తేదీన హైకోర్టు నుంచి స్టే ఉత్తరువులు పొందారు. రిట్ పిటీషను హైకోర్టులో పెండింగులో ఉన్నందున, స్టే ఉత్తరువులను ఆసరాగా చేసుకొని సర్పంచ్ ఐదు లక్షల, ముప్పై మూడువేల సదహారు రూపాయల మేరకు మరికొంత మొత్తాన్ని డ్రా చేశారు. 7-7-1989 తేదీన సదరు రిట్ పిటీషనును కొట్టివేసిన తర్వాత, 24-7-1989 తేదీగల తమ ఉత్తరువులో గుంటూరు జిల్లా పంచాయతీ అధికారి సర్పంచ్ నిధులను డ్రా చేయడంపై కొత్తగా నిషేధపు ఉత్తరువులను జారిచేశారు. పంచాయతీ రికార్డులు కనపడ కుండా పోయాయని సర్పంచ్ నివేదించారు. సర్పంచ్ ఇచ్చిన తప్పుడు వివరణ గురించి తిరిగి దర్యాప్తు చేయవలసిందిగా 15-12-1989 తేదీనాటికి తమ లేఖలో జిల్లా కలెక్టరు పోలీసు సూపరింటెండెంటును కోరారు. సర్పంచ్ 8 లక్షల 85 వేలా 636 రూపాయల మొత్తానికి సంబంధించి తీవ్రమైన అవకతవకలకు పాల్పడినట్లు 1988-89 ఆడిటు నివేదిక వెల్లడించింది. జిల్లా కలెక్టరు సర్పంచును 10-8-1990 తేదీ నుండి మూడు నెలల పాటు సస్పెన్షనులో ఉంచారు. కలెక్టరు ఉత్తరువు వల్ల నష్టపడిన సర్పంచ్ 11-9-1990 తేదీగల డిపీజను పిటీషనును పరిష్కృత్వానికి దాఖలు చేసారు. 18-10-1990 తేదీన రివిజను పిటీషనరు విన్నపాన్ని విని, ఈ విషయాన్ని పరిశీలించిన తర్వాత, మాజీ పంచాయత్‌రాజ్ శాఖ మంత్రి రివిజను పిటీషనును కొట్టివేశారు. సర్పంచ్‌పై అవసరమైన తదుపరి చర్య తీసుకోవలసింది గాను, గ్రామ పంచాయతికి సర్పంచ్ కలుగచేసిన నష్టానికి గాను ఆయననుంచి మొత్తాలను తిరిగి వసూలు చేసేట్లు చూడవలసింది గాను జిల్లా కలెక్టరును కోరుతూ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి (ఎన్.ఆర్.ఇ.పి.4) శాఖ, ఆర్‌పి.నెం. 1751 జి.ఓ.లో ఉత్తర్వులు జారీ అయ్యాయి.

శ్రీ కె.వి. నర్సిరెడ్డి:– రెంటచింతల మండలం, గోలి గ్రామ పంచాయతీ సర్పంచ్ దాదాపు రూ. 12 లక్షల దుర్వినియోగం చేశారు. దీని మీద ఆయనను సస్పెండ్ చేస్తూ ఆయన కోర్టులో స్టే తెచ్చుకొని మరల డ్రా చేసి దుర్వినియోగం చేయడం జరిగింది. ఇలా ప్రతి గ్రామ పంచాయతీ సర్పంచ్ నిధులు అక్రమంగా డ్రా చేసి దుర్వినియోగం చేయడం జరుగుతున్నది. దీనిని అరికట్టడానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటోంది? ప్రత్యేకంగా ఈ గ్రామ సర్పంచ్ మీద ఏమి చర్యలు తీసుకుంటోంది? దుర్వినియోగం చేసిన నిధులు రాబట్టే దానికి ప్రభుత్వం ఈయన మీద ఏమి చర్యలు తీసుకుంటోందో చెప్పమని కోరుతున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:– రిటెన్ రిప్లయిలో ఉంది.

శ్రీ వి. సాంబశివరాజు:– గోలి గ్రామపంచాయతీ సర్పంచ్ నిధులు దుర్వినియోగం చేసిన మాట వాస్తవం. ఆయనను రిమూవ్ చేయడానికి కలక్టరుగారు చర్యలు తీసుకుంటున్నారు. పోయిన ప్రాపర్టీని రికవర్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు.

శ్రీ ఎ. మాధవరెడ్డి (భువనగిరి):– లక్షల కొద్దీ రూపాయలు దుర్వినియోగం చేసిన కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచ్ లను కలక్టర్స్ సస్పెండ్ చేసినప్పటికి ప్రభుత్వం స్టేలు ఇచ్చిన మాట వాస్తవమా? ఇలా ఎంతమంది సర్పంచ్‌లకు స్టేలు ఇవ్వడం జరిగింది? ప్రభుత్వం ఇలా స్టేలు ఇచ్చి డబ్బులు దుర్వినియోగపరచడానికి పరోక్షంగా ప్రోత్సహిస్తున్న మాట వాస్తవమా? అలా స్టేటు ప్రభుత్వం ఇచ్చినదనడానికి ఉదాహరణకు మా దగ్గర మల్యాల గ్రామ సర్పంచ్ రూ. 1.20 లక్షల్లు దుర్వినియోగం చేసిన సందర్భములో కలక్టర్‌గారు సస్పెండ్ చేస్తే ఆరు నెలల క్రింద స్టే ఇచ్చారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచ్‌లకు స్టేలు ఇస్తున్న విషయం వాస్తవం కాదా?

(ఇంటరప్షన్స్)

శ్రీ వి. సాంబశివరాజు:– ఈ సర్పంచ్‌గారు వారి ప్రభుత్వ హయాములోనే తినేసారు. మా ప్రభుత్వం వచ్చాక తిన్నది కాదు. అయినా కూడా ఏ మంత్రి స్టే ఇవ్వలేదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:– 88లో భోంచేశారు.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– మేము రాష్ట్రం మొత్తం మీద అడుగుతున్నాము.

శ్రీ వి. సాంబశివరాజు:– దానికి సెపరేట్ క్వశ్చన్ వేయమనండి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– నా ప్రశ్నకు సమాధానం రాలేదు. ఎంత మందికి సేట్లు ఇచ్చారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:– మినిస్టర్‌గారు సేట్ అనుకూలంగా ఇచ్చారా ఈయనకు?

శ్రీ పి. సాంబశివరాజు:– సేట్ ఇవ్వలేదు.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– గ్రామ పంచాయతీ సర్పంచ్‌లకు ఈ సంవత్సరం మూడు నెలల కాలములో ఎంత మందికి సేట్ ఇచ్చారు.

(ఇంటరప్షన్స్)

Mr. Dy. Speaker:– It does not go into record. This is not relevant for this purpose. It is not a pertinent question. 1988లో భోంచేసినది ఇది. సేట్లు అన్నీ అప్పుడే జరిగాయి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– ఎంత మందికి సేట్ ఇచ్చారో చెప్పమనండి...

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:– 88లో తినేసారు. మేము సేట్ ఇవ్వలేదని వారు చెప్పారు. అందరి సంగతి ఇక్కడ రావడం లేదు.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– మీరు నచ్చిన ప్రశ్న వేస్తే చెపుతారా?

Mr. Dy. Speaker:– General lecture does not go into the record, please. Madhava Reddy garu, you must show the rule. This is relating to a particular Panchayath and a particular Sarpanch. You cannot extend it to the whole State. Do not waste the time. Please resume your seat. First of all, you go through the rules. Resume your seat.

శ్రీ సివాచ్. జయరాంబాబు (గుంటూరు):– గుంటూరు జిల్లా గోలి గ్రామ పంచాయతీ సర్పంచ్ అవకతవకలు చేశారని

చెప్పారు. దాదాపు రూ. 6 లక్షలు 1988 మే–సెప్టెంబరు మధ్య డ్రా చేయడం జరిగింది. తెలుగు దేశం ప్రభుత్వమే అధికారములో ఉంది. అందుకనే పట్టుకోలేదు. ప్రాపర్టీ రికవర్ చేయడానికి పంచాయితీరాజ్ డిపార్టుమెంటు వారు 11-9-90న ఆర్డర్ ఇచ్చారు. ఈ ఏడు నెలల కాలములో ఏమైనా ప్రాపర్టీ రికవర్ చేయడం జరిగిందా?

శ్రీ వి. సాంబశివరాజు:– ప్రాపర్టీ రికవరీ విషయం ఇంకా ఏమీ జరగలేదు. ఆడిట్ చేయడం జరిగింది. ఆ ఆడిట్‌లో దుర్వినియోగం జరిగినట్లు తేల్చడం జరిగింది. కలక్టర్‌గారు నోటీసు ఇచ్చారు. ఈ నెలాఖరులోగా చర్య తీసుకోవడం జరుగుతుంది.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. శివరామకృష్ణ ప్రసాద్ (మాచెర్ల):– గోలి గ్రామ పంచాయతీ సర్పంచ్ 1988లో అయిదు నెలల కాలములో నిధులు దుర్వినియోగం చేశారని కలక్టరు 10-8-1990న సస్పెండ్ చేశారు. ఇది జరిగిన రెండు సంవత్సరాల అయిదు నెలల కాలములో ఆయన ఆస్తి మొత్తం కుటుంబ సభ్యుల పేర వ్యాసిసిల్ బ్యాలెన్స్‌తో ఊరిలో నివసిస్తూ ఉన్నా ఇంతవరకు కలక్టరు గారు, ఎన్.సి. గారు పట్టించుకోకుండా ఉండడం వల్ల ఆస్తులను అన్నిటిని ఆయన మార్చేశాడు. వేరే ఆస్తులు మైనింగ్ క్వారీ నిధులు వస్తే రోడ్లకు ఉపయోగించకుండా వాడేశారు. దీని మీద ఏమి ఏక్షన్ తీసుకుంటున్నారు? ఆస్తులను మార్చేసిన దానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారు?

శ్రీ వి. సాంబశివరాజు:– అంతకు ముందే 1988 నుంచి చర్య తీసుకోవడం జరుగుతోంది. మొదట రూ. 6 లక్షల చిల్లర దుర్వినియోగం జరిగిందని తెలిసాక కలక్టర్‌గారు సస్పెండ్ చేశారు. చెక్ డ్రాయింగ్ పవర్స్ తీసివేయడం జరిగింది. ఆయన హైకోర్టుకి వెళ్లి స్టే తెచ్చుకున్నారు. ఆ స్టే ఉన్నప్పుడు కూడా ఆయన నిధులు డ్రా చేశారు. స్టే వెకేట్ చేయడానికి చర్యలు తీసుకున్నప్పుడు రిట్ పిటీషన్ కొట్టివేశారు. తరువాత ఆ సర్పంచ్ రివిజన్ పిటీషన్‌ను గవర్నమెంటుకు పెట్టుకోవడం జరిగింది. అప్పటి మంత్రిగారు స్టే ఇవ్వలేదు. 15 రోజులలోనే విచారణ చేసిన తరువాత కొట్టివేయడం జరిగింది. కలక్టరు గారు రిమూవల్ నోటీసు ఇవ్వాలి. 21 రోజుల టైము ఇవ్వాలి. ఆస్తులను తిరిగి వసూలు చేసుకొనేందుకు వ్యాశారని చెప్పారు. కలక్టరు గారు ఏక్షన్ తీసుకోవడం జరుగుతోంది. ఆ సర్పంచ్ ఇచ్చిన ఫాల్స్ రిపోర్టుపై చర్య తీసుకోమని కలక్టర్ ఎస్.పి.కి వ్రాయడం జరిగింది. 15 రోజుల క్రితమే రిమైండర్ ఇచ్చారు. కలక్టర్ ఎస్.పి.ని చర్య తీసుకోమని వ్రాయడం జరిగింది.

మిష్టర్ డిప్యూటీ స్పీకర్:– అస్థులు అన్యాక్రాంతము కాకుండా చర్యలు తీసుకుంటారా?

శ్రీ వి. సాంబశివరాజు:– దాని మీద చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

(అంతరాయము)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– మేము అడినగదానికి సమాధానం రాలేదు.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– రాష్ట్రం మొత్తంమీద ఎంత మంది సర్పంచులను సస్పెండ్‌చేశారు? ఎంత మందికి స్టే ఇచ్చారో చెప్పండి.

మిష్టర్ డిప్యూటీ స్పీకర్:– అది ఎట్లా రిలవెంట్? రిల వెంట్ కానప్పుడు ఇప్పుడు సమాధానం ఎలా దొరుకుతుంది? చంద్రబాబునాయుడుగారూ, You must not educate and know the manners of this Assembly, రాష్ట్రం మొత్తానికి సంబంధించి చెప్పమంటే సమాధానం ఎట్లావస్తుంది? ఇది ఎట్లా రిలవెంట్ అవుతుంతుంది? ఇది మీకు తెలిసికూడా ఇట్లా టెన్షన్ క్రియేట్ చేస్తారెమిటి? ఇర్రెలవెంట్ ప్రశ్నవేస్తే ఎట్లా?

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– అధ్యక్షా, . . .

మిష్టర్ డిప్యూటీ స్పీకర్:– రాఘవరెడ్డిగారూ, రెండు, మూడుసార్లు స్టే తెచ్చుకోవడం, స్టే వెకేట్ చేయడం – ఇలా 1988 నుంచి అంటే గత మూడు సంవత్సరాలనుంచి జరిగిన హిస్టరీని నేరేట్‌చేస్తూ రిటన్ ఆన్సర్ మీకు సర్క్యులేట్ చేశారు. మిగతా వాటికి కూడా రిప్లయి ఇచ్చారు. Please let us not further waste the time of the House. All the details have been supplied. The issue is pertaining to one village only. అతను కోర్టుకు వెళ్ళి మధ్య మధ్య స్టేలు తీసుకురావడం జరిగింది. అన్ని రకాలుగా డ్రిల్–ఇన్–టూ క్విశ్చన్స్ను ప్లే చేస్తున్నారు, ఆ వివరాలన్ని తెలుపుతూ మీకు ఆన్సర్ సర్క్యులేట్ చేశారు. ఇందులో ఇంకా ఏమిచేయాలి రాఘవరెడ్డిగారూ? ఈ ఒక్క ప్రశ్నకే 15 నిమిషాలు అయిపోయింది. ఇందులో ఇంకా ఏంచేయాలో చెప్పండి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– రాష్ట్రంలో ఎంతమంది డబ్బు కాజేసినట్లు మీకు కంప్లెయింట్స్ వచ్చాయి. అలాంటివారిలో ఎంతమందిని సస్పెండ్ చేస్తే ఎందరికి స్టేలు ఇచ్చారో చెప్పడం ప్రభుత్వానికి విచిత్రమా?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:– ఇది ఒక్క సర్పంచ్‌కు సంబంధించింది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– ఏ సమాచారం లేకపోతే మేము ఇక్కడ ఉండి ఎందుకు? హోంశాఖ, తిన్నవాళ్లకు సంబంధించిన సమాచారం కూడా చెప్పలేకపోతే ఎట్లా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ప్రశ్నలో ఈ అంశంలేకపోతే మంత్రిగారు సమాచారం ఎట్లా పట్టుకు వస్తారు?

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– ఈ కేసులో ఆడిట్ జరిగింది. అతను తిన్నాడని రుజువైంది, కలక్టరుగారు నోటీసు ఇచ్చారని చెప్పారు. అసలు ఎన్నడు తిన్నాడు, అతనికి ఎన్నడు నోటీసు ఇచ్చారు? కొందరు ఎంతతిన్నా కూడా కక్కుకొంటున్నారు, కొందరు అసలు తినకున్నా వారిని సస్పెండ్‌చేసే పద్ధతి కొనసాగుతోంది. ఇలాంటివి గత సంవత్సరకాలంలో రాష్ట్రంలో ఎన్ని జరిగాయి అని అడిగితే చెప్పలేకపోతే ఎట్లా? అసలు ఒక ప్రశ్న వేసినప్పుడు దాని చుట్టూరా దానికి సంబంధించిన కొన్ని ఉప ప్రశ్నలు వస్తాయన్న ధ్యాసతో మంత్రిగారు లేకపోతే ఎట్లా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– చుట్టూరా సంబంధించినవి అంటే – మహాభారతం అంటే ఒకే విషయం, కాని అందులో ఎన్ని వందల ఘట్టాలు ఉన్నాయో! నేను భారతాన్ని గూర్చి అడిగా అంటే ఎట్లా?

శ్రీ ఎ. మాధవరెడ్డి:– ఇది అన్యాయం.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీకు ప్రతీదీ అన్యాయంగానే కన పడుతోంది. You cannot ride away as you like (మంత్రిగారిని ఉద్దేశించి) మీ దగ్గర ఎన్ని గ్రామాలలో మిస్ ఎప్రాప్రియేషన్ జరిగింది. ఎందరిని సస్పెండ్‌చేశారో ఇన్‌ఫర్మేషన్ ఉందా?

శ్రీ పి. సాంబశివరాజు:– ఇప్పుడు ఆ సమాచారం లేదు.

శ్రీ కె. విద్యాధరరావు:– అధ్యక్షా, అధ్యక్షా.....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– నెక్స్ట్ క్వశ్చన్ తీసుకొంటున్నాను. విద్యాధర్‌రావుగారూ. గలాభాచేస్తే ఈల్వ అవుతానని అనుకోకండి. రెలవెన్స్ లేకుండా, ప్రాపర్‌గా లేకుండా – ఇలా గలాభా చేస్తే ఈల్వ అవుతామనుకోకండి. ఇది రెలవెంట్

క్కశ్చనేనా మీరే చెప్పండి. ఇటీజ్ హైలీ ఇర్రెగులవెంట్. Do not s speak as you like. It is highly irregular.

శ్రీ కె.విద్యాధర్‌రావు:– ఇది ఇర్రెగులవెంట్ కాదు. We have precedents in the House.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ప్రశ్నకు సంబంధించి మాట్లాడాలే కాని ఏదో ఇలా లెక్చర్‌కొడితే కాదు.

శ్రీ కె.విద్యాధరరావు:– మీరే మాట్లాడితే ఎట్లా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ప్రశ్నను ఐదు నిమిషాల్లో ముగించాలని మీరే బి.ఏ.సిలో చెప్పారు. ఒక్క గ్రామానికి సంబంధించిన ప్రశ్నకే ఇప్పటికి 15 నిమిషాలు అయిపోయింది.

శ్రీ కె.విద్యాధరరావు:– అధ్యక్షా, ఒక ప్రశ్న వచ్చింది అంటే అనుబంధ ప్రశ్నలు అడిగే హక్కు ప్రతిపక్షాలకు ఉంది. కేవలం ప్రశ్నమీదనే సమాధానం అడగాలని తమరు రిస్ట్రిక్ట్ చేయడం ఆనవాయితీకాదు. ఒక ప్రశ్న వస్తోందంటే దానికి సంబంధించి ఏ ఏ సప్లిమెంటరీస్ వస్తాయో మంత్రిగారు ముందుగానే ఊహించుకొని ప్రిపేర్ అయివచ్చి సమాధానాలు చెప్పాలి. మనకు ప్రిసెడెంట్స్ ఉన్నాయి. నేను గత 7, 8 సంవత్సరాలుగా ఈ సభలో ఉంటున్నాను. సప్లిమెంటరీస్‌కు స్పీకర్‌గారు మంత్రులచేత సమాధానాలు ఇప్పించడం మనం చూస్తున్నాం

(కాంగ్రెస్–ఐ సభ్యులనుంచి చాలామంది (కాంగ్రెస్ మాట్లాడడానికి ప్రయత్నించారు.) లడడానికి

Please do not try to block away the right of the Opposition.

Mr. Dy. Speaker:- No.

Sri K. Vidyadhara Rao:- There are examples.

ఈనాడు ప్రభుత్వం విచక్షణారహితంగా కేవలం వారి పార్టీతో సంబంధాలు ఉన్నాయని పంచాయతీ సంస్థలను సర్వనాశనం చేసినా, స్వాహాచేసినా పంచాయతీ బోర్డ్స్ ప్రెసిడెంట్లకు ఇష్టం వచ్చినట్టు స్టేట్లు ఇచ్చారు. జేడీ తోటల్ని దగ్గరుండి నరికించి అపహరించుకుపోతే కలక్టరుగారు సస్పెండ్‌చేస్తే పంచాయతీరాజ్ మంత్రిగారు స్టే ఇచ్చారని ఇది న్యాయం కాదని నేను స్వయంగా ముఖ్యమంత్రికి వ్రాస్తే వారి దగ్గరనుంచి సమాధానం వచ్చింది– The Secretary is pursuing the file. The stay will be vacated అని వారినుంచి

సమాధానం వచ్చింది. ఇప్పటికి మూడు వాయిదాలు అయినా సేల్ వెకేట్ చేయలేదు. Without any right he has cut down the Cashewnut garden of ten hectares and sealed it.

Mr. Dy. Speaker:- This is not relevant here.

Sri K. Vidyadhara Rao:- It is relevant.

Mr. Dy. Speaker:- It is highly irrelevant. I rule out it. It is not at all relevant for this purpose.

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు గౌరవ సభ్యులు ఒక్కుమ్మడిగా లేచి నిలుచున్నారు.)

Sri K. Vidyadhara Rao:- What is that? You have to carry us with you.

Mr. Dy. Speaker:- You should not shout as you like. If you are determined to obstruct the proceedings of this House...

Sri K. Vidyadhara Rao:- I am not obstructing. నేరం చేసినవారిని ఈ ప్రభుత్వం సమర్థిస్తున్నది.

ఒక గౌరవ సభ్యుడు:- చౌక ధరల దుకాణాదారుల మొత్తం సరకును అమ్ముకొన్నా గత ప్రభుత్వం సేల్ ఇచ్చింది.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:- అధ్యక్షా, ఈ ప్రశ్న చాలా స్పెసిఫిక్‌గా, లిమిటెడ్‌గా ఉంది. దీనిలో సింగిల్ పదజాలం కూడా వాడారు. అలాంటప్పుడు మొత్తం రాష్ట్రానికి సంబంధించిన ఇన్‌ఫర్మేషన్ గేదర్‌చేయడంగాని, ఎవ్మెలబుల్ ఉండడం గాని సాధ్యం కాదు. ప్రశ్న ఏవిధంగా ఉందో ఒకసారి చూడండి..

(అంతరాయము)

శ్రీ ఎ. మాధవరెడ్డి:- ఇదివరకు మీరు చాలాసార్లు అవకాశం ఇచ్చారు. ఈ సభ మొత్తం ఒక్క గ్రామ పంచాయతీకే పరిమితం కావాలా?

Mr. Dy. Speaker:- Please do not obstruct in the middle. You have no right to obstruct.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:- ఈ ప్రభుత్వం ఎవరినీ షీల్డ్ చేసేది లేదు. దయచేసి వినండి. ఇక్కడ చెప్పడానికి మాకు కూడా హక్కు ఉంది. ఇట్లా దబాయిస్తే ఎట్లా? ప్రశ్న చూడండి. "గుంటూరు జిల్లా, రెంటచింతల మండలం, గోలి గ్రామ పంచాయతీ సర్పంచ్ పనులు చేయకుండానే దాదాపు 12 లక్షల రూపాయలను డ్రా చేసుకొన్న విషయం వాస్తవమేనా; అయినచో, అతనిమీద ఇంతవరకు తీసుకొన్న చర్య ఏమిటి?" అని అడిగారు. ఇతరచోట్ల ఇలాంటివి జరిగాయా అని ఎక్కడకూడా ఇండికేషన్ లేదు. ఇలాంటివి ఇంకా ఎన్ని జరిగాయి. దానిలో ఏమి చర్య తీసుకొన్నారు అని అడగలేదు. అలా అడిగి వుండవలసింది. ప్రస్తుతం ఇతర కేసులకు సంబంధించిన ఇన్‌ఫర్మేషన్ లేదు. గౌరవ సభ్యులు సపరేట్ ప్రశ్న అడిగితే తప్పకుండా సమాధానం ఇవ్వబడుతుంది. ప్రస్తుతం ఇన్‌ఫర్మేషన్ లేదని చెపితే దాని గురించి చెప్పమని సమయం వృధాచేస్తే ఎట్లా?

Sri D. Sivarama Raju:- Sir, Point of Order.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, అధ్యక్షా,....

Mr. Dy. Speaker:- I did not permit you to speak. Please do not disturb. Resume your seat. You may put a separate question and Government will take note of it and give answer. But this is not pertaining to the question at all no answer can be expected for this.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:- సపరేట్ క్వశ్చన్ అడగండి. దానికి సమాధానం చెపుతాను అని మంత్రిగారు అన్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- విద్యాధర్‌రావుగారూ, పంచాయతీలలో డబ్బు మిస్‌యూజ్‌చేసిన వారిని ప్రాసిక్యూట్ చేస్తున్నారని మీరు చేసిన స్టేట్‌మెంట్ జనరల్ స్టేట్‌మెంట్. You may make that. As an opposition leader you have got a right to make suggestions to the Government.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– మనకు ఉన్న పంచాయతీల సంఖ్యలో 10 శాతం పంచాయతీలలో మిస్‌యూజ్ జరిగితే – ఇది కేవలం నేను ఊహించి చెపుతున్నాను – ఎంత పెద్ద లిస్టు ఇవ్వాలో మీరే ఆలోచించండి. ఈవిధంగా అడిగితే ఎట్లా సాధ్యం?

(అంతరాయము)

ఒకేసారి నలుగురు లేచి చెపితే ఎట్లా? నేను పద్ధతి చెపుతున్నాను, దయచేసి కూర్చోండి. మనకు పెద్ద సంఖ్యలో గ్రామ పంచాయతీలు ఉన్నప్పుడు సపరేట్ క్వశ్చన్స్ అడిగితే తప్ప ఇన్ ఫర్మేషన్ మొత్తం తెప్పించిపెట్టేందుకు వీలు ఉండదు. దయచేసి సపరేట్ క్వశ్చన్ అడగండి, సమాధానం చెప్పబడుతుందని చెపుతున్నాను. దానికోరకు ఇంత టెన్షన్ పడ్డ చేయడం ఎందుకు?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– 1,2 పంచాయతీలను ఉదాహరణగా పేర్కొని పంచాయతీలలో ఇలా మిస్‌యూజ్ జరుగుతోందని అన్నారు, అంటే అది జనరల్ స్టేట్‌మెంట్. That is only a suggestion to the Government అంతేతప్ప ఈ ప్రశ్నతో సంబంధంలేదు.

శ్రీ కె. విద్యాధరరావు:– మంత్రిగారు ప్రశ్న చదవవలసిన అవసరంలేదు. మాకూ కొద్దోగొప్పో అక్షరాభ్యాసం ఉంది. We may not know the adjectives, adverbs and nouns. Not that we do not understand the simple language involving this question. మేము అడిగిందేమిటంటే రాష్ట్రవ్యాపితంగా ఎన్ని పంచాయతీలను కలెక్టర్లు సస్పెండ్‌చేస్తే ప్రభుత్వం సేవ ఇచ్చింది అన్నది అనుబంధ ప్రశ్న. Because it is pertaining to the suspension of a Sarpanch of a Panchayath.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మహాభారతం ఎవరు వ్యాఖ్యానంటే ఇక్కడ 18 పర్వాలూ పెట్టమంటారా?

శ్రీ కె. విద్యాధరరావు:–తమరు ఇటువైపు ఉండగా అడిగిన ప్రశ్నలు మేము మర్చిపోలేదు. జిల్లాలలో ఎన్ని పంచాయతీలపై ఆరోపణలువస్తే కలెక్టరుగారు ఎంత మందిని సస్పెండు చేశారు, ఎన్ని సేవ ఇచ్చారు?... ముఖ్యమంత్రిగారు....

(ఇంటరప్షన్)

శ్రీ ఎ. మాధవరెడ్డి:– సమాధానం చెప్పించండి?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అసెంబ్లీ పద్ధతులు నేర్చుకోండి.....

(ఇంటరప్షన్)

శ్రీ పి. నాగేశ్వరరావు:– ఒక సజెషన్ చేస్తున్నాను పరిశీలించండి? ఎందుకంటే సప్లిమెంటరీ అనేక విధాలుగా ఉంటుంది. వేరే ప్రశ్నలు వేయకూడదు; కనెక్టెడ్ ప్రశ్నలు వేయకూడదు; సాధ్యంకాదంటే ఎట్లా? దీస్ యాట్ అవర్ రెమ్తు, డైహోవ్తు ఆన్సర్. సపోజ్ ఆన్సర్ లేకుంటే రేపటికి పోస్ట్పోన్ చేయండి? ఇది కాంప్లికేటెడ్ ఇష్యూ... ఎందుకంటే, రాష్ట్రంలో ముఖ్య మంత్రిగారు యీమధ్య ఏదో ఇచ్చారు. హైకోర్టులో కామెంట్స్ కూడా వచ్చాయి అని విన్నాం. పరేశానింగు టు పర్టికులర్ పర్సన్ అనేక స్టేలు ఇచ్చారు. 100 నుంచి 200 ఉండవచ్చు. రేపు కలెక్టు చేయవచ్చు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– గవర్నమెంటు ఒప్పుకుంటే నాకు అభ్యంతరంలేదు...

శ్రీ పి. నాగేశ్వరరావు:– మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను వారికి. సొల్యూషన్ కోసం చెప్పుతున్నాను. లేకుంటే, జాప్యం అవుతుంది. I know what is going to happen.

(Interruptions)

గవర్నమెంటుకు విజ్ఞప్తిచేసేది ఏమిటంటే, ఇటువంటివి ఎన్ని స్టేలు ఇచ్చారు అనేది....

(ఇంటరప్షన్)

ఇంకో సెషన్ కూడా జరుగుతుందో లేదో తెలియదు. పీస్ఫుల్గా కొనసాగించడానికి ఒక సజెషన్ చేస్తున్నాను. It is my firm opinion that the Government should accept to give clarification by tommorow itself.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:–మినిష్టరుగారు....

శ్రీ పి. కృష్ణమూర్తి (బందరు):– అధ్యక్షా, ఆ మాటను విత్డ్రాచేసుకోవాలి ఆయన..

(ఇంటరప్షన్)

శ్రీ పి. నాగేశ్వరరావు:– అందరికి పంచాంగం గురించి తెలుసు. మేము కూడా చదువుతున్నాము... చూస్తాము...

శ్రీ పి. కృష్ణమూర్తి:– ఇంకో సెషన్ జరుగుతుందో లేదో అనే మాటను తీసివేయాలి...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఎవరి అభిప్రాయాలు వారికి ఉంటాయి... మినిష్టరుగారూ – విద్యాధర్‌రావుగారు క్వశ్చన్ వేశారు – రిలవెంటు అయితే కాదు – చాలా మంది మెంబర్సు ఇంపార్టెంటు సబ్జెక్టు అని యాజిటేట్ అయి ఉన్నారు. సమాధానం ఇస్తారా?....

శ్రీ పి. సాంబశివరాజు:– స్పెసిఫిక్ క్వశ్చన్‌వేస్తే సమాధానం చెప్పుతాను. జనరల్‌గా క్వశ్చన్ చేస్తున్నారు; 22 జిల్లాల నుంచి తెప్పించండి అంటున్నారు; కలక్టరుగారు ఎన్ని స్టేలు ఇచ్చారు, ఏవి వెకేట్ చేశారు... అవన్నీ తెప్పించడానికి నాకు టైమ్ చాలదు. సెపరేట్ క్వశ్చన్ వేయండి?....

(ఇంటరప్షన్)

(కె. విద్యాధరరావు, ఎన్. చంద్రబాబునాయుడు, ఎ. మాధవరెడ్డి ఇతర తెలుగుదేశం సభ్యులు మాట్లాడడానికి ప్రయత్నించారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– దయచేసి కూర్చోండి.. మినిష్టరుగారు – జిల్లాల సమాచారం కాకుండా, సెక్రటేరియట్ లెవెల్‌లో ఎన్ని స్టేలు ఇచ్చారు; ఎన్ని వెకెట్ చేయడం జరిగింది. ఆ పరిట్టక్యులర్స్ సెక్రటేరియట్ లెవెల్‌లో దొరుకుతాయి. ఈ సెషన్‌లోపల సప్లయి చేస్తారా?

ముఖ్యమంత్రి (శ్రీ ఎన్. జనార్ధన్‌రెడ్డి):– క్వశ్చన్ స్పెసిఫిక్‌గా ఉంది. గోలి అనే గ్రామము దయచేసి నన్ను...

(ఇంటరప్షన్)

Do not take the House into a ride.

ఇది మనందరి హక్కు. తెప్పించాలి అంటే మంచిదికాదు. మంచి సంప్రదాయాలు పెట్టుకుందాము. అపొజిషన్ ఎజిటేట్ అవుతారుగానీ; అనుభవజ్ఞులు శ్రీ ఎన్. రాఘవరెడ్డిగారు దీంట్లో ఎంత మందికి స్టే ఇచ్చారు, ఎన్ని స్టేలు వెకేట్ చేశారనీ అడుగుతున్నారు. గోలి అనే గ్రామంలో జరిగిందాన్ని చెప్పకపోతే

తప్పు. క్వశ్చన్ గోలి అనే గ్రామంమీద ఉన్నది. మంత్రిగారు సమాధానం చెప్పారు. ఆ సమాధానంలో తప్పు ఏదైనా ఉంటే, తృప్తి లేకుంటే చెప్పండి? రాష్ట్రంలో ఎన్ని సెట్లు ఇచ్చారు అనే దానికి ఇప్పుడు నోటీసు ఇవ్వండి? స్పీకర్‌గారిని ఎడ్మిట్ చేయమనండి, రేపు జవాబు చెప్పుతాడు. దాచిపెట్టుకోవాలని లేదు. లేని సమాధానాన్ని చెప్పండి అంటే కష్టం. హౌసును తప్పుదారి పట్టించడానికి మంత్రిగారు లేరని మనవి చేస్తున్నాను. సమాధానం కావాలంటే, నోటీసు ఇవ్వండి? రేపు ఇన్‌క్వైరీ చేయండి?... దాచిపెట్టుకుంటామనే విషయం మేము చేయము. ఇది మంచి సంప్రదాయం కాదని మనవి చేస్తున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి (మఖ్తల్):– అధ్యక్షా...

Mr. Deput Speaker:- The matter is over. The purpose of all the members is solved.

శ్రీ కె. విద్యాధరరావు:– అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఒక సూచన చేశారు. నోటీసు ఇవ్వండని, తమరు ఎడ్మిట్‌చేస్తే రేపు జవాబు చెప్పుతామన్నారు. Rules do not permit it. Only on a direction from the Chair, the Minister can make a statement tomorrow. ముఖ్యమంత్రిగారు ఎంతో హుందాగా ముందుకు వచ్చారు. రేపు చెప్పుతారు స్పీకర్‌గారు చెప్పితే అన్నారు. దయచేసి విజ్ఞప్తి చేస్తున్నాను.... ఈ ప్రభుత్వం ఎంత మంది పంచాయతీ బోర్డు ప్రెసిడెంట్లను కలెక్టరుగారు సస్పెండు చేశారు? ఎన్ని సెట్లు ఇచ్చింది ఇన్‌ఫర్‌మేషన్ ఉంటే చెప్పండని మీరు డైరెక్షన్ ఇవ్వండి? ముఖ్యమంత్రిగారు ముందుకు వచ్చారు. దేర్ యాజ్ నో సచ్ రూలు బీచ్ గివ్స్ పవర్ టు ఆన్సర్ టుమారో...

Sri P. Ramachandra Reddy:- I wani to seek a suggestion from Sri Vidyadhara Rao. Under what Rule, without a Question the Government sue moto furnishes information? Please quote the rule. If you give a notice today, we will try to get short notice answer.

శ్రీ కె. విద్యాధరరావు:–లెజిస్లేటివ్ అఫేర్స్ మినిష్టరుగారు..

(INTERRUPTIONS)

Sri C. Narsi Reddy:-Sir, one submission....

Sri K. Vidyadhara Rao:-Let me complete..

(INTERRUPTIONS)

శ్రీ నిర్సారెడ్డి:- ఎప్పుడు విద్యాధరరావుగారు మాట్లాడితే ఎట్లా?... అధ్యక్షా... మినిష్టరుగారు ఏమి చెప్పుతున్నా రంటే, క్వశ్చన్‌కు సంబంధంలేనిది, ఎక్కడినుంచి చెప్పుతామన్ని, మా దగ్గర లేదు అంటున్నారు. వాస్తవంకావచ్చు. కానీ, సభ్యులు అడిగిన ప్రశ్న, అది రిలవెంటు ప్రశ్న అని కాదు; ఆ ప్రశ్న ప్రజానీకానికి అవసరమైన ప్రశ్న. మంత్రిగారు చెప్పవచ్చు. రేపు టేబుల్‌మీద పెట్టవచ్చుకదా?... దాటవేసే పద్ధతిలో మాట్లాడితే ఎట్లా? మంత్రిగారు చెప్పండి. రేపు టేబుల్‌మీద పెడతాను అని మంత్రిగారు చెప్పవచ్చు కదా.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నర్సిరెడ్డిగారు... నా ఒపినియన్ కూడా ఏమిటంటే, మీరు లాస్టుకు చెప్పిన విషయంతో ఏకీభవిస్తున్నాను. ప్రజలకు అవసరమైన విషయం. ఐ క్వయిట్ ఎగ్రీ విత్‌యు. రిలవెన్సీ అనే విషయంలో...

(ఇంటరప్షన్)

Let me read the rule. Rule 50 reads like this.... "50 (2) Any member when called by the Speaker may put a supplementary question for the purpose of further elucidating any matter of fact regarding which an answer has been given."

Here, in this case, the answer has been given.

(INTERRUPTIONS)

What you asked is not relevent. రాష్ట్రంలో ఉన్న పంచాయతీలను గురించి సమాచారం అడిగారు.

శ్రీ యన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా,, సెక్రటేరియట్‌లో అడిగితే సమాచారం ఒక గంటలో లభిస్తుంది. ఎన్ని పంచాయతీలకు సేఫ్ యిచ్చారని అడిగామే తప్ప, రాష్ట్రంలో ఉన్న మొత్తం 20 వేల పంచాయతీల సమాచారం అడగలేదు.

Mr. Deputy Speaker:- I will take the views of the Members to settle this issue.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:- అధ్యక్షా, నేను ఒక విషయం సజెస్టు చేస్తాను. ఏదైనా యిండివిడ్యువల్ కేస్ అడిగినప్పుడు, ఇండివిడ్యువల్ కేసుకు సంబంధించిందే కాకుండా జనరల్ యిన్‌ఫర్‌మేషన్ కూడా రెడీగా ఉంచాలనేది ప్లడ్ గేట్‌ను దారితీస్తుంది. మీరు షార్ట్ నోటీస్ క్వశ్చన్ యిస్తే ఈ సెషన్‌లోనే సమాచారం ఫర్నిష్ చేయబడుతుంది. ఈ విధంగా సమాధానం ఎలాబరేట్ చేసుకుంటూపోతే ఎలా? అధ్యక్షా, రేపు ఒక గ్రామం విషయంలో జవహర్ రోజ్‌గార్ నిధుల క్రింద ఎంత ఎమవుంట్ యిచ్చారని అడగవచ్చు. ఆ ఊరికి సంబంధించినంత వరకు సమాచారం యిస్తాము. మొత్తం గ్రామపంచాయతీలకు సంబంధించి ప్రశ్న అడిగితే ఆ సమాచారంతో లిస్టు యివ్వడం సాధ్యంకాదు. ఇది చెడ్డ సాంప్రదాయానికి దారితీస్తుంది. నేను జంక్షడంలేదు. సమాచారం తెప్పించి యివ్వవచ్చు. మీరు షార్ట్ నోటీస్ క్వశ్చన్ యిస్తే సమాధానం యివ్వబడుతుంది.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- విద్యాధరరావుగారూ, మీరు షార్ట్‌నోటీస్ క్వశ్చన్ యిస్తే ఈ సెషన్‌లో కాకపోయినా, తరువాత సెషన్‌కు అయినా సమాధానం వస్తుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, రేపటికి సమాధానం తెప్పిస్తారా?

Mr. Deputy Speaker:- You can formulate a 304 to get the information. I will allow it. Or I will allow a Short Notice Question.

శ్రీ యన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, షార్ట్ నోటీస్ క్వశ్చన్ యిస్తాము. రేపు కానీ, ఎల్లుండి కానీ సమాధానం తెప్పిస్తారా?

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- రేపు, ఎల్లుండి కాకపోయినా ఈ సెషన్ లోపల తప్పకుండా తెప్పిస్తాము.

శ్రీ యన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, ఈ 4 రోజుల సెషన్‌లోనే ఎన్నో క్వశ్చన్స్ విషయంలో సమాధానం రాలేదు. మిగతా మూడు రోజుల్లో వచ్చేది ఏమి ఉండదు.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, రూల్స్‌లో లేకుండా అడిగినప్పుడు ప్రభుత్వం ఏ విధంగా సమాధానం యిస్తుందో

సలహా కావాలని వారు అడిగారు. The Chief Minister has come out sportively. If the Speaker permits, they are prepared to answer the question tomorrow. ఈరోజు యిండివిడ్యువల్ కేస్‌వచ్చింది. తమరు క్వశ్చన్ ఎలౌచేశారు. Basing on the supplementary raised, the Speaker has got all powers to direct the Government to come forward with the answer. మేము అడిగిన దానికి ఎన్ని పంచాయతీలకు సస్పెండ్ అయితే, స్టేయిచ్చింది సమాధానం యిమీడియేట్‌గా వచ్చే అవకాశం ఉంది. I humbly request you to direct the Minister to come forward with the answer tomorrow with regard to the number of surpanches suspended and the stays granted. The Minister can get the information and furnish. కేవలం యిది డాడ్‌చేయాలని చెప్పి, 304 రూల్ క్రింద యివ్వవలసిందిగా చెబుతున్నారు.

Mr. Deputy Speaker:- We will give top priority to this. I will allow....

Sri K. Vidyadhara Rao:- We have given number of notices under Rule 304 and we have given several Short Notice Questions. The Session does not lost more than 7 days. We are running short of time.

You can direct the Minister to furnish the information tomorrowఅంతేకాకుండా షార్ట్ నోటీస్ క్వశ్చన్ అని అన్నారు. That may not be possible and we may not get the information by tomorrow. ఛీఫ్‌మినిష్టర్‌గారు ముందుకు వచ్చారు. తమరు డైరెక్షన్ యిస్తే, సమాధానం చెప్పవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంటుంది. లేపు కాకపోతే ఎల్లుండి సమాధానం చెప్పమనండి. మీరు డైరెక్షన్ యివ్వండి.

Sri P. Ramachandra Reddy:-Without giving notice, how can we answer?

Sri K. Vidyadhara Rao:- Sir, You can furnish information on the direction of Speaker. ఆ మాత్రం రూల్సు మంత్రిగారికి తెలియకపోవడం శోచనీయం.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- రామచంద్రారెడ్డిగారూ, రూల్సులో నోటీస్ లేకుండా రిప్లయ్ యివ్వడానికి...

(INTERRUPTIONS)

Sri K. Vidyadhara Rao:- You give a direction, Sir.

(INTERRUPTIONS)

Mr. Deputy Speaker:- When the Government and all the Opposition Parties are interested I will allow. Even without notice, you can furnish information by tomorrow or day after tomorrow or try to give in this Session.

Sri P. Ramachandra Reddy:- We will definitely oblige the Chair. But, it would be a bad precedent, Sir. ఏ నోటీసు లేకుండా యివ్వవలసిన అవసరంలేదు. A list of cases will be tabled, day after.

Mr. Deputy Speaker:- Let us go to the next question.

(INTERRUPTIONS)

శ్రీ సివాచ్. వెంకటశేషారెడ్డి. (సర్వేపల్లి):- అధ్యక్షా, 1983 నుండి 1990 వరకకు ఎంతమందికి స్టే యిచ్చారో, ఎన్ని కేసెస్ పెండింగ్‌లో ఉన్నాయో ఆ సమాచారం కూడా కావాలి.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- తరువాతి క్వశ్చన్ తీసుకుందాము.

(ఇంటరప్షన్స్)

శేషారెడ్డిగారూ, ఆ సబ్జెక్టు క్లోజ్ అయింది. దయచేసి కూర్చోండి.

(బెల్)

Sri P. Ramachandra Reddy:-What all stays pending as on today, granted by the Government, will be laid on the Table day after.

(INTERRUPTIONS)

డాక్టర్ యం. మ్నెసూరారెడ్డి (కమలాపురం):- అధ్యక్షా, 1983 నుండి 1990 దాకా ఎన్ని కేసెస్ పెండింగులో ఉన్నాయని అడిగితే తప్పు ఏమిటి? అధ్యక్షా, ఈ రోజు వరకు ప్రభుత్వం దగ్గర పెండింగ్ కేసెస్ ఎన్ని ఉన్నాయో టేబుల్‌పై పెడతామని అన్నారు. 1983 నుండి ఎంత మంది సర్పంచెస్‌ను సస్పెండ్ చేశారో, ఆ సమాచారం కూడా టేబుల్ మీద పెట్టండి. 1983 నుండి సమాచారం కావాలి.

(ఇంటరప్షన్స్)

శ్రీ యన్. చంద్రిబాబునాయుడు:- 1983 నుండి ఉన్న సమాచారం పెట్టినా మాకేమీ అభ్యంతరంలేదు.

(INTERRUPTIONS)

Mr. Deputy Speaker:- Please resume your seats.

(INTERRUPTIONS)

శ్రీ పి. రామచంద్రారెడ్డి:- ముందు హౌస్‌ను ఆర్డర్‌లోకి రానీయండి. మ్నెసురారెడ్డిగారు అడిగిన దానికి, ఫైల్స్ డిస్పోజ్ ఆఫ్ అయి రికార్డు రూమ్స్‌కి చేరి ఉంటాయి కనుక వాటిని వెరిఫైచేసి, చేయవలసి ఉంటుంది. అందుకు చాలా టైమ్ పడుతుంది కనుక, ప్రశ్నవేస్తే నెక్స్ట్ సెషన్‌లో సమాధానం వస్తుంది. పెండింగ్ కేసెస్ విషయం ఇప్పుడు టేబుల్‌పైన పెడతాము.

(గౌరవ సభ్యులు శ్రీ యం.వి. మ్నెసురారెడ్డి, శ్రీ సిహెచ్. వెంకటశేషారెడ్డి, శ్రీ పి. కృష్ణమూర్తి తదితరులు లేచి నిల బడ్డారు)

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– హౌస్ ఆర్డర్‌లో ఉండకపోతే ఎలా? మైసురారెడ్డిగారూ, మీరు సీనియర్ మెంబర్.

(ఇంటరప్షన్స్)

Mr. Deputy Speaker:- Please resume your seats. I cannot allow this....

(INTERRUPTIONS)

Dr. M.V. Mysoora Reddy:- The information regarding all the Panchayats of the State of A.P. should be placed on the Table.

దాడిచేసి డబ్బు దొంగిలించుట

26–

*1707–(యస్).– సర్వశ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్, (చాంద్రాయణగుట్ట), మహమ్మద్ విరాసత్ రసూల్‌ఖాన్ (చార్‌మినార్), సయ్యద్ సజ్జాద్:– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) నారాయణగూడా పోలీసు స్టేషను పరిధిలోగల పాత యమ్.యల్.ఏ. క్వార్టర్సువద్ద 26–3–1990న ఒక వ్యక్తి మీద ఒక అరాచక గుంపు అమానుషంగా దాడిచేసి, భారీమొత్తం ఉన్న సూటుకేసును మరియు కారును దొంగిలించిన విషయము వాస్తవమేనా;

(ఆ) అయినచో, ఈ విషయములో ఎవరినైనా అరెస్టుచేసి డబ్బును, కారును తిరిగి స్వాధీనం చేసుకొన్నారా?

శ్రీ యన్. సంతోషరెడ్డి:– (అ) అవనుండి.

(ఆ) వ్యాపారాబాదు, నారాయణగూడ పోలీసు స్టేషనులో ఐ.పి.సి. 302 సెక్షను క్రింద నేరం నెం. 113/90లో ఒక

కేసును రిజిస్టరు చేయడమయింది. అరెస్టులు ఏవీ జరుగ లేదు. కారును, నగదును నారాయణగూడ పోలీసుస్టేషనులో ఫిర్యాదికి తిరిగి అప్పగించడం జరిగింది. ఇరు పక్షాలవారు తమంత తాము విభేదాలను పరిష్కరించుకుంటామని చెప్పారు.

శ్రీ సయ్యద్ సజ్జాద్: – జనాబ్ డిప్టీ స్పీకర్ సాహబ్, చీఫ్ మినిస్టర్ సాహబ్ కే బజాయే 1707 ఇస్ సవాల్ కా జవాబ్ మినిస్టర్ సాహబ్ దే రహే హైం, ఠీక్ హై. ఏక్ ఎమ్.ఎల్.ఏ. కా తహఫ్ఫుజ్ నహీం కియా జాసక్తా తో ఔరోం కా క్యా హాల్ హోగా. చీఫ్ మినిస్టర్ సాహబ్ యే కహ్తే హైం కి మైం పోలీస్ కే మామలాత్ మేం మదాఖలత్ నహీం కర్నా చాహ్తా హూం బల్కి పోలీస్ కో ఆజాదానా ఇఖ్తియారాత్ దే దియే గయే హైం. ఏక్ ఎమ్.ఎల్.ఏ. కే పీఏ, బీఏజీ ఔర్ కార్ కో లే కర్ చలా జాతా హై లేకిన్ పోలీస్ అభీ తక్ తఖ్రీబన్ 8 మహీనే కా అర్సా హో చుకా హై కిసీ కో భీ గిర్ఫ్తార్ నహీం కియా హై. మినిస్టర్ సాహబ్ ఇస్ కా వాజిహ్ జవాబ్ దేం.

శ్రీ ఎస్. సంతోష్ రెడ్డి: – సజ్జాద్ సాహబ్ ఇస్ కేస్ సే వాకిఫ్ హైం. యే కేస్ ఆపస్ మేం ఇఖ్తిలాఫాత్ కీ వజహ్ సే హువా హై. సజ్జాద్ సాహబ్ ఫర్మా రహే హైం కి యే వాకిఆ ఎమ్.ఎల్.ఏ. క్వార్టర్స్ మేం హువా హై. యే వాకిఆ ఎమ్.ఎల్.ఏ. క్వార్టర్స్ కే ఖరీబ్ ఏక్ బుక్ పాయింట్ కే పాస్ హువా హై. ఇన్ లోగోం మేం జో ఇఖ్తిలాఫాత్ థే వో లోగ్ అబ్ మిల్ గయే హైం ఔర్ ఆపస్ మేం సమ్ఝౌతా కర్ లియే హైం.

శ్రీ సయ్యద్ సజ్జాద్: – మైం మినిస్టర్ సాహబ్ సే పూఛ్నా చాహ్తా హూం కి ఇస్ వాకిఆ కే తఅల్లుఖ్ సే కిత్నే లోగోం కో గిర్ఫ్తార్ కియే హైం.

శ్రీ ఎస్. సంతోష్ రెడ్డి: – దోనోం పార్టీయోం కే దర్మియాన్ ఆపస్ మేం సమ్ఝౌతా హో గయా హై.

Sri P. Ashok Gajapathi Raju:- In a theft case how can there be compromise?

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- థెఫ్ట్ కేసులలో అంటే సివిల్ రైట్స్ ఉంటాయి. అటువంటి వాటిలో కాంప్రమైజ్ అవుతారు.

రాష్ట్రంలోని చట్టబద్ధ సంస్థలు

27–

*1694–(ఎఫ్)–సర్వశ్రీ పి. నాగేశ్వరరావు, మహమ్మద్ రజబ్ ఆలి (సుజాతనగర్), జి. యాదగిరిరెడ్డి (రామన్నపేట), కె. బిక్షం (బూర్గంపహాడ్), సిహెచ్. విఠల్‌రెడ్డి (నర్సాపూర్), టి. పురషోత్తమరావు (వరంగల్లు), టి. జీవన్‌రెడ్డి (జగిత్యాల్) జి. ముకుందరెడ్డి (పెద్దపల్లి), జి. రత్నాకరరావు (బుగ్గారం) పి. రాజం (నేరెళ్ళ):– భారీ పరిశ్రమలశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) 1983 ప్రారంభం నాటికి రాష్ట్రంలో ఎన్ని మండలులు/సంస్థలు ఉండినవి మరియు 1983 తర్వాత ఎన్ని మండలులు/సంస్థలు నెలకొల్పబడినవి;

(ఆ) అట్టి మండలులు మరియు సంస్థలు కొన్ని ఒకే రకమైన పనిని చేయుచున్న విషయం వాస్తవమేనా;

(ఇ) ఈ సంస్థలు పని చేయు తీరును ప్రభుత్వం సమీక్షించి ఆ వ్యవస్థను క్రమబద్ధం చేసెదరా?

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– 1983వ సంవత్సరం ప్రారంభంలో రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థలు 36 ఉండేవి. 1983 నుంచి 9 మాత్రము ఇంత వరకూ పెంచబడినాయి.

(ఆ) ఇన్ని సంస్థలలో ఒకటి, రెండు సంస్థలు లిక్విడేట్ అయినాయి. ఇన్ని సంస్థలు ఉండాలా, అవసరమా అనేది – ఒకే రీతిగా పని చేసేవి ఒకటి కంటే ఎక్కువ ఉంటే వాటిని ఒకటి చేయాలనే ఉద్దేశంతో రామమూర్తిగారు, నటరాజన్‌గారు, కమీషనర్ ఆఫ్ ల్యాండ్ రెవెన్యూ, చీఫ్ సెక్రెటరీ గారితో ఒక కమిటీ వేయబడింది. వారు విచారణ చేసి గవర్నమెంటుకు రిపోర్టు ఇచ్చారు. ఏ రెండిటిని ఒక్క చోట కలపాలి, ఏవి ఎట్లా ఉండాలి, ఏ విధంగా అయితే కాంపాక్ట్ ఫంక్షనింగ్‌కు బాగా ఉంటుందనే సూచన ఇచ్చారు. ఆ రిపోర్టు ప్రభుత్వ పరిశీలనలో ఉంది. తొందరలోనే క్యాబినెట్ చర్చించి నిర్ణయం తీసుకుంటుంది.

శ్రీ పి. నాగేశ్వర రావు:– డూప్లికేషన్ ఏమయినా ఉందా? అంగీకరిస్తారా లేదా? రిపోర్టు వచ్చింది కనుక, రిపోర్టులో డూప్లికేషన్ ఉందని భావిస్తున్నారా? సింప్లిఫై చెయ్యడానికి ఏ

ప్రయత్నాలు చేస్తున్నారని స్పష్టంగా అడిగితే రిపోర్టు కన్సిడరేషన్‌లో ఉందన్నారు. ఎప్పుడు రిపోర్టు సబ్మిట్ చేశారు? ఎప్పటి లోగా ఫైనల్ డెసిషన్ తీసుకుంటారు?

శ్రీ పి. రామచంద్రా రెడ్డి:– రెండు, మూడు అంశాల పైన రిపోర్టు అడిగారు. డూప్లికేషన్ ఆఫ్ ఫంక్షనింగ్, ఒకే విధమైన డ్యూటీలున్న కార్పొరేషన్స్ ఎన్ని ఉన్నాయి, ఉన్న ట్లయితే ఏకం చేయగలమా, చేస్తే ఏ విధంగా చెయ్యాలనేది, ఎఫెక్టివ్ ఫంక్షనింగ్ కోసం ఎవరి ఫీల్డ్ వారికి ఉండేట్లు చూడాలని చెప్పాము. రిపోర్టులో ఉన్న అంశాలను. దృష్టిలో పెట్టుకుని చేస్తాము. ఇంకా కన్సిడరేషన్‌లోనే ఉంది కనుక ఏమి ఉన్నాయో చెప్పలేము. తప్పకుండా ఆ అంశాలను దృష్టిలో పెట్టుకుని చేస్తాము.

శ్రీ పి. నాగేశ్వర రావు:– రిపోర్టు ఎప్పుడిచ్చారు? ఎప్పటి లోగా ఫైనలైజ్ చేస్తారు?

శ్రీ పి. రామచంద్రా రెడ్డి:– 10.4.1990లో రిపోర్టు సబ్మిట్ చేశారు. ఇది క్యాబినేట్‌కు వస్తే, వల్యూమనస్ బుక్ కనుక సబ్ కమిటీ వేశారు. ఈ దశలో ఆగింది.

శ్రీ పి. నాగేశ్వర రావు:– ఫైనల్ డెసిషన్ ఎప్పుడు తీసుకుంటారు?

శ్రీ పి. రామచంద్రా రెడ్డి:– అతి త్వరలో.

శ్రీ పి. నాగేశ్వర రావు:– త్వరలో అంటే ఎప్పుడు? వచ్చే సెషన్‌లో తీసుకుంటారా?

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– ప్రభుత్వం చాలా ఇంట్రెస్టెడ్. త్వరలో ఒక రూపం ఇస్తే తప్ప కార్పొరేషన్స్ నడవడం కష్టం అవుతుంది. కనుక త్వరలోనే చర్య తీసుకుంటాము.

పాలసేకరణ

28–

*2945–సర్వశ్రీ ఎన్. చంద్రబాబునాయుడు (కుప్పం), ఎల్. బి. డుక్కు (శృంగవరపుకోట):– పాడిపరిశ్రమాభివృద్ధి శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) జంటనగరాల్లెన హైదరాబాద్, సికింద్రరాబాద్‌లలో ప్రస్తుతము పాలకుగల గిరాకీ ఎంత; ఈ గిరాకీని తట్టుకొనుటకు ఏయో ప్రదేశాల నుండి పాలు సేకరింపబడుచున్నవి;

(ఆ) జంటనగరాలకు ఆ పాలను రవాణా చేయుటకు పాలీనా అగు వ్యయమెంత;

(ఇ) పాలను తేసుకొని వచ్చు రావాణా కంట్రాక్టరుల పేర్లేవి;

(ఈ) జంటనగరాల వినియోగదారులకు డబుల్ టోన్డ్ పాలను సరఫరా చేయుటను ఎపిడిడ్రిసి నిలిపివేసినదా; అయినచో, అందుకు కారణాలేవి?

పశుసంవర్ధన, మత్స్యశాఖమంత్రి (శ్రీ ఎస్. వెంకటరెడ్డి):– (అ) (ఆ) (ఇ) (ఈ) వివరణను సభా సమక్షంలో ఉంచడ మయింది.

నెల్లవారీ కార్డులు, ఇతర సరఫరాల నిమిత్తం పాలను సరఫరాచేసేందుకు అందే ఇండెంట్లను ఆధారంగా చేసుకొని హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాలలో రోజుకు సమాఖ్య దాదాపు 3.00 లక్షల లీటర్ల పాలను విక్రయిస్తున్నది. ఈ అవసరాలను తీర్చడానికిగాను మెదక్, నిజామాబాద్, కరీంనగర్, మహబూబ్‌నగర్, వరంగల్లు, ఖమ్మం, ఆదిలాబాద్ వంటి ఇరుగు పొరుగు జిల్లాలనుండే కాకుండ చిత్తూరు, కర్నూలు, ప్రకాశం గుంటూరు, కడప, నెల్లూరు, నల్గొండ, రంగారెడ్డి జిల్లాల పాలసేకరణ యూనియనుల నుండి పాలను సేకరించడం జరుగు తున్నది.

1989–90 సంవత్సరంలో పాలరవాణా చార్జీల క్రింద రూ. 1.61 కోట్ల మొత్తం ఖర్చు అయింది.

సమాఖ్య, జిల్లా పాల సరఫరా యూనియన్లు కలిగి యున్న టాంకర్లలో పాలను రవాణా చేయడమే కాకుండా కొన్ని యూనియన్లు కూడా జంటనగరాలకు పాలను సరఫరా చేయ డానికి రవాణా కాంట్రాక్టర్లను నియమిస్తున్నాయి. జిల్లా

యూనియన్లు నియమించిన రవాణా కాంట్రాక్టర్ల వివరాలు ఈ విధంగా ఉన్నాయి:

యూనియను పేరు	కాంట్రాక్టరు పేరు
1. ప్రకాశం యూనియను.	1. శ్రీ పి. భాస్కరరావు, మెస్సర్స్ ప్రగతి ఎంటర్‌ప్రైజెస్, ఒంగోలు.
	2. శ్రీ సి.ఆర్. గాంధీ, నిర్మల్‌నగర్, ఒంగోలు.
	3. శ్రీ పి. హరిబాబు, ఒంగోలు.
	4. మెస్సర్స్ దిగంబర ట్రాన్స్‌పోర్టు కంపెనీ, పూనా, మహారాష్ట్ర.
	5. మెస్సర్స్ గజానన పాల రవాణా సహకార సంఘం, పూనా, మహారాష్ట్ర.
2. నెల్లూరు యూనియను.	1. శ్రీ పి. హరిబాబు, ఒంగోలు. 2. మెస్సర్స్ గజానన పాల రవాణా సహకార సంఘము, పుణా, మహారాష్ట్ర.
3. చిత్తూరు యూనియను.	1. శ్రీ పి. భాస్కరరావు. మెస్సర్స్ ప్రగతి ఎంటర్‌ప్రైజస్, ఒంగోలు.

డబుల్ టోన్డ్ పాలను ఎక్కువగా సమాజంలోని నిరుపేద వర్గాలవారికి సరఫరాచేసే నిమిత్తం ఈ పాలను సమాఖ్య విక్రయిస్తూవుండేది. లీటరు ఒక్కంటికి ప్రభుత్వం ఇస్తున్న 0.30 పైసల సబ్సిడికి తోడుగా సమాఖ్యకు లీటరు ఒక్కంటికి 70 పైసలమేరకు అదనంగా ఖర్చు అవుతూవుండేది. అయితే సమాజంలోని నిరుపేద వర్గాలవారి కోసం ఉద్దేశించిన ప్రయోజనాలను వారు పొందడంలేదని, సమాఖ్య గణనీయమ్మైన మొత్తంలో ఖర్చును భరించవలసివస్తున్నదని సమాఖ్య సమీక్షలో కనుగొనడం జరిగింది. అందువల్ల డబుల్ టోన్డ్ పాల సరఫరాను ఆపివేయవలసిందిగా ప్రభుత్వం పాడిపరిశ్రమాభివృద్ధి సమాఖ్యకు ఆమోదం తెలియజేసింది. 10-5-1990 తేదినుండి ఆంధ్రప్రదేశ్ పాడిపరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య డబుల్‌టోన్డ్ మిల్క్ సరఫరాను ఆపివేసింది.

అయితే, తెలుగు బాలల క్షీర సంక్షేమ పథకం క్రింద మురికివాడలలో నివసిస్తున్న పిల్లల ప్రయోజనంకోసం డబుల్ టోన్డ్ పాలను సరఫరా చేయడం జరుగుతున్నది. రోజుకు 2.500 లీటర్ల పాలను సరఫరా చేయడం జరుగుతున్నది. ఇందు కోసం సమాఖ్య అదనపు ఖర్చును భరిస్తూనే ఉంది. ఇందుకోసం ప్రభుత్వం కూడా అవసరమైన సబ్సిడిని ఇస్తున్నది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:–అధ్యక్షా, డబుల్ టోన్డ్ మిల్క్ ఎందుకు ఆపేశారు. దీనివల్ల కామన్ మేన్‌కు ఇబ్బంది కలుగుతుంది. తిరిగి కంటిన్యూ చేస్తారా? అట్లాగే ట్రాన్స్‌పోర్టర్స్ అంటే కాంట్రాక్టర్లు లారీ ట్రాన్స్‌పోర్ట్ చేసినప్పుడు లారీకి 30 లీటర్ల పాలు ఫ్రీగా ఇస్తారనే వార్త పేపర్‌లో వచ్చింది. ఇది వాస్తవమా? ఎందుకు ఇస్తున్నారు. ఇప్పటి వరకూ డైయరీకి వచ్చిన నష్టం ఎంత? కారకులెవరు? ఏమి చర్యలు తీసుకుంటారు?

శ్రీ ఎస్. వెంకటరెడ్డి:– డబుల్ టోన్డ్ మిల్క్ 1988 మార్చిలో ప్రారంభించారు. అప్పుడు 2 లక్షల 20 వేల లీటర్లు సప్లయిచేశారు. 1989లో ఆ ప్రభుత్వమే 1,10,000 లీటర్లకు తగ్గించారు. దీనివల్ల అనుకున్న టార్గెట్ ఇవ్వలేని పరిస్థితిలో ఏ ఉద్దేశంతో ఇంప్లిమెంట్ చేశామో, అది చేయలేని పరిస్థితిలో తగ్గించుకుంటూ వచ్చారు. అదే దారిలో మేము కూడా తగ్గించాము. ఇక లారీకి 30 లీటర్లు వస్తుందన్నారు. ట్యాంకర్‌కి 14 వేల లీటర్లు, 10 వేలు, 9 వేల లీటర్లు వస్తాయి. ఏ పరిస్థితిలో ట్యాంకర్‌కి 14 లీటర్లు, 9 లీటర్లు, 19 లీటర్లకి తక్కువ రావడం జరగదు. అటువంటిదేమయినా ఉంటే ఫలానా దగ్గర నుంచి 30 వేల లీటర్లు వచ్చాయంటే ఫలానా చోటు అనేది స్పెసిఫిక్‌గా చెబితే చర్య తీసుకుంటాము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– నష్టాలకి కారణాలు చెబుతారా? ఉంటే చెప్పండి.

శ్రీ ఎస్. వెంకటరెడ్డి:– చంద్రబాబు నాయుడుగారికి పూర్తి వివరాలు ఇస్తాను. ప్రతి యూనియన్‌కు ఎంత నష్టం వచ్చింది, ఫెడరేషన్‌కు ఎంత నష్టం వచ్చింది అనే వివరాలు ఇస్తాము.

శ్రీ పి. అశోకగజపతి రాజు:– ప్రాపర్టీ ఆఫ్ ది హౌస్. వారికే ఇస్తే ఎట్లా?

శ్రీ ఎస్. వెంకటరెడ్డి:– సభాసమక్షంలో అన్ని వివరాలు ఉంచుతాను. చంద్రబాబునాయుడుగారు ప్రశ్న అడిగారు కనుక అట్లా చెప్పాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ఒక క్లారిఫికేషన్: ఈ నష్టాలు రావడానికి అధికారుల అవినీతి ఎక్కువగా ఉంది. మొత్తం డయిరీని లూట్ చేస్తున్నారు. ప్రభుత్వం కూడా చర్య తీసుకోవడంలేదు. ఎలక్షన్స్ పెట్టవలసి ఉన్నా, ఈ నాటికి పెట్టలేదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:– నష్టం గురించి అడిగారు కనుక వివరాలు అందిస్తామన్నారు. ఇంకా అడిగితే ఎట్లా? లేవ్ ఇట్ దేర్. అడగని ప్రశ్నలకి కూడా వివరాలు కావాలంటే ఎట్లా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– జవాబులో ఉంది. ఎల క్షన్స్ పెట్టలేదు. కనుకనే ఇవన్నీ జరుగుతున్నాయి. పెడతారా? లేదా? మొత్తం యూనియన్స్‌కి....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– నేను మ్మెక్ విత్‌డ్రా చేస్తాను. డబుల్ టోన్డ్ నుండి నష్టాలకు వచ్చారు. నష్టాల నుంచి ఎల క్షన్స్‌కి వచ్చారు. పరిమితం అవసరం లేదా? రెలవెన్సీ అవసరం లేదా?'

(ఇంటరప్షన్స్)

ఈ సమయంలో ఒక సప్లిమెంటరీకంటే మించి అడగరాదు. మీకు సమాచారం పంపుతామన్నారు. క్లారిఫికేషన్స్‌కి కూడా వీలులేదు.

ఆగ్రో సెంటర్ల ద్వారా ఎరువుల పంపిణీ

29–

*1751–సర్వశ్రీ బి. సుందరరామిరెడ్డి (ఆత్మకూరు), సి.వి. శేషారెడ్డి:– వ్యవసాయశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఆగ్రో సెంటర్ల ద్వారా ఎరువుల పంపిణీచేయు విధానము నిలిపివేసినారా;

(ఆ) అయినచో, ఈ ఎరువుల పంపిణీకై చేసిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఏవి?

వ్యవసాయశాఖ మంత్రి (శ్రీ జె.సి. దివాకరరెడ్డి):–

(అ) లేదండీ.

(ఆ) ఆ ప్రశ్నకు తావులేదు.

శ్రీ బి. సుందరరామి రెడ్డి:– ఈ ప్రశ్న ఆగ్రో సెంటర్స్ వాటి వ్యాపారాలను నిలిపివేయాలనుకున్న సందర్భంలో వేయడం జరిగింది. ఆగ్రో సెంటర్ మండలానికి ఒకటి ఉంది. ఇంకా అనేక పెద్ద పెద్ద గ్రామాలలో ఆగ్రో సెంటర్స్ కావాలని ఈనాడు నిరుద్యోగులు అనేక మంది కోరడం జరుగుతోంది. కాబట్టి మంత్రిగారికి తమద్వారా పిన్నవించుకొనేది మండలానికి ఒక ఆగ్రో సెంటర్ అనకుండా ఎక్కడ అవసరం అయితే అక్కడ వీటిని ఏర్పాటు చేసి దాని ద్వారా రైతాంగానికి ఎరువులు సులభంగా దొరికే ఏర్పాటు చేస్తారా? ఇప్పుడు ఆగ్రో సెంటర్స్ అన్నవి కేవలం ఎరువులకు పరిమితమయింది. అట్లా కాకుండా ఆగ్రో సెంటర్స్ రైతులకు సేవాకేంద్రాలుగా ఏర్పాటు చేసి దాని ద్వారా రైతులకు పెస్టిసైడ్స్, ఇతర కావలసిన ఇంప్లిమెంట్స్ అన్నీ కూడా అందుబాటులోఉండేలా చేయడానికి ప్రభుత్వపరంగా ఎటువంటి చర్యలు తీసుకుంటారు? అనేక ఆగ్రో సెంటర్స్ అక్కడ ఉన్న ఏజన్సీస్ ఎరువులు సక్రమంగా పంపిణీ చేయకుండా దుర్వినియోగం చేస్తున్నారు. జిల్లా హెడ్‌క్వార్టర్స్‌లో అక్కడికక్కడ అమ్ముకుంటున్నారు. సెంటర్స్ దగ్గరకు తీసుకువచ్చి ప్రాపర్‌గా డిస్ట్రిబ్యూట్ చేయడం లేదు. అట్లువంటి ఎన్ని సెంటర్స్ మీద ఎలిగేషన్స్ వచ్చాయి? దానిమీద ఎటువంటి చర్యలు తీసుకున్నారు?

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:– ఎక్కడ డిమాండు ఉంటే అక్కడ కొత్త సెంటర్స్ ఓపెన్ చేయడానికి అభ్యంతరం లేదు. క్వాలిఫైడ్ అభ్యర్థి ఉన్నప్పుడు ఇవ్వడం జరుగుతుంది. వారిచ్చిన సూచనలు తప్పకుండా ఆలోచన చేయడం జరుగుతుంది. ఈ సంవత్సరం మా దృష్టికి 9 కేసులు వచ్చాయి. ఈ 9 కేసులలో 4 కేసులు ఆయా ఏజెన్సీలను టర్మినేట్ చేయడం జరిగింది. ఇంకా రెండు కేసులలో యాక్షన్ ప్రోగ్రెస్‌లో ఉంది. మరొక కేసు సివిల్ సప్లయిస్ వారికి ఇవ్వడం జరిగింది. వారు అన్నట్లుగా ఆగ్రో సెంటర్స్ ఇంప్లిమెంట్స్ వాటి విషయం కూడా తప్పకుండా ఆలోచన చేయడం జరుగుతుంది.

శ్రీ డి. శివరామరాజు:– అధ్యక్షా, ...

శ్రీ ఎం. జానకీరాం:– అధ్యక్షా, ...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఇప్పటికే 10 గంటలయి పోయింది. వేరే ప్రశ్నలకు అవకాశం లేదు.

(అంతరాయం)

గత 6 సంవత్సరాలనుంచీ వస్తున్న సంప్రదాయం. అన్ని పార్టీల లీడర్లకు ఈ విషయం తెలుసు. ఒక్కరికి అవకాశం

ఇస్తే అందరూ అడుగుతారు కనుక ఎలా చేయడం సాధ్యమయ్యే పనికాదు. రూల్ను బ్రేక్ చేయకండి. బి.ఏ.సి.లో తీసుకున్న డెసిషన్ అందరూ ఫాలో కావాలి. సభ్యులు వేరే ఫారమ్లో ప్రశ్న వేయండి అవసరమయితే. దయచేసి అందరూ కూర్చోండి.

నెలసరి సీజను టికెట్ల రేట్ల తగ్గింపు

30–

*2804–శ్రీ సివాచ్ రామచంద్రరావు (తాళ్లరేవు):– రవాణా శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రరోడ్డు రవాణా సంస్థ, గ్రామీణ రూట్లలో నడుపు బస్సులలో నెలసరి సీజను టికెట్ల రేట్లు తగ్గించి, 20 రోజుల ఛార్జుని మాత్రమే వసూలు చేస్తున్న విషయము వాస్తవమేనా;

(ఆ) అయినచో, ఆ రేట్ల తగ్గింపువల్ల రోడ్డు రవాణా సంస్థకు ఎంతమేరకు నష్టము కల్గుచున్నది?

శ్రీ పి. సాంబశివరాజు:– (అ) ప్రశ్నకు సమాధానం ఔనండి. (ఆ) ప్రశ్నకు సమాధానం – 75 కి.మీ లోపల సివసిస్తూ నిత్యం ప్రయాణించే గ్రామీణ ప్రయాణీకుల సౌకర్యార్థం నెలవారీ సీజన్ టికెట్లు జారీచేయడం జరుగుతోంది. జారీ చేసిన టికెట్లను బట్టి నష్టం అంచనా వేయవలసి ఉంటుంది. ఈ సీజన్ టికెట్లు అసలు ఛార్జుపై 30 శాతం రాయితీ ఇవ్వబడుతోంది.

శ్రీ సివాచ్ రామచంద్రరావు:– ఈ ఏ.పి.ఎస్.ఆర్.టి.సి. సీజన్ టికెట్లు ఒక్కో ప్రాంతంలో ఒక్కో రకంగా ఇస్తున్నారు. హైదరాబాదులాంటి నగరాలలో సాధారణ ప్రజానీకానికి కానీ, ప్రభుత్వ ఉద్యోగులకు కానీ నెలవారీ సీజను టికెట్లు ఇస్తున్నారు ఈ విధానాన్ని ఇతర పట్టణాలకు కూడా వర్తింపచేస్తారా? హైదరాబాదు, విజయవాడ, విశాఖపట్నంలాంటి మహానగరాలలో, కార్పొరేషన్స్లో సిటీబస్లు ప్రవేశ పెట్టారు. అదేరకంగా రాష్ట్రంలో ఉన్న ఇతర పట్టణాలలో ఈ సిటీబస్లు ప్రవేశపెట్టే విధానం ప్రభుత్వ ఆలోచనలో ఉందా?

శ్రీ పి. సాంబశివరాజు:– ఈ బస్ కన్సెషన్ పాస్లు హైదరాబాదులో ఉన్నాయి. మఫిసిల్స్ ప్రాంతాలలో 30 శాతం కన్సిడరేషన్ ఇచ్చి, డీలక్స్, ఆర్డినరీ బస్లలో కూడా రాయితీ ఇవ్వడం అన్నది రెగ్యులర్గా ప్రయాణం చేస్తున్న వారికి

ఇవ్వడం జరుగుతోంది. విజయవాడ, విశాఖపట్నం రెండు చోట్ల ఆర్.టి.సి బస్సులు నడుస్తున్నాయి. మిగతా చోట్ల ఆర్.టి.సి. సిటీబస్‌లు వేయలేదు. అక్కడకూడా స్టూడెంట్ కన్సెషన్స్ ఇంకా రకరకాల కన్సెషన్ ఇస్తున్నాము. ఫిజికల్లీ హాండీకాప్డ్ వారికి, వారి ఎక్సకార్ట్సకూ, కార్పొరేషన్ ఎంప్లాయీలకూ, ఎన్.జి.ఓ లకూ ఇంకా కొంతమందికి ఇస్తున్నాము. కొంతమంది కన్సెషన్స్ ఇవ్వడంలేదని రిప్రిజంట్ చేయడం జరుగుతోంది. ఉదాహరణకు 75 కి.మీ. లోపల ఉన్నవాళ్లకు అంటే విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లో పనిచేసేవారు అనకాపల్లిలో ఉన్నా, విజయనగరంలో ఉన్నా ఇంకా ఎక్కడ ఉన్నా రావడానికి ఈ కన్సెషన్, రాయితీలు ఇవ్వడం జరిగింది.

విశేషాధికారముల సమస్య – భారత ప్రధాన న్యాయమూర్తిగారి వ్యాఖ్యను గురించి

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:– అధ్యక్షా, నేను ప్రివిలేజ్ మోషన్ ఇచ్చి ఉన్నాను. దాని విషయం ప్రస్తావించడం కోసం అనుమతి ఇవ్వాలని మళ్లీ రిమైండర్ పంపించి ఉన్నాను. నాలుగు రోజుల నుంచి ప్రివిలేజ్ మోషన్ ప్రస్తావించడానికి అవకాశం ఇవ్వలేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్‌కు సంబంధించిన విషయమే కదా!

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:– ప్రివిలేజ్ కమిటీకి రిఫర్ చేయమనీ ఇన్‌సిస్ట్ చేయను. ఎందుకంటే ఆయన గొప్ప వ్యక్తి. కనీసం మెన్షన్ చేసి ఫీలింగ్స్ ఎక్స్‌ప్రెస్ చేయడానికి అవకాశం ఇవ్వాలి. మన సభ హృదయానికి గాయం అయింది. బయటకు చెప్పుకునే అవకాశం ఇవ్వమని, నాకు అనుమతి నివ్వమనే కోరుతున్నాను. With due apologies to Sri Ranganadha Misra, Chief Justice of India, I want to express my views. ఇక్కడ 10.10 వి. హ్నాదరాబాదు గత నెలాఖరులో వచ్చినపుడు only judiciary is functioning అన్నారు. I am underlining the word 'only' Sir. Only judiciary is functioning అంటే Legislature and Executive are not functioning.అని దాని అర్థము వస్తుంది. అర్థమే కాదు direct hit on the Legislature and Executive. కాని ఎగ్జిక్యూటివ్‌ను ఈ సభ డిఫెండు చేయకూడదు.అది వాళ్లు డిఫెండు చేసుకోవాలి. Outside the Legislature – –

ఈ సభను మనం డిఫెండు చేసుకుంటూ మన హృదయానికి తగిలి నటువంటి బాధను వ్యక్తం చేసి అయినా బయట ప్రపంచానికి తెలియజేసుకోవలసినటువంటి బాధ్యత మన మీద ఉంది అని మనవి చేస్తున్నాను. Sir, it is a violation of Art. 212 of the Constitution అని కూడ నేను మనవి చేస్తున్నాను. లెజిస్లేచర్ ప్రొసీడింగ్సులో జుడీషియరీ జోక్యము పెట్టుకోకూడదు అని స్పష్టంగా ఉంది ఆర్టికల్ 212లో. కాని అసలు ఇది నాన్ ఫన్క్షనింగు అని చెబుతున్నారే గాని కనీసం మీ ప్రొసీడింగ్సు అయినా క్రొంతవరకు బాగా లేదు అని కూడ చెప్పకుండా అసలు ఈ లెజిస్లేచరే పన్క్షన్ చేయడంలేదు అని చెప్పినటువంటి భాష ఇది. ఇంకొకటి కూడ చెప్పారు, రంగనాథ మిశ్రాగారు. నేను చంద్రశేఖరుగారితో మాట్లాడినాను వారు నాతో ఏకీభవించలేదు అన్నారు. స్పీకర్ రబీరేతో మాట్లాడినాను it is a rebuke అని వారు అన్నారు. It is a rebuke అని నేను కూడ అంటున్నాను. సర్. పార్లమెంటుమీద లెజిస్లేచర్సు మీద ఇటువంటి తీవ్రమైన్న ప్రతతిస్పందన జుడీషియరీ ఎసంబ్లీని తిడుతూ; ఎసంబ్లీ జుడీసియరీని తిడుతూ ఉంటే ఈ పార్లమెంటరీ డెమోక్రసీ పతనం అయిపోతుంది. మన హృదయానికి, రంగనాథ మిశ్రాగారు చెప్పినటువంటి భాష హృదయంలో బాణాలుగా గుచ్చుకున్నాయి. ఈ సభలో ఉన్న ప్రతి ఒక సభ్యుడికి అని నేను మనవి చేస్తున్నాను. I am not requesting you to refer this matter to the Privileges Committee. ఎందుకని అంటే ఆయన భారతదేశంలో అతి ఉన్నత న్యాయస్థానానికి అధినేత కాబట్టి నేను అటువంటి పని కోరడంలేదు కాని, మన బాధ ఆయన అర్థము చేసుకుని వీలుంటే ఇంతకు ముందు స్క్రిప్టులమీద ఆయన చేసిన వ్యాఖ్య ఏ విధంగా ఉపసంహరించుకున్నారో ఆ విధంగా ఉపసంహరించుకుంటే బాగుంటుందని వారికి చేతులు ఎత్తి నమస్కరించి విజ్ఞప్తి చేస్తున్నాను. సర్, దాని కంటిన్యుయేషన్ సర్. అటువంటి వారినే వ్యాఖ్యానించడానికి మనం అవకాశం కల్పించకుండా ఉండాలి అంటే ఎసంబ్లీ సెక్రటేరియట్‌ను అటానమస్ చేయాలని నేను మనవి చేస్తున్నాను. మవులంకర్‌గారు కూడ ఆనాడు అన్నారు. Speaker of the Lok Sabha ప్రతిదానికి ఎగ్జిక్యూటివ్ మట్టూ తిరగాలి అంటే పార్లమెంటరీ డెమోక్రసీ పతనం అయిపోతుంది అన్నారు. ఈనాటి పరిస్థితి ఏమిటి? అటానమీ లేదు; లెజిస్లేచర్ సెక్రటేరియట్‌కి. ప్రమోషన్ కావాలి అన్న, మరొకటి కావాలి అన్న సర్వీసెస్ మేటర్సు అంతా ఎగ్జిక్యూటివ్––

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీరు చాల హెల్ డిగ్నిఫైడు మేటర్ మెన్షన్ చేశారు. మళ్లీ దానిని డీవియేట్ అయి ఇంకొక దానికి పోతున్నారు.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి:– లేదు సర్, దాని కంటిన్యుయేషన్. In continuation of that – అందువల్ల నేను కోరుతూ ఉన్నాను. ఇప్పుడు వాళ్ల ఆరోపణని అటువంటి వాటిమీద మనం ఇటువంటి పొరబాటులో ఉన్నాము కాబట్టి జరుగుతూ ఉంది precincts of the House మీ చేయి దాటిపోయింది అని కూడ నేను మనవి చేస్తున్నాను. మా హక్కులను కాపాడాల్సిన బాధ్యత మీకు ఉంది. రెండునిమిషాలలో ముగిస్తాను. వ్యక్తిగతంగా నేను ఎవరిమీద ఆరోపించడం లేదు. మా హక్కులను కాపాడుకోవాలి అంటే ఈ

మా హక్కులను కాపాడుకోవాలి అంటే ఈ precincts of the House.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఈ విషయం మెన్షన్ చేయడానికి నేను ఇచ్చినాను. మీరు క్లియరుగా ఇచ్చారు. మీరు ఇదివరకు మెన్షన్ చేశారు. It does not go into records. I am not allowing.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి:– ఎందుకు అవరోధం కల్పిస్తున్నారు? ఈ ప్రివిలేజ్ ఆఫ్ ది హౌస్ మీ చేయి దాటిపోతుంది.

Mr. Deputy Speaker:– అంటే It does not go into record. I did not allow you to speak...

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి:– ఏ నోటీసు ఇస్తే మీరు ఎలా చేస్తారో చెప్పండి.

Mr. Deputy Speaker:– It does not pertain to the Privilege motion.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి:– ఇంకో ఏ రూపంలోను మీరు నోటీస్ ఎలా చేయలేదు. Ravindranath Chowdary was murdered. It was not admitted. దానిని కూడ ఎడ్మిట్ చేయలేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఇక వదిలి వేయండి. ఒక సభ్యు మెంటరీకి మించి ఇవ్వము అని చెప్పి తెలుసు కదా.

శ్రీ డి.కె. సమరసింహా రెడ్డి (గద్వాల్):– అధ్యక్షా, I am not intervening.

విశేషాధికారముల సమస్య – భారత ప్రధాన న్యాయమూర్తిగారి వ్యాఖ్యను గురించి.

Mr. Deputy Speaker:- I have to calrify the statement made by Sri N. Srinivasul Reddy.

Sri D.K. Samarasimha Reddy:- Sir, అయితే ఇప్పుడు మీరు క్లారిఫై చేస్తారా?

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- అవును. నేను క్లారిఫై చేస్తాను. ఇప్పుడు శ్రీనివాసులరెడ్డిగారు ఒక ప్రెస్ కటింగు ఎన్‌క్లోజుచేసి వారు ఒక ప్రివిలేజి మోషన్ ఇచ్చారు. సుప్రీమ్ కోర్టు చీఫ్ జస్టిస్‌గారు మాట్లాడుతూ only Judiciary is functioning democratically అని చెప్పి- -

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి:- డిమోక్రాటికల్లి అని అనలేదు. దయచేసి చూడండి నేను పంపించిన ప్రెస్ కటింగు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- సరే ఎట్లా అయితే మీరు పంపిన ప్రెస్ కటింగు మీద కూడ నేను రికార్డు తెప్పించి థరోగా నేను స్టడీ చేశాను. సీరియస్‌గా చేశాను."only judiciary is functioning democratically" అని ఉంది.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి:- లేదు సర్ చూడండి. దయచేసి చదవండి.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇప్పుడు ఆ ఫైలు నా దగ్గర లేదు. ప్రెస్ కటింగు చదివాను. వారి నోటీసు చదివాను.

శ్రీ కె. విద్యాధరరావు:- అది చదివి రూలింగు రేపు ఇవ్వండి.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- నేను చదివింది ఏమిటంటే only judiciary functioning అది నేను ప్రియిమ్ మినిష్టర్‌కి మెన్షన్ చేశాను; He did not agree. స్పీకర్‌కి చేశాను. You are rebuking the Parliament అన్నారు. ఇన్‌ఫరెన్సు అట్లా ఉందికాని, డైరెక్టుగా సీరియస్‌గా అనడం లేదు. ఏదో మోటివ్ ఎట్రిబ్యూట్ చేస్తున్నట్టుగా కనబడదు. అది ఏదో జోక్యులర్‌గా అన్నట్టుగా కనబడుతూ ఉంది. ఆ మెన్షన్ లేదు అని అనడంలేదు. ఏది ఏమ్మైనా ఫ్రా డిగ్నిటరీ కాబట్టి జుడిషియరీతో సంబంధించిన వ్యవహారం కాబట్టి మళ్లీ నేను ఒకసారి పరిశీలించి రేపు రూలింగు ఇస్తాను.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:-వినకుండా రూలింగు ఎట్లా ఇస్తారండి తమరు? The issue that has been raised by him is very relevant. Let us express our views. గౌరవసభ్యులు వ్యక్తపరిచే అభిప్రాయం మీరు విన్న తరువాత తమరు రూలింగు ఇవ్వవచ్చు. Because using the word 'jockular' is not good since all of us have come from that field. అధ్యక్షా, మీరు న్యాయశాస్త్ర కోవిదులు. భారత రాజ్యాంగాన్ని చదివారు. కాన్‌స్టిట్యూషన్‌లో పార్టు 4, పార్టు 5, పార్టు 6 తీసుకున్నప్పుడు, పార్టు 5లో చాప్టర్ 2 మరియు 4 deal with Parliament as well as Supreme Court and Chapter 3 and 5 deal with State Government and the High Court. You have to read both the Chapters in conjunction with the judgment that has been rendered by the Supreme Court in KESAVANANDA BHARATHI CASE. ఇవి రెండింటిని చూసుకుని ఉన్నప్పుడు ఈ రోజు సుప్రీమ్ కోర్టు చీఫ్ జస్టిస్ ఇచ్చినటువంటి నిర్వచనం; వారు ఇచ్చినటువంటి అభిప్రాయం ఒకసారి జాగ్రత్తగా ఆలోచిస్తే-You cannot expect the Chief Justice to make such a statement. With due respect to the Chief Justice, the State Legislature or the Parliament has been brought into existence by virtue of Constitution. A special line of distinction has been drawn and it has been clearly defined under the provisions of the Constitution. Under such circumstances, the statement of the Chief Justice that only the judiciary is functioning.... all of us should express our views and the temperament of the people who have been elected by the people directly to the House as well as the opinion of the House must be communicated to the Chief Justice so that he may come forward. I request the Minister for Legislative Affairs to take up the issue and move a resolution.

Sri K. Vidayadhara Rao:- I entirely agree with him. In continuation of what Mr. D.K. Samarasimha Reddy has said, I may be permitted to say that the very words or

the statement made by the Chief Justice is definitely making the Constitution itself a mockery. I request that the Minister for Legislative Affairs to move a resolution appealing the President of India to see that the Chief Justice of India should correct his statement in the interest of the constitution, otherwise, he is making the constitution itself a mockery.

Mr. Deputy Speaker:- We will consider it.

10.20 ఉ. Sri D.K. Samarasimha Reddy:- It goes to the extent of the functioning and the very existence of the House and we are all involved. తమాషా చేయడానికి అసెంబ్లీకి వస్తున్నామా? లేక ప్రజాధనం టి.ఏ., డి.ఏ.లు తీసుకోడానికి వస్తున్నామా? అనేది ఆలోచించాలి.

Mr. Deputy Speaker:- Allright.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- శ్రీనివాసులురెడ్డిగారు చెబుతున్న దానిని బట్టిచూస్తే జుడీషియరీ తప్ప మిగిలినవాళ్లు సక్రమంగా పనిచేయడంలేదని వ్యక్తం అవుతోంది. దీనిని మనం భరించడమా; లేక సర్దేనది కాదని తేల్చడమా, ముఖ్యం కాబట్టి మనం తెలియబరచాలి. మమ్మలను కించపరిచే ప్రయత్నం చేశారని చెప్పాల్సిన అవసరం ఉంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అవకాశం కల్పించడమే కాదండి. జోకులర్ వే అని తీసేశారు. దీ జోకులర్ వే అని అనడం సర్దేనది కాదు. కేవలం ఒకటి మాత్రమే ఫనిచేస్తుంది అని చెప్పడం మిగిలినవి పనిచేయడంలేదని అర్థం వస్తుంది. తప్పని సరిగా ఈ విషయాన్ని దృష్టిలోకి తీసుకోవాలి. శాసనసభలో తీర్మానం చేయాలని మీ దృష్టికి తెస్తున్నాను. మీరు స్వల్ప విషయంగా తీసుకోవడం బాగాలేదు.

Mr. Deputy Speaker:-I agree. It pertains to the entire House. I agree with you.

శ్రీ కె. విద్యాధరరావు:- వారి మీద ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంటుందో తెలియజేయాలి.

భారత ప్రధాన న్యాయమూర్తిగారి
వ్యాఖ్యను గురించి.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- దానిని గురించి టైమ్ ఎలాట్ చేద్దాము.

శ్రీ ఎం. ఓంకార్:- టైమ్ పెట్టిన దాని గురించి సభ తరుఫున తీర్మానంచేసి ఆమోదానికి పంపడం మంచిది.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- చిన్న యిబ్బంది ఏమిటంటే ఆ ఫైల్స్ యింటిదగ్గర పెట్టి వచ్చాను. యిక్కడ లేవు.

శ్రీ ఎం. ఓంకార్:- ప్రివిలేజ్ మోషన్ అయితే ఫైల్‌చూసి రూలింగ్ యివ్వాల్సిన అవసరంలేదు. సభవైపు నుంచి యిక్కడ తీర్మానం ఆమోదించి పంపాలి. సభానాయకుడిని ఒకటి ప్రవేశ పెట్టమనండి.

శ్రీ ఎన్ జనార్ధనరెడ్డి:- నేను కూడా వార్తలలో ఈ వార్త చదివాను. బహుశా ఆరోజే వారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. కానీ నేను వారిని కలిసినప్పుడు కూడా టేప్ రికార్డర్ ముందు పెట్టారు. ఆ ఉపన్యాసం టేప్ అయిందేమో కనుక్కుంటాను. ఏమైనదో తెలుసుకొని దానిని గురించి నిర్ణయానికి వస్తే మర్యాదగా ఉంటుంది. ఎందుకంటే, ఆయన కూడా ఉన్నత స్థానంలో ఉన్న వ్యక్తి కాబట్టి మనం తెలుసుకొని తరువాత ఈ మోషన్ చేయడానికి వీలుంటుంది అని చెబుతున్నాను.

శ్రీ ఎం. ఓంకార్:- వారు ప్రత్యక్షంగా విన్నారు. మళ్లీ టేప్ రికార్డర్‌లో ఉన్నదో లేదో చూడవలసిన అవసరం లేదు. దీనికోసం టైమ్ తీసుకోవలసిన అవసరం లేదు.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- చేద్దాము, అన్నివైపుల నుంచి కన్‌ఫర్మ్ చేసుకొని చేద్దాము.

శ్రీ ఎం. ఓంకార్:- సమస్యను కన్‌ఫర్మ్ చేసుకోడానికి సందేహాలు అవసరంలేదు.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- నేను చదివిన గుర్తు ఏమిటంటే "ఓన్లీ జుడీషియరీ ఈజ్ ఫంక్షనింగ్ డెమొక్రటిక్‌ల్లీ" శ్రీని వాసులురెడ్డిగారు "డెమొక్రటిక్" అనే మాట లేదంటున్నారు. ఈ రకంగా ఏదో వేగ్ విషయాన్ని పట్టుకొని తీర్మానం చేద్దామని అంటే ఎట్లా?

Sri Nallapureddi Srinivasul Reddy:-What transpired between the Chief Justice and the

Chief Minister is immaterial here. వాళ్లిద్దరి మధ్య జరిగిన సంభాషణతో ఈ ప్రొసీడింగ్స్ ఆగడానికి వీలు లేదు. అదేదో ప్రైవేట్ టాక్స్‌లో జరిగిన విషయం అక్కడెక్కడో యింట్లో టేప్ రికార్డర్ తప్పించి యిక్కడ వినే ప్రశ్నలేదు.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– ధయచేసి కూర్చోండి.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి:– దయచేసి వినండి. ఇంత వయస్సు వచ్చిన తరువాత నన్ను ఆ విధంగా అంటే నాకు హృదయంలో గుచ్చుకున్నట్లు ఉంది. నేను 19 సంవత్సరాల నుంచి శాసనసభలో ఉన్నాను. ఇంపార్టెంట్ యిస్యూ మాట్లాడుతుంటే ఇది న్యాయమా అని మీకు అపీల్ చేస్తున్నాను. జోకులర్ అంటున్నారు. టాకింగ్ రాట్ అంటున్నారు. యు మస్ట్ బిహేవ్ ఏజ్ ఎడ్యుకేటెడ్ మ్యాన్ అంటున్నారు. ఈ విధంగా మాట్లాడడం న్యాయంకాదు. మీరు న్యాయాన్ని చదివినవారు. న్యాయవేత్తలు, సభ్యులను ఈ విధంగా *** బాగాలేదు. మీరంటే నాకు గౌరవం ఉంది. ఒకప్పుడు మీరు నాకొలీగ్‌మేట్ కూడాను.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:– ఇప్పుడు గౌరవసభ్యులు శ్రీనివాసుల్ రెడ్డిగారు చెప్పినట్లు నా ప్రైవేట్ టాక్ గురించి కాదు. సాంప్రదాయం ఉంది. నా ప్రైవేట్ టాక్‌లోనే వారు టేప్ రికార్డర్ పెట్టగా, వారి ఉపన్యాసంలో కూడా పెట్టి ఉంటారు. దానిని చూడ్డానికి ప్రైవేట్ టాక్ గురించి నేను చెప్పిందిది. వారు అర్థం చేసుకోవడం లేదు. ఎక్కడ అయితే ప్రసంగం చేశారో అక్కడ తప్పకుండా టేప్ రికార్డర్ పెట్టి ఉంటారు. అది తెప్పించి, మీరు, ప్రతిపక్ష నాయకులు వినండి, తరువాత నిర్ణయానికి పత్రికల్లో వచ్చింది కండెమ్ చేయలేదు అనడం, ఇకపోతే ఆయన చీఫ్ జస్టిస్‌గా కాబట్టి ఆ లిమిట్ యివ్వడానికి స్కోప్ ఉంది.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– ఇక వదిలివేయండి. ఆ యిస్యూ క్లోజ్ చేయబోవడం లేదు.

(అంతరాయం)

శ్రీ ఎం. ఓంకార్:– ఆయన ఈ రకమైన వ్యాఖ్యచేశారా లేదా, డెమొక్రసీ అన్నా లేకున్నా తీవ్రమైన, ఆక్షేపణీయమైన విషయం. మనకై అన్నాడు అనడానికి ఆధారం లేదు. చంద్రశేఖర్ ప్రైమ్ మినిస్టర్‌గారి దృష్టికి రావడం వారు, కూడా

*** Expunged as ordered by the chair.

దానిని ఖండించడం, లోకసభ స్పీకర్‌గారి దృష్టికి రావడం, వారు కూడా దానిని ఖండించడం జరిగింది.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇక్కడ దానికి ఎన్‌క్లోజ్ చేసిన దాని ప్రకారం పేరుకూడా డిఫరెంట్‌గా ఉంది. చంద్రశేఖర్ కాదు. మనం వేగ్‌గా పోయేకంటే.....

-శ్రీ ఎం. ఓంకార్:- నా అభిప్రాయం ప్రకారం కాలయాపన చేయడం అనవసరం. ఉన్న దానిని ఆధారం చేసుకొని చేయడం సరిపోతుంది.

శ్రీ కె. ప్రభాకరరావు (అమలాపురం):- శ్రీనివాసులు రెడ్డిగారు 'స్లిప్ ఆఫ్ టంగ్' అయివుండవచ్చు. బహుశా వారు ఉద్దేశపూర్వకంగా అని వుండకపోవచ్చు. మీరు *** అని. స్లిప్ ఆఫ్ టంగ్ అయివుండవచ్చు. ఒకవేళ ప్రొసీడింగ్స్‌లో ఎంటర్ అయితే దానిని expunge చేయమని కోరుతున్నాను.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- నేను expunge చేస్తున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అందరినీ *** అనేది మా అందరి ఫీలింగ్ కూడా.

Mr. Deputy Speaker:- I can't help.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి:- 1972లో శాసన సభకు వచ్చినప్పుడు ప్రభాకరరావుగారు మీరు గట్టిగా మాట్లాడాలి, నోటినిండి మాట్లాడాలి అని పాఠాలు నేర్పించారు. ఆయన కూడా నాక్కాన్‌సమేటే.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు (పుత్తూరు):-అధ్యక్షా 10-30
ముఖ్యమంత్రిగారు ఏమన్నారంటే మా పెర్సనాలిటీ టాక్ టేప్‌చేశారు. ఉ.
ఆయన ప్రసంగం టేప్‌చేసి ఉండవచ్చుననే. పత్రికలలో వచ్చిన తరువాత యిప్పటి దాకా చీఫ్ జస్టిస్ ఎటువంటి ఖండన యివ్వలేదు. చాలా రోజులు అయింది, ఆయన దృష్టికి పత్రికలలో వచ్చిన విషయం పోయి ఉండవచ్చు. వారు కండెమ్ చేయలేదు. ఇదివరలో వారు మహిళల గురించి స్టేట్‌మెంట్లు యిస్తే, తరువాత విత్‌డ్రా చేసుకున్నారు. ఇప్పుడు మనం చేసేది అపీల్. వారిని తిట్టడంలేదు. ఈ విధంగా పత్రికలలో వచ్చింది, యీ విధంగా పత్రికలలో వచ్చింది మీరు కండెమ్ చేయండి అని

*** Expunged as ordered by the chair.

అడుగుతున్నాము అడిగినంత మాత్రాన తప్పు ఏమి ఉంది, మనము వారిని ఏమ్నెనా యిన్సల్ట్ చేస్తున్నామా? కాలయాపన లేకుండా ఒక రిజల్యూషను చేస్తే బాగుంటుంది. 26వ తేదీ వరకే అసెంబ్లీ ఉంటుంది. ఎప్పుడు పెడుతారో తెలియదు. ఈ లోపల దానికి రెలవెన్స్ పోతుంది. ఇప్పుడు ఒక రిజల్యూషను పెట్టాలని రిక్వెస్ట్ చ.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– త్వరగా వచ్చేట్లు చేద్దాము.

శ్రీ జి ముద్దుకృష్ణమనాయుండు:– టేప్ వారి వద్ద ఉంది, యిక్కడ అసెంబ్లీకి తీసుకురావాలంటే....

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– టేప్ ఉంటే మరీ మంచిది, తెప్పించి చేద్దాం. టేప్ ఉన్నా లేకపోయినా చేద్దాం.

శ్రీ జి. ముద్దకృష్ణమనాయుడు:– మన అసెంబ్లీకి సిగ్గుచేటు అయిన విషయంగా వారు కామెంట్ చేశారు.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– మన ఒక్క అసెంబ్లీకాదు, ఇండియాలో ఉన్న అసెంబ్లీలకు; పార్లమెంటుకు సంబంధించిన యిస్యూ. దయచేసి దానిని అక్కడ వదిలివేయండి. థ్యాంక్యూ వెరీ మచ్ ది డే కంటిన్యూ చేయాలనుకుంటున్నాము యివాళ సెషన్.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:– అధ్యక్షా, చాలా మంది సభ్యులు మాట్లాడారు. వారు మాట్లాడింది పత్రికలలో వచ్చింది. వారు మాట్లాడినప్పుడు లోకల్ పేపర్స్ ప్రింటుచేసి ఉంటాయి. ఇఫ్ యిటీజ్ ఎ ఫ్యాక్ట్ – ముఖ్యమంత్రిగారు అన్నట్లుగా మనం ఆలోచించి రిజల్యూషన్ చేద్దాం, ఇవాళ జరిగిన దాని మీద రేపు రీయాక్షను వస్తుంది, ఒకవేళ విత్‌డ్రా అయిపోతుందేమో, దానిని పరిగణలోకి తీసుకోవచ్చు. వారు అత్యున్నతమైనటువంటి స్థానములో ఉన్నారు.

Mr. Deputy Speaker:– Please leave it there. పిటిషన్ యిచ్చేవారు ఎవరైనా ఉంటే యివ్వండి.

అర్జీల సమర్పణ

(1) వృత్తివిద్యా పాఠశాలలోని ఉపాధ్యాయుల పార్ట్‌టైమ్ పరిగణన గురించి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– అధ్యక్షా, రాష్ట్రములో ఉన్న 345 వృత్తి విద్యా పాఠశాలలో పనిచేయడానికి ఉపాధ్యాయులుగా

ఎంపిక అయిన వారిని పార్టిసిపేట్ చేయడం వారిగా పరిగణించడం, ఎండాకాలములో సెలవుల్లో వారిని టర్మినేట్ అన్యాయం అయిన విషయము. వారు తమ ద్వారా శాసన సభకు పిటిషను సమర్పించుకున్నారు. దయచేసి దీనిని పిటిషన్ కమిటీకి పంపించాలని కోరుతున్నాను.

(పిటిషను అధ్యక్షుల వారికి అందజేశారు)

(2) నర్సాపురం నియోజకవర్గములో పోలీసుదాడుల గురించి.

శ్రీ సివాచ్. విఠల్‌రెడ్డి:– అధ్యక్షా, నర్సాపురం నియోజక వర్గములో పోలీసు వారు కమ్యూనిస్టు పార్టీ సభ్యులపైన, సానుభూతిపరులపైన గ్రామాల్లోకి విపరీతమైన దాడులు చేస్తున్నారు. ఇండ్ల దర్వాజలు పగులగొట్టి ఇండ్లలో జొరబడి విపరీతంగా దెబ్బలు కొడుతున్నారు. పిటిషనును పంపిస్తున్నాను. లక్ష్మిపురం గ్రామములో ప్రజాకంటకుడు ఎస్.ఐ. కృష్ణయ్య శివంపేట ఎస్.ఐ. శ్రీ ఖాన్, నర్సాపురం సి.ఐ., జన్నారం ఎస్.ఐ. మిగతా పోలీసు సిబ్బంది మారణాయుధాలు ధరించి 13.3.91 నాడు రాత్రి 12 గంటలకు ఇండ్ల దర్వాజలు పగుల గొట్టి చెన్నపరెడ్డి, మధుసూధన్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి గార్లను, శ్రీమతి మరియూ, శ్రీమతి లక్ష్మి, శ్రీమతి కౌసల్య గార్లను విపరీతంగా దెబ్బలు కొట్టారు. దాని పర్యవసానంగా వారు లేచే పరిస్థితి కూడ లేదు. చిన్న గొట్టిముక్కుల గ్రామములో శ్రీమతి రసూల్ బీ, శ్రీమతి రాజమ్మ, శ్రీమతి లక్ష్మిలను కూడా రాత్రి 12 గంటలకు ద్రర్వాజాలు పగలగొట్టి విపరీతంగా దెబ్బలు కొట్టారు, తీర్మలాపురం గ్రామములో నర్సింహారెడ్డి మొదల్నెన వారిని కొట్టారు.

మిషన్ డెప్యూటీ స్పీకర్:– విఠల్‌రెడ్డి గారు, పిటిషన్ వున్నవి అన్ని చదవడానికి లేదు.

శ్రీ సివాచ్. విఠల్‌రెడ్డి:– ఈ పిటిషనును పిటిషను కమిటీకి పంపించాలని మనవి చేస్తున్నాను. ప్రత్యేకంగా గౌరవనీయ ముఖ్యమంత్రి గారికి స్నేహితుడిగా, శ్రేయోభిలాషిగా ఒకటి చెబుతున్నాను. కమ్యూనిస్టు పార్టీ సభ్యులను, సానుభూతి పరులను విపరీతంగా కొడుతున్నారు. ముఖ్యమ్మంత్రి గారు స్పెషల్‌గా ఎవరిన్నెనా అధికారులను పంపించి చర్య తీసుకోవాలని, వారిని వెంటను సస్పెండు చేయాలని కోరుతున్నాను. ఈ పిటిషనును తమకు అందజేస్తున్నాను.

(పిటిషనును అధ్యక్షుల వారికి అందజేశారు)

3. పాలలో కల్తీ గురించి.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు:– అధ్యక్షా, నేను తమకు 15 నాడు మిల్క్ ప్యాకెట్స్‌ను పంపించాను – అడల్టరేషను వుందని – డేయిరీ డెవలప్‌మెంట్ వారు హైదరాబాదులో సప్లయిచేసేవి – లారీలో అవి మూడు గంటలకు వస్తాయి. మధ్యలో సిలండిద్వారా మంచి మిల్క్‌ను లాక్కొని వాటిలను ఎక్కిస్తున్నారు. హైదరాబాదు అంతా అడల్టరేషన్ జరుగుతున్నది. తమకు సాంపిల్‌గా ప్యాకెట్స్‌ను పంపించాను మొన్న.

మిష్టర్ డిప్యూటి స్పీకర్:– వాటిని ఎగ్జామిన్ చేయమని ఆర్డరు వేశాము.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు:– ప్రభుత్వం నుండి ఏమి రిపోర్టు వచ్చింది, ఏమి చర్య తీసుకున్నారో దయచేసి మంత్రి గారు చెప్పాలి. ఈ పిటిషనును పంపిస్తున్నాను. దీని మీద చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

మిస్టర్ డిప్యూటి స్పీకర్:– చర్య తీసుకొవాలని పంపించడం జరిగింది.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు:– మూడు లక్షల లీటర్లను హైదరాబాదులో డిస్ట్రిబ్యూట్ చేస్తున్నారు.

మిష్టర్ డిప్యూటి స్పీకరు:– నాయుడు గారు, జీరో అవర్ అని చెబుతున్నారా?

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు:– పిటిషను పంపిస్తున్నాను.

మిష్టర్ డిప్యూటి స్పీకర్:– మీరు లెటరు వ్రాసి పంపిస్తే పిటిషను ఎట్లా అవుతుంది? పిటిషను అంటే అట్లా కాదు, మీకు తెలుసు, పిటిషను అంటే ఎట్లా వుండాలో – Petion must pertain to some parties and public.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు:– పబ్లిక్ యిచ్చిందే మీకు పంపిసున్నాను.

(అధ్యక్షుల వారికి పిటిషను అందజేశారు)

సభా కార్యక్రమము

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, బి.ఎ.సి.లో మనము అనుకున్న ప్రకారం జరగడంలేదు. I want to bring it to your kind notice. బి.ఎ. బి.ఎ.సి.లో డిస్కషను పెట్టినపుడు మేము. ప్రతిపక్షాల వారందరము కలసి తమ సమక్షములో ముఖ్యమంత్రి గారి దృష్టికి తెచ్చాము. 304 క్రింద ప్రాధమంగా యీ రాష్ట్రములో ఎన్నడూ కనీ వినీ ఎరగని రీతిలో కమ్యూనల్ రయట్స్ జరిగాయి. దానిని ఫస్ట్ తీసుకొవాలని, దానిని ఫస్ట్ పోస్ట్ చేయాలని తమ దృష్టికి తెచ్చాము, తమరు పోస్ట్ చేస్తామన్నారు. కూడా. తీరా, మొదటి రోజు అంటే నెక్స్ట్ డే అన్నారు. నాలుగు రోజులు అయింది. కమ్యూనల్ రయట్స్ గురించి పోస్ట్ చేయకుండా వున్నారు. అతి ముఖ్యమ్మెనటువంటి విషయం. దాని గురించి అవకాశం యివ్వలేదు. ఇవాళ ఎజెండా మాస్తే - ప్రభుత్వం యిరకాటములో పడుతుందనే వుద్దేశముతో - రెంట చింతల పంచాయతీ వుంది. సేట్ యిచ్చారు.. There is also a general question --most important issues drawing attention of the people. మోస్ట్ యిం పార్టెంటు యిస్యూ - స్నెడ్టాక్ అయిపోతుంది. It is concerned with the welfare of all the people దానికి అవకాశం యివ్వాలి. ఈ రోజు 304 ఒకటే పోస్ట్ చేశారు, వెంటనే దీనిని పోస్ట్ చేయండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- ఇవాళ ఒకటే ఎందుకు పోస్ట్ చేశామంటే, మొన్నటి నుండి పోస్ట్పోన్ చేసినవి పోస్ట్ చేశాము. ఇవాళ ట్వాఅవుట్ ది డే కూర్చున్ని మనం కంటిన్యూ చేస్తే తప్ప యివాళ బిజినెస్ క్లోజ్ చేయలేము. మీరు మెన్షన్ చేసిన కమ్యూనల్ రయట్స్ విషయం.. It is a major issue happened three months age. Directly it does not attract the rule 304 now. టైము పాయింట్ ఆఫ్ ఫ్యూ చూసుకున్నా, 304, అంటే 20, 30 నిమిషాల్లో ముగించవలసి వుంటుంది. అంత తొందరగా ముగించ లేము. షార్ట్ డిస్కషన్ పెట్టుకుంటే బాగుంటుంది. It is a major issue. I agree with it and it is an important issue.

శ్రీ కె. విద్యాధరరావు:- కమ్యూనల్ వయలెన్స్ నవంబరులో జరిగిందన్నారు. ద దాని తరువాత యిదే ఫస్ట్ సెషన్. అతి ముఖ్యమ్మెనటువంటి విషయం. ఎంతో మంది మరణించారు ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల. ఒకవ్వేపు ముఖ్యమంత్రి గారు సేటుమెంటు యిచ్చారు.. విజయవాడ నుండి గూండాలు వచ్చి దాడి చేశారని.....

Mr. Deputy Speaker:- Please don't go into the subject. You have gone through the subject during the discussion on the Governor's speech very elaborately. Now you need not mention on that subject. Certainly I will give an opportunity and place it before the B.A.C., on 19th. You yourself decide, to be taken as Short Discussion.

10.40 ఉ. శ్రీ కె. విద్యాధరరావు:- అది కాదు అధ్యక్షా.

Mr. Deputy Speaker:- Already 50 members have given their names. Because of the heaviness of the matter, I thought - It is proper to have a short discussion on that. మనం దానికి 304లో న్యాయం చేయలేము.

శ్రీ కె. విద్యాధరరావు:- మేము దానిని పోస్ట్ పోన్ చేయమని రిక్వెస్ట్ చేస్తాము, పోస్ట్‌పోనింగ్ ఇస్తామని చెప్పారు. మీరు శుక్రవారం పోస్ట్ పోన్ చేస్తామని నాతో చెప్పారు. 304 క్రింది రేపటికి పోస్ట్ పోన్ చేస్తున్నాము, ప్రభుత్వం సిద్ధంగా ఉందని సెక్రటరీగారు వచ్చి నాతో స్వయంగా చెప్పారు.

శ్రీ పి. నాగేశ్వర రావు:- అధ్యక్షా, రేపు పోస్ట్ పోన్ చేయండి.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- ఒక పార్టీవారు ఇచ్చిన నోటీసు కాదు, అన్ని పార్టీల వారు ఇచ్చారు. 50 మంది సభ్యుల నోటీసులు ఇచ్చారు. అంత పెద్ద మాటరును 304 క్రింద పోస్ట్ పోన్ చేస్తే ఆ రోజంతా దానిక్రింద పోతుంది తప్ప మిగిలిన బిజినెస్ మనం చేయలేము. Because of the heaviness of the matter I thought it is proper to have a discussion for that.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- రేపు పోస్ట్‌పోన్ చేయండి.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- రేపు బడ్జెట్ ప్రెజంటేషను ఉంది.

(ఇంటరప్షన్స్)

Sri P. Nageshwara Rao:- Already accepted it. We have already accepted it. You have

promised. రేపు పోస్టుచేయండి. ఎల్లుండి బి.ఎ.సి.లో కూర్చొని మాట్లాడుదాము.

శ్రీ కె. విద్యాధరరావు:– అధ్యక్షా, రేపు ఓట్–ఆన్–అక్కౌంటు ప్రెజంటేషను మాత్రమే ఉంది. ముఖ్యమంత్రిగారు గంటలో చదివేస్తారు. రేపు బిజినెస్‌లేదు. రేపు ఉదయం అది టేకప్‌చేయండి, రేపు అందరం మాట్లాడదాము.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– చాలా మంది నోటీసు ఇచ్చారు, మరల మాకు అవకాశం ఇవ్వలేదని అంటారు.

శ్రీ కె. విద్యాధరరావు:– అంతకన్నా ప్రాముఖ్యమైన విషయం ఇంకొకటిలేదు. రేపు ఉదయం అది తీసుకుంటే బాగుంటుంది. రేపు క్వశ్చన్ అవర్ అయిన వెంటనే టేకప్ చేయండి.

Mr. Deputy Speaker:- Don't you think it is quite proper to discuss as a Short Discussion Matter?

Sri K. Vidyadhara Rao:- Because of its importance there is no alternative but to take as 304 Sir.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– దానికి ఎక్కువ ప్రాముఖ్యత నిచ్చి దానినే డిస్కస్ చేయాలని మీకన్నా ఎక్కువ ఉంది.

శ్రీ కె. విద్యాధరరావు:–మీరు అవకాశం ఎక్కడ ఇచ్చారు, అన్ని పార్టీలవారు నోటీసు ఇచ్చారు. All parties have given. Instead of two 304 items, you post is only one 304 and this can be taken.

Mr. Deputy Speaker:- Will you assure me that you will finish it within 20 minutes?

Sri K. Vidyadhara Rao:- Sir, are we school children?

Mr. Deputy Speaker:- Because of the time adjustment for tomorrow I am asking.

శ్రీ కె. విద్యాధరరావు:– ఉదయం 9–30 నిముషములకు క్వశ్చన్ అవర్ అవుతుంది. 12 గంటలకు చీఫ్ మినిష్టరుగారు కావాలంటే··· I think according to the mood of

the House it will be posted for certain minutes.

Mr. Deputy Speaker:- Budget presentation time should not be disturbed. I have no objection to post it as 304.

శ్రీ పి. నాగేశ్వరరావు:- బడ్జెటు ఎప్పుడు పెట్టెంటు చేయాలంటే అప్పటికి ఆపుదాము.

Mr. Deputy Speaker:- I have no objection then, to post it as 304.

శ్రీ బి. బాల్‌రెడ్డి:- అధ్యక్షా, దానిని 304 క్రింద ఎలా చేసి సభ్యులందరూ మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- గంటల తరబడి ఇమ్మని అంటే ఎలాగ?

శ్రీ కె. విద్యాధరరావు:- రేపు 304 క్రింద పోస్టుచేసి డిస్కస్‌చేస్తే బాగుంటుంది.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- అన్ని పార్టీలకు అవకాశం ఇవ్వాలంటే 2 గంటలు డిస్కషను పెట్టుకుంటే సరిపోతుంది.

శ్రీ కె. విద్యాధరరావు:- 10 గంటలకు మొదలుపెట్టి 12 గంటల వరకు డిస్కస్‌చేస్తే 2 గంటలు అవుతుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, మీరు అపోజిషనులో కూర్చొని ఉండగా పూట అంతా జరిగిన చర్చలు లేవా 304 మీద. ఇప్పుడు 2 గంటలు పెట్టుకుంటే బాగుంటుందని సలహా చెబుతున్నారు. మీరు ఇక్కడ ఉండగా గంటల కొద్ది చర్చించిన అంశాలు లేవా? కమ్యూనల్ రెట్టు క్రింద 2, 3 జిల్లాల్లలో దాదాపు 200 మంది చనిపోతే అంతకన్నా ప్రాముఖ్యమైన విషయం ఏమి ఉంది?

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- మీకన్నా దానికి ఎక్కువ ప్రాముఖ్యం ఇచ్చి ఎక్కువ సమయం కేటాయించాలనే ఉద్దేశంతో ఉన్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- సమయం కేటాయించే పేరు మీద అసలు దాటవేసే పని అయితే ఎట్లాగ?

మిషన్ డెప్యూటీ స్పీకర్:– అసలు దాటవేసే ఉద్దేశం నాకు లేదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:–రేపు ఉదయం పెట్టడానికి ఇబ్బంది ఏమిటి? రేపు పెట్టండి.

మిషన్ డిప్యూటీ స్పీకర్:–ఆల్రైట్, రేపు పోస్టుచేస్తాను.

అర్జీల సమర్పణ

కార్వాన్ నియోజకవర్గములో హరిజనులు, బలహీనవర్గాలపై బెదిరింపుల గురించి.

శ్రీ బి. బాల్‌రెడ్డి:– అధ్యక్షా, నా నియోజకవర్గంలోని జియాగూడ, పుకట్‌నగర్, ఇందిరానగర్‌లలో హరిజనులు, బలహీనవర్గాలవారు గత 30 సంవత్సరాలనుంచి ఉంటున్నారు. కొంత మంది సంఘ విద్రోహులు దొంగ డాక్యుమెంట్లు సృష్టించి అక్కడున్నటువంటి హరిజనులను, బలహీన వర్గాలవారిని ఖాళీచేయమని, లేనిపక్షంలో చంపుతామని బెదిరిస్తున్నారు. వారిని రక్షించండి. కలెక్టరుకు చెప్పి వారికి పట్టాలు ఇప్పించండి. అక్కడ సంఘ విద్రోహులు మత కలహాలు సృష్టించడానికి ప్రయత్నం చేస్తున్నారు. అందుచేత అక్కడి ప్రజలను రక్షించాలని కోరుతున్నాను. ఆ పిటిషనును తమకు పంపిస్తున్నాను, దానిని పిటిషను కమిటీకి పంపించాలని కోరుతున్నాను.

(పిటిషను అధ్యక్షులకు అందజేశారు)

సభా కార్యక్రమము

శ్రీ పి. ఇంద్రారెడ్డి:– అధ్యక్షా, పార్టటైం లెక్చరర్ల సర్వీసెస్‌ను రెగ్యులర్‌చేయాలని గత 4 రోజుల నుంచి పార్టటైం లెక్చరర్లకు సంబంధించిన నాయకులు అమరణ నిరాహార దీక్షచేయడం జరుగుతున్నది. ఈ సమస్య గురించి గతంలో విద్యాశాఖమంత్రిగా ఉన్నటువంటి నేటి ముఖ్య మంత్రిగారు సభలో స్పష్టంగా చెప్పడం జరిగింది. రాష్ట్ర స్థాయిలో 2 వేల మంది పార్టటైం లెక్చరర్లుగా పనిచేస్తున్న పరిస్థితి ఉంది. 2 మాస్టాల లోపల స్పెషల్ క్వాలిఫైయింగు టెస్టుపెట్టి వీరందరి సర్వీసెస్ రెగ్యులర్‌చేయడం జరుగు తుందని ఈ ముఖ్యమంత్రిగారు ఆ రోజున ప్రకటన చేయడం

జరిగింది. ఈ 2 వేల మంది అధ్యాపకులు ప్రభుత్వ యాజమాన్యంలోని కళాశాలలలో, ప్రయివేటు యాజమాన్యంలోని కళాశాలలలో పనిచేస్తున్నారు. వీరిలో ముఖ్యంగా 600 మంది 10 సంవత్సరాల నుంచి రోజువారీ వేతనం క్రింద పార్ట్‌టైం పేరుతో ఫుల్‌టైం పనిచేయడం జరుగుతున్నది. ఈ విషయంలో ఎసోసియేషన్స్ వారు మిమ్మలను కలియడం జరిగింది. ఈ 600 మంది ప్రభుత్వ కళాశాలలలో – జూనియర్, డిగ్రీ కళాశాలలలో పనిచేస్తున్నారు. మిగిలిన 1400 మంది ప్రయివేటు యాజమాన్యాల కళాశాలలలో పనిచేస్తున్న పరిస్థితి ఉంది. ఇప్పుడు అమరణ నిరాహార దీక్షచేస్తున్న అధ్యాపక నాయకుల పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ఇప్పుడు ముఖ్యమంత్రిగారు హౌసులో ఉన్నారు. ఇప్పుడు అది వారికి సంబంధించిన సబ్జక్టు కనుక ఆ పార్ట్‌టైం లెక్చరర్స్ యొక్క సర్వీసెస్‌ను రెగ్యులరైజుచేయు విషయంలో ఒక ప్రకటనచేస్తే వారికి మేలు చేసిన వారు అవుతారని మనవిచేస్తున్నాను. 1982లో, 1983లో రెండు జి.ఓ.ల ద్వారా పార్ట్‌టైం లెక్చరర్స్‌కు స్పెషల్ క్వాలిఫికేషన్‌తో టెస్ట్‌పెట్టి రెగ్యులరైజు చేసిన సందర్భాలు ఉన్నాయి. ఇప్పుడు పబ్లిక్ సర్వీసు కమీషను పరిధినుంచి తొలగించి నేరుగా లెక్చరర్స్‌ను నియామకాలు చేసుకోవచ్చునని అన్నారు. యాజమాన్యాలకు అవకాశం ఇచ్చారు. ప్రయివేటు కాలేజీలకు సంబంధించిన తాత్కాలిక అధ్యాపకులను బెంటకు నెట్టివేసే పరిస్థితి ఉంది. వారికి ఏజ్ బార్ అయిపోతున్నది. వారి పరిస్థితి చాలా దయనీయంగా ఉంది. అందుచేత ఈ 2 వేల మంది పార్ట్‌టైం లెక్చరర్స్‌యొక్క సర్వీసెస్‌ను రెగ్యులరైజు చేయాలని కోరుతున్నాను.

Mr. Deputy Speaker:- The Government may please note the feelings of the Members.

శ్రీ సిహెచ్. జయరాంబాబు:- అధ్యక్షా, భారతదేశంలో పెద్ద ప్రాజక్టు అయిన నాగార్జునసాగర్ ప్రాజక్టుకు గత 10 సంవత్సరాలనుంచి రిపేర్సులేవు. శ్రీ జనార్ధనరెడ్డిగారి నాయకత్వంలో ఏర్పడిన ఈ ప్రభుత్వం నాగార్జునసాగర్ ప్రాజక్టు లెఫ్ట్ కెనాల్, రైట్ కెనాలుకు సంబంధించిన రిపేర్సును చేపట్టవలసిన అవసరం ఉంది. దానికి సంబంధించి ప్రెస్‌లో వచ్చింది. అది మీకు పంపించడం జరిగింది. దానిని మీరు ఎడ్మిట్‌చేసారు. అది ఎప్పుడు పోస్ట్‌పోన్‌చేసారో చెప్పాలి. అది 2,3 రోజులలో పోస్ట్‌పోన్‌చేయాలని కోరుతున్నాను. లక్షలాది మంది రైతులు బాధపడుతున్నారు.

Mr. Deputy Speaker:- I do agree that it is an important subject and మేము ఎడ్జస్ట్‌మెంటు చేసుకొని చేద్దాము.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:- అధ్యక్షా, మీ ద్వారా ఒక ముఖ్యమైన సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వస్తున్నాను. శ్రీకాకుళం జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో సాట్ఫ్ అంతా మార్చి 7వ తేదీనుంచి క్యాజువల్ లీవుపెట్టివేసారు. ఎగ్జామినేషన్స్ జరిగే టైములో పనులన్నీ స్తంభించివి పోయాయి. రాష్ట్రవ్యాపితంగా పన్నులు స్తంభించిపోయాయి. ఈ విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకొని వస్తున్నాను. అక్కడ మెస్బిహో వెయర్ ఆఫ్ డి.ఐ.జి. అసిస్టాఫ్ అంతా చెబుతున్నారు, స్టాఫ్ అని డి.ఇఓ చెబుతున్నారు. రోజూ పెద్దపెద్ద ఆర్డికల్స్ జిల్లా పేపర్స్‌లో వ్రాస్తున్నారు. అయినా ప్రభుత్వం ఇంతవరకు ఏమి చర్యలు తీసుకోలేదంటే జిల్లా ప్రజలలో ఎంత ఆందోళన ఉంటుందో మీకు తెలియజేస్తున్నాను. దీనిమీద వెంటనే ఎడ్యుకేషన్ సెక్రటరీకి ఆదేశాలు ఇచ్చి తగు చర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను. కనుక ఈ విషయంలో ఏమి చర్యలు తీసుకున్నారో ఒక ప్రకటన చేయాలని కోరుతున్నాను.

Mr. Deputy Speaker:-Government may please note it.

شری سید سجاد۔ مسٹر ڈپٹی اسپیکر صاحب - 15 مارچ کو دن بارہ بجے سہسرام یاقوت بورہ میں ہماری پارٹی کی ایک پبلک میٹنگ تھی - اس منگ کیلئے 13 مارچ کو ایک درخواست دیئے تھے جب ہم 15 مارچ کو 6 بجے ہم رین بازار پولیس اسٹیشن پہنچے تو وہاں کا انسپکٹر آف پولیس نے کہا کہ جلسہ کے لئے اجازت نہیں دیگئی ہے - اسی وقت ڈپٹی کمشنر آف پولیس ساوتھ زون وہاں پر موجود تھے - مسٹر ڈپٹی اسپیکر صاحب اگر آپ کو اردو سمجھ میں نہیں آرہی ہے تو آپ کان کو ایر فون (ear phone) لگا کر سنیئے تلگو میں ٹرانسلیشن ہو رہا ہے - اوکسدر شرما ڈپٹی کمشنر ساوتھ زون نے میری توہین کیا ہے - مجھے گالی گلوچ کیا ہے جس سے میری اور سارے ایوان کے ایم ایل ایز کی توہین ہوئی ہے - وہاں کی پولیس سے مجھے دھکے مار کر نکال دیا گیا - میں ساری پارٹیوں کی توجہ مبذول کروانا چاہتا ہوں کہ ڈپٹی کمشنر پولیس نے سارے ایم ایل ایز کی توہین کی ہے - اس ایوان کی توہین کی ہے - میں ڈپٹی اسپیکر صاحب سے درخواست کرتا ہوں کہ اس چیز کو پریولیج کمیٹی سے رجوع کریں - یہ ڈپٹی کمشنر پولیس ہمیشہ نشہ کی حالت میں رہتا ہے - اس ڈپٹی کمشنر نے مجھے بیٹھنے کیلئے کرسی بھی نہیں دیا ہے - وہ میرے ساتھ گالی گلوچ بھی کیا ہے - ابھی چیف جسٹس سپریم کورٹ کے تعلق سے ساری پارٹیوں نے ملکر ان کے بیان پر جو جذبات کا اظہار کیا ہے - یہ ڈپٹی کمشنر نے میری اور اس ایوان کی توہین کی ہے - اسی ڈپٹی کمشنر

కే خلاف ایک عورت کرسی تھی لیکن ہم نے اس عورت کو خاموش بٹھا دیئے نہیں تو رمیز
یا کے وقت جو ہوا تھا وہی ہوسکتا تھا۔ لیکن ہم لوگ اس عورت کو خاموش بٹھا دیئے ہیں
یہ ایک پریویلج ہے اس کو پریویلج کمیٹی سے رجوع کریں۔ اور اس ڈپٹی کمشنر کو فوری
معطل کریں۔

10.50 ఉ. మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- మీ ఎలిగేషన్‌ని గవర్నమెంట్ కన్సిడర్ చేస్తుంది.

శ్రీ ఎం. రఘుమా రెడ్డి (నల్గొండ):- గవర్నమెంటుని చెప్పమనండి. ఒక ఎం.ఎల్.ఎ.కు అగౌరవం జరిగితే దీనికి కూడా మంత్రిగారు చెప్పకపోతే ఎట్లా?

Mr. Deputy Speaker:- Government will consider about the allegation. You consider giving notice of privilege motion and I will consider to take necessary action on the privilege motion.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:- గౌరవ సభ్యులు చెప్పింది విన్నాను. దీనిపై పరిశీలిస్తాము.

(Interruptions)

Mr. Deputy Speaker:- Government is taking action. I will take action on the privilege motion also.

శ్రీ డి. చిన్నమల్లయ్య (ఇందుర్తి):- ఆంధ్రరాష్ట్రంలో రైతుల సమస్యల పైన చెబుతున్నాను. రైతులకు అన్న వస్త్రాలు కావాలంటే, ఉన్న వస్త్రాలు ఊడపీకినట్లుగా ఉంది. జరిగిన అన్యాయం ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకురాదలచుకున్నాను. ఆంధ్రరాష్ట్రంలో పేద రైతులకు, రు. 10,000 ల వరకూ కట్టలేని వారికి, రుణాలు మాఫీ చేస్తామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగీకరించాయి. దానిలో చాలా వ్యత్యాసాలున్నాయి. చాలా మంది రైతులకు, ముఖ్యంగా పేదరైతులకు ఈ మాఫీ రాలేదు. మాఫీ అయిన వారికి మరల అన్యాయం జరుగుతోంది. పునరాలోచన చేయాలి. జి.వో. లేటుగా వచ్చింది కనుక ఆ టైం గ్యాప్‌కి వడ్డీ కట్టమని అంటున్నారు. వడ్డీ కట్టమని నోటీసులిస్తూ, జప్తులు చేస్తున్నారు. మాఫీ అయిన వారికి ఈ పేరుతో వడ్డీ వసూలు చేయడం అన్యాయం. గవర్నమెంటు జి.వో. ఇవ్వడానికి లేటు చేస్తే రైతులను కట్టమనడం అన్యాయం. రెండున్నర ఎకరాల లోపు భూమి కల

వారికి మాఫీ రావలసింది, రాని సందర్భాల్లున్నాయి. అటువంటివి కూడా పునరాలోచించి వారి అప్పులను మాఫీ చేయాలి.

శ్రీ డి. రాజగోపాల్:– అధ్యక్షా, మన రాష్ట్రంలో ఆంధ్ర యూనివర్సిటీలో ఓల్డ్ మెరిట్ ప్రమోషన్ స్కీం ఎలిజిబిల్ టీచర్సుకు అఫీషియల్ కట్ ఆఫ్ డేట్ 17.6.1987 నుండి రావలసింది ఇంప్లిమెంట్ చెయ్యలేదు. 17.6.87 నుంచి ఈ ఓల్డ్ మెరిట్ ప్రమోషన్ స్కీం ఎలిజిబిలిటీ ఉన్న టీచర్స్ అందరికీ ఇంప్లిమెంట్ చేయాలని యు.జి.సి. ఆదేశించింది. మిగతా యూనివర్సిటీలు దానిని ఫాలో అవుతుంటే, ఆంధ్రా యూనివర్సిటీలో మాత్రం ఫాలో కాకుండా తొక్కిపెట్టారు. ఇంతవరకూ ప్రమోషన్స్ ఇవ్వలేదు. ఈ యూనివర్సిటీలో గత సోమవారం నుంచి ఆందోళనకు సిద్ధం అయింది కనుక దీనిని వెంటనే పరిశీలించి యూ.జి.సి. ఇచ్చిన డైరెక్షన్ ప్రకారం ప్రమోషన్స్ ఇవ్వడానికి, త్వరలో విద్యాశాఖ మంత్రిగారు పరిశీలించి చర్య తీసుకోవాలి.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– గవర్నమెంట్ నోట్ చేసుకుంటుంది.

డా. టి రాజేశ్వరరావు (వర్ధన్నపేట):– నేను ఒక ముఖ్యమైన విషయాన్ని చెప్పదలచుకున్నాను. గౌరవ మంత్రి ఎవరయినా నోట్ చేసుకుంటే బాగుంటుంది. ఎవరూ నోట్ చేసుకోవడం లేదు. చేసుకోకపోతే ఈ కంగశోష ఎందుకు?

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– రామచంద్రారెడ్డిగారు ఉన్నారు.

డా. టి. రాజేశ్వరరావు:– ఉంటే సరే. వారు ముఖ్యంగా వినాలని నా కోరిక. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు వల్ల తెలంగాణాకు చాలా లాభం జరుగుతుందని మొదలు పెట్టారు. దీని వల్ల 17 లక్షల ఎకరాలు సాగులోకి రావాలి. 5 లక్షల ఎకరాలు మాత్రం సాగులోకి వచ్చాయి. గత ప్రభుత్వం కూడా నిర్లక్ష్యం చేసింది. మనకు వరల్డ్ బ్యాంక్ ఎయిడ్ వచ్చింది. రు. 150 కోట్ల విలువ గల వర్క్స్ ప్యాకేజెస్‌కు టెండర్స్ అయినాయి. టెండర్స్ పెట్టిన కాంట్రాక్టర్లు 15 శాతం అడ్వాన్స్ కూడా తీసుకున్నారు. ఇప్పటి వరకూ పని మొదలు పెట్టలేదు. రు. 1,20,000 అడ్వాన్స్. ఆ డబ్బు ఏమయిందో తెలియదు. శ్రీరాంసాగర్ కింద 5 లక్షల ఎకరాలు సాగులోకి వచ్చే అవకాశం ఉన్నప్పుడు, పని కాకుండా 1988 నుంచీ పెండింగులో ఉంది. ప్రతీ చిన్న విషయానికి కోర్టులు అడ్డం రావడం, స్టేలు తెచ్చుకోవడం జరుగుతోంది. అగ్రిమెంట్ పీరియడ్ అయిపోతోంది. అయిపోతే చేయగలిగేదేమీ లేదు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వానికి ఎందుకు నిర్లక్ష్యం? ఎందుకు పర్సూ చెయ్యరు?

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– లీవ్ ఇట్ దేర్. ఇది జీరో అవర్. ఫ్యాక్ట్స్ చెప్పారు. మంత్రిగారు వింన్నారు.

డా. టి. రాజేశ్వరరావు:– ఇది చాలా ముఖ్యమ్మైనది. దీని మీద చర్చ జరగాలి. 304 రూల్ క్రింద ఎలవ్ చేస్తారా?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– ఒక్క విషయం అధ్యక్ష.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– వారు వివరాలు ఇచ్చారు. ఇంకా చెప్పాలంటే ఎట్లా?

శ్రీ సిహెచ్ విద్యాసాగరరరావు:– మంత్రిగారికన్నా తెలియాలి. మీర్నైనా డెరెక్ట్ చెయ్యాలి. వర్షాల్ బ్యాంక్ బ్యిం అయిపోతుంది. పనిపూర్తి చెయ్యకపోతే లోన్ ఊరికే కోల్పోతాము. గాని గురించి మంత్రిగారు ఒక హామీ ఇవ్వాలి. లక్షల ఎకరాలు సాగులోకి రావాలి. ఇది తెలంగాణాకు వర ప్రసాదం. ఇట్టువంటిది నాశనం అయితే ప్రమాదం ఉంది. అయన లేచి చూస్తాను అంటే బాగుంటుంది. లేకపోతే ఈ సహాయాన్ని కోల్పోతాము.

డా. డి. ఎల్. రవీంద్రారెడ్డి:– సభ్యులు ఇచ్చిన సమాచారాన్ని తప్పకుండా పరిశీలిస్తాము.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– పరిశీలిస్తామని మంత్రిగారు చెప్పారు.

11.00 ఉ. శ్రీ యం. ఓంకార్:– అధ్యక్ష, తమరి ద్వారా విద్యా శాఖామాత్యులకు విన్నవించుకుంటున్నాను. రాష్ట్రములో భాషా పండితులు వ్యాయామ ఉపాధ్యాయుల నియామకాలవ్ల ఆరు సంవత్సరాల నుంచి నిషేధం పెట్టారు. భాషా పండితులు. వ్యాయామ ఉపాధ్యాయులు ఉద్యోగాలు లేని కారణంగా 20వ తేదీన అసెంబ్లీకి 8 గంటలకు ఊరేగింపుగా వచ్చి తరువాత వారు రిలే నిరాహార దీక్షలు చేయడానికి నిర్ణయము తీసుకున్నారు. కాబట్టి విద్యాశాఖామాత్యులు సానుభూతితో సామరస్యముగా ఈ సమస్యను పరిష్కరించవలసిందిగా కోరుకుంటున్నాను. వారు యిచ్చిన కాగితమును తమరికి పంపుతున్నాను.

(సభాధ్యక్షులకు అందజేశారు)

శ్రీ సి. నర్సిరెడ్డి:– అధ్యక్ష, జీరో హావర్‌లో చెబుతూ ఉంటే ఎవరూ వినివించుకోకుండా ఉండడము వలన యిది అరణ్య రోదనలాగ తయారైంది. చెబుతారు, పోతారు అనే పద్ధతిలో నడుస్తున్నది ఈ జీరో అవర్. ఈ హౌసిజరు మార్చి దీనిని రెగ్యులరైజ్ చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. జీరోఅవర్‌లో

మంత్రులు సభ్యులు లేవనెత్తిన విషయాలకు స్పందించి జవాబు చెప్ప గలిగితే మంచిదే. అట్లాగు చెప్పినట్లయితే మంత్రుల యొక్క ఎఫిషియన్సీ గురించి ప్రెస్‌లో చెబుతారు. లేకపోతే వారు చెప్పలేదు అని వ్యాయరు గాని ప్రభుత్వం ఎఫిషియన్సీ గురించి వారు అర్థము చేసుకుంటారు. తమరు చెబితే మంత్రులు స్పందించాలి. లేకపోతే ఒకటి రెండు రోజులలో సభ్యులు ఈ విషయం గురించి అడిగారు, దీనికి ఫలానా సమాధానం అని చెబితే బాగుంటుంది కాని దీని గురించి ఎవరు పట్టించుకోకపోవడం ఏమీ బాగా లేదు. దీనిని దృష్టిలో ఉంచుకుని తమరు ఆదేశించాలి.

మహబూబునగరు జిల్లాలో నారాయణపేట 30,40 వేల జన్నాభా కలిగిన పెద్ద పట్టణముగా ఉంది. అక్కడ ప్రియివేటు డిగ్రీ కాలేజీ ఉంది. దానికి గవర్నమెంటు ఎయిడ్ లేదు. చుట్టు ప్రక్కల 50, 60 కిలోమీటర్ల దూరములో ఎక్కడా కూడా డిగ్రీ కాలేజీ లేదు. ప్రభుత్వము వారు వెనుకబడిన ప్రాంతములో ఏమ్మెనా లోటుపాట్లు ఉంటే సర్దుతామని చెబుతున్నారు. గవర్నమెంటు దగ్గర ప్రపోజల్సు ఉన్నాయి. కాంపెన్‌సేషను లేకుండా ప్రభుత్వానికి యివ్వడానికి సిద్ధముగా ఉన్నాము. దీని మీద మంత్రిగారు స్టేటుమెంటు యివ్వాలి. ఈ విషయాన్ని నోట్ చేసుకోవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను. కాలేజీకి గ్రాంటు ఇన్ ఎయిడ్ యిస్తారా లేక గవర్నమెంటు తీసుకుంటారా అని అడుగుతున్నాను.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– గౌరవనీయులైన సభ్యులు చెప్పిన విషయాలకు సంబంధించి నోట్ చేసుకునే కన్‌సర్న్‌డ్ డిపార్టుమెంట్సుకు పంపించడం జరుగుతుంది. కాని దాని మీద ఎమి యాక్షనుతీసుకున్నారు అనేది తిరిగి యిక్కడ రిపోర్టు చేయడం అనేది కష్టము. 304 రూలు కన్నా – తక్కువ పిరియడు ఉంటే 48 గంటల కన్నా తక్కువ ఉంటే – చూస్తారు. లేకపోతే 304 క్రింద చూస్తారు.

శ్రీ సి. నర్సిరెడ్డి:– రూలు 304 క్రింద తప్పకుండా వస్తుంది. యిది జరుగుతున్న విషయం. యిది పరిష్కారము చేయవలసిన విషయం. రూలు 304 క్రింద ఎట్లాగు అవుతుంది. జీరో అవర్ క్రింద ఈ ఇస్యూ వస్తుంది.

రూలు - 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము:

రాష్ట్ర కార్మిక సలహామండలి, మరియు అమలు, మదింపు సమితి సమావేశముల గురించి:

శ్రీ యస్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, రాష్ట్రస్థాయిలో కార్మిక సలహా మండలి లనేది ఒకటి ఏర్పాటు చేశారు దీనిని సమావేశ పరచడానికి ప్రభుత్వానికి తీరడం లేదు. ప్రభుత్వానికి ఈ మండలిని సమావేశ పరచాలనే ఉద్దేశ్యము ఉన్నట్లుగా తోచడం లేదు. మండలి 18-4-1989 సమావేశమైన తరువాత తిరిగి ఈ రోజు వరకు సమావేశము కాలేదు. దీనిని బట్టి కాంగ్రెసు ప్రభుత్వము కార్మికులకు ఎంత మేలు చేస్తున్నది తెలుస్తున్నది. దీనినే బట్టి కాంగ్రెసు ప్రభుత్వానికి ఏమీ పట్టనట్లుగా కనిపించుచున్నది. గత ఒకటిన్నర సంవత్సరకాలము నుంచి ఒకసారి కూడా సమావేశము కాలేదు. కార్మికుల సమస్యలు ఎక్కడికక్కడ అట్లాగే ఉండిపోయినవి లేబరు మినిష్టరు గారు అధ్యక్షులుగా ఉన్నారు, లేబరు కమీషనరుగారు కార్యదర్శిగా అయి ఉండి కూడా ఏమీ పట్టించుకోకుండా ఉన్నారు. రూలు 304 క్రింద నోటీసు యిచ్చిన తరువాత ఏప్రియల్ రెండవ వారములో సమావేశమగుటకు చర్యలు తీసుకుంటామని చెబుతున్నారు. గత ఒకటిన్నర సంవత్సర కాలము సమావేశము కాకుండా ఎందుకు ఉన్నారు? దానికి కారణము ఏమిటో కనీసము మంత్రిగారు చెప్పలేదు. మంత్రిగారు కూడా కార్మిక నాయకులు. ఈ ప్రభుత్వము వచ్చిన తరువాత గత ఒకటిన్నర సంవత్సర కాలము నుంచి ఈ మండలి సమావేశము కాకపోవడానికి మంత్రిగారు కారణాలు చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ డి. రాజగోపాల్:- అధ్యక్షా, కార్మిక సలహా మండలి అనేది ఒక స్టాట్యుటరీ బోర్డు. ఏ ప్రభుత్వము వేసినది కాదు. లేబరు మినిష్టరు గారు చైర్మనుగా ఉన్నటువంటి ఈ మండలి యింతవరకు సమావేశ కాకపోవడము వలన కార్మికులకు చాలా అన్యాయము జరుగుతున్నది. చాలా మిల్లులు మూత పడినవి. కార్మికుల సమస్యలు ఎన్నో ఉన్నవి. కార్మికులల్లో అన్‌రెస్ట్ ఉంది. యివన్నీ కూడా ఈ మండలి సమావేశమై తీర్చవలసిన అవశ్యకత ఎంతైనా ఉంది. ఈ ఎడ్వైజరీ బోర్డు మీట్ కాకపోవడం చాలా దుర్మార్గము, దౌర్జన్యము. ఈ బోర్డు మీట్ కాకపోవడము అనేది చాలా అధ్వాన్నమైన విషయమని తలియ చేస్తున్నాను. దీనిని చాలా సీరియస్‌గా తీసుకుని యిప్పటికైనా కొత్త బోడిని ఏర్పాటు చేస్తారా? ఎప్పటిలోగా కొత్త బోడిని ఏర్పాటు చేస్తారు? దీనికి 1989 సంవత్సరములో కాలపరిమితి అయినది. గత ఒకటిన్నర సంవత్సర కాలము నుంచి మీట్ కావడం లేదు కాబట్టి మంత్రిగారు ఈ బోర్డును

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము:- రాష్ట్ర కార్మిక సలహామండలి, మరియు అమలు, మదింపు సమితి సమావేశముల గురించి.

18 మార్చి, 1991 441

తొందరగా ఏర్పాటు చేసి వెంటనే సమావేశమయ్యేందుకు చర్యలు తీసుకోవలసిందిగాను, కార్మికుల సమస్యలను పరిష్కరించవలసిందిగాను, యిప్పటికే ఎన్నో ఫ్యాక్టరీలు మూత పడిన కారణంగా కార్మికులకు ఎన్నో సమస్యలు ఉన్న కారణంగా దీనిని సీరియస్‌గా తీసుకోవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పి. రామయ్య (గిడుమోలు):- అధ్యక్షా, ప్రస్తుతం 11.10 వరకు నాయకులుగా వున్న శ్రీ జనార్ధనరెడ్డిగారు ఇప్పుడు శాఖ మంత్రిగా రావడం చాలా సంతోషకరం. కాని ఇది మాత్రం నేతి బీరకాయలో నెయ్యి వున్నట్లుగా వుంది. 2 సంవత్సరాల క్రింపట సమావేశమైనటువంటి కమిటీ ఇప్పటివరకు ఒక్కసారైనా మీట్ కాలేదు. ఇందుకు కమీషనర్ కారణమా? ప్రభుత్వము కారణమా? లేక ప్రభుత్వము పెట్టినటువంటి ప్రజాప్రతినిధుల అలసత్వము కారణమా? ఏది కారణమో నాకు అర్థం కావడం లేదు. ప్రభుత్వము తరఫున, యాజమాన్యం తరఫున, కార్మిక సంఘాల తరఫున ఇంత మందని చెప్పారు. ఎవరెవరున్నారు? ఏ ఏ సంఘాల తరఫున వున్నారు? అనేది వారు చెప్పవలసి వుంది. ఇప్పటివరకు వారు చేసిన సూచనలు ఏమో అవి కూడా చెప్పాలి.

శ్రీ పి. జనార్థన్‌రెడ్డి:- ఆంధ్రప్రదేశ్ కార్మిక సలహా మండలి మూడు సంవత్సరముల కాలము పాటు లేదా ప్రభుత్వము తదుపరి ఉత్తర్వులు జారీ చేసేంతవరకు వీటిలో ఏది ముందు అయితే అప్పటివరకు తిరిగి ఏర్పాటు చేస్తూ 25-11-88 వ తేదీ గల మహిళాభ్యుదయశిశు సంక్షేమ కార్మిక (3) శాఖ ఎం.ఎస్.నెం. 116 జి.ఓ.లో ఉత్తర్వులు జారీ చేయడం అయింది. కార్మిక శాఖ మంత్రి ఈ మండలికి చైర్మన్‌గా వుంటారు. ఈ మండలిలో 10 మంది అధికార సభ్యులు, ఏడుగురు యాజమాన్య ప్రతినిధులు, ఏడుగురు కార్మిక ప్రతినిధులు 8 మంది ప్రత్యేక ఆహ్వానితులు వుంటారు. కార్మిక శాఖ కమీషనర్ పదవిరీత్యా ప్రభుత్వ కార్యదర్శి ఈ మండలికి కార్యదర్శిగా వుంటారు. కార్మిక శాసనాలు కార్మిక సంక్షేమంవంటి వారికి సంబంధించిన సూత్రమైన విధానాల గురించి ప్రభుత్వానికి సలహాలు ఇవ్వడం, ఉత్పత్తి పెరుగుదల మొదలైన వాటికోసము చర్యలు తీసుకోవడం ఈ మండలి కర్తవ్యం. మండలి 18-4-89 వ తేదీన సమావేశమై కొన్ని కార్మిక చట్టాలను సవరించవలసిన అవసరముతో, సలహా పారిశ్రామిక సంబంధాలకు సంబంధించిన వివిధ అంశాలను చర్చించింది. తదుపరి సమావేశము ఏర్పాటు చేసే వుద్దేశముతో కార్మిక శాఖ కమీషనర్ సలహామండలి సభ్యుల నుండి చాలా

442 18 మార్చి, 1991 రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము- రాష్ట్ర కార్మిక సలహామండలి, ఇతరములు అమలు, మదింపు సమితి సమావేశముల గురించి.

అంశాల విషయంలో వివరాలను పంపించవలెనని కోరారు. సభ్యులు కార్మిక చట్టాలను సవరణ ఉత్పాదనకు సంబంధించిన విషయాలు, కార్మిక సంక్షేమ విషయాలకు సంబంధించిన అనేక సూచనలు చేశారు. కార్మిక సలహా మండలి తదుపరి సమావేశానికి హాజరు అవడానికి ఏప్రిల్ 2వ వారం, 1991 ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుచున్నది. లేబరు వెల్ఫేర్ అడ్వయిజరీ బోర్డు ఏప్రిల్ రెండవ వారంలో సెడతాము. ఇతరత్రా విషయం, ఎవాల్యుయేషన్ ఇంప్లిమెంటేషన్ కమిటీ ఏదొకటి ఉంది. కర్మాగార శిక్షణను గురించి 28-5-87వ తేదీ కార్మిక ఉపాధికల్పన ఫండు సలహా జి.ఓ నెం 956లో కార్మిక శాఖ అభ్యర్థనను ప్రభుత్వం రాష్ట్ర మదింపు అమలు సలహా సంఘాన్ని ఏర్పాటుచేసింది. ఈ సంఘములో ఆరుగురు ప్రభుత్వ అధికారులు, నలుగురు యాజమాన్య ప్రతినిధులు ఆరుగురు కార్మిక ప్రతినిధులు సభ్యులుగా ఉంటారు. ప్రధాన ఒప్పందాలు అవార్డులు వాటి అమలు పరిశీలన చేయడం, పరిశ్రమలు కర్మాగారాలు నియమావళిని పాటించడం, పర్యవేక్షించడమే ఈ సంఘము యొక్క విధులు. ఈ సంఘము కాలపరిమితి 25-5-89వ తేదీతో ముగిసింది. ఆ సంఘము పునర్నిర్మాణం యొక్క ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉంది. ఈ సంఘాన్ని పున:నిర్మించిన వెంటనే సమావేశాన్ని జరుపడానికి అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

ఈ రాష్ట్ర ప్రభుత్వము లేబరు అడ్వయిజరీ బోర్డు అనేది ఏప్రిల్ సెకండ్ వీక్‌లో సమావేశము ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. ఎవాల్యుయేషన్ ఇంప్లిమెంటేషన్ కమిటీ కాన్‌స్టిట్యూట్ చేయడానికి అన్ని సెంట్రల్ యూనియన్స్ వారికి లెటరు వ్రాయడం జరిగింది. వేరు ఇమ్మని వారివారి ప్రెసిడెంట్లను, సెక్రటరీలకు, ఏ ఎన్.టి.యు.సి, ఐ.టి.యు.సి. సి.ఐ.టి.యు.సి మొదలయినయూనియన్స్‌కు తెలియజేయడం, వారు పేర్లు కూడా పంపడం జరిగింది. ఎవాల్యుయేషన్ ఇంప్లిమెంటేషన్ కమిటీని కూడా ఒక నెలలోపల కాన్‌స్టిట్యూట్ చేస్తాము. మీటింగు కూడా తొందరగా ఏర్పాటు చేస్తాము. ఈ కమిటీ కూడా నాన్-స్టాట్యుటరీ కమిటీ.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:- ఈ రెండూ 18-4-89 తరువాత సమావేశము కాలేదు. లేదు ఏప్రిల్ రెండవ వారములో ఏర్పాటు

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము- రాష్ట్ర కార్మిక సలహామండలి, మరియు అమలు, మదింపు సమితి సమావేశముల గురించి:

చేస్తామని అంటున్నారు. అప్పుడు ఎన్నికల పరిస్థితి తీవ్రంగా వుంటుంది. మంత్రిగారు చేసేది లేదు. సమావేశము ఏర్పాటు చేసేది లేదు. అంటే ఈ కాంగ్రెసు ప్రభుత్వము యాజమాన్యాల పక్షాన వున్నట్లు లేబరు పక్షాన లేదనే పద్ధతులను నిరూపిస్తున్నది. క్రిమశిక్షణా ఎవాల్యూయేషన్ కమిటీని వేయనే లేదు. అది కూడా 26-5-87 వ తేదీన సమావేశము జరిగితే మరల దాని జోలికి రాలేదు. దీనికాడికి వస్తే ఇది కాలేదు. కార్మికులు అంటే ఈ ప్రభుత్వానికి ఎంత దయో అర్థమవుతున్నది. ఈ కార్మిక మంత్రిగారు వచ్చి మూడు నెలలయింది. ఇదివరకటి కార్మిక మంత్రిగారు మొత్తంగానే సమావేశము జోలికి పోలేదు. కనీసము మీరైనా ఈ లేబరు సమావేశాన్ని ఎందుకు జరుపలేదు. ఏప్రిల్ రెండవ వారంలో ఎట్లా సంభవమవుతుంది? ఎన్నికలు తీవ్రంగా వుంటాయి. ఏప్రిల్ మొదటి వారంలోనో లేక మార్చి చివరి వారంలోనే ఎందుకు సమావేశాన్ని ఏర్పాటు చేయలేరు? ఇంతవరకు వారు అనేక సూచనలు చేశారు అని చెబుతున్నారు. ఆ సూచనలు ఏవి? వాటిని తుంగలో తొక్కారా; చట్టాల సవరణలు కూడా కార్మిక ప్రతినిధులు ఇచ్చినవి ఏమి చేశారు?

—

శ్రీ పి. జనార్థన్‌రెడ్డి:- మన రాష్ట్రములోనే సీక్రెట్ బ్యాలెట్ ఎలక్షన్ పద్ధతి వుంది. వేరే రాష్ట్రాలలో కూడా లేదు. వేరే రాష్ట్రాల పేర్లు చెబితే బాగుండదు. ఇవన్నీ కార్మికులకు సంబంధించిన వెల్‌ఫేర్ యాక్టివిటీస్‌కు సంబంధించి, పెద్దలు రాఘవరెడ్డి గారు చెబుతున్నారు. ఏమంటే కార్మిక నాయకులుగా వుంటూ వారు ఇంత డిలే చేశారని అంటున్నారు. లేబరు వెల్‌ఫేర్ ఫండు ఒకటి వుండేది. ఇంతకు ముందు రు. 2 ల వర్కుమెన్ కంట్రిబ్యూషన్ యాజమాన్యము తరఫున రు.6 లు వుండేది. అది తెలుగుదేశం ప్రభుత్వము వున్నప్పుడు ఆ కమిటీ వచ్చింది. ప్రభుత్వము స్వయం కూడా మార్జిన్‌మనీ ఇమ్మని అడిగితే అప్పుడున్న ప్రభుత్వము ఒప్పుకోలేదు. ఇప్పుడు జనార్థన రెడ్డి గారు సీ.ఎం. అయిన తరువాత ఆ లెబరు వెల్‌ఫేర్ ఫండ్సుకు 20 లక్షలు ఇవ్వడం, అదేవిధంగా రు. 2 లక్షలు ప్రతి సంవత్సరం మార్జిన్ మనీ ఇవ్వడానికి ఒప్పుకున్నారు. ఇవన్నీ చట్టాలను అన్నింటిని ఎఫెక్టివ్‌గా ఇంప్లిమెంట్ కావలెననే ఉద్దేశముతోనే వుంది ప్రభుత్వము. ఏప్రిల్ సెకండ్ వీక్‌లో తప్పకుండా మీటింగు జరుపుతాము. ఎవాల్యుయేషన్ ఇంప్లిమెంటేషన్ కమిటీ అది ఒక నెలలో మీటింగు ఏర్పాటు చేస్తాము.

444 18 మార్చి, 1991 రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము- రాష్ట్ర కార్మిక సలహామండలి, మరియు అమలు, మదింపు సమితి సమావేశముల గురించి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అనుములకు తోము ఎక్కడంటే వులువలకు తులం అన్నట్లుగా వ్యవహారం వుంది. లేబరు సలహాలు ఏమయినాయి? కమిటి ఎందుకు సమావేశము కాలేదు?

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- కాంగ్రెసు ప్రభుత్వము క్కార్మికులపైన చిన్న చూపు చూపుతున్నది వాళ్లను చూడడం లేదని ...

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- వారిచ్చిన సలహాలను ఎందుకు అమలు చేయలేదు; ఎవాల్యుయేషన్ ఇంప్లిమెంటేషన్ కమిటీ ఏమ్నెంది?

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- అడ్వయిజరీ కమిటీ వుంది. ఎవాల్యుయేషన్ ఇంప్లిమెంటేషన్ కమిటీ లేదు.

శ్రీ ఎం. ఓంకార్:- ఇదివరకు కమిటీలలో అన్ని ప్రధాన మైన బ్రేడ్ యూనియన్స్‌లో ఒక్కొక్కరికి ప్రాతినిధ్యం వుండేది. లేబరు అడ్వయిజరీ కమిటీ గాని, ఎవాల్యుయేషన్ కమిటీ గాని, ఇది మొన్న ఏర్పడింది అనుకోండి, బాండెడ్ లేబరు అడ్వయిజరీ కమిటీ, తరువాత మినిమం వేజెస్ అడ్వయిజరీ కమిటీ గాని, వీటన్నింటిలో వుండేది. చెన్నారెడ్డి గారి ప్రభుత్వము వచ్చిన తరువాత, పాత కమిటీలను రద్దు చేసి, అమ్మాంతం ఐ.ఎన్. టి.యు.సి. తో నింపుకొన్నారు. వాటి ఫంక్షనింగ్ కూడా లేదు. తరువాత రీకన్స్టిడర్ చేస్తామని అన్నారు. ఈ రోజువరకు చేయలేదు. ఏప్రిల్ సెకండ్ వీక్‌లో సమావేశమవుతుందని అన్నారు. అసలు కమిటీల కాన్స్టిట్యూషన్ మార్చండి. ఇది వరకున్నట్లుగా అన్ని బ్రేడ్‌యూనియన్స్ కమిటీలలో ఒక్కొక్కరికి ప్రాతినిధ్యము ఇవ్వండి.

శ్రీ బి. బాల్‌రెడ్డి:- మన గౌరవ మంత్రిగారు ఒకప్పుడు కార్మిక నాయకుడు. ఇప్పుడు కార్మిక మంత్రిగా రావడం అందరికి సంతోషం. కాని కార్మిక మంత్రి అయిన తరువాత, కార్మికులకు అన్యాయం జరుగుతూ వుంటే, లేబరు అడ్వయిజరీ కమిటీ గాని, మినిమం వేజ్ బోర్డు గాని, లేబరు వెల్‌ఫేర్ గాని ఏమీ కనిపించడం లేదు. మినిమం వేజెస్ విషయంలో బోర్డు అడ్వయిజెస్ ఇచ్చినప్పటికీ దాన్ని ఇంప్లిమెంట్ చేయడానికి జాప్యము జరుగుచున్నది. వాళ్లు అన్‌ఆర్గనైజుడు లేబరుగా వున్నారు. వారికి ఈ రోజు వరకు రావలసిన ఇ.ఐ.సి. గాని, పేరియబుల్ డి.ఎ.గాని వర్తించేటట్లు చేయండి. యాజమాన్యము

వాళ్ళు వారికి మోసం చేస్తున్నారు. కార్మిక మంత్రిగా వుండి కార్మికులపై వారి బాగోగులకు ఏమి చర్యలు తీసుకొంటున్నారు? వాళ్ళకు ఏ మాత్రము మనం సహకరించకపోతే ఎడ్వయిజరీ కమిటీ పెట్టకపోతే మనం మినిమమ్ వేజెస్ బోర్డు సక్రమంగా నడపకపోతే – అందులో అన్ని ట్రేడు యూనియన్ల వారికి అవకాశం ఇస్తున్నాను అన్నారు – ఐ.ఎన్.టి.యు.సి. సి.ఐ.టి.యు, అంటూ నాలుగు పేర్లు మాత్రం చెప్పినాడు – ఎ.ఐ.టి.యు.సి. ఒకటి చెబుతున్నారు. బి.ఎం.ఎస్. పేరు చెప్పడం లేదు. బి.ఎం.ఎస్. లేకుండా జరుపుకోవాలనే ఉద్దేశం మీకు ఏమైనా ఉన్నదా? ట్రేడు యూనియన్లు న నాయకులందరినీ, పిలవవలసిన అవసరం ఉంది. బి.ఎం.ఎస్; వాళ్ళకు ఉన్న అనార్హన్నెజుడు సెక్రార్సుకి ఇ.ఎస్.ఐ. వర్తింపచేసేటట్లు మీరు చేయాలి. ఈ కమిటీలను ఫుల్‌ఫిల్ చేసి కమిటీల ద్వారా మీరు ఎడ్వయిజు ఇవ్వగలుగుతారా అని కోరుకుంటున్నాను. 11·2

శ్రీ పి. ఇంద్రారెడ్డి (చేవెళ్ళ):- అధ్యక్షా, ఈ లేబరు ఎడ్వయిజరీ బోర్డు ఇంప్లిమెంటేషన్ సమావేశాలు రెగ్యులర్‌గా జరగడానికి మంత్రిగారు చర్యలు తీసుకోవాలి. అంతేకాకుండా లేబర్ ఎడ్వయిజరీ కమిటీలో మినిమమ్ వేజెస్‌కి సంబంధించి నటువంటి దానిని డిటెల్డ్‌గా డిస్కస్ చేసే అవకాశం కనీస వేతనాల సవరణకి సంబంధించిన అంశంపైన మినిష్టరుగారు కొన్ని కొన్ని సంఘాలకు ఛైర్మన్‌గా ఉంటారు కాబట్టి అవకాశం కల్పించాలి. వ్యవసాయరంగంలో ఒక కోటి మంది కార్మికులు, అసంఘటితంగా ఒక 50 లక్షల కార్మికులు పనిచేస్తున్న పరిస్థితి మనకు ఉంది. మొత్తం ఒక కోటి 50 లక్షల మంది కార్మికులు ఈ రాష్ట్రంలో వివిధ రంగాలలో పనిచేస్తున్నారు. వారి జీతభత్యాల విషయంలో కనీస వేతన సవరణ విషయంలో లేబర్ ఎడ్వయిజరీ బోర్డు సమావేశాలు వెంటనే జరగాలి. సిన్నసే మినిష్టరుగారు కల్లుగడ్డకుని నిరాహార దీక్ష చేస్తున్న హోటల్ కార్మికులకు హామీ ఇచ్చి నిరాహార దీక్షను విరమింపచేయడం కూడా జరిగింది. వెంటనే సమావేశాలను ఏర్పాటు చేసూ మంత్రిగారు ప్రకటన చేయాలని మనవి చేస్తున్నాను. లేబర్ ఎడ్వయిజరీ సమావేశాలు వెంట వెంటనే జరిగితే సమస్యలు పరిష్కారం అవుతాయి. మంత్రిగారు ఏ విధమైన చర్యలు తీసుకుంటారో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ పి. జనార్థన్‌రెడ్డి:- అధ్యక్షా, ఈ ఎడ్వయిజరీ బోర్డు కమిటీలో బద్దం బాల్‌రెడ్డి గారు బి.ఎం.ఎస్. పేరు

చెప్పలేదు. అంటున్నారు. అందులో అన్ని ఐ.ఎన్.టి.యు.సి., టి.ఎన్.టి.యు.సి., ఎ.ఐ.సి.టి., బి.ఎం.ఎస్. అట్లాగే మన ఓంకార్‌గారి పార్టీ కూడా అందులో ఉన్నాయి. మినిమమ్ వేజస్ ఇంప్లిమెంటు అవడంలేదు అంటున్నారు. మినిమమ్ వేజస్ ఇంప్లిమెంటు కాకపోతే ఏ యజమానిని కూడ వదిలేది లేదని సీరియస్‌గా తీసుకుని కఠినమైన చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇస్తున్నాను. 2,3 సంవత్సరాల తరువాత ధరలు పెరిగినా కూడ ఎఫెక్ట్ కాకూడదని మినిమమ్ వేజెస్‌లో కరువు భత్యము ఇంటర్‌మ్యూస్ చేసి కార్మికులకు అలస్యము కాకుండా చూడాలని వారికి మేలు చేయాలని చూస్తున్నాము. కార్మికులకు ఎంతమేలు చేయాలో అంత మేలు చేస్తానని గౌరవ సభ్యులకు మీ ద్వారా తెలియజేసుకుంటున్నాను.

శ్రీ బి. బాల్‌రెడ్డి:- ఇ.ఎస్.ఐ. చెప్పడం లేదు.-

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- ఇంప్లిమెంటు కావాలి. కాకపోతే వదిలేది లేదు. ఏ యజమానిని ఇంప్లిమెంటు చేయకపోతే వదలము, కఠినమైన చర్యలు తీసుకుంటాము అని కార్మికుల సంక్షేమం కొరకు ఈ ప్రభుత్వం ఉందని మరొకసారి అందరికి మనవి చేస్తున్నాను.

శ్రీ పి. రామయ్య:- 8 మంది ప్రత్యేక ఆహ్వానితులు అంటే యజమానులు తాలూకు వారిని మీ వారిని అందులో నింపుకుంటారా? ఈ 8 మంది ప్రత్యేక ఆహ్వానితులు అంటే. ఎవరు? యజమానులకు సంబంధించిన వారినే నింపుకుంటారని నాకు అనుమానంగా ఉంది.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- వారికి ఎందుకు అనుమానం వస్తున్నదో గాని ప్రత్యేక ఆహ్వానితులు అంటే కార్మికరంగం కెల్లి ఉంటారు, యాజమానులకెల్లి ఉంటారు. ఎక్కువ మంది ప్రత్యేక ఆహ్వానితులు కార్మిక రంగం నుంచే ఉంటారు.

శ్రీ పి. రామయ్య:- మొత్తం కమిటీని ప్రభుత్వపరంగాను యజమానులపరంగాను ఉంచుకోవాలని అనుకుంటున్నట్లుంది. ఈ కమిటీలను రీ కాన్‌స్టిట్యూట్ చేయవలసిన అవసరం ఉంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- వారు కార్మిక చట్టాన్ని మార్చాలని కమిటీ సూచించింది అని చెప్పారు. ఆ సూచనలు ఎక్కడకి పోయినాయి; ఆ సూచనలను ఏమి చేసినారు?

శ్రీ పి. జనార్ధనరెడ్డి:– ఈ ఎడ్వయిజరీ కమిటీలో డిస్కస్ చేస్తారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– ఎప్పుడో ఇచ్చిన సూచనలు ఇప్పుడు డిస్కస్ చేస్తారా? ఏప్రిల్ రెండవ వారములో?

శ్రీ పి. జనార్ధనరెడ్డి:– బడ్జెట్ సెషన్ ఉందని లేటు చేసినాము. అందుకని ఏప్రిల్ 2వ వారము పెట్టినాము.

శ్రీ ఎన్. రాఘవరెడి:– ఇప్పుడైనా కొంచెం ముందర పెట్టండి.

ప్రభుత్వము దృష్టికి తేసుకువచ్చిన అత్యవసరం ప్రాముఖ్యం గల విషయము:

రాయలసీమ జిల్లాలలోను, రాష్ట్రంలోని యితర భాగములలోను వున్న మంచినీటి కొరత మరియు వర్షాభావ పరిస్థితులను గూర్చి-

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– వారు మొత్తం నేటికి సంబంధించి అడిగినారు. నా దగ్గర చిన్న ఇన్‌ఫర్మేషన్ ఉంది. అది చెప్పిన తరువాత అవసరం అనుకుంటే ఇంకా రాష్ట్రం అంతటిది కూడ ఫర్నిష్ చేయబడుతుంది. ఈ రాయలసీమ ప్రాంతంలో 1989–90 లో మంచి నీటికి కరువు ఎక్కువగా నెల్లూరు జిల్లాలో, కడప జిల్లాలో ఉండెను. 18 మండలాలు కడప జిల్లాలో 14 మండలాలు నెల్లూరు జిల్లాలో ఉండెను. నీటి వసతి ఏర్పాట్లకు 56 లక్షల రూపాయలు ఇవ్వబడ్డాయి. మరియు 200 లక్షల విడుదల చేయబడింది. ప్రొదరాబాదు జిల్లా మినహా తక్కిన జిల్లాల కొరకు 170.72 లక్షలు విడుదల చేయబడ్డాయి. ఇది 89–90 లో. 1990–91 లో వర్ష పాతము యొక్క లెక్కలు చూసుకుని కొద్దిగా మెరుగుగా ఉండె, గతము కంటే. 1990–91 లో కేవలం 6 జిల్లాలలో ఏవైతే ఎఫెక్ట్ అయినాయో అవి అనంతపూరుకి 90 లక్షలు, కడపకి 25 లక్షలు, కర్నూలుకు 25 లక్షలు, ప్రకాశం జిల్లాకి 10 లక్షలు చిత్తూరు జిల్లాకి 25 లక్షలు, నెల్లూరు జిల్లాకి 25 లక్షలు ఈ విధంగా 200 లక్షలు ఇవ్వబడ్డాయి. ఈ నిధులు అన్ని వినియోగపడ్డాయి అని కలెక్టరు రిపోర్టు ఉంది. అనంత పురం నుంచి కడప నుంచి అదనంగా డబ్బు కావాలని కలెక్టర్లు

ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన అత్యవసర ప్రాముఖ్యం గల విషయము–రాయలసీమ జిల్లాలలోను రాష్ట్రంలోని యితర భాగములలోను వున్న మంచినీటి కొరత మరియు వర్షాభావ పరిస్థితులను గూర్చి.

వ్యాసినారు. అది గవర్నమెంటు పరిశీలనలో ఉంది. అతి తొందరగా చర్య తీసుకోబడును. ఇవి రిలీఫ్‌కి సంబంధించిన ఫండ్సు ఏయే జిల్లాల పేర్లు అయితే నేను 6 చదివాను అక్కడ ఏ.ఆర్.డబ్బు, ఎన్ క్రింద ఎం.ఎన్.పి. క్రింద ఏ డబ్బులు అయితే ఎవెయిలబుల్ ఉన్నాయో స్పెండు చేస్తున్నారు. అవి అంతకంటే చాల ఎక్కువగా ఉన్నాయి. ఉదాహరణకు అనంతపురంలో 124 లక్షలు, కడపలో 79 లక్షలు, కర్నూలులో 62 లక్షలు, ప్రకాశంలో 90 లక్షలు, చిత్తూర్లులో 87 లక్షలు, నెల్లూరులో 71 లక్షలు ఏ.ఆర్. డబ్బూస్ 90–91 క్రింద డబ్బు ఉన్నది. అట్లాగే ఎం.ఎన్.పి. క్రింద డ్రింకింగు వాటర్ కొరకు 90–91 లో అదే అనంతపూరులో 75 లక్షల 60 వేలు, కడపలో 162 లక్షల కర్నూలులో 60 లక్షల 30 వేలు, ప్రకాశంలో 81 లక్షల 80 వేలు, చిత్తూరులో 164 లక్షల 60 వేలు, నెల్లూరులో 87 లక్షల 60 వేలు. ఈ విధంగా డబ్బు ఎవెయిలబుల్ ఉన్నది. ఎక్స్‌పెండిచరు చేస్తున్నారు. ఇది. తక్కిన భాగము ప్రశ్న మొత్తము రాష్ట్రానికి సంబంధించింది అధ్యక్షా. గౌరవనీయ సభ్యులు ప్రశ్నలు అడిగిన తరువాత నేను మళ్ళి చెబుతాను.

11–30 ఉ. శ్రీ వి. రాంభూపాలచౌదరి:– (కర్నూలు) స్పీకర్ సర్, గౌరవ మంత్రిగారు వివరణ యిస్తూ జిల్లాలవారీగా 1990–91 లో మన రాష్ట్రంలో ఎంత డబ్బు కేటాయించారో వివరించారు. కాని మంత్రిగారు చెప్పిన విధంగా చూస్తే ఒక్కొక్క జిల్లాకు 85, లేక 50 వేలు రూపాయలు యీ బోర్‌వెల్స్ త్రవ్వడానికి యిస్తే ఒక్కొక్క నియోజక వర్గంలో కనీసం 10 బోర్లు వేయించుకోవడానికి మాకు ఏమీ అవకాశం లేకుండా పోతున్నది. ఈ సంవత్సరం యీ నీటి ఎద్దడి తీవ్రత చాలా ఎక్కువుగా ఉంది కాబట్టి ఎక్కడకు వెళ్ళినా డ్రింకింగు వాటర్ గురించి అడుగుతున్నారు కాబట్టి మేము మా నియోజక వర్గంలోని ప్రజలకు ఏమీ చెప్పుకోవాలో మాకు తెలియడం లేదు. కాబట్టి ఒక్కొక్క నియోజకవర్గంలో కనీసం 10 బోర్లు వేయించుకోవడానికి డబ్బు యీ ప్రభుత్వంవారు మంజూరు చేస్తేనే మేము ప్రజలముందుకు వెళ్ళగలుగుతాము. ఈ విధంగా 10 బోర్లు వేయించుకోవాలంటే జిల్లా మొత్తానికి కనీసం మీ బోర్ వెల్స్ కోసము 10 కోట్ల రూపాయల్నైనా కావలసి ఉంటుంది. కాబట్టి, I request the Hon'ble Minister to allot Rs. 1 crore in each District to meet the drinking water problem particularly in the areas of Rayalaseema and Telangana.

ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన అత్యవసర ప్రాముఖ్యం గల విషయము-రాయలసీమ జిల్లాలలోను, రాష్ట్రంలోని యితర భాగములలోను వున్న మంచినీటి కొరత మరియు వర్షాభావ పరిస్థితులను గూర్చి.

problem particularly in the areas of Rayalaseema and Telangana.

(Interruptions)

శ్రీ వి. రాంభూపాల్‌చౌదరి:- ఇకపోతే యీ కరువు నివారణ పనుల కోసము ప్రతి జిల్లాలో ప్రత్యేకించి రాయలసీమ, తెలంగాణా జిల్లాలలో బోర్ వెల్స్ వేయాలంటే కనీసం 5 కోట్ల రూపాయలు యీ డ్రాట్ ఎఫెక్టెడ్ ఏరియాస్‌లో ఖర్చు పెట్టడానికి కేటాయిస్తే బాగుంటుందని మనవి చేసుకుంటున్నాను. ఇప్పుడు యీ డ్రాట్ ఎక్కడ అనేది సమీక్ష జరగడంలేదు. జిల్లాలలోని స్కీములన్ని కూడా కుంటుపడుతున్నాయి. ఇవన్నీ క్రూడా గౌరవమంత్రిగారు స్వయంగా చూసి ఎడ్మినిస్ట్రేషన్‌ను స్ట్రీమ్‌లైను చేస్తూ అభివృద్ధి మండలిని పునర్వ్యవస్థీకరించి మీరు కలక్టర్లను ద్వారా తగిన చర్యలు జిల్లాలలో తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, యీ డ్రింకింగ్ వాటర్, బోర్ వెల్స్ సమస్య చాలా ముఖ్యమైనది. మేము దీనిని 304 క్రింద యిచ్చాము. కాని డిప్యూటీ స్పీకరు గారు దీనిని కాల్ ఎటెంన్షన్ క్రింద మార్చినారు. ఇప్పుడు యీ కాంగ్రెసు ప్రభుత్వం వచ్చిన తరువాత యీ రాష్ట్రంలో ఏ జిల్లాలో కూడా ఒక్క బోర్ వెల్ త్రవ్వించలేదు. ముఖ్యమంత్రి గారు భూ సంస్కరణలను అమలు చేస్తున్నామంటున్నారు. ఇప్పుడు చిత్తూరు పట్టణానికి కేవలం 40 లక్షల గాలన్ల నీరు కావలసి ఉంటే కేవలం 4 లక్షల గాలన్ల నీరు మాత్రం యిస్తున్నారు. అంటే 10 శాతం వాటర్ కూడా ప్రజలకు అందడం లేదు. వాటర్ స్కేర్‌సిటీ ఎంతగానో ఉంది. కొన్ని జిల్లాలలో వర్షాలు పడినట్లు మంత్రిగారు సమాధానంలో చెప్పినారు. కాని అనంతపురం, కడప కర్నూలు జిల్లాలలో రెయిన్ ఫాల్ చూసుకుంటే 400 మి.మీ వర్షము కంటే ఎక్కువ పడలేదు. అందువల్ల పశువులకు గ్రాసము లేదు. ముఖ్యమంత్రిగారు యీ క్షామ పరిస్థితులు ఎదుర్కొనేందుకు చిత్తూరు జిల్లా ఆయన పర్యటించినప్పుడు -- 50 లక్షల రూపాయలు శాంక్షను చేస్తామన్నారు. కాని యీ రోజు వరకూ 25 లక్షల రూపాయలు మాత్రమే యిచ్చారు. ఈ డ్రింకింగు వాటర్ విషయంలోనూ, బోర్ వెల్స్ త్రవ్వడం విషయంలోనూ

ప్రభుత్వము దృష్టికి తేసుకువచ్చిన అత్యవసర ప్రాముఖ్యం గల విషయము–రాయలసీమ జిల్లాలలోను రాష్ట్రంలోని యితర భాగములలోను వున్న మంచినీటి కొరత మరియు వర్షాభావ పరిస్థితులను గూర్చి.

వార్‌ఫుటింగు మీద పని జరిపిస్తేనే గాని పని పూర్తి కాదు. ఇప్పుడు మంత్రిగారు చెపుతున్నట్లు జిల్లాలో ఏ 20 లక్షల రూపాయలో, 30 లక్షల రూపాయలో డబ్బు కేటాయిస్తే దీనికి సరిపోదు. ఇప్పుడు యీ డ్రింకింగు వాటర్ సమస్యను చర్చించడానికి గాను అవసరమైతే యిక్కడ అర్ధగంట చర్చకు అనుమతి యివ్వాలని కోరుతున్నాను. అప్పుడే యిక్కడ అందరి సభ్యులకు కూడా స్పెసిఫిక్‌గా యీ డ్రింకింగు వాటర్, డ్రాట్ కండిషన్స్ సంబంధించి విపులంగా మాట్లాడడానికి అవకాశం ఉంటుంది. ఇప్పుడు మంత్రిగారిని నేను కోరేది ఏమిటంటే దయచేసి మీరు ఎంత డబ్బు కేటాయిస్తున్నారనేది స్పష్టంగా చెప్పండి. ఈ బోర్‌వెల్స్ తాత్కాలికం కనీసం జిల్లాలో ప్రతి నియోజకవర్గంలోనూ 10 బోర్‌వెల్స్ వేయడానికి వీలు కలిగించాలి. ఆ విధంగా సరిపోయే డబ్బును యి ప్రభుత్వం వెంటనే రిలీజ్ చేయాలి. లేకపోతే ప్రజలు చాలా ఆందోళన చెందుతారు. ఇప్పుడు చిత్తూరు, అనంతపురం, కడప జిల్లాల విషయంలో కలెక్టరు యీ డ్రాట్ మీద రిపోర్టు పంపలేదని మంత్రిగారు చెబుతున్నారు. వారు ఎందుకు రిపోర్టులు పంపలేదు. మేము జిల్లాలో కలెక్టరుకు అనేకసార్లు చెప్పాము. ఇప్పుడు 20 లక్షలుగాని, 30 లక్షలు గాని యీ బోర్‌వెల్స్ కొరకు కేటాయిస్తే సరిపోదని చెప్పాము. ఎందుకంటే చిత్తూరు జిల్లా తీసుకుంటే ప్రత్యేకంగా ఆవులకు గడ్డిలేదు. కాబట్టి యీ ఫాడర్‌ను కొనడానికి చిత్తూరు జిల్లాకు ప్రత్యేకంగా డబ్బు కేటాయించాలని మంత్రిగారిని కోరుతున్నాను. అంతేకాకుండా యీ రైతులకు, కార్మికులకు, బీదవారికి వర్కుకిర్యేట్‌చేయాలి. ఈరోజు రాష్ట్రంలో 400, 300 మీ.. మీటర్ల నుంచి 90 మీ.మీ. వర్షము పడినట్లు రికార్డులు ఉన్నాయి. అందువల్ల కొన్ని జిల్లాలలో యీ వాటర్ స్కార్సిటీ చాలా ఉంది. కాబట్టి వార్ పుటింగులో వర్కును కల్పించడానికి స్కీములు తయారు చేయించాలని మంత్రిగారిని కోరుతున్నాను. ఇప్పుడు యీ డ్రింకింగు వాటర్ సమస్యమీద మాట్లాడడానికి టైము యిక్కడ సరిపోదనుకుంటే యీ సెషనును రెండుమూడు రోజులు పొడిగించవచ్చును. ఎందుకంటే ప్రజలకున్న సమస్యలను పరిష్కరించకంటే యీ ఎసెంబ్లీలో చేసే పని మరొకటి ఉండదు కదా. అవసరమైతే దీనిమీద రెండు గంటల చర్చకు డెప్యూటీ స్పీకరు గారు అనుమతించాలని కోరుతున్నాను. తరువాత యీ ప్రభుత్వం ఎంత డబ్బు కేటాయించారనేది క్లియర్‌గా చెప్పాలని కోరుతున్నాను. పశుగ్రాసానికి ఎంత కేటాయిస్తారో కూడా చెప్పాలి. ముఖ్యమంత్రిగారు మా జిల్లాకు వచ్చి బోర్లు వేయిస్తామన్నారు. కాని యింతవరకూ ఒక బోర్ కూడా వేయలేదు.

వీటన్నింటికీ కూడా ముఖ్యమంత్రి ద్వారా సమాధానం చెప్పించాలని కోరుతున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, మంత్రిగారు చెప్పినది యీ మంచినీటి సమస్యను తీర్చడానికి ఏమి ఉపయోగపడదు. ఇపుడు మంత్రిగారు చెప్పినది 1990-91 సంవత్సరానికి సంబంధించినది. కాని యిపుడు 1991-92 సంవత్సరానికి ఎంత డబ్బు కేటాయించారు, ఈ బోర్స్ వేయడానికి, డ్రింకింగు వాటర్ స్కీములు పూర్తిచేయడానికి ఎంత డబ్బు రాబోయే సంవత్సరంకు కేటాయించారో మంత్రిగారు చెప్పాలి. ఎందుకంటే ఇదివరకు సంవత్సరం యిచ్చినది యిప్పటికే ఖర్చు అయిపోయింది. ఈ మధ్య నేను ఒకటి రెండు జిల్లాలకు యీ డ్రాట్ కండిషన్స్ పరిశీలించడానికి వెళ్ళాను. అనంతపురం జిల్లాకు వెళ్ళాను. నేను పర్యటనచేసి వచ్చిన ప్రాంతాలు చూసినపుడు నేను కొన్ని వేరుసెనగ పంటకు సంబంధించిన సెనగకాయలను తీసుకొని వచ్చాను. వాటి వేట్ ఎట్లాగు ఉన్నది? దానిలోనుంచి ఎంత ఆయిల్ వస్తుంది అనేది తమరే స్వయంగా పరిశీలించి చూడాలని. కోరుతున్నాను.

(వేరుసెనగ గుత్తులను అధ్యక్షులకు అందజేశారు)

పంటలకు నీరు అందక వేసిన పంటలు అన్ని ఎండిపోతున్నాయి. ముఖ్యంగా అనంతపురం, కడప, కర్నూలు, చిత్తూరు జిల్లాల పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉంది. ఇపుడు చంద్రబాబు నాయుడుగారు చెప్పినట్లు రాయలసీమ ప్రాంతంలో చూసినట్లయితే వర్షపాతము ఒకచోట కేవలం 90 ఎం.ఎం. మాత్రమే పడింది. అందులో మీ మంత్రివర్గ సభ్యురాలు శ్రీమతి లక్ష్మి 11-40 దేవిగారు కానిస్టిట్యుయన్సీలో కూడా 90 ఎం.ఎం. వర్షమే ఉ. పడింది. అందుకని దీనిని యాధృచ్ఛికం అని అక్కడ ఏమి లేదు ఎవ్విరీ థింగ్ ఈజ్ ఆల్రెట్, పశువులను వధశాలలకు పంపించడం లేదంటే నేను నా కళ్ళతో చూశాను. లారీలలో సంతల నుంచి పశువులను కర్నాటక రాష్ట్రానికి ఎగుమతి చేస్తున్నారు. అలా పంపించడం నేను కళ్ళారా చూశాను నేను అనేక మండలాలలో దాదాపు 390 కిలోమీటర్స్ పర్యటన చేశాను. అక్కడ ఉన్న కార్మికులు వలసపోతున్నారు. పక్కనే ఉన్న బెంగుళూరుకు పోతున్నారు. ఫేక్ట్స్ చెపుతున్నాను. అనేక ప్రాంతాలలో ఇప్పటికే ఇళ్ళు తాళాలువేసి ఉన్నాయి. ఎక్కడికి పోయారంటే వలసపోయారని చెపుతున్నారు. మనలివారు కాపలా ఉన్నారు.

ప్రభుత్వము దృష్టికి తేసుకువచ్చిన అత్యవసర ప్రాముఖ్యం గల విషయము–రాయలసీమ జిల్లాలలోను రాష్ట్రంలోని యితర భాగములలోను వున్న మంచినీటి కొరత మరియు వర్షాభావ పరిస్థితులను గూర్చి.

పనిచేసుకోగలిగినవారంతా ఇతర ప్రాంతాలకు పోయారు. అందుకని అక్కడ ఉన్న సీరియస్‌నెస్‌ని ప్రభుత్వం గుర్తించినట్లు లేదు. డ్రింకింగ్ వాటర్ ప్రాబ్లమ్, ఫాడర్ ప్రాబ్లమ్ – ఒక బండి వరి గడ్డి రూ. 500 ఒక జత ఎడ్లకి రోజుకి 10 కట్టలు కావాలి. అందుకని చాలా తీవ్రమైన పరిస్థితులు ఉన్నాయి. మీరు వరిగడ్డి కూడా ఎగుమతిచేసి రాయలసీమ ప్రాంతములో ఫాడర్ సెంటర్స్ పెట్టవలసిన పరిస్థితి ఉంది. అట్లాగే విత్తనాలు కొత్తగా సప్లయిచేయాలి. ఎందుకంటే విత్తనాల గింజలు కూడా రాలలేదు. మీరు చూస్తే అర్థమవుతుంది అవి పనికివస్తాయో రావో అని. అందుకని నేను కోరేది వార్ ఫుటింగ్ బేసిస్ మీద అక్కడి ప్రజలకు కరువు పనులు కల్పించాలి. వలసపోకుండా చూడాలి. పశువులు వధశాలలకు పోకుండా చూడాలి. మంచి నీరు విషయం – నేను చూశాను. ఒక ఊరిలో కొన్ని వందల బిందెలుపెట్టి వరుసగా ఉన్నారు. చిన్న తొట్టి కట్టి ఉంది. నాలుగు వందల బిందెలు ఉన్నాయి. సాయంత్రము వరకు ఒక మనిషిని పెడితే తప్ప బిందె నీళ్ళు రాని పరిస్థితి ఉంది. ప్రత్యేకంగా సాయంత్రము వరకు ఒక మనిషి నిలబడవలసిన పరిస్థితి ఉంది. చాలా తీవ్రమైన పరిస్థితి ఉంది. అట్లాగే ఈ పరిస్థితులలో కోపరేటివ్ లోన్స్ వసూలు చేయడానికి డిమాండ్ నోటీసులు ఇచ్చారు. నేను అర్థం చేసుకోలేకుండా ఉన్నాను. ఎందుకంటే ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పుడు ఎదో వాయిదాలు వేయడం చేస్తారు. మరి కలక్టర్స్ రిపోర్టు ఏమి పంపారో? అందులో అనంతపురం జిల్లా కలక్టరు రిపోర్టు పంపించలేదంటే చాలా ఆశ్చర్యముగా ఉంది. చిత్తూరు జిల్లా గురించి చంద్రబాబునాయుడుగారు చెప్పారు. చాలా తీవ్రమైన పరిస్థితులు ఉన్నాయి. నేను అనంతపురం జిల్లాలో మాత్రం పర్యటించాను. 90 ఎమ్.ఎమ్. వర్షం కురిసిన ప్రాంతాలు ఉన్నాయి. అందుకని వార్ ఫుటింగ్ బేసిస్ మీద డ్రింకింగ్ వాటర్‌కి ఏర్పాటుచేయాలి. అప్పుల వసూలు వాయిదా వేయాలి. తరువాత చాలా ప్రాబ్లమ్స్ ఉన్నాయి. నేను కూడా చంద్రబాబు నాయుడుగారు అడిగినట్లు. మేము అడిగిన అన్నిటికి జవాబు చెపుతారని అనుకోవడంలేదు. మా దగ్గర చాలా ఇన్ఫర్మేషన్ ఉంది. క్లారిఫికేషన్స్ అన్నారు కాబట్టి చెప్పడం లేదు. దీనికి ఒక రెండు గంటలు చర్చకు సమయం యిస్తే. మనము రెండు రోజులు ఎట్లాగు పెంచాము కాబట్టి ఆఖరి రోజయినా, the Hon'ble Chair may give some time for discussion on the subject, so that justice may be done to the persons who are suffering for want of drinking water.

ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన అత్యవసర ప్రాముఖ్యం గల విషయము–రాయలసీమ జిల్లాలలోను, రాష్ట్రంలోని యితర భాగములలోను వున్న మంచినీటి కొరత మరియు వర్షాభావ పరిస్థితులను గూర్చి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– ఇప్పుడు ఈ మంచినీళ్ల సమస్య జనానికి జీవన్మరణ సమస్యగా ఉంది. ఇప్పుడు రాయలసీమలోని అనంతపురం, చిత్తూరు, కడప, కర్నూలు జిల్లాలన్నిటికి ఈ సమస్య ఉంది. అట్లాగే పోయిన సమావేశములో సమరసింహా రెడ్డిగారు మంత్రిగా ఉన్న కాలములో వారు సమాధానం చెపుతూ ఉంటే మహబూబ్‌నగర్, నల్లగొండ జిల్లాల సంగతి చెప్పండి అంటే తరువాత చెపుతాను అన్నారు. వాయిదావేశారు, అంతటితో అది అట్లాగే పోయింది. ఇప్పుడు ఉన్న తీవ్ర పరిస్థితులలో రానున్న రెండు మాసాలలో మంచినీటి ఎద్దడి తీవ్రంగా ఉంటుంది....

శ్రీ వి. రామచంద్రారెడ్డి:– ఇది మొత్తం రాష్ట్రములో తీసుకొనే సమస్య. తరువాత క్వశ్చన్ విషయం మాట్లాడడం అంటే తాము సమయం కేటాయిస్తే నాకు ఏమి అభ్యంతరం లేదు. ఆ విధంగా సమయం కేటాయించడానికి అంగీకరిస్తే ఇప్పుడు ఈ చర్చ పోస్ట్‌పోన్ చేయడం మంచిది.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:–బి.ఎ.సిలోపెటిట్ టైమ్ అడ్జస్ట్ చేసుకుందాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– ఒకటి రెండు విషయాలు మెన్షన్ చేస్తాను. ఇప్పుడు ఉన్న బోర్స్‌కు పనిముట్లులేవు. అవి కూడా సప్లయిచేయాలి మీరు. మీరు కేటాయించిన దానికి ఎగ్జస్టింగ్స్ బోర్స్‌కి ఏవైతే పరికరాలు కావాలో అవి సప్లయి చేయడానికి సరిపోవు, ఎ.ఆర్.డబ్ల్యు.ఎస్. అని ఏద్దైతే చెప్పారో ఒక్క నల్లగొండ జిల్లాలో 35 లక్షలు మైనస్ ఉంది. అసలు ఎ.ఆర్.డబ్ల్యు.ఎస్. ప్రాబ్లమేటిక్ విలేజెస్ మీరు పూర్తి చేయలేకపోయారు. వాటికి ఆల్టర్‌నేటివ్ కూడా ఏమి లేనటువంటి పరిస్థితి ఉంది. ఏవయితే ఎమ్.ఎన్.వి. అని చెప్పారో ఆ గ్రాములు ప్రొబ్లమేటిక్‌వి కూడా పూర్తిచేయలేక పోయారు. ఒక దిక్కు ఉన్న బోర్స్‌కి పనిముట్లులేవు. రెండవ దిక్కు ఆ పైపులు అందులో పూడుకుపోయిన బోర్స్‌కి ఆల్టర్‌నేటివ్‌గా ఎండిపోయిన బోర్స్‌కి బోర్స్‌లేవు. మంత్రిగారు ఇవన్నీ సీరియస్‌గా తీసుకొని ప్రొబ్లమేటిక్ విలేజెస్‌కి తాత్కాలికంగా మీరు ఎంత కేటాయిస్తారు, ఏమి ఏర్పాట్లు చేస్తారో చెప్పాలి. మూడవవైపు మీరు వర్షపాతం లెక్క ఇచ్చారు డిసిట్రిక్ట్ వైజ్ క్వార్టర్స్ ప్రకారం. వేరియస్ పార్ట్స్‌లో వేరియస్ లెక్కలు ఉన్నాయి. దయచేసి ఈ పరిస్థితులను అన్నిటిని దృష్టిలో

ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన అత్యవసర ప్రాముఖ్యం గల విషయము-రాయలసీమ జిల్లాలలోను రాష్ట్రంలోని యితర భాగములలోను వున్న మంచినీటి కొరత మరియు వర్షాభావ పరిస్థితులను గూర్చి.

పెట్టుకొని ఒక వివరమ్మైన నోట్ గవర్నమెంట్ ఇస్తే చర్చకు ఉపయోగపడుతుంది. అదే విధంగా తగినంత డబ్బు కేటాయించవలసి ఉందని చెప్పి కూడా మనవి చేస్తున్నాను. నల్గొండ, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాలలో లేచ్మైన పరిస్థితి ఉంది. అట్లాగే రాయలసీమ ప్రాంతములలో ఉన్న పరిస్థితిని ప్రభుత్వం గుర్తించి కనీసం మంచి నీళ్లకు కొంతయినా మొత్తం కేటాయించవలసిన అవసరం ఉంది. ఏమేరకు కేటాయిస్తారో చెప్పాలి. పశువులకు ఫాడర్ సమస్య ఉంది. మీర్తు కేటాయించకపోతే అన్యాయమవుతుంది. మీరు పూర్తిగా స్టేట్‌లో ఉన్న పరిస్థితిని చర్చించడానికి రెండు గంటల సమయం కేటాయించి దానికి ముందు ఒక నోట్ ఇవ్వాలి. అలా నోట్ ఇవ్వకపోతే ప్రభుత్వంయొక్క అవగాహన ఏమిటో -మేము అర్థం చేసుకోలేము కాబట్టి ఒక వివరమ్మైన నోట్ -ఇవ్వాలని కోరుతున్నాను. ఇవ్వకపోతే లాభంలేదు. ఈ విషయాలు క్లారిఫై చేయవలసిందిగా కోరుతున్నాను.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్రస్తుతం ఐదుగురు సభ్యులు ప్రాబ్లమ్స్ వ్లెట్‌చేశారు. వాస్తవంగా రెండు గంటలు చర్చించవడగ్గ సబ్జక్ట్.

శ్రీ వి. రామచంద్రారెడ్డి:- ఈ మూడు రీజియన్స్‌లో ఏ ఏ జిల్లాలో నీటిక్కొరత ఉన్నదో - కన్సాలిడేటెడ్ డిస్కషన్‌కి మీరు టైమ్ ఏర్పాటుచేస్తే మేము సిద్ధముగా ఉన్నాము.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- రేపు 19న బి.ఎ.సిలో పెట్టుకొని టైమ్ ఏర్పాటు చేసుకుందాము. రెండు గంటలు ఎలాట్ చేస్తామ్.

శ్రీ వి. రామచంద్రారెడ్డి:- మూడు ప్రాంతాలకు సంబంధించిన జిల్లాల విషయం చర్చించడానికి సిద్ధముగా ఉన్నాము.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- చాలా సంతోషం - ఒక్క సబ్మిషన్. రెండు గంటలకు మీరు ఒప్పుకున్నారు. అయితే దాని గురించి ముందు మంత్రిగారికి తెలియజేస్తున్నాను. ఏమిటంటే ఈరోజు ఉండే బోర్స్ అన్నీ రిపేర్‌చేయడం, ఏదైనా డ్రై అయితే దానిని మార్పించడం, పంప్‌సెట్స్ బిగించడం ఇలాంటి మెయిన్‌టెనెన్స్ వర్క్‌చేయాలి. రాష్ట్రములో ఎక్కడా జరగలేదు. ఇమ్మీడియేట్‌గా మంత్రిగారు ఉండే బోర్స్ రిపేర్‌చేయించాలి. డీఫంక్ట్ స్కీమ్స్ రూ. 10 వేలు, రూ. 20 వేలు ఖర్చుచేస్తే

అవి ఫంక్షన్ అయ్యే అవకాశం ఉంది. మీరు డిస్‌కషన్‌కి ఎలా చేసేటప్పటికి ఒక వారం అవుతుంది. కనీసం రేపు వచ్చేటప్పటి కైనా ప్రిపేర్డ్‌గా రావాలని కోరుతున్నాను. కొంచెము డబ్బులు అందుకు ఎలాకేట్‌చేసే పరిస్థితిలో ఉండాలి. ఆ విధంగా చేస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:- ఇది రిలేఫ్‌కి సంబంధించినది అయినా మా కొలీగ్ పంచాయితీరాజ్ మంత్రిగారు ఇన్ఫర్మేషన్ తెప్పించారు. బోర్‌వెల్ రిపేర్స్ ఏవయితే పంచాయితీరాజ్ స్వాధీనములో ఉన్నాయో అవి చేయడానికి మా నోటీసులో ఉన్నాయి. చర్చ జరిగేలోగా కూడా మన రాష్ట్ర రిలేఫ్ కమీషనర్ ద్వారా జిల్లాలలో నీటికరువు ఎక్కడ ఉంది స్పెషల్ స్టెప్స్ ఏమి తీసుకున్నది తెప్పించి చెపుతాను. దీనికి చాలా ప్రాధాన్యత ఉంది. అవసరమని మేము కూడా భావిస్తున్నాము. మీరు ఎప్పుడు సమయం ఏర్పాటుచేస్తే అప్పుడు - టైమ్ ఫిక్స్‌చేస్తే బాగుంటుంది.

(ఇంటరప్షన్స్)

ప్రకటన

అత్యవసర ప్రజాప్రాముఖ్యముగల యితర విషయము వాయిదా గురించి:

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- ఈరోజు ఇంకో 74 ఉంది. సమయం చాలడంలేదు కాబట్టి రేపటికి పోస్ట్‌పోన్ చేస్తున్నాను. I am postponing the next calling attention to tomorrow.

(Pause)

All the Papers are deemed to have been laid on the table.

సభా సమక్షములో వుంచిన పత్రములు

1. 15th Annual Report of Sponge Iron India Limited for the year 1989-90.

Copy of the 15th Annual Report of Sponge Iron India Limited for the year 1989-90 together with the Audit Report and the comments

of the Comptroller and Auditor General of India in compliance with Section 619 A (3) of the Companies Act, 1956.

2. Notifications issued under the A.P. Motor Vehicles Taxation Act, 1963.

Copies of the Notifications issued in G.O. Rt. No. 836, T.R.&B (TR.II) Dept., dt.29.6.90 and G.O.Rt.No. 838, T.R.&B (T.R.II) Dept., dt. 29.6.1990, as required under sub-section (2) of the Section 9 of the A.P. Motor Vehicles Taxation Act, 1963.

3. Amendments to the A.P. Motor Vehicles Act, 1988.

Copies of the Notifications in which amendments were issued to the Andhra Pradesh Motor Vehicle Rules, 1989 in G.O.Ms.No. 1516, T.R.&B (TR.II) Dept., dt. 21.12.1990, as required under sub-section (3) of section 212 of the Andhra Pradesh Motor Vehicles Act, 1988.

4. Notification issued under A.P. Charitable and Hindu Religious Institutions and Endowments Act, 1987.

Copy of the Notification issued in G.O. Ms. No. 612, Rev. (Endts.I) Dept., dt. 29.6.1990 containing the rules regarding sale of movable properties, as required under sub-section (2) of section 153 of the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments Act, 1987.

(1) 1991 ఆంధ్రప్రదేశ్ వేతనములు, ఫించను చెల్లింపు మరియు అనర్వాతల తొలగింపు (సవరణ) బిల్లు.

5. Notification issued under the A.P. Charitable and Hindu Religious Institutions and Endowments Act, 1987.

Copy of the Notification issued in G.O.Ms. No. 613, Rev. (Endts.I) Dept., dt. 29.6.1990, containing the rules regarding preparation and publication of Institution and Endowments on the basis of income, as required under sub-section (2) of Section 153 of the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments Act, 1987.

సభా కార్యక్రమము

డాక్టర్ యం.వి. మైసురారెడ్డి:– కరువు పరిస్థితిపై చర్చించేందుకు 19వ తారీఖున బి.ఏ.సీ. మీటింగ్‌లో ఒక నిర్ణయం తీసుకొందామన్నారు. అయితే గత ప్రభుత్వం ఉన్నప్పుడు కరువు పరిస్థితిపై చర్చిద్దామంటే అర్ధరాత్రి చర్చపెట్టడం జరిగింది. అలా కాకుండా మధ్యాహ్నంగాని, సాయంత్రంగాని చర్చజరిగేట్లు చూడాలని కోరుతున్నాను. అదేవిధంగా గత ఐదు సంవత్సరాలుగా మంచినీటికై ఎంత డబ్బు ఖర్చుపెట్టారో ఆ వివరాలు డిస్కషన్ జరిగేటప్పుడు మంత్రిగారిని ఇవ్వమనండి అధ్యక్షా.

ప్రభుత్వ బిల్లులు

(1) 1991|| ఆంధ్రప్రదేశ్ వేతనములు, ఫించను చెల్లింపు మరియు అనర్వాతల తొలగింపు (సవరణ) బిల్లు.

Sri P. Ramachandra Reddy:– Sir, on behalf of the Chief Minister I beg to move: "That leave be granted to introduce the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualification (Amendment) Bill, 1991."

Mr. Deputy Speaker:- Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualification (Amendment) Bill, 1991."

(Pause)

The motion wad adopted and the Bill was introduced.

(2) 1991, ఆంధ్రప్రదేశ్ విశ్వవిద్యాలయ చట్టముల (సవరణ బిల్లు)

Minister for Civil Supplies (Sri P. Venkata Rao):- Sir, on behalf of the Chief Minister, I beg to move:-

"That leave be granted to introduce the Andhra Pradesh University Acts (Amendment) Bill, 1991."

Mr. Deputy Speaker:- Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh University Acts (Amendment) Bill, 1991."

(Pause)

The motion was adopted and the bill was introduced.

Mr. Deputy Speaker:- Now, the House should adjourned for Tea Break.

(The House then adjourned at 11-50 a.m.)

సభ తిరిగి మధ్యాహ్నం 12-10 గంటలకు సమావేశమైనది.

(ఉపసభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

గవర్నరు ప్రసంగానికి కృతజ్ఞతా ప్రతిపాదనపై చర్చ

శ్రీ పి. నాగేశ్వరరావు:– అధ్యక్షా, ఉగాది శుభాకాంక్షలు మీద్వారా అందచేస్తున్నాను. అధ్యక్షా, గవర్నరు ప్రసంగం మీద ధన్యవాదాలు తెలిపే తీర్మానం పెద్దలు శ్రీ పురుషోత్తమ రావుగారు ప్రవేశపెట్టారు; శ్రీ మ్మెసూరారెడ్డిగారు బలపరిచారు. అభినందనలు తెలియచేయమని మమ్మల్ని కోరుతున్నారు. అభినందనలు చెప్పమంటారా? కాని, ఇందులో అభినందనలు తెలియ చేయడానికి ప్రజలకు ఆయన ఇచ్చినట్టువంటి వాగ్దానాలు, రాష్ట్రి ప్రజలకు ఆయన ఇచ్చినట్టువంటివి ఏమీ లేవు. ఫ్యాక్ట్స్ ప్లేస్డ్ టేబుల్ చేయడానికి గాని, డిస్టార్టెడ్ ఫ్యాక్ట్స్‌ను ఇందులో పొందుపర్చడానికి గవర్నరు ప్రసంగాన్ని ఉపయోగించారని నా యొక్క అభియోగము. అభినందనలు తెలియచేయవలసిన అవసరం లేదని నేను భావిస్తున్నాను. రాష్ట్రంలో చాలా విషయాలు, ఘటనలు యీ మధ్య కాలంలో జరిగాయి. వాటిని దృష్టిలో పెట్టుకొని గవర్నరుగారు ఆయన ప్రసంగంలో యీ ప్రభుత్వం యొక్క అభిప్రాయాలు తెలుపుతూ ఉంటే మేము సంతోషించేవాళ్లం. శ్రీ ఎన్. జనార్దన్‌రెడ్డి, ముఖ్యమంత్రిగా రాష్ట్రానికి 3 నెలల క్రితం ఎన్నికకాబడ్డారు. ఛేంజ్ ఆఫ్ గవర్న మెంటు – పాడెడ్ బై కాంగ్రెస్ పార్టీ – కాంగ్రెసు ప్రభుత్వమే కొనసాగుతున్నా, మరొక నాయకుణ్ణి యీ ప్రభుత్వానికి ఎన్నుకున్నారు. ఇవన్ని వాస్తవాలను ఇందులో పొందుపరచ లేదు. గత 5,6 నెలలలో జరిగిన ఘటనలను పొందుపరచడంలో విఫలం అయ్యారు. ఈ వాస్తవాన్ని చెప్పి ఉంటే బాగుండేది. కొత్త ముఖ్యమంత్రిగారు ఏ పరిస్థితుల్లో రాష్ట్రంలో అధి కారం చేపట్టవలసి వచ్చిందో, ఏ ఘటన దానికి పోద్బలం చేయ వలసిన పరిస్థితి ఏర్పడిందని ఇవన్ని కూడా ఇందులో తెలుప లేదు. ఉదాహరణకు మన రాష్ట్రంలో మేము అంతా ఎజిటేట్ అవుతున్నాము. బహుశ: ప్రభుత్వ పక్షంలో ఎజిటేట్ అయ్యే అంశం. కమ్యూనల్ హార్మొన్ మీద, పాట్రెడ్ – అక్టోబరు నెలలో, నవంబరు నెలలో రాష్ట్రంలో 200 పైగా ప్రాణాలు బలి గొన్నారు. వెయ్యి మందికి పైగా కత్తిపోట్లకు గురి అయ్యారు. కనీసం వారి యెడల, చనిపోయిన వారి యెడల సింపతీ కూడా ఎక్స్‌పెస్ చేయడానికి ఒక్కమాట అయినా లేదు. ఇటువంటి పనులు జరగడం దురదృష్టకరము. హీల్ చేయ డానికి – ఆ గాయాలను మార్చడానికి మన ప్రభుత్వం ఫలానా పని చేస్తుందని, గవర్నరు ప్రసంగంలో ఒక్క మాట అయినా పొందుపర్చి ఉంటే నేను సంతోషించేవాణ్ణి. దురదృష్టవశాత్తూ ఇంత పెద్ద ఘటన ఆంధ్రదేశంలో జరగడం, ఒక ముఖ్య మంత్రిని మార్చడానికి, కొత్త ముఖ్యమంత్రి అధికారంలోకి రావడానికి ఏ కారణం అయితే హేతువు అయిందో దాన్ని కూడా మెన్షన్ చేయలేదు అంటే, లేదా, వారికి ఇబ్బంది కలిగించే అంశాలు అయినా ఉండాలి. ఎందుకంటె, గతంలో అక్టోబరులో

జరిగిన ఘటనల మీద కాంగ్రెసు ప్రభుత్వం విఫలం అయిందని కంటోన్మెంటు చేయడం లేదని, కాంగ్రెసు పార్టీ హైకమాండు వారు చెప్పారని విన్నాం. తరువాత నాయకత్వంలో మార్పులు జరిగాయి. అది ఇంటర్నల్ మేటర్ అని తెలుసు. మిమ్మల్ని గాయపర్చాలని అభిప్రాయం లేదు. ఏ అంశాల మీద గత ప్రభుత్వం అంటే – కాంగ్రెసు ప్రభుత్వంలో అప్పుడు చెన్నారెడ్డి విఫలం అయ్యారో, ఎక్కడ ఫెయిల్యూర్ అయ్యారో, దానికి ఏమి చర్య తీసుకున్నారు అనే అంశం కూడా గవర్నరు ప్రసంగంలో పొందుపర్చి ఉంటే వాస్తవానికి దగ్గరగా ఉండేది. ఇలా కొత్తముఖ్యమంత్రిగారు అధికారం చేపట్టినట్లుగా గవర్నరు ప్రసంగంలో లేకపోవడం వల్ల హైడ్ చేశారని నాకు ఉన్నట్టు వంటి అభిప్రాయం. అది మీద్వారా ప్రభుత్వానికి మనవి చేసే అభిప్రాయంతో ఉన్నాను. అట్లాగే, జనార్దన్‌రెడ్డిగారు అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి పదవి చేపట్టిన తరువాత ఫుల్ ఫ్లెడ్జ్డ్ బడ్జెట్ పెడతారని ఊహించాము. ఇప్పుడు సర్‌ఛార్జ్డ్ అట్మాస్ఫియర్ ఉంది. ఐ అండర్‌స్టాండు ది ప్రాబ్లెమ్ ఫేస్డ్ బై ది గవర్నమెంటు అండ్ ఆల్సో బై ది అపొజిషన్ – మేము దానికి దూరంగా ఉన్నామని అనడంలేదు కాని, ఫిబ్రవరిలోనే యీ బడ్జెట్ సమావేశాలు పెట్టి, కొనసాగించి ఉంటే, బాగుండేది. అధికారంలోకి వచ్చాక మూడు నెలల కాలం గడిచిపోయింది. ఫుల్ ఫ్లెడ్జ్డ్ బడ్జెట్ పెట్టి ఉంటే, ప్రజల యొక్క బాధలు తెలుసుకునే అవకాశం, అట్లాగే మేము, ప్రజలయొక్క సమస్యలను మరింత ప్రతిబింబించడానికి అవకాశాలు ఉండేవి. ఇప్పుడు, 9, 10 రోజులు ఓటాన్ ఎక్కౌంటు సెషన్ పెట్టారు – దీని వల్ల ప్రజల యొక్క అభిప్రాయాలు మీకు తెలుపడానికి మీరు వాటిని పరిష్కరించడానికి, సఫలీకృతం కావడానికి అవకాశం లేక పోయింది. మీరు సమస్యలను పరిష్కరించడానికి విఫలం అవుతారు తప్ప సఫలంకారని అభిప్రాయం ఉన్నది. ఇది ఓటాన్ ఎక్కౌంటా? ఫుల్ బడెట్ అని గవర్నరు ప్రసంగంలో చెప్పలేదు. ఇది, లాస్ట్ పేరాలో మేము మా బడెట్‌ను పెడుతున్నాము డిస్కషన్ చేయమని చెప్పారు తప్ప ఓటాన్ ఎక్కౌంటు బడెట్‌ను ఫ్యాక్ట్‌ను ఫ్యాక్ట్‌గా అంగీకరించడానికి వారు ఇష్టపడలేదు. అందుకని, హైడ్ చేశారనే అభిప్రాయంనాకు ఉంది. అట్లాగే, రాష్ట్ర ప్రజలు అంతా కూడా, మీరు కూడా ఆవేధన చెందుతున్నారు. రాష్ట్రంలో పవర్ కట్ ఉన్నది. ఇప్పుడు 4 గంటలు పెడతామని చెప్పారు. వ్యవసాయదారులకు కంటిన్యుయస్ సప్లయి లేకపోవడం వల్ల ఇబ్బంది పడుతున్నారు. 13 గంటలు 10 గంటలు అవసరమయితే వెయ్యి గంటలు అయినా సప్లయి చేస్తారని ప్రభుత్వం కతరఫున రవీంద్ర రెడ్డి గారు, చీఫ్ మినిష్టరుగారు ప్రకటనలు చేస్తుండడం వింటున్నాం కాని, పవర్‌కట్ పెట్టామనే అంశాన్ని కూడా మీ 33 పేజీల యీ

గవర్నరు ప్రసంగంలో చెప్పలేదు. ప్రత్యేక పరిస్థితులలో యీ పవర్‌కట్‌ను పెట్టాల్సి వచ్చిందని, దీన్ని అర్థం చేసుకోవడానికి ప్రభుత్వం తరఫున ప్రజలకు, ప్రతిపక్షాలకు – హౌసుకు చెప్పలేని పరిస్థితి ఉన్నది. అంటే, వాస్తవాన్ని, వాస్తవంగా ప్రజల ముందు పెట్టడానికి మీ ప్రభుత్వం భయపడుతుందని నేను భావిస్తున్నాను. అధ్యక్షా, రేపు పిల్లలందరికీ ఎగ్జామ్స్ వస్తున్నాయి. మీరు రాత్రిపూట, లోడ్ వున్న టైమ్‌లో ఏడు, ఎనిమిది, తొమ్మిది గంటల మధ్య పవర్ కట్ అమలు చేయడం వల్ల వచ్చేటటువంటి ఫలితాలు విద్యార్థుల మీద చాలా తీవ్రంగా వుంటాయి. లక్షోపలక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును మీరు చూడవలసిన అవసరం వుంది. అంతేకాకుండా లక్షోపలక్షల మీద అగ్రికల్చరల్ కనెక్షన్స్ పెండింగ్ వున్నాయి. వారికి కనెక్షన్స్ యివ్వలేకపోతున్నాము. మన ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పారు నెలాఖరుకి యిస్తాము అని. I do not know whether it is feasible or not. ఇన్ని రోజుల్లో, ఇంత కాలంలో యివ్వలేనిది ఈ 15 రోజుల్లో 76 వేల కనెక్షన్స్ యిస్తామని చెప్పారు. ఇస్తే నేను సంతోషిస్తాను. ముఖ్యమంత్రిగారిని అభినందిస్తాను. గత 14 నెలలుగా యివ్వలేనిది, ఒక్కసారి యిస్తామని చెప్పినప్పుడు, పవర్ కట్ వుండా, లేదా అనే విషయాన్ని దృష్టిలో వుంచుకొని ప్రసంగం చేశారా, లేదా అనేది నాకు అర్థం కావడం లేదు.

హౌసింగ్ స్కీము గురించి చాలా పెద్ద మాట చెప్పారు. ఒక లక్షా 30 వేల ఇళ్లు మా ప్రభుత్వం కట్టిపెడుతుందని చెప్పారు. ఇట్ ఈజ్ గుడ్. ఈ హామీని మేము ఎట్లా తీసుకోవాలి? మీ ప్రభుత్వం – కాంగ్రెస్ పార్టీ – అధికారంలోకి వచ్చి 16 నెలలు అయింది. కాంగ్రెస్ పార్టీ వారు ప్రజలకు ఎన్ని ఇళ్లను కట్టిపెట్టారో చెప్పమనండి. సెప్టెంబర్ 17న ఒక జీవో వచ్చింది. ఆనాటికి వున్న పరిస్థితులను దృష్టిలో వుంచుకొని, గత ప్రభుత్వం సరి అయిన డబ్బు కేటాయించలేదు అనే అభిప్రాయాన్ని దృష్టిలో పెట్టుకొని 78 వేల ఇళ్లను క్యాన్సిల్ చేశారు. ఆ తరువాత చెన్నారెడ్డి గారు దిగిపోయే ముందు ఇళ్లను కొత్తగా శాంక్షన్ చేస్తామన్నారు. ఎంఎల్ఏ లకు కోటా యివ్వండి. పేర్లు ఇవ్వండి. బెనిఫిషరీస్ లిస్టులను యివ్వండని కలెక్టర్స్‌ను అడిగారు. ఆ ప్రభుత్వం పడిపోయింది. చెన్నారెడ్డిగారు దిగిపోయి, జన్నార్దనరెడ్డి గారి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. మమ్మల్ను అడుగగా, పోయిన నెల మేము లిస్టులు సబ్‌మిట్ చేశాము. ఈ నెలలో డబ్బు ఎంత కేటాయించారో మాకు తెలియదు. చాలా మందిమి యిక్కడకి వచ్చి వున్నాము. ఎలక్షన్స్ నోటిఫికేషన్ గనుక వచ్చినట్లయితే శంఖుస్థాపన కూడా చేయడానికి వీలులేదు. గత 16 నెలల కాలంలో మీ ప్రభుత్వం–

కాంగ్రెస్ ప్రభుత్వం – అధికారంలోనికి వచ్చిన తరువాత ఎన్ని ఇళ్లు క్రొత్తవి శాంక్షన్ చేశారు? మీ హయాంలో ఎన్ని ఇళ్లు కట్టారు? నాకు తెలిసిన మేరకు నేను ఒక్క ఇల్లు కూడా పొంద లేదు. నేను ముఖ్యమంత్రి గారి దగ్గరకక్కు వెళ్లి అడుగగా, ఆయన కనికరంతో 50 ఇళ్లు శాంక్షన్ చేశారు. ఆ ఆర్డర్ ఇంతవరకు రాలేదు. కారణాలు ఏమైనా కావచ్చు. మాకు యిచ్చిన కోటా ప్రకారం 50 శాతం బెనిఫిషరీస్ లిస్టులను ఎంఎల్ఏలు సబ్‌మిట్ చేయవలసి వుంటుంది. ఆ ప్రకారం సబ్‌మిట్ చేశాము. కానీ యింతవరకు ఒక్క చోట కూడా పునాది వేయడానికి అవకాశం దొకరకలేదు. డబ్బు శాంక్షన్ చేశారా, లేక రాబోయే సంవత్సరం శాంక్షన్ చేస్తారా అనే విషయం నాకు తెలియదు. రాబోయే సంవత్సరం గనుక అయి నట్లయితే, ఈ 16 నెలల కాలం లేవ్ అప్లయ్ చేసినట్లు 'గుడ్ బై' చెప్పినట్లు అర్థం చేసుకోవచ్చు. ప్రజల్లో క్రింది వర్గం వారి అభిప్రాయం గురించి ఆలోచించవలసిందిగా కోరు తున్నాను. అదే విధంగా ముఖ్యమంత్రిగారు, ఇతర మంత్రులు అనేక సందర్భాలుగా అనేక ప్రకటనలు చేస్తున్నారు. వాటి నన్నింటిని గవర్నర్ గారి ప్రసంగంలో పొందుపరిస్తే సంతోషించే వాడిని.

ప్రైవేటైజేషన్ గురించి కొన్ని మాటలు చెబుతున్నారు. విద్య గురించి, ఇతర విషయాలను గురించి కూడా అభి ప్రాయం చెప్పారు. అందుకు అభినందిస్తున్నాను. పవర్ గురించి చెప్పారు. ఇండస్ట్రీస్ గురించి చెబుతున్నారు. ఏ మేరకు ప్రైవేటైజేషన్ వైపు ప్రయాణం అవుతున్నారు? ఎంత పర్సెంటేజ్? నేను యిచ్చే సలహా ఏమంటే, వయబుల్ యూనిట్స్‌ను ప్రైవేటైజేస్ చేయకండి. బాగా రన్ అయేవి ప్రైవేటు వారికి అప్పగించి, వారు లాభాలను ఆర్జించే మార్గం గురించి ఆలోచించకండి. We are also flexible. మాకు కొన్ని అనుభవాలు వొచ్చాయి. ఈస్ట్ ఇండియా కంపెనీ అను భవాల తరువాత, ప్రతి దానికి మనలో నేషనలైజేషన్, పబ్లిక్ సెక్టార్ అనడం, ఇందుకు నామటుకు నేను సిద్ధపడడం లేదు. యట్ ది సేమ్ టైమ్, అల్‌రెడీ వయబుల్ యూనిట్స్ వుండి, బాగా రన్ అవుతూ వుంటే – ఉదాహరణకు ఆర్.టి.సి. – వాటిని ప్రైవేటు వారికి అప్పచెబుతారా? నాకు అనుమానం వస్తోంది. కీలక పరిశ్రమలు పబ్లిక్ సెక్టార్‌లో వుండవలసిందే. 1958, ఇండస్ట్రియల్ పాలసీ: జవహార్‌లాల్ నెహ్రూ కాలంలో

(శ్రీ కె. ప్రభాకరరావు అధ్యక్ష స్థానములో వున్నారు)

మనం యాక్సెప్టు చేసిన పాలసీ వుంది. కీలక రంగంలో వున్న పరిశ్రమలను ప్రైవేటు పరిశ్రమలకు ధారాదత్తం చేయకూడదు;

అని వుంది. Are you committed for it? లేక స్వెడ్‌ట్రాక్ అవుతారా. చెప్పండి. సిక్ ఇండస్ట్రీస్‌ను, క్రొత్తగా ఇండస్ట్రీస్ పెడితే వాటి విషయంలో ప్రైవేటైజేషన్ చేయండని, నేను కూడా ముఖ్యమంత్రిగారికి చెప్పాను. రాయలసీమ వెనుకబడిన ప్రాంతం వెనుకబడ్డ ప్రాంతాల వారికి అభివృద్ధిని అందించాలంటే అక్కడ ఫ్యాక్టరీస్ పెట్టాలి. ఇండస్ట్రియలైజేషన్ కావాలి. మా దగ్గరకు టెక్స్‌టైల్స్ వస్తే, ముఖ్యమంత్రి గారికి మెమోరాండం ద్వారా విజ్ఞప్తి చేయడం జరిగింది. శాతవాహన పిగ్ ఐరన్ ప్లాంట్ అనంతపురం జిల్లా కళ్యాణ దుర్గం దగ్గర పెట్టండని మేము కూడా కోరాము. రూ. 47 కోట్ల ఫ్యాక్టరీ అది. దానికి ఐడిబిఐ వారు ఋణం యివ్వడానికి కూడా అంగీకరించారు. వర్షపాతం లేని, వెనుకబడిన ప్రాంతం కనుక అక్కడ ఫ్యాక్టరీని పెడితే ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్‌కు కూడా అవకాశం వుంటుందని చెప్పడం జరిగింది. రాయలసీమలో కూడా వెనుకబడిన ప్రాంతం అయిన అనంతపూర్ జిల్లాకు అవకాశం కల్పించవలసిందిగా చెప్పాము. వారు దానికి స్పందించారు. ఏమి చేస్తారు అనేది వేరే విషయం. కేలకరంగంలోని భారీపరిశ్రమలను, వయబుల్ యూనిట్స్‌ను ప్రైవేటు రంగానికి ధారాదత్తం చేసే ప్రయత్నం చేయవద్దని ఈ సందర్భంగా కోరుతున్నాను. గవర్నర్ గారి ప్రసంగంలో ఆ అంశం లేనందున నాకు అనుమానం వస్తోంది. చాటుగా ఏమైనా జరుగుతోందా అనే అనుమానం, అభిప్రాయం మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

గవర్నర్ గారి ప్రసంగం ద్వారా రాష్ట్రంలో వున్నటువంటి ఆర్థిక పరిస్థితిని కూడా కొద్దిగా సర్వే చేసి వుంటే చాలా బాగుండేది. ఇందాక రూల్ 74 క్రింద ఒక అంశం డిస్కస్ చేయాలని అనుకున్నాము. తరువాత రెండుగంటల చర్చకు మార్చాలనే అభిప్రాయానికి వచ్చాము. మన రాష్ట్రంలో కొన్ని బెల్టులో ఎవరేజ్ వర్షపాతం వున్న ప్రాంతాలు వున్నాయి. మంత్రిణీ శ్రీమతి లక్ష్మీదేవి గారి నియోజకవర్గంలో 99 మిల్లిమీటర్ల వర్షపాతం వుండే ప్రాంతాలు కూడా వున్నాయి. సబ్‌నార్మల్ వర్షపాతం కూడా రికార్డు కాని ప్రాంతాలు వున్నాయి. అనంతపూర్ జిల్లాకు ఎడ్జాయినింగ్ ప్రాంతం, మహబూబ్‌నగర్ జిల్లాలోని కొంత ప్రాంతం, నల్గొండ జిల్లా, యింకా కొన్ని మెట్ట ప్రాంతాలు, అక్కడ వర్షపాతం సరిగా రికార్డు కాని పరిస్థితి వుంది. ఒక్కొక్కసారి అకాల వర్షాలు వస్తాయి. సంవత్సరం మొత్తం మీద రికార్డు చూస్తే బాగానే వుందనే చెప్పవచ్చు. కానీ పంటల తరుణంలో వర్షం పడకుండా పంటలు పాడైన తరువాత వర్షం పడితే అది కూడా నమోదు చేసి చెప్పే పరిస్థితి వుంది. 12·30
ఈ రాష్ట్రంలో దుర్భిక్ష ప్రాంతం ముఖ్యంగా రాయలసీమ మ. జిల్లాలలో, అనంతపూర్ అండ్ అడ్జాయినింగ్ ఏరియాస్,

మొత్తం రాయలసీమ అని నేను అనడం లేదు. కొంత ప్రాంతం కె.సి. కెనాల్ కవర్ అవుతోంది. కొన్ని చోట్ల వర్షాలు వున్నాయి. అనంతపూర్ ఎడ్జాయినింగ్ ఏరియాస్ ఆఫ్ రాయల సీమ, ప్రాంతం, తెలంగాణా ప్రాంతంలో మహబూబ్ నగర్, నల్గొండ ప్రాంతాలలో దుర్భిక్ష పరిస్థితులు, మంచినీటి కొరత, పశువులను అమ్ముకోవడం, కార్మికులు వలసపోయే పరిస్థితులు ఏర్పడినప్పటికీ, కొద్దిగా కూడా దృష్టిలో పెట్టుకోలేదు. గవర్నర్‌గారి ప్రసంగంలో ఈ మేరకు మీ అటెన్షన్ డ్రా చేయలేదు. యుద్ధప్రాతిపదిక మీద పశుగ్రాసం, డ్రింకింగ్ వాటర్, కరువు పనులు కల్పించే విషయం మీ ప్రసంగం ద్వారా ఏమీ చెప్పలేదనే విషయం ఈ సందర్భంగా మీ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

ఈ ప్రసంగంలో ఎక్కడా కూడా పెన్షన్ ఆఫ్ ది అగ్రి కల్చరల్ లేబర్ చెప్పలేదు. వ్యవసాయ కూలీలు లక్షోపలక్షలు మన రాష్ట్రంలో వున్నారు. దాదాపుగా 50 లక్షల మంది వున్నారు. వీరి విషయంలో ఏమి ఆలోచిస్తున్నారు? వారి మినిమం వేజెస్ విషయం ఏమిటి? మినిమం వేజెస్ యింప్లిమెంట్ చేయడం కోసం మీ తరఫున ప్రయత్నం చేస్తారా? క్రొత్త ముఖ్యమంత్రి వచ్చారు. వారు మంచిగా మాటలు చెబుతున్నారు. అందరినీ కలుస్తున్నారు. మాది చేతల ప్రభుత్వం అని చెబుతున్నారు. మాటలు ఎంత, చేతలు ఎంత అనేది తరువాత పరిశీలన చేద్దాము. అధ్యక్షా, నేను అడుగుతున్నాను. ఈ రాష్ట్రంలో అగ్రికల్చరల్ లేబర్ కోసం మీ గవర్నర్ ప్రసంగం ద్వారా ఒక్క మాట కూడా చెప్పలేదు. వేజెస్ యింప్లిమెంట్ చేస్తామని, మినిమం వేజెస్ యాక్ట్ యింప్లిమెంటేషన్ కోసం మేము ఈ ప్రయత్నం చేస్తాము అంటూ ఒక్క మాట కూడా వ్యవసాయ కూలీల విషయంలో లేదనే అంశం ఈ సందర్భంగా మీ దృష్టికి తీసుకురాదలచుకున్నాను.

ల్యాండ్ రిఫార్మ్స్ గురించి ఒరిజినల్ బుక్‌లెట్‌లో లేదు, అతికించారు. మొదట మరచిపోయారు. తరువాత పేపర్ అతికించారు. మరలా ప్రింట్ చేసి చిన్న పేపర్ అతికించారు. మేము గత ప్రభుత్వాన్ని కూడా స్పష్టంగా అడిగాము. మిమ్మల్ని అడుగుతున్నాము. సుప్రీంకోర్టు జడ్జిమెంట్ యిచ్చింది. ప్లేట్ పేపర్ ట్రాన్సాక్షన్స్, బినామి ట్రాన్సాక్షన్స్ చెల్లవు అని తీర్పు యిచ్చింది. Are you going to bring an amendment? We are ready to support you. మీరు దాని ద్వారా 6 లక్షల ఎకరాల భూమిని పేద ప్రజలకు యివ్వడానికి అవకాశం వుంది. ల్యాండ్ రిఫార్మ్స్‌కు కాంగ్రెస్ పార్టీ అనుకూలంగా వుందని చెబుతున్నారు. ఈ మాట ఎప్పటి నుండో వింటూ వున్నాము. మేము కాదు అనడంలేదు. ప్రాక్టికల్‌గా

మీరు చేస్తున్నది ఏమిటి? పేద ప్రజలకు, వ్యవసాయ కూలీలకు, భూమిలేని వారికి భూములకు యిప్పించడానికి, మీ తరఫున ఏమి రిమెండ్‌మెండ్ తీసుకువస్తారు అనేది గవర్నర్ గారి ప్రసంగం ద్వారా చెప్పలేదు. అది మీ షాడోనెస్‌గా అర్థం అవుతోందనే అభి యోగం చేస్తున్నాను.

అన్‌ఆర్గనైజ్డ్ సెక్టర్‌లో లక్షోపలక్షల మంది కార్మికులు వున్నారు. సినిమా, షాప్ ఎంప్లాయీస్, ఇతర వృత్తిపరమైన ఆర్టిజన్స్, ట్యాడీ టేపర్స్, ఫిషర్ మెన్, వీవర్స్ వున్నారు. వారి విషయంలో ఏ మేరకు ప్రయత్నం చేస్తున్నారు? ఆపోజ్ ద్వారా తయారయిన బట్టలనే క్రొనండని ఒక జీవో యిస్యూ చేశారు. ఇంతకు ముందే ఒక వీవర్స్ లీడర్ వచ్చి ఆ జీవో చూపించి, అయ్యా, ఈ సంవత్సరం సోషల్‌వెల్‌ఫేర్ డిపార్ట్‌మెంట్ వారు కూడా ఆప్కోకు ఆర్డర్ యివ్వకుండా, ప్రైవేటు వారికి కాంట్రాక్టుకు యిచ్చింది, వారికి కావలసిన దుస్తుల కోసం అని చెప్పాడు. సోషల్‌వెల్‌ఫేర్ డిపార్ట్‌మెంట్ వారు కూడా ఆప్కోకు ఆర్డర్ యివ్వకపోతే, ఎవరు యిస్తారు? నేను అడుగు తున్నాను. అభియోగం కాదు. It is a fact. I am going to prove it. మీ సోషల్‌వెల్‌ఫేర్ డిపార్ట్‌మెంట్ వారు ఆర్డర్ యివ్వలేదంటే, ఏమని అర్థం చేసుకోవాలి? ట్యాడీ టేపర్స్ విషయంలో మొదలు పన్ను, మీరు వచ్చాక తగ్గించారా; కల్లు నిషేధం పేరుతో వారి పొట్టలను కొట్టే విధానం ప్రైన మీ పాలసీ ఏమిటి? ఆర్టిజన్స్‌కు సంబంధించి, ఇతర వర్కర్స్‌కు సంబంధించి, గవర్నర్ ప్రసంగం ద్వారా ఒక్క మాట చెప్ప డానికి కూడా మీరు యిష్టపడలేదు. ఆ విషయం అర్థం చేసు కోవలసిందిగా నేను కోరుతున్నాను.

జనార్థనరెడ్డిగారు ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలను స్వీకరించిన తరువాత రూరల్ రోడ్స్‌ను, పంచాయతీ, ఆర్ అండ్ బి రోడ్స్‌ను యింప్రూవ్ చేయడానికి రూ. 100 కోట్ల పథకం పెట్టి, అందరినీ అడుగుతున్నారు. మంచిదే. It is a good affort. I appreciate it. నేను ఒక విషయం అడుగు తున్నాను. ఇది ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్. బడ్జెట్ జూన్‌లో పెట్టిన తరువాత, మనం వుంటే, సబ్జెక్ట్ టు కరక్షన్, అప్పుడు చూడవచ్చు. రెగ్యులర్ ఆర్ అండ్ బి, ప్లాన్ అండ్ నాన్ ప్లాన్, రెగ్యులర్ పంచాయతీరాజ్ ప్లాన్ అండ్ నాన్ ప్లాన్ ఎలకేషన్ కాకుండా అదనంగా రూ. 100 కోట్లు యిస్తున్నారా, లేదా అనేది స్పెసిఫిక్ ఆన్సర్ మాకు కావాలి. గత సంవత్సరం మీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ. 83 కోట్లు కేటా యించారు. ఆ కేటాయింపుకు మరో రూ. 17 కోట్లు కలిపి 100 కోట్లు అంటారా? అది కాకుండా రూ. 100 కోట్లు అదనంగా యిచ్చామంటారా? అదనంగా యిచ్చామంటే, I will.

be the first man to congratulate the Hon'ble Chief Minister. అలా కాకుండా, గత సంవత్సరపు కేటాయింపునకు రూ. 17 కోట్లు యిన్‌క్రూడ్‌చేసి చెబుతున్నామంటే, నేను మిమ్మల్ని అభినందించలేదు. అందులో స్పష్టతలేదు. రూరల్ రోడ్స్ డెవలప్‌మెంట్‌లో రూ. 100 కోట్లు అదనమా కాదా అనేది బడ్జెట్‌చూస్తే తప్ప చెప్పలేను. వారిని అభినందించాలనే అభిప్రాయం నాకు ఉంది. హైదరాబాదు రోడ్లు బాగుపడడానికి ప్రయత్నంచేశారు. We appreciate it but at the same time 1991-92 ఆర్థిక సంవత్సరం వచ్చింది. మార్చి 31 వరకు ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయడానికి మీరు యివ్వలేదు. క్రొత్త సంవత్సరానికి వచ్చే వరకు రెగ్యులర్ బడ్జెట్‌తోపాటు ఇది అదనంగా ఉంటే ఆనాడు ఈ అభినందనలు స్వీకరించవలసిందిగా కోరుతున్నాను.

ఇరిగేషన్ కొరకు అదనపు గ్రాంట్స్ అని చెప్పారు. నాకు అనుమానం వస్తోంది. ఇందులో యస్‌యల్‌బిసి గురించి లేదు. 34 పేజీల ప్రసంగంలో ఎక్కడా శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ విషయం, దీనికి డబ్బు కేటాయించాము, వదలడంలేదు. త్రివ్వు తాము, సొరంగం తీసుకుంటాము అని ఒక్క మాట కూడా చెప్పలేదు. అందువల్ల నాకు అనుమానం వస్తున్నది. తెలంగాణా, ముఖ్యంగా నల్గొండజిల్లా రైతాంగానికి అనుమానం వస్తున్నది. Whether you are taking up or not. యస్‌యల్‌బిసి విషయంలో మీకు ఏమయినా ప్రాబ్లంవుందా? శ్రీరాంసాగర్ ప్రాజెక్టు విషయంలో ఎప్పుడో ఇందిరాగాంధీగారు బ్రతికివుండగా శ్రీరాంసాగర్ పార్లల్ కెనాల్, ఆలేరు, జనగాం, భువనగిరి ప్రాంతాల నుండి జలాలను యిస్తామని, వరంగల్‌లో జరిగిన మహాసభలో చెప్పారు. నేను అడుగుతున్నాను. తెలంగాణా ప్రాంతంలో శ్రీరాంసాగర్ పార్లల్ కెనాల్ ద్వారా అదనంగా నీరు యిచ్చే అభిప్రాయం ఉంటే తెలియచెప్పండి. అట్లాగే ముఖ్యమంత్రిగారు కడప నెళ్లి అక్కడ రూ. 50 కోట్లు వెచ్చించవలసిన గాలేరు, నగరి, హంద్రీ, నీవా, రాయలసీమ కోసం యిస్తాము అని అన్నారు. Are you committed to it? కమిట్ అయినట్లయితే ఒక్క మాట యిందులో చేర్చలేదు. 34 పేజీల గవర్నర్‌గారి ప్రసంగంలో హంద్రీ – నీవా, గాలేరు – నగరి, పథకాలను గురించి ఒక్క మాటలేదు. అందువలన నాకు అనుమానం వస్తోంది. మీరు చెప్పే మాటలు వేరు, ఆచరణలో చేతలు వేరు. జూరాల గురించి ఎలాగూ శ్రీ సి. నర్సిరెడ్డిగారు మాట్లాడతారు. ఆ ప్రాజెక్టు గురించి కూడా ఒక్క మాట అనలేదు. ఆర్ యు కమిటెడ్ టు ఇట్? దాని కోసం డబ్బు యిస్తారా? లేదా? మీరు యిరిగేషన్ ప్రాజెక్టులకు చాలా డబ్బు యిస్తాము అనే పేరు మీద యిప్పటికే వెనుకబడిన రాయలసీమ,

తెలంగాణా, యింకా ఎక్కడైనా మెట్టప్రాంతం ఉంటే, అక్కడ, వంశధార సెకండ్ స్టేజ్ జలాల విషయంలో, ఆర్ యు కమిటెడ్ టు ఇట్? గవర్నర్‌గారి ప్రసంగంలో యివన్నీ ఏవీ లేకపోవడం వల్ల నాకు అనుమానం వస్తోంది. మీరు ప్రక్కదారి పట్టించే ఆలోచనలకు వస్తున్నారనే అభిప్రాయం కలిగింది.

లా అండ్ ఆర్డర్ విషయంలో చిన్న పేరా యిచ్చారు. శాంతిభద్రతల పరిస్థితి బాగుందన్నారు. It is being proved for the last few months. దాని వల్ల అర్థం అయింది గత సంవత్సరం బాగాలేదు అనేకదా Whether it is led by Dr. M. Channa Reddy or by Sri N. Janardhan Reddy. It is your Government. నార్మలిస్టే రెసొ్టరేట్ అయిందని చెబుతున్నారు. ఏ రంగంలో యింప్రూవ్ అయిందనేది చెప్పలేదు కదా. ఉగ్రవాద కార్యకలాపాలు తగ్గాయా లేదా అనేది పరిశీలన చేద్దాము. హైదారాబాదులో మతకల్లోలాల వల్ల ఏర్పడిన పరిస్థితిలో ఉద్రిక్తత తగ్గి, తగ్గుముఖం పట్టింది; అని అన్నారు. పరిస్థితిని హాల్‌చేయడానికి జరిగిన ప్రయత్నం ఏమిటి? మీరు సీనియర్‌గా ఏమి చేశారు? మీ పాత్ర ఏమిటి? అది డిస్కస్ చేయాలి. ఈ విషయంలో ప్రజలే తీర్పు యిస్తారు. అందులో అనుమానం లేదు. ఈ రాష్ట్రంలో దొంగతనాలు పెరిగాయి. హైవే రాబరీస్, కిల్లింగ్స్ పెరిగాయి. పోలీసుస్టేషన్లలో హత్యలు పెరిగాయి. ఇతర లా అండ్ ఆర్డర్ ప్రాబ్లెమ్స్ పెరిగాయి పెరుగుతున్నాయి తప్ప తరుగుతున్నాయనీ చెప్పడానికి వీల్లులేదు. వారు తగ్గుతున్నాయి అన్నారు. కాంట్రవర్సీస్‌కు దారి తీస్తుంది. అట్లా కాకుండా విజిలెన్స్ ఉంటే ఇబ్బంది లేదు. కానీ అంతా బాగానే ఉంది అని చెప్పుకునే పరిస్థితి ఉంటే ఎలా? ఈ లా అండ్ ఆర్డర్ గురించి వారు చెప్పిన వాక్యంలో నాకయితే భయం కలుగుతున్నది. మీ గవర్నమెంటు వచ్చిన తరువాత, తెలుగుదేశం ప్రభుత్వం పోయిన తరువాత పట్టాదారు పాసు పుస్తకాలు ఇస్తామన్నారు. కొన్ని లక్షల మంది రైతులకు సంబంధించిన విషయం. ఒక్క మాట కూడా ఇందులో చెప్పలేదు. Are you committed to it? Are you going to implement it? దాని ద్వారా బ్యాంకుల్లో రుణాలు ఇవ్వడానికి అవకాశం, హక్కు, ఈ భూమి మాదీ అని చెప్పుకోవడానికి అవకాశం ఉంది అన్నారు. ఉగాదిలోపు ఇస్తామూ అన్నారు. ఇంకో పండగ రావాలా? గవర్నరుగారి ప్రసంగంలో ఒక్క మాట చెప్పారా? లక్షలాది రైతులు ఏమి అనుకోవాలి? మాదీ మాటల ప్రభుత్వం కాదూ చేతల ప్రభుత్వం అని జనార్ధన రెడ్డిగారు అంటున్నారు. మై గవర్నమెంట్ ఈజ్ ఫంక్షనింగ్ గవర్నమెంట్ అంటున్నారు. గుడ్, చేతల్లో చెప్పే ప్రభుత్వం అయితే పట్టాదారు పాసు పుస్తకాలు మీ హయాములో ఈ

12·4 మ.

సంవత్సరంలో ఇవ్వడానికి ప్రయత్నంచేసే అవకాశం ఉందా? ఆన్సర్ ఇస్తే సంతోషిస్తాను.

అట్లాగే వరల్డ్ బ్యాంక్ స్కీములు కూడా ఉన్నాయి. నిజమే. వారు మమ్మల్ను అందరినీ పిచిచారు. 300 శాతము, 400 శాతము ఆ వరల్డ్ బ్యాంకు ఇచ్చేది రాష్ట్రములో ఉన్న కంట్రాక్టర్లు పందికొక్కుల్లాగా తినడానికి ప్రయత్నంచేస్తే ఆపు చేయడానికి ప్రయతన్నంచేసారు. మేము కూడా వారిక తోడ్పడాలని ఉంది. 200,300 శాతం ఎక్సెస్‌కి కంట్రాక్ట్ వేస్తుంటే పీలులేదని క్రొత్త కంట్రాక్టర్లుకి ఇవ్వమని చెప్పాము. దానికి క్వాలిఫికేషన్స్ పెంటనే వేస్తే బాగుంటుందని మనం అనాడు తీర్మానం చేసాము. ఏమేరకు డ్వాక్రినేజీ స్కీములు, వరల్డ్ బ్యాంకు స్కీములు రూ. 200 కోట్లకు అమలు జరగాలి? ఫట్‌లిస్ట్ తీసి ఇయర్స్ స్పాన్‌లో అమలుజరగడానికి ప్రయత్నం చేస్తున్నారా? కాంక్రీట్‌గా ప్రపోజల్స్ ఎన్ని కోట్లకు వర్క్స్ తీసుకున్నాము అన్నది వారు ఆన్సర్‌చేస్తే బాగుంటుంది. అందులో మన గవర్నమెంటు - వాటా 1/3 ఇవ్వాలి. దానిని ఎక్కడి నుండి పూల్ చేస్తున్నాము అన్నది మీరు చెప్పడానికి ప్రయత్నం చేస్తే ఐ విల్ బి వెరి హ్యాపీ. ఏదయినా సరే సెకండ్ క్రాప్ ఆపు చేసుకుని రైతులు ఉన్నారు. ఒక వేళ పనులు కాకపోతే వారు క్షమించరు. ఎవరయితే ఈ సెకండ్ క్రాప్ కావాలని అన్నప్పుడు వేయవద్దు డ్వాక్రినేజీ స్కీమ్స్ మా ప్రభుత్వం కొనసాగిస్తుందని మీరు చెప్పారు. కొనసాగించాలని మేము కోరుతున్నాము. రైతాంగం ఈ పనులు కంప్లీట్ చేయకపోతే క్షమించరు. అందుకని వరల్డ్ బ్యాంకు స్కీములకు సంబంధించి చాలా స్పష్టంగా చెప్పాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

రాష్ట్రంలో దాదాపు 80 వేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. ఆర్ యు గోయింగ్ టు ఫిలప్? మీరు క్రొత్త ఉద్యోగాలు ఇస్తున్నారా? ఎంప్లాయిమెంట్ జనరేట్ ఏంచేస్తున్నారు. సెట్ కమ్‌లు ఉంటాయా? సెట్‌కమ్‌లు ఉంటే రాష్ట్ర ప్రభుత్వం ఏమి చేస్తారు? సెట్‌కమ్ ఎంత బాగా అమలు జరిగిందో ఐ కాంట్ సే. ఒక సంవత్సరకాలం గడచిపోయింది. నాకు తెలిసిన మేరకు

ఖమ్మంలో 270 మందిని ఐడెంటిఫై చేసారు. మేము వెరిఫై చేసాము. తతిమ్మా జిల్లాలలో ఎంత మందిని చేసారు. రూ. 25 కోట్లు ఇచ్చి సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ద్వారా ఎంప్లాయిమెంట్ జనరేట్ చేస్తామన్నారు. ఉన్నది ఉంచండి. ఇప్పుడున్న వేకెన్సీస్ ఫిలప్ చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా? చేయదా? ఒకవేళ ప్రయత్నం చేయకపోతే ఉన్న ఖాళీలను భర్తీచేయలేని వాళ్లు క్రొత్త ఉద్యోగాలు వస్తాయన్న నమ్మకం పెట్టుకోలేము. ఎలక్షన్లు వస్తున్నాయి. ప్రజలంతా ఆలోచిస్తుంటారు. ముఖ్యమంత్రిగారు దీని గురించి కూడా చెప్పాలి.

హౌస్ స్లాట్స్ ఇస్తామని బ్యాన్ లిఫ్ట్ చేసామన్నారు. ఇటీజ్ గుడ్. చెన్నారెడ్డిగారు చెప్పారు. మీరు కూడా అంటున్నారు. లాస్ట్ ఇయర్ నాకు తెలిసిన మేరకు ఒక్క కొత్త హౌస్ స్లాట్ కూడా నా కాన్‌స్టిట్యుయన్సీలో ఇవ్వలేదు. నా ద్వారా ఇవ్వలేదు. మంత్రులు వచ్చి ఇవ్వలేదు. గత సంవత్సరం బాకీలు ఉన్నాయి వాటిని అమలు జరిపాము అన్నారు. కనీసం ప్రతి కాన్‌స్టిట్యుయన్సీలో 10 వేల ఊళ్లలో తీసుకోవడానికి ఇష్టపడతారా? నేను స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను. ఎంత డబ్బు కేటాయిస్తారు? వేగ్‌గా వద్దు. లాస్టియర్ అంతా అయిపోయింది. వన్ ఇయర్‌గా ఒక్క హౌసు స్లాట్ తీసుకోలేదు. వచ్చే వనేయర్‌లో హౌస్ స్లాట్స్ తీసుకుంటామంటే ఏమాత్రం దానికి చిత్తశుద్ధి ఉన్నా ఆలోచన చేయాలి. ఈ ప్రసంగంలో గ్రీన్ కార్డులు 14 లక్షల మందిని తీసివేసారు. మళ్లీ 10 లక్షల మందికి ఇస్తామన్నారు. ఎల్లో కార్డులు 4 లక్షలు కన్వర్ట్ చేస్తామన్నారు. గ్రీన్‌కార్డులకు అప్లయిచేసిన వాళ్లకు ఎప్పటిలోగా, ఎట్లా ఇస్తారు? గతంలో ఉగాదికి ఇస్తామన్నారు. ఉగాది అయిపోయింది. మళ్లీ కొత్త ఉగాది లోపల ఇస్తారా? కొత్త వాళ్లకు గ్రీన్‌కార్డులు ఇచ్చే పధకాన్ని ఏమి చేయదలచుకున్నారు? 11 లక్షల మంది కొత్త వాళ్లు అప్లయి చేసారన్నారు. వాటిని ప్రింట్ చేయడానికి టైం ఉందా, లేదా అన్నది ముఖ్యమంత్రిగారిని పరిశీలన చేయమని అడుగుతున్నాను.

అగ్రికల్చర్ గురించి కూడా చాలా మాటలు చెప్పారు. అగ్రికల్చర్ ఎంత భాగం ఉంది మన రాష్ట్రంలో? లోన్ వేవింగ్ గురించి ఏమి చేస్తున్నారు? 10 వేలలోపు ఉన్న దానిని రుణం మాఫీచేయడానికి ఏమి చేస్తున్నారు? పోయిన సంవత్సరం ఎవరికో పుట్టిన బిడ్డ నేను ఎందుకు ఎత్తుకోవాలి అన్నారు. జనార్ధనరెడ్డిగారు. ఇట్ మే బి కరక్ట్ ఆయన యాంగిల్‌లో. కానీ అందరమూ ఒప్పుకున్నాము. రెండు సంవత్సరాలని. నేను రాయలసీమ వెళితే 1989 నాటికి ఒప్పుకున్నాము నాటికి అయిపోయింది, మీరే కట్టాలే అన్నారు. అప్పయితే రద్దు చేస్తామంటున్నారు. ఆ తరువాత ఉన్న కాలానికి వడ్డీ కట్టాలట. వాడికి ఈ పరిస్థితి ఉంటే ఈ అప్పుకు ఎందుకు రావాలి? అన్ని జిల్లాల్లలో ఇది సక్రమంగా జరగడంలేదు. ఏదయినా అవసరం అయితే అందరినీ పిలిచి ముఖ్యమంత్రిగారి కాన్ఫిడెన్సులోకి తీసుకుని మాట్లాడి ఏమేరకు అమలుజరగడానికి అవకాశం ఉందో, ఏమేరకు ఇందులో పొందుపరచడానికి అవకాశాలున్నాయో, ఎట్లా పూల్‌చేయాలో ఆలోచించాలి. 1/3 మార్చి నెలాఖరు నాటికి మనం కూడా కట్టాలి. వారికి చిత్తశుద్ధి ఉంటే ఇది అమలు జరుగుతుంది. లేకపోతే అమలు జరగదూ అన్న అభిప్రాయం నాకు ఉంది. అట్లాగే నాకు ఒక అనుమానం కూడా ఉంది. వయబిలిటీ యూనిట్స్‌గా ఏ.పి. స్టేల్స్ అమ్మతామంటూ

అక్కడక్కడా వింటున్నాము. గత ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడు, ఆనాడు రోశయ్యగారూ ఉన్నారు. వారు కూడా కౌన్సిల్లో ఉన్నారు. నేను కూడా కౌన్సిల్లో ఉన్నాను. అప్పుడు దీనిని అమ్మడానికి వీలులేదని ఒక తీర్మానం చేసాము. ఎన్.టి. రామారావుగారు అల్టిమేట్ ఒప్పుకున్నారు. ఆ తరువాత లాభాలలో నడిచింది. రీరోలింగ్ మళ్లీ మనం పెట్టలేదు. ప్రభుత్వం ఎలాంటి సౌకర్యాలు కల్పించలేదు. ఇప్పుడు మళ్లీ నష్టపడితే మరలా ఇప్పుడు అమ్మడానికి ప్రయత్నం చేస్తుంటే – ప్రతి 10 సంవత్సరాలకూ, 5 సంవత్సరాలకూ ఒకసారి చర్చించాలా? ఏవి సిక్ యూనిట్స్, ఎన్ని నడవవూ, ఎన్ని నడపగలుగుతామూ అని ఒక మీటింగు పెట్టి అందరికీ చెప్పండి. అరసుచికలు లేకుండా చర్చించండి. ఒకసారి ఈక్విటీ షేర్ పెడితే పర్మనెంటుగా 10, 20 సంవత్సరాలు అందులోనే ఉండాలని అనుకునేవాళ్లంకాము. ఈక్విటీ షేర్స్ వెనుక్కు తీసుకోవచ్చు. డివిడెండ్స్ ఎందులో వస్తాయి, ఎందులో రావూ అన్న విషయం పరిశీలన చేయడం కోసం ప్రయత్నం చేయవలసినన అవసరం ఉంది. అట్లా కాకపోతే మీ ఆలోచన వేరే ఉందని నేను అభిప్రాయపడవలసి ఉంటుంది.

ఎస్.సి.ఎస్.టి., బి.సి., క్యాండిడేట్లకు సెంట్లఫండ్స్ గురించి లక్ష్మీదేవమ్మగారు ప్రకటనలు ఇస్తున్నారు. గతంలో ఉన్న స్థయిఫండ్స్ పొందుతారా? ఆమేరకే కొనసాగిస్తారా? గల్ఫ్ యుద్ధంవల్ల ధరలు పెరిగాయి. పెరిగిన ధరలకు అనుకూలంగా హాస్టల్సులో ఉన్న విద్యార్థులకు స్థయిఫండ్స్ పెంచుతున్నారా? గజిజ, అంట్నురోగాలు ఇతర ఇబ్బందులు హాస్టలు పిల్లలకు వస్తున్నాయని, రక్షణలేదని చెబుతున్నారు. చాలా చోట్ల కాంపౌండ్ లేదని అన్నారు. నారాయణ్‌ఖేడ్‌లాంటి ఘటనలు జరిగాయని చెబుతున్నారు. వెదర్ ఇటిజ్ కరక్ట్ – పోదాము. ఇఫ్ యు ప్రిపేర్డ్ ఫరిడ్ ఎంక్వయిరీ వేయండి. హాస్టల్సులో ఉండే విద్యార్థులకు రక్షణలేదు. స్థయిఫండ్‌లేదు. లక్షల పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచన చేయడంలేదు.

ఎన్.ఎం.ఆర్స్. అన్ని డిపార్ట్‌మెంటులలో, అన్ని ఫీల్డ్‌లలో సంవత్సరాల తరబడి బాండెడ్ లేబర్ పనిచేస్తున్నారు. 240 రోజులు పరిచేస్తే పర్మనెంటు చేయాలని ఒక జి.ఓ. ఉంది. వాళ్లను పర్మనెంటు చేయడానికి మీ ప్రభుత్వం ఆలోచన చేస్తున్నదా? మేము హరిజన, గిరిజన, బలహీనవర్గాలకు అనుకూలం, లేకపోతే వాళ్లకోసమే పుట్టాము. మీకు వోట్లు కావాలని అడుగుతున్నారు. అట్టడుగున ఉన్న ఎన్.ఎం.ఆర్‌ల గురించి, బాండెడ్ లేబర్ గురించి – Before going to elections are you coming out with some facts? ఎట్‌లీస్ట

ఇప్పుడయినా సరే మేము మీ నుంచి ఆశించేది దీని గురించి స్పష్టంగా ప్రకటన చేయమని కోరుతున్నాము.

శ్రీమతి ఎం. లక్ష్మీదేవి:– బలహీనవర్గాలకు కాంగ్రెసు ప్రభుత్వం బాగా చేసిందని నాగేశ్వరరావుగారికి తెలుసు.

శ్రీ పి. నాగేశ్వరరావు:– ఆఫ్టర్ 44 ఇయర్స్ ఆఫ ఇండిపెండెన్స్ ఎంత బాగా చేసారంటే – రాజీవ్‌గాంధీగారు కాని, మీరు కాని మేమ్ము కాని ఏమీ చెబుతున్నామంటే 50 శాతం ప్రజలు బిలో పావర్టీ లెన్ అని చెప్పుకునే దుర్దశ్టంలో ఉన్నాము. మీరు ఆమేరకు చేస్తుంటే అభినందనీయులే. బట్ 44 సంవత్సరాల తరువాత కూడా బిలో పావర్టీ లెన్ ఉన్నారు.

(అంతరాయం)

పెగా ఎక్కడా అనీ కాదు. దేశం అంతా చెబుతున్నాను. వెస్ట్ బెంగాల్ కూడ పార్ట్ అండ్ పార్సెల్ ఆఫ్ ది సేట్ – దిస్ నేషన్. యు కెనాట్ ఇంట్రప్ట్ అండ్ స్టాప్. రష్యాలో ప్రాబ్లమ్స్ వచ్చాయి. రష్యాలో తీండిలేదు అనడంలేదు. మా ప్రయత్నాలు మేము చేస్తున్నాము. ఇపుడు యీ ప్రభుత్వం యితర దేశాల నుంచి ఏ ఆర్థిక సహాయం తీసుకోవలసి ఉన్నా దానిని తీసుకోవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. తరువాత యీ ప్రభుత్వం ఎవరి ద్వారా అయితే అధికారంలోకి వచ్చింది అటువంటి ఉద్యోగస్థులు సూత్రధారులను మరుస్తున్నది. ఇపుడు సెక్రటేరియట్ ముందు ఎన్.జి.ఓలు, పెయిడ్ సెక్రటరీలు, పార్ట్‌టైమ్ లెక్చరర్స్, డిప్లమో ఇంజనీర్స్, వర్క్ ఇన్స్పెక్టర్స్ అందరూ కూడా బయట టెంటు వేసుకొని ధర్నాలు చేస్తూ ఉంటే వారి గ్రీవెన్సెస్‌ను పరిష్కారము చేయకుండా చూస్తామంటున్నారు. ఆలోచన చేస్తామంటున్నారు. వారు హంగర్ స్ట్రైకులు కూడా చేస్తున్నారు. అటువంటి వారిని యిక్కడకు పిలిపించి ముఖ్యమంత్రిగారు మాట్లాడవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. తరువాత అసిస్టెంటు ఇంజనీర్స్ గురించి కూడా మీకు పిలిపించి మాట్లాడాలని కోరుతున్నాను. మీలో మీరు చర్చలు జరుపుకుంటూ కూర్చుంటే సమస్యలు తీరవు. నేను ముఖ్యమంత్రిగారికి ఒక సలహా యిస్తున్నాను. ఇటువంటి సమస్యలు ఏమ్మైనా వచ్చినపుడు భారతప్రభుత్వం తరఫు నుంచి ప్రధాని, కాంగ్రెసు అధ్యక్షులు ఎవరైనా సరే వచ్చి యూనియన్ లీడర్సును ఓదారుస్తున్నారు. అటువంటి పరిస్థితులలో మన ముఖ్యమంత్రిగారు వారినీ వారు వేసుకొన్న టెంటుల వద్దకు వెళ్లి ఎందుకు కలవకూడదు? అపుడే వారికి కొంత ఊరట కలుగుతుందని కూడా మనవిచేస్తున్నాను.

తరువాత జైల్లో ఉన్నవారిని రిలీజ్ చేయడం విషయంలో 65 సంవత్సరాల పైబడిన వారిని రిలీజ్ చేస్తామని ఇదివరకు హోమ్ మినిష్టరుగారు హామీ ఇచ్చారు. 10 సంవత్సరాలు శిక్ష అనుభవించినవారు ఉన్నారు. క్లియర్‌గా రూల్సు ఉన్నాయి. ముఖ్యమంత్రిగారు యీ విషయంలో పరిశీలన చేస్తామన్నారు. నేను విజ్ఞప్తిచేసేది ఏమిటంటే 60 సంవత్సరాల పైబడిన వారిని 65 సంవత్సరాల వయస్సు పైబడిన వృద్ధులను మీరు జైళ్లలో పెట్టుకొని ఏమిచేస్తారు? కాబట్టి వారిని విడిపించే విషయంలో పరిశీలించాలని కోరుతున్నాను. ఇపుడు నేను ఒకటి చెప్పదలచుకున్నాను. ఈ ప్రభుత్వంగాని మరి ఏ ప్రభుత్వంగాని ప్రజాస్వామిక పద్ధతులద్వారా ఎన్నికై వచ్చిన తరువాత ప్రజల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొనే వారి సోషియో ఎకనమిక్ పరిస్థితులు, ఏమిటో పరిశీలించి వాటిని పరిష్కరించాలి. ఆ విధంగా యీ ప్రభుత్వం చేయకపోవడంవల్ల ప్రజలు చాలా బాధలకు గురి అవుతున్నారు. ఆ బాధలు తొలగించడానికి ఇది వరకు కాంగ్రెసు ప్రభుత్వంవారు 20 సూత్రాలలో ఒక మాస్టర్ ప్లానును విడుదలచేసి అవి అమలుచేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి ఉన్నారు. ఎన్నో ప్రామిసెస్ చేసారు. మీది పనిచేసే ప్రభుత్వం అని చెప్పుకుంటున్నారు. ఆవిధంగా చెప్పుకున్నంత మాత్రాన సరిపోదు. ఆచరణలోచేసి చూపించాలి. ఫలానా పనిచేసి చూపించామని చెప్పగలగాలి. మేము మొదటిగా 20 కోట్ల రూపాయలతో తెలంగాణాలో ఒక పథకం తయారుచేసారు, అది తెలంగాణా ప్రాంతానిదని చెప్పారు. కాని ఆ పథకాల్లు ఏమి అమలుకాలేదని తెలుస్తున్నది. మీ గవర్నమెంటు పనితీరు యీ విధంగా ఉంది. మా పార్టీ తరఫున నేను చెప్పేది ఏమిటంటే మీరు చేసే యీ తప్పుడు పన్నులలో మా పార్టీ ఏమీ పాలుపంచుకోదని తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– అధ్యక్షా, యీ గవర్నరుగారి ప్రసంగంమీద అభినందన తెలిపే తీర్మానం మీద ప్రసంగించవలసివచ్చినపుడు యీ 16 నెలల్లో ప్రభుత్వం చేసినది ఏమీ లేదని విన్నవిస్తున్నది. మాటలు మాత్రం గోడలు దాటాయి. గత సంవత్సరం గవర్నరు ప్రసంగంకాలంలో తెలుగుదేశం ప్రభుత్వం ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోనికి తీసుకుపోలేదని వాపోయినారు. కాని యీ 16 నెలల కాలంలో యీ కాంగ్రెసు ప్రభుత్వంవారు చేసినది ఏమిటో చెబితే మేము సంతోషిస్తాము. ఎందుకంటే కాంగ్రెసు ప్రభుత్వం రావాలని ఉద్యోగులు అందరూ కూడా ఆరాటపడ్డారు. కాని యిపుడు మరల యీ ప్రభుత్వం ఏమి చేయలేదని ధర్నాలు చేస్తున్నారు. ఎందుకు యిట్లాగు జరుగుతోందనేది వెనుకకు చూసుకొని చూడాలి. ఈ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ప్రజావ్యతిరేక కార్యక్రమాలు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నపుడు ప్రజలు ఏమని అనుకొంటారు. మేము భూసంస్కరణలు అమలులోనికి తెస్తామని చెప్పి ఇదివరకు

తెలుగుదేశం ప్రభుత్వం మీద దుమ్మెత్తిపోశారు. సమరసింహా రెడ్డిగారు కొన్ని సంస్కరణలు తీసుకురావడానికి ప్రయత్నం చేశారు. ఈలోపల ఈయన మంత్రిపదవి నుంచి వెళ్ళిపోలిగారు. ఇకపోతే యిపుడు ముఖ్యమంత్రి రెవెన్యూ శాఖను చూస్తున్న వారు కాబట్టి యీ భూపోరాటం చేస్తామంటున్నారు. అంటే యీ భూపోరాటం అనేది మామీద చేస్తారని అనుకోవాలా? అసలు చట్టాలు లేకుండా యీ భూపోరాటం ఎలా చేస్తారు? తరువాత ఫలానా వస్తువుల మీద యీ ప్రభుత్వం అభికారంలోకి రాగానే సబ్సిడీలు ఉండబోవని అన్నారు. కాని ధిల్లీపోయిన తరువాత వేరొక విధంగా మాట్లాడారు. ఇపుడు లక్షలాది రేషన్ కార్డులు పంచిన తరువాత జనంలో చాలా తీవ్రమైన వ్యతిరేకత వచ్చిన తరువాత మరల పచ్చకార్డులు యిస్తామన్నారు. ఇందులో కూడా చాలా యిబ్బందులు అధికారులు ఎదుర్కొంటున్నారు. ఇదివరకు బడ్జెటు ప్రతిపాదించినపుడు అప్పటి ఫైనాన్స్ మంత్రిగారు రోశయ్యగారు కొన్ని విషయాలు చెప్పారు. ఇపుడు యీ పార్టీలత మూవ్‌మెంటు మారింది. ఎక్కడికి వెళ్లినా రైతుల ఘోసలు వినపడుతున్నాయి. 15 గంటల మించి విద్యుచ్ఛక్తి యివ్వడంలేదు. అందువల్ల పైరులు ఎండిపోతున్నాయి. జనం మొత్తుకుంటున్నారు. కరెంటువాళ్లు 1.00 తయారుచేసిన దానిమీద మేము బ్రహ్మాండంగా వెచ్చిస్తున్నాము మ. అని అన్నారు. ఎక్కడ ఏది వెచ్చిస్తున్నారో అర్థం కావడంలేదు.

ఇరిగేషన్‌కు రెండో ప్రాధాన్యత అన్నారు. తెలుగుదేశం యివ్వలేదు, మేము యిస్తున్నాము అన్నారు. తెలుగుదేశం కాలంలో సెంట్రల్ గవర్నమెంట్ లోగడ యివ్వలేదు. గట్టిగా విజ్ఞేశ్వరం అంగీకరించలేదు. కోల్ లింకేజ్ విషయానికివస్తే ప్రభుత్వం యింతవరకు ముందుకు పోలేదు.

నీటిపార్దుదల విషయానికి వస్తే, ప్రయారిటీ యిస్తామని చెప్పారు. శ్రీశైలం ఎడమగట్టు కాలువకు 10 కోట్ల రూపాయలు కేటాయించారు. 3 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టారు. జనార్ధనరెడ్డిగారు వచ్చినప్పుడు, వారు–నేను 7 కోట్ల రూపాయలు వెచ్చిస్తాను అన్నారు. తరువాత 3 డివిజన్లను పీకిపారేశారు. దీనితో శ్రీశైలం ప్యాజెక్టుపట్ల ప్రభుత్వానికి ఉన్న శ్రద్ధకనిపిస్తుంది. అలాగే మిగిలిన ప్యాజక్టులకు కూడా నిర్మాణ కార్యక్రమం చెపట్టలేదు. మీరు చేసిన ప్రత్యేకత ఏముంది? పెండింగ్ ప్యాజెక్టులు క్లియర్‌చేయలేదు.

ఇంకొకటి రైతుల అప్పుల సమస్య, నాగేశ్వరరావుగారు చెప్పారు. ఇంతవరకు కోఆపరేటివ్ నుంచి అప్పుల మాఫీ అని కేంద్రప్రభుత్వం ప్రకటించినప్పటికీ, దానికి మీరు అంగీకరించినా

ఇంతవరకు రైతు ఖాతాలో జమకాలేదు. పోయిన సంవత్సరం అంతా రైతాంగానికి అప్పు ఎలిజిబిలిటీ రాక నానా అవస్థపడవలసి వచ్చింది. ఈనాటివరకు ఆ సమస్య ఇంకా పరిష్కారం కాలేదు.

అలాగే యిండ్ల స్థలాల విషయం తీసుకుంటే, పేద వాళ్లను బాగుచేసేదానికే మా పార్టీ అని కాంగ్రెస్ ప్రభుత్వం మాట్లాడుతుంది. చేతల విషయానికివస్తే పంచపాండవులు మంచంకోళ్లకు మళ్లే 4 అని మూడు వేళ్లు చూపించడానికి బదులు రెండు వేళ్లే చూపిస్తుంది. ఐదు ఏండ్లు అయింది. గతంలో ఉన్న యిండ్లు లెంటల్ లెవెల్ వరకు వచ్చినవి, పునాదులు అయినవి కూడా రద్దయిపోయినవి అని ఆదేశాలు యిచ్చారు. మళ్లీ మేము యిస్తామనిచెప్పి మా జిల్లాలో ఎమ్.ఎల్.ఏ.కు 300 చొప్పున అని యిచ్చారు. 300 గుడిశెలు కూలగొట్టమని, వాళ్లు పునాదులు లేక, తీసుకొని కంకర, సిమెంట్‌చేయండి 100కు 1000 యిస్తున్నారు అన్నారు. 100కు 1000 యిచ్చిన తరువాత మిగిలిన వాళ్లను బెట్టనిలబెట్టారు. ఇప్పుడు గతంలో యిండ్లు ఉన్నవాటికి మళ్లీ ఎక్సెడెంట్ అని అంటున్నారు. ఇది ఎన్నికల మహాత్మ్యమని అనుకొంటున్నాను. ప్రభుత్వానికి సదుద్దేశమే ఉంటే బలహీనవర్గాల వారికి ఇండ్లు నిర్మించే పని ఎందుకు జరగలేదని అడుగుతున్నాను.

ఇంకొక విషయం ఏమిటంటే – విద్యార్థుల మెస్ చార్జీలు. కిలో 35 రూపాయలకు నూనెరేటు పెరిగిపోయింది. పప్పు ధాన్యాలు చూసుకుంటే గత సంవత్సరం విపరీతంగా పెరిగాయి. మెస్‌చార్జీలు పెంచాలి. కనీసం హాస్టల్స్ అయినా సక్రమంగా నడిచేటట్లు చూస్తున్నారా? హాస్టళ్ల పరిస్థితి అధ్వాన్నంగా ఉంది.

ఈ శాసనసభలో నల్గొండజిల్లాకు కేటాయించిన 80 లక్షలు కూడా క్రిందకు వెళ్లిపోయింది. గిరిజనులకు చెంద కుండా మధ్య దళారులు కాజేశారని చెప్పారు. వారిమీద ఎ.సి.బి. ఎక్వయిరీ వేస్తామన్నారు. శాసనసభలో వాగ్దానాలు కూడా చేసింది ప్రభుత్వం. ఈనాటికీ ఎ.సి.బి. లేదు, ఎంక్వయిరీలేదు. అది కప్పిపుచ్చి అదనంగా వాళ్లకు ఇంకో అవకాశం యివ్వడానికి సిద్ధంగావున్నారు. ఇప్పుడైనా మధ్యదళారులను తీసివేసి డైరెక్టుగా చేయమని అడుగుతున్నాను.

— ఇక గీత కార్మికుల విషయానికివస్తే, నేటివరకు 95 శాతం కాసేవాళ్లే ఉండాలి, 5 శాతం మాత్రం బయటివాళ్లు ఉండవచ్చు. చెట్లమీద నుంచి పడిచచ్చిపోయిన వారి వీడోస్ 50 శాతం వరకు ఉండవచ్చు అని చెప్పి మొత్తం దళారీలను

సభ్యులుగా చేశారు. అలాగే కార్మికులు వారి సంక్షేమం గురించి ఆలోచించమని కోరుతున్నాను. సారా విషయానికివస్తే ఈ సంవత్సరం ఎంతమందిని పట్టుకున్నారు? పట్టినవాళ్ల దగ్గర నుండి ఎంత ఆదాయం వచ్చింది? నకిలిజం పేరుచెప్పి తగ్గించిన రేట్లమీద పాటలుపాడించి లెక్కచూపించారు. వేలంలో వచ్చిన ఆదాయం ఎంత? పోయినది ఎంత చూడాలని కోరుతున్నాను.

పాఠశాలల విషయానికివస్తే ముఖ్యమంత్రిగారు అన్నీ ప్రైవేట్‌చేస్తే బాగుంటుంది అనే పద్ధతిలో ఉన్నారు. ఈ ప్రైవేటీజం అన్ని పాఠశాలల నుండి, కళాశాలల దగ్గర నుంచి ప్రైవేటీజంచేస్తే బాగుంటుంది అంటున్నారు. గవర్నమెంటు పాఠశాలల్లో పంతులు ఉండడు. అసలు అప్పర్ ప్రైమరీ స్కూల్స్ ఎక్కువ ఏర్పాటుచేయాలని, స్పెషల్ టీచర్స్‌ను ఉంచారు. మళ్లీ వాళ్లను రెగ్యులరైజ్‌చేసి ప్రాథమిక పాఠశాలల్లో వేశారు. ఇక వాటిల్లో 3 నుంచి 7వ తరగతి వరకు నడుస్తున్నాయి. ఈ సంవత్సరం 6వ తరగతి నుంచి పిందీ ఫస్ట్ లాంగ్వేజ్‌గా ప్రవేశపెట్టాలని ఆలోచన చేశారు. దానికి కావలసిన స్టాఫ్‌లేదు. అసలు మన రాజ్యాంగం ప్రకారం ప్రాథమిక విద్య తప్పనిసరిగా అందరికీ అందించాలి అని రాజ్యాంగంలో రాసుకున్నాం కానీ అమలుజరగడంలేదంటే విచారించవలసిన విషయం అని మనవి చేస్తున్నాను.

అలాగే, ఈ ప్రైవేటీజం, పరిశ్రమలు అవసరం అయితే ప్రోత్సాహాలు యిస్తానని ముఖ్యమంత్రిగారు చెప్పారు. విచిత్రమైన విషయం ఏమిటంటే స్వాండ్ ఐరన్ పరిశ్రమ మీద గతంలో తెలుగుదేశం ప్రభుత్వం ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టినప్పుడు ఆ తీర్మానాన్ని బలపర్చలేదు. ఆ తర్వాత ఆ పరిశ్రమలో నష్టాలు వచ్చింది అని, మేనేజ్‌మెంట్ లోపం అని చెప్పడం జరిగింది. ప్రభుత్వ సంస్థలుగానీ, అండర్‌టేకింగ్స్‌గానీ వాటిలో లాభాలు తీసుకోడానికి ప్రయత్నించి ఉంటే బాగుండేది. వాటికి మేనేజ్‌మెంట్‌ను ఏర్పాటుచేసి నష్టంవస్తే తరువాత అమ్మొచ్చుమంటే వాటా ఉంటుందంటే తల్లిదండ్రులను చంపి కోర్టుకువోతే, అయ్యా తల్లిదండ్రులు లేనివాణ్ణి, దయచూడండి అని చెప్పినట్లుగా ఉంటుంది. ఈ విషయాన్ని తీవ్రంగా ఆలోచించాలని మనవి చేస్తున్నాను.

ఇక లా అండ్ ఆర్డర్ విషయానికివస్తే మరీ బాధాకరంగా తయారయింది. గత సంవత్సరంలో 2231 మర్డర్స్ జరిగితే ఈ సంవత్సరం 9 వేలకుపైగా మర్డర్లు జరిగాయి. అలాగే దొంగతనం విషయానికివస్తే 89లో 639 ఉంటే 90లో 700 అయ్యాయి. దోపిడీలు 957 ఉంటే అవి 1100 ఈ సంవత్సరం జరిగాయి. కన్నపు దొంగతనాలు 7494 ఉంటే ఈఏడు 8000 జరిగాయి. అట్లాగే దారిదోపిడీ 4720 ఉంటే 5000కు పెరిగాయి.

ప్రతిపక్షాల మీద దాడులు జరిగాయి. ప్రతిపక్ష కార్యకర్తలను హత్యచేయడం కూడా జరిగింది. ఈ విషయంలో నేను చాలా బాధ పడుతున్నాను. గత సంవత్సర కాలంలో చెన్నారెడ్డిగారు తిన్నూత్ర పద్ధకం అని చెప్పి శాసనసభ్యుల ఇండ్లమీద బాంబులు వేసి వేల్చే పరిస్థితి వచ్చింది. జనార్ధనరెడ్డిగారు వచ్చిన తరువాత కొంతవరకు అదుపు చెయగలిగారు. పోలీసులు విచ్చలవిడిగా దౌర్జన్యం చేస్తున్నారు. జనాన్ని పీల్చుకొని తింటున్నారు. నిజంగా ఏదైనా చేయడానికిచేస్తే మంచిది. కాని అయినవాడిని
1.10 కానివాడిని అందరిని కొట్టి కొత్త పంచాయతీ తీసుకు
మ. వచ్చే పరిస్థితులలో కొన్ని ఘటనలు జరుగుతున్నాయి. దానిని గుర్తించాలని మనవి చేస్తున్నాను. పోతే పాడిపరిశ్రమ, రైతులు, పాడిపరిశ్రమ కొంత సంపాదించి పెట్టగలదని అనుకుంటారు. ఎందుకంటే అదొక వృత్తిగా ఉంటుందని రైతాంగం అనుకుంటే, యివాళ కోటానుకోట్ల రూపాయలు దివాళా తీసి కూర్చున్నారు. ఇవాళ దానిని రైతుల నెత్తిమీద వేసే పరిస్థితి ఉంది. ఇక్కడి నుండి అక్కడి దాకా అవినీతిమయం. గత సంవత్సరము నుండి అవినీతి బాగా పెరిగింది. అవినీతి ఎంత పెరిగిందనడానికి నిదర్శనము – మహబూబ్ మ్యానన్, బతకమ్మ కుంట నిదర్శనం – అలాంటివి ఎన్ని అయినా చెప్పగలము. ఇప్పుడు నేను చెప్పినటువంటిన మాడ, పథకాల దగ్గర నుండి ప్రతి ఒక పథకము అసలు ప్రభుత్వమే మేసే పరిస్థితి వచ్చిందని చెబుతున్నాను. కనీసం సామాన్య జనానికి యిచ్చే సౌకర్యాలు ఏమిటో మీ ప్రభుత్వం చెబితే విందామని ఉంది. అనేక జీల్లాలు తిరిగి నిన్నమొన్న కొటానుకొట్ల రూపాయలకు వాగ్దానాలు చేసి వచ్చారు. చేసిన వాటికి ఎన్ని రిలీజ్ అయినవనే విషయం చెప్పండి. ఎందుకంటే, ఎక్కడపోతే అక్కడ మీకు యిన్ని కోట్లు యిస్తామని జనానికి చెప్పారు. నిజంగా జనం ఆశపడి చూస్తున్నారు. ఆ ప్రభుత్వం కంటే యీ జనార్ధనరెడ్డి ప్రభుత్వం కొంత చేసేట్లుగా ఉందని భ్రమలు కల్పించి, తరువాత రిలీజు లేకపోయే సరికి ఆ భ్రమలు పటాపంచలవుతున్నాయి. నేను చెప్పేది ఒకటే, కాంగ్రెస్ ప్రభుత్వం మాటల్లో తప్ప చేతల్లో చాలా వెనుకబడి ఉంది. జనానికి చెప్పినవి చేసిచూపిస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. రాజకీయంగా ప్రజల పైన ఏ విధమైనటువంటి ఆరాచకాలు, అన్యాయాలు జరుగకుండా, అవినీతిని అరికట్టడానికి ప్రభుత్వం ముందుకు రావాలి. గవర్నరు ప్రసంగానికి ధన్యవాదాలు ఎట్లా చెప్పాలి? రైతులకు ఏ ఒక్క ఉపయోగం జరుగలేదు, కార్మికులకు ఉపయోగం జరుగలేదు. కార్మికుల విషయానికివస్తే యీనాడు ప్రభుత్వరంగ పరిశ్రమలలో కూడ క్యాజ్యువల్ లేబర్ ఉంది. కాంట్రాక్టు లేబరు అని మీ చట్టానికి వ్యతిరేకంగా పెడుతున్నారు. ఇంతకు ముందు కార్మికశాఖ మంత్రిగారు చెప్పారు – 16 నెలల కాలములో కార్మికబోర్డు ఒకసారి కూడ సమావేశం కాలేదు, అంటే దానిని

ఏమి అనుకోవాలి? కార్మికుల మీద మీకు ఎంత ప్రేమ వుందను కోవాలి? అందుకని ఏ విధంగా కూడ గవర్నరు ప్రసంగానికి అభినందనలు తెలుపడానికి అవకాశం లేదని విచారాన్ని తెలుపు తున్నాను. ఇవి అన్ని లేనందున కేవలం మాటలు చెప్పడానికి పూనుకున్నందుకు విచారిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

ఛైర్మన్:- రెండు గంటలకు లంచ్ కొరకు సభను ఎడ్జర్న్ చేస్తున్నాము. ప్రెస్ వారికి, అఫిషియల్స్‌కు కూడ లంచ్ ఏర్పాటు చేశాము. సభ తిరిగి మూడు గంటలకు సమావేశ మవుతుంది. 4-00 గంటలకు ముఖ్యమంత్రిగారు రిప్లయి యిస్తారు.

శ్రీ సివెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్ష, గవర్నరుగారి ప్రసంగం ప్రజలు ఆశిస్తున్నట్లుగా, వారి కోరికలకనుగుణంగా లేదని చెప్పడానికి చాలా విచారిస్తున్నాను. అంతేగాకుండా, మారిన ప్రభుత్వానికి ముఖ్యమంత్రిగారికి వెనుకాలే అసమ్మతి నీడ ఉన్నప్పటికి దానిని అధిగమించి, రాష్ట్ర ప్రజలు ఆశయాల కనుగుణంగా - ఏ ఆశయాలు పెట్టుకొని, ఏ కోరికలతో యీ ప్రభుత్వానికి మెజారిటీ యిచ్చారో - కొన్ని నిర్మాణాత్మకమైనటు వంటి కార్యక్రమాలు చేస్తారని ఆశించారు. అయితే దానికి భిన్నంగా గవర్నరుగారి ప్రసంగం ఉంది. అది, యీ ప్రభుత్వం చేపట్టబోయే కార్యక్రమాలను ప్రతిబింబించే విధంగా ఏమాత్రం లేదని మనవిచేస్తున్నాను. కాని ఒక విషయములో గవర్నరుగారిని అభినందిస్తున్నాను. నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియ జేస్తున్నాను. ఎందుకంటే గవర్నరుగారు, యీ రాష్ట్రములో నీతివంతమైన ప్రభుత్వాన్ని, నా ప్రభుత్వం యిస్తుందని చెప్పలేకపోయారు. అది పచ్చి నిజం. అందుకు నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గవర్నరుగారు తమ ప్రసంగములో, ఏ ఒక్క పేజీలో, ఏ ఒక్క పేరాలో కూడ నీతివంతమైన ప్రభుత్వాన్ని నా ప్రభుత్వం యిస్తుందని చెప్పలేకపోయారు. సిన్న ఆంధ్ర జ్యోతిలో అనుకుంటాను ఒక సంపాదకీయం వచ్చింది. గవర్నరుగారి ప్రసంగం ఏదో ఆనవాయితీగా ఉంటుంది, అదే విధంగా ప్రతిపక్షాల కామెంట్సు కూడ ఉంటాయని. ఈ ప్రజా స్వామ్య వ్యవస్థలో ఒక నిర్దిష్టత, ఒక నిరుత్సాహం ఉన్న ట్లుగా ఆ సంపాదకీయంలో చూశాము. దానితో ఏకీభవిస్తు న్నాను. ఈనాడు నిరుత్సాహం, నిర్దిష్టత ఏది ఉన్నా, అధికారములో ఉన్న పార్టీవారు ప్రతిపక్ష పార్టీలు అన్ని కలిసి ఉండి మనం నిర్మించుకుంటున్న యీ ప్రజాస్వామ్య వ్యవస్థను రక్షించుకోవలసిన బాధ్యత ఉంది. తప్పకుండా దాని గురించి మనం చర్చించుకోవాలి. పత్రికలుగాని ప్రజలుగాని యిదేదో గవర్నరు ప్రసంగం రాజ్యాంగబద్ధంగా ఉందని సరిపుచ్చు కుంటారు. సరే, కమీషన్సును వేశారు - అసలు యీ గవర్నరు

వ్యవస్థ ఉండాలా వద్దా అనే దాని గురించి – అది వేరే విషయము. గవర్నరుగారు ప్రత్యేక పద్ధతిలో శాసనసభకు రావడము, దాని తరువాత మనందరము గవర్నరు ప్రసంగం వినడం, ఏదో కామెంట్ చేయడం, యీ శాసనసభ ఏదో తోలుబొమ్మలాట అవుతుంది, ప్రజలకు ఎలాంటి లాభం సమకూర్చే టటువంటి పరిస్థితి లేదనే భావన రాకుండా కాపాడవలసినటువంటి గురుతరమైనటువంటి బాధ్యత యినాటి ముఖ్యమంత్రి జనార్ధన రెడ్డిగారి మీద ఉందని మనవి చేస్తున్నాను. ఇటువంటి ఆలోచన మార్చండి రాష్ట్రములో. ఈ రాష్ట్రములో దేనికీ కొదువలేదు. అన్నపూర్ణగా పరుగాంచింది ఆంధ్రదేశము. వనరులకు కొరత లేదు. వాటి అన్నింటిని సక్రమంగా ఉపయోగించుకొని పరిపాలనా వ్యవహారాన్ని చక్కదిద్ది ఒక నీతివంతమైన పరిపాలనను యిస్తే, యిది యావత్తు భారతదేశానికి కూడ ఉదాహరణగా చూపెట్టే పరిస్థితి ఉంది గాబట్టి ముఖ్యమంత్రిగారు ఆ పద్ధతిలో జవాబు యివ్వాలి. గవర్నరు ప్రసంగం వదలిపెట్టండి, దాని తరువాత అయినా వారు ఆ విధంగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకు పోతారని ఆశిస్తున్నాను. గవర్నరు ప్రసంగానికి వస్తే, వారి ప్రసంగములో యీ రాష్ట్రపరిపాలనా వ్యవహారం ఏ విధంగా ఉంది? ఎంత అధ్వాన్నంగా ఉంది? ఏ విధమైన కోఆర్డినేషను ఉంది? అసలు యీ రాష్ట్రాన్ని ఎవరు పరిపాలిస్తున్నారనే అంశాన్ని మనము చక్కగా చూడవచ్చు.

ఒక గౌరవ సభ్యులు:– మీరే....

శ్రీ సివాచ్. విద్యాసాగరరావు:– మేము మాత్రమే కాదు, మీరు కూడ కాదు. ఈ రాష్ట్రాన్ని పరిపాలించేది – నక్సల్సైట్లో లేకపోతే కాంట్రాక్టర్లో, లేకపోతే కొంత మంది అధికారులో, లేకపోతే బ్యాంకర్లో, లేకపోతే దౌర్జన్యవాదులో అనేది స్పష్టం అవుతుంది. ఈనాడు యీ రాష్ట్రములో ఒక్క నిర్మాణాత్మకమైనటువంటి కార్యక్రమం తీసుకోబడలేదు. No constructive programme has been taken up except the construction of Chief Minister's building within the premises of Assembly. గవర్నరు ప్రసం
1.20 గంలో ఒక కనస్ట్రక్టివ్ పోగ్రాం కూడ లేదు. కనస్ట్రక్షన్ మ. ఆఫ్ చీఫ్ మినిష్టరు ఛాంబరు ఇన్ అసెంబ్లీ చేసారు. దానికి బెండరు పిలిస్తే అయ్యేదికాదు, నామినేషనుతో అది పూర్తి చేసారు, అది మాత్రం యుద్ధప్రాతిపదిక మీద జరిగింది. నిర్మాణాత్మకమైన కార్యక్రమం ఒకటి కూడా లేదని మనవి చేస్తున్నాను. గవర్నరుగారి ప్రసంగంలో పేజీ 21లో లా అండ్ ఆర్డరు గురించి ఉంది. దానిలో ఒక ట్యాగ్ అతికించారు. అది మీకు చదివి వినిపిస్తాను. It is heartening to note

that the overall law and order situation has improved in the last few months. The communal situation and the activities of the left wing extremists are being closed watched by my Government and all steps have been taken to ensure restoration of normalcy of public peace and tranquility. అని ఉంది. దానికి యారో మార్కుపెట్టి ఒక ఎడిషను తగిలించారు. To prevent distress sale of land in the affected areas my Government have proposed to ban the sale of lands in these areas without the prior permission of the Government. This is corresponding to the said para on law and order. నక్సలైట్లు మెనేస్ ఉన్నటువంటి ప్రాంతాలలో, కమ్యూనల్ టెన్షను ఉన్నటువంటి ప్రాంతాలలో లాండ్ సెల్ను బ్యాన్ చేసినటట్లు గవర్నరుగారి ప్రసంగంలో స్పష్టంగా నా ప్రభుత్వం చేసిందని చెప్పారు. ఒక ఆర్డినెన్సు వచ్చింది కమ్యూనల్ టెన్షను గురించి. అది కమ్యూనల్ టెన్షను కన్నా ముందు తయారైందా లేక తరువాత తయారైందా అనేది నాకు అర్థంకాకుండా ఉంది. దీనికి జవాబు ఏమిటి? ఇది ఈ ప్రభుత్వంయొక్క అసమర్థతను చూపించదా అని మనవి చేస్తున్నాను. మీరు ఒక ఆర్డినెన్సు ఇచ్చారు. గవర్నరుగారి ప్రసంగానికి కాంట్రడిక్టరీగా ఉంది అది. రెండవది – భూసంస్కరణలు అతిముఖ్యమైన అంశం. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత శ్రీ డి.కే. సమరసింహారెడ్డిగారి నేతృత్వంలో భూసంస్కరణల గురించి ఒక సమావేశం జరిపారు. గతంలో పాస్ చేసినటువంటి భూసంస్కరణల చట్టానికి అప్పటి గవర్నరుగారు ముద్రవేయలేదు. అందువల్ల అది అమలులోకి రాలేదు. సుప్రీంకోర్టుయొక్క జడ్జిమెంటు ఫలితంగా లేకపోతే 9వ షెడ్యూలులో లాండు రిఫారమ్సు యాక్టు చేర్చారు కనుక లాండు సీలింగు యాక్టుకు అమెండుమెంటు తీసుకొని రావచ్చు. ప్రభుత్వం మిగులు భూములు తీసుకొని పంచిపెట్టవచ్చు. దానికి అనుగుణంగా చేస్తాము అని ఒక సమావేశం పెట్టారు. ఇప్పుడు శ్రీ డి.కె. సమరసింహారెడ్డిగారు మంత్రివర్గంలోలేరు. ఇంకొక ప్రభుత్వం వచ్చి ఉండవచ్చు. అసలు మీ ఆలోచన ఏమిటి? గతంలో చేసినటువంటి ఆలోచనకు, దీనికి పొంతనలేదు. లాండు రిఫారమ్సును నామమాత్రంగా చేస్తామనే టటువంటి విధంగా ఉంది తప్ప ఇప్పుడు దీనికి సమగ్రమైన చట్టం రూపొందిస్తాము, 9వ షెడ్యూలులో ఇన్క్లూడ్ అయింది కనుక లాండు సీలింగు చట్టానికి సవరణ తీసుకొని వస్తామని చెప్పడంలేదు. మీరు తీసుకొని రావచ్చు. మీరు ఒక సవరణ తీసుకొని వస్తే వెంటనే మిగులు భూములు మీరు స్వాధీనం చేసుకోవచ్చు, పంపవచ్చు. అటువంటి ఆలోచన మీకు ఏది లేదని

మనవిచేస్తున్నాను. కనస్ట్రక్టివ్ సజెషన్స్ ఇవ్వడం మా ధర్మం. ఆ ఇచ్చేముందు ముఖ్యమంత్రిగారికి ఒక విషయం మనవి చేస్తున్నాను. క్యాబినెట్ తీసుకున్నటువంటి నిర్ణయాలు – ప్రజలకు చాలా అవసరంగా ఉండేటటువంటి నిర్ణయాలు అధికారులకు చేరడంలేదు. ఈ విషయం అధికారులు స్పష్టంగా చెబుతున్నారు. క్యాబినెట్‌లో ఏమి నిర్ణయాలు తీసుకున్నారో మాకు ఇనస్ట్రక్షన్స్ రాలేదు కనుక మేము చేయడం లేదని అధికారులు చెబుతున్నారు. దానికి రెండు ఉదాహరణలు ఉన్నాయి. డాక్టరు చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా రాగానే ఏవైతే రాష్ట్రంలో తిరుమల తిరుపతి దేవస్థానంవారు కళ్యాణ మండపాలు కట్టిస్తున్నారో వాటిన గతంలో తెలుగుదేశం ప్రభుత్వంలో ఎవరో కొంతమంది స్వార్థంగా ఉపయోగించుకున్నారనే అభియోగంమోపి సీలుపుదల చేసారు. ఈ సందర్భంలో ఢిల్లీనే ఏలిన మహారాజులు జ్ఞాపకం వస్తున్నారు. కొన్ని వందల కళ్యాణ మండపాలకు ప్రజలు కొన్ని వేల రూపాయలు కాంట్రిబ్యూషన్ కట్టారు. అది రెండు సంవత్సరాల క్రింత కట్టారు. దానికి మాచింగు గ్రాంటు రిజల్యూషన్ పాస్‌చేసారు తిరుమల తిరుపతి దేవస్థానంవారు. వాటికి ఫౌండేషన్ వేయడం, డబ్బులు ఖర్చుచేయడం జరిగింది. ఇది కామన్ గుడ్ ఫండునుంచి పెడతామని ఆపివేసారు. రాష్ట్రవ్యాపితంగా కళ్యాణ మండపాలు ఆగడంవల్ల కొన్ని కోట్ల రూపాయలు ఈ ప్రభుత్వానికి నష్టం వచ్చింది. ముఖ్యమంత్రిగారు అమెరికా పోయేప్పుడు చాలామంది దరఖాస్తులు ఇవ్వడం జరిగింది. వారు వాటిని పరిశీలిస్తామని చెప్పడం జరిగింది. దాని తరువాత కొన్ని రోజులు శ్రీ కనుమూరి బాపిరాజుగారు దేవాదాయ శాఖా మంత్రిగా ఉన్నప్పుడు వారికి మొరపెట్టుకొనడం జరిగింది. వారికి బాగా తెలుసు. వారు సమావేశంలో నిర్ణయం చేసారు. ఈ కళ్యాణ మండపాలు ఆపడానికి వీలులేదు, వెంటనే కట్టాలని అన్నారు, అయినా ఇప్పటికి అధికారులు కట్టడం లేదు. కళ్యాణ మండపాలు కావాలని ఎవర్నైతే శాసనసభ్యులు ఆశించారో వారు ప్రజల కాంట్రిబ్యూషను తీసుకొని కట్టడం జరిగింది. ఇప్పుడు, ప్రజలు ఆ శాసనసభ్యులకు కళ్యాణంచేసేట్లు ఉన్నారు ఆ కళ్యాణ మండపాలు కాకపోతే. This has not been communicated to the Officers. లెజిస్లేటర్స్ను సెక్రటేరియట్‌కు తీరుగుతూ ఉంటే మాకు కమ్యునికేషన్లు రాలేదని నిర్మొహ్మాటంగా అధికారులు అంటున్నారు. అధికారులమీద పూర్తిగా పటుత్వం పోయింది. అసలు ఏమి నిర్ణయం తీసుకొంటున్నారో తెలియడం లేదు. ఇంకొక విషయం మనవి చేస్తాను. షుగర్ ఫ్యాక్టరీలలో ప్రతి టన్నుకు 5 రూపాయలు షుగర్ సెస్ అని వసూలు చేస్తున్నారు. ఆ ఫ్యాక్టరీ జోన్ ఏరియాలో ఉన్నటువంటి రోడ్లు అభివృద్ధి చేయడానికి అది వసూలు చేస్తున్నారు. ఆ డబ్బు ఆ సంబంధిత ప్రాంతాలలో ఖర్చుచేయాలని జి.ఓ.లు ఉన్నా ఖర్చు

చేయడంలేదు. జనరల్ పూల్ బడ్జెటు ఉందని ఆయా ఫ్యాక్టరీస్‌కు సంబంధంలేని ఏరియాలలో ఖర్చు చేస్తున్నారు. శ్రీ ఎన్.టి. రామారావుగారు దానిని గురించి ప్రయత్నంచేసారు. రాఘవయ్యగారిని ఎంక్వయిరీ ఆఫీసరుగా వేసారు, వారు రిపోర్టు ఇచ్చారు. శ్రీ శ్రీనివాసుల్‌రెడ్డిగారు మంత్రిగా ఉన్నప్పుడు రిపోర్టు ఇచ్చారు, అధికారుల్ను కూర్చోబెట్టారు, నిర్ణయం చేసారు. ఆ నిర్ణయం మళ్లీ ఆ ఫ్యాక్టరీలకు కమ్యునికేట్ కావడంలేదు. ఈనాడు రెండుతులు పండించిన షుగర్ కేన్‌ను బళ్లలో తీసుకొనిపోతే రోడ్లు బాగుండక నగం షుగర్ కేన్ క్రిందపడిపోతున్నది. షుగర్ ఫ్యాక్టరీకి చేరేటప్పటికి సగం షుగర్ కేన్ క్రింద పడిపోతున్నది. రోడ్లు అంత అధ్వాన్నంగా ఉన్నాయి. అప్పుడు షుగర్ ఫ్యాక్టరీ జోన్ ఏరియాలో ఆర్. అండ్ బి. రోడ్లు ఏవైతే ఉన్నాయో వాటిని కర్షక పరిషత్ తీసుకొంటుందని క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకున్నాము, ఆవిధంగా కర్షక పరిషత్‌వారు తీసుకుంటారని మాకు ప్రొపోసల్స్ వచ్చాయి కనుక, దాని కాపీ మాకు కమ్యునికేట్ అయింది కనుక మేము తీసుకోము అని ఆర్. అండ్ బి. వారు అంటున్నారు. మేము తీసుకోము అని కర్షక పరిషత్‌వారు అంటున్నారు. అసలు ఈ రోడ్లు ఎవరికి పుట్టిన బిడ్డలు అని ముఖ్యమంత్రి గారిని అడుగుతున్నాను. వీటిని ఎవరు తీసుకోవాలి? ఒక ఖచ్చిత మైన డెసిషన్‌ను మీరు ఇవ్వడంలేదు. ఈ రెండు ఉదాహరణ లలో ఈవిధంగా కమ్యునికేషను కాలేదు.

అదేవిధంగా అవినీతికి లోనైనటువంటి కొంతమంది అధికారు లను సస్పెండు చేయడంలో, రిఇన్‌స్టేట్ చేయడంలో ప్రొసీ డింగ్సు చాలా అధ్వాన్నంగా ఉన్నాయి. ఒక మంత్రి అభిప్రాయం ఒకటి అయితే డాక్టరు చెన్నారెడ్డిగారి అభిప్రాయం ఒకటి. చెన్నారెడ్డిగారి అభిప్రాయానికి ఇప్పుడు ఈ ముఖ్యమంత్రిగారి అభిప్రాయానికి చాలా వైరుధ్యం ఉంది. ఇందులో అధికారులు వారి ఇష్టం వచ్చినట్లుగా ప్రవర్తిస్తున్నారు. నేను ఒక ఉదాహరణ మనవిచేస్తాను. ఒక అవినీతికిలోనైన ఆఫీసరుయొక్క పేరును నేను చెప్పదలచుకోలేదు. ఆ ప్రొసీడింగ్సు అన్నీ నేను ముఖ్యమంత్రిగారికి, మంత్రిగారికి ఫ్యూచర్ గైడెన్సుకోసం పంపిస్తున్నాను. ఒక అసిస్టెంటు డ్రగ్ కంట్రోలర్‌ను ట్రాప్ చేస్తే అప్పటి ముఖ్యమంత్రిగారు అవన్నీ పరిశీలించి డిఫ్యునల్ జడిజ్జమెంటు దృష్ట్యా అతనిని సస్పెండు చేయనవసరంలేదు, కేవలం ట్రాన్స్‌ఫర్ చేయవచ్చునని ట్రాన్స్‌ఫర్ చేసారు. ఆ తరువాత చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా వచ్చినప్పుడు శ్రీ శ్రీనివాసుల్‌రెడ్డిగారు మంత్రిగా ఉన్నారు. వారు స్పష్టంగా నోటు ఇచ్చారు – అతనిని ట్రాన్స్‌ఫర్ చేయాలి. సస్పెండు చేయ వలసిన అవసరంలేదని. ఆ తరువాత చెన్నారెడ్డిగారు సంతకం తీసుకున్నట్లుగా ఫైలులో ఉంది. ఆ డాక్యుమెంట్సు అన్నీ నా

నాదగ్గర ఉన్నాయి. ఆయనను సస్పెండు చేసారు. ట్రిబ్యునల్ జడ్జిమెంటు ఇచ్చింది. అదేమిటి, ఒక ముఖ్యమంత్రి ఆ విధంగా అంటారు, ఇంకొక ముఖ్యమంత్రి ఈ విధంగా అంటారు, ఆయనను రిఇన్‌స్టేట్ చేయాలని ఆదేశించినప్పటికీ రీఇన్‌స్టేట్ చేయడంలేదు. అధికారులందరు కుమ్మక్కయి ఒక సెల్‌గా మారిపోయింది. వారికి ఇష్టంవచ్చిన పనిని ముఖ్యమంత్రిగారితో చేయించుకొంటున్నారు. అప్పుడు చెన్నారెడ్డిగారు సంతకం పెట్టారో లేదో తెలియదు. ఆ మాటరు టెంపుచేయించి పెట్టారు. ఆయనను సస్పెండుచేసారు. ఈ విధంగా అధికారులు వారి ఇష్టం వచ్చినట్లు చేసుకొంటున్నారని మనవిచేస్తున్నాను.

ఈ ఆంధ్రరాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడం కోసం ఎన్నో కేటాయింపులు మీరు చేస్తూ ఉంటారు. దీనిలో ప్రధానమైన అంశాలు రెండు ఉన్నాయని మనవిచేస్తున్నాను. రాష్ట్రంలో హ్యాండీకాప్డ్ వర్కర్సు – చెవిటి, మూగ, గుడ్డి, మెంటల్లీ రిటార్డెడ్ చిల్డ్రన్ చాలా మంది ఉన్నారు. ఏ కుటుంబంలో అయినా అటువంటి చెల్లెలు ఉంటే తల్లిదండ్రులకు కాని, అన్నదమ్ములకుకాని ఆ పిల్లవాడి మీద మొత్తం ఎటెన్షను అంతా ఉంటుంది. అవిటివాడు కనుక సమాజంలోకి పోతే నవ్వులపాలు కాకుండా మాడాలనే, జాగ్రత్తపడాలనే భావన ఆ కుటుంబానికి ఉంటుంది. అదేవిధంగా ఈనాడు రాష్ట్రంలో ఉన్నటువంటి వికలాంగులమీద ముఖ్యమంత్రిగారి దృష్టి ప్రసరింపచేయాలని మనవిచేస్తున్నాను. వికలాంగుల సంవత్సరంగా మొన్న 17వ తేదీన మనం జరుపుకున్నాము. ఐక్యరాజ్య సమితిలో జరిగిన నిర్ణయం ప్రకారంగా మనం ఇటువంటి దినాలన్నీ జరుపుకొంటున్నాము. వికలాంగుల సంక్షేమంకోసం మనం కేటాయిస్తున్న బడ్జెటు ఒక కోటి రూపాయల లోపే. మొత్తం రాష్ట్రంలో ఇప్పుడున్నటువంటి వికలాంగులను మనం ఎవరినైతే ఐడెంటిఫైచేసామో వారికి రికరింగు ఎక్స్‌పెండిచరు దాదాపు 25 కోట్ల వరకు అవసరం ఉంటుంది. మనం
11·30 దానికి కేవలం కోటి రూపాయలు మాత్రమే ఇచ్చాము. ఈనాడు
మ. యీ రాష్ట్రములో ఎంత బడ్జెటును కేటాయించబోతున్నారు? ఈ అంశాన్ని మీరు దృష్టిలో పెట్టుకోవాలని ముఖ్యమంత్రిగారికి మనవిచేస్తున్నాను. ఏడవ ప్రణాళికలో కేంద్రప్రభుత్వం వంద కోట్లు యిచ్చింది. ఎనిమిదవ ప్రణాళికలో ఎంత ఉందో మనం చెప్పలేము, కాని మన రాష్ట్రములో ఫిజికలీ హ్యాండీకాప్డ్ కొరకు కొత్తగా మనం సెపరేట్ డైరెక్టరేట్‌ను పెట్టుకొన్నాము. సక్రమంగా కార్యక్రమాలు చేయడానికి అవకాశం ఉంది. కాబట్టి దానికి వెంటనే తగిన బడ్జెటు కేటాయించాలి. పోతే ప్రభుత్వ లెక్కల ప్రకారము, 86లో వికలాంగుల సహకార సంస్థ జరిపిన సర్వేలో 3,70,367 మంది వికలాంగులు ఉన్నారని రిపోర్టు ఉంది. కాని వాస్తవంగా దాదాపు 50 లక్షలమంది వికలాంగులు

మెంటల్లీ రిటార్డెడ్‌గాని, చెవిటిగాని మూగగాని, గ్రుడ్డిగాని – ఉన్నారు. ఏ శాసనసభ్యుడు అయినా తన నియోజకవర్గములోని గ్రామాలకు వెళ్లినప్పుడు వికలాంగులను ఎమ్.ఎల్.ఎ. ముందు ప్రదర్శిస్తే అమంగళం అని కొంత మంది వారిని యింట్లోనే దాచిపెడుతున్నారు. చాలా మంది సర్వేలో కూడ బయటపడడం లేదు. కాబట్టి మీ ప్రభుత్వం దయచేసి వెంటనే సర్వేజరిపించి, యీ రాష్ట్రములో ఉన్నటువంటి వికలాంగులను మన ముఖ్య మంత్రి జనార్ధనరెడ్డిగారు ఆదుకుంటున్నారనే భావం కల్పించండి. వికలాంగుల సంవత్సరము జరుపుకుంటున్నప్పటికీ అసలు ముఖ్య మంత్రిగారు ఎక్కడ పారిపోసిపేట్ చేయలేదు. దాని గురించి ఒక్క మాట కూడ మాట్లాడలేదు. అది చాలా బాధకరమైనటువంటి విష యము. దాని గురించి శ్రద్ధతీసుకోవాలని మనవి చేస్తున్నాను. అంధులు ఉన్నారు, వారు టెలిఫోను ఆపరేటర్సుగా పనిచేయ వచ్చు, పబ్లిక్ టెలిఫోన్సులో పనిచేయవచ్చు. అట్లాగే మిగతా వారందరికి కూడ శాశ్వత ప్రాతిపదిక మీద అభివృద్ధి కార్య క్రమాలుచేపట్టి వారికి తోడ్పడాలని మనవిచేస్తున్నాను. ఉద్యోగా లలో వారికి సరైన రిజర్వేజను యివ్వండి. వికలాంగుల సహకార సంస్థ అనేది ఒకటి ఉంది. సంక్షేమశాఖ అనేది ఒకటి ఉంది. ముఖ్యమంత్రిగారు నవ్వుతున్నారు, యీ వికలాంగుల వెంట ఎందుకు పడ్డారని అనుకుంటున్నారేమో – కాని యీ రెండు శాఖలను ఒకటిచేస్తే ఎఫెక్టివ్‌గా అమలుచేయడానికి అవకాశం ఉంటుంది. ముఖ్యమంత్రిగారు వెంటనే యీ రెండు శాఖలను ఒకటిగా చేసేటటువంటి కార్యక్రమం చేపట్టాలని మనవి చేస్తున్నాను. రెండవది, 14 నుండి 18 సంవత్సరాలలోపు ఉంటే పిల్లలు బూట్‌పాలిష్‌చేసి బ్రతికేవారు ఉన్నారు, పేపర్లు అమ్మి కొని బ్రతికేవారు ఉన్నారు, ఆఖరుకు చెత్తకుండిలో పారేసిన పిస్తారాకులు నాకి బ్రతికేవారున్నారు. వారే మన భావిభారత పౌరులు. వారి గురించి యిక్కడ ఎన్నో సందర్భాలలో చెప్పడం జరిగింది. ఇప్పుడున్నటువంటి చట్టాలు – లేబర్ చట్టాలు – లోపభూయిష్టంగా ఉన్నాయి. మనం కూడ ఒక చట్టంచేశాము. కేంద్ర చట్టంగాని మన చట్టంగాని అవి అన్ని లోపభూయిష్టంగా ఉన్నవి. సరైన అమలులేదు. ఈ పిల్లలందరికి చక్కటి ఉపాధి కల్పనా కార్యక్రమాలు కల్పించే పద్ధతిలో చట్టాలులేవు. మార్కా పురము పలకల ఫ్యాక్టరీలో పనిచేసే చిన్న పిల్లలను ఆ ఫ్యాక్టరీ నుండి విడ్డాచేసి వారికి ఉపాధికల్పన నిమిత్తం కేంద్ర ప్రభుత్వం 5 కోట్లతో కొన్ని కార్యక్రమాలను చేపట్టింది. అక్కడ కూడ ఎక్స్‌ప్లాయిటేషన్ ఉంది. లేబరు అధికారులు అక్కడ చట్టాలను అమలు జరుపుతున్నారా, పసిపిల్లలకు న్యాయం జరుపుతున్నారా? అక్కడ పిల్లలు గనుల్లోకిపోయి చచ్చి భూస్థాపితం అయిపోతున్నారు. దాని గురించి ఆలోచన లేదు. 5 కోట్లతో తీసుకున్న కార్యక్రమం గురించి ఒకసారి ఆలోచించి పరిశీలించి అదే లెన్స్‌లో ప్రతి జిల్లాలో కూడ దాదాపు

5 కోట్లు వెచ్చించి పిల్లలకొరకు ఉపాధి కార్యక్రమాలు తీసుకొన్నట్లయితే చాలా మంది పిల్లలను రక్షించిన వారము అవుతామనే మనవి చేస్తున్నాను.

ఇకపోతే యీ ప్రభుత్వం బాబాసాహెబ్ అంబేద్కర్ శతాబ్ది ఉత్సవాల గురించి మరిచిపోయింది. గవర్నరుగారి ప్రసంగములో, యీ సెంటినరీ సెలబ్రేషన్స్ సందర్భములో అంబేద్కర్ గారిని ఒక క్షణం జ్ఞాపకం చేసుకొని హరిజనులు, గిరిజనులు మిగతా వెనుకబడిన వర్గాలవారి బాగోగుల కొరకు యీ ప్రభుత్వం ఏమి చేయబోతున్నదనే దాని గురించి కనీసం ఒక సెంటెన్స్ కూడలేదు.

ఒక గౌరవ సభ్యుడు:– పార్లమెంటు ఎలక్షన్సు వస్తున్నాయి, అంబేద్కర్ అంటున్నారు.

శ్రీ సివాచ్. విద్యాసాగరరావు:– పార్లమెంటు ఎలక్షన్సు అందరికి వస్తున్నాయి, వారికి వస్తున్నాయి, మాకు వస్తున్నాయి. మేము పోటీచేస్తాము, వారు పోటీచేయరా? అంబేద్కర్ గురించి వారు మేన్షన్‌చేయలేదు, కనీసం నన్ను కూడ మెన్షన్ చేయనివ్వకపోతే ఎట్లా?

ఛైర్మన్:– చేశారు గద. అంబేద్కర్ విషయం ఎవరికి తెలియదు?

శ్రీ సివాచ్. విద్యాసాగరరావు:– తెలుసు. కేవలం ఫోటోలు పెట్టుకోవడంకాదు. అంబేద్కర్‌గారి పేరుమీద మీరు కొన్ని కార్యక్రమాలు చేయండి అని చెబుతున్నాను. హరిజన సేవా సంస్థ అంబేద్కర్ సెంటినరీ సెలబ్రేషన్సు సందర్భములో జిల్లా కేంద్రాల్లోగాని మండల కేంద్రాల్లోగాని గ్రామపంచాయతీ లెవలులోగాని అంబేద్కర్ భవనం కడుతానంటే దానికి సహకారం చేస్తామనే మాట కూడలేదు. ఎంతో మంది యువకులు ముందుకు వస్తున్నారు. ఈ రాష్ట్రములో అంబేద్కర్ పేరిట యువకులను సమీకరించివలసిన ఆవశ్యకత ఉందన్న సంగతి అందరికి తెలుసు. కాని ఒక్క కార్యక్రమం కూడలేదు. ఇప్పుడు అంబేద్కర్ విషయం జ్ఞాపకం వచ్చిందంటున్నారు. కాని మధ్య ప్రదేశ్‌ను చూడండి. అంబేద్కర్ సెంటినరీ సెలబ్రేషన్సు సందర్భములో లక్షల గృహాలను నిర్మాణంచేయడానికి అక్కడి ప్రభుత్వం స్కీమ్సువేసింది. అంతేగాకుండా ప్రతి గ్రామ పంచాయతీ లెవలులో, జిల్లా లెవల్‌లో అంబేద్కర్‌పేరిట మంగళ్‌భవన్ అని కనస్ట్రక్ట్‌చేస్తున్నారు. అలాంటిది మీరు ఆలోచించడంలేదు, ఆలోచించమంటున్నారు. ఇవాళ ఫోటోలు పెట్టుకొని జయంతి జరుపడంకాదు. గవర్నరుగారి ప్రసంగములో ఆ విషయం మరచి పోయినారు. ఈ సెంటినరి సెలబ్రేషన్సు సందర్భంలో హరిజన

యువతీ యువకులకు ఆదర్శప్రాయంగా ఉంటే కొన్నిస్కీమ్సును మీరు ప్రతిపాదించండి. మిగులు భూములు ఎంతో మంది యివ్వడానికి సిద్ధంగా ఉన్నారు. ఫిక్స్ డ్ రేట్స్ – 5,000–00 హరిజన సేవాసంస్థ క్రింద పరిచేజ్‌చేసే కార్యక్రమం ఒకటి ఉంది. మేము కొన్ని వందల ఎకరాలు ప్రపోజ్ చేశాము కరీంనగరం జిల్లాలో మేము యిస్తామని ఎంతో మంది భూస్వాములు ముందుకు వస్తున్నారు. హరిజన సేవాసంస్థ తరఫున 5 వేలు యిచ్చినట్లయితే మేము యివ్వడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. హరిజనులు వాటిని స్వీకరించి సాగుచేసుకోడానికి సిద్ధంగా ఉన్నారు. భూములు ఐడెంటిఫై అయి సర్వే జరిపినా ఒక్క నయాపైసాకూడ మీరు కేటాయించలేదు. దానికి కారకు డబ్బులు కేటాయించాలని మనవి చేస్తున్నాను.

ఇకపోతే శ్రీరాంసాగర్ ప్రాజెక్టు విషయం, శ్రీశైలం లెఫ్ట్ కెనాల్ విషయం చెప్పాలి. ముఖ్యంగా శ్రీశైలం లెఫ్ట్ కెనాల్ గురించి దాదాపు అయిదారు సంవత్సరాల నుండి మేము ప్రయత్నం చేస్తున్నాము శాసనసభలో ఒక హామీ తీసుకోడానికి ఈనాడు రాయలసీమలో తెలుగుగంగ గురించి నికర జలాలు కావాలనేటటువంటి అవసరం వస్తున్నది. ఎప్పటికైనా ఆ నికర జలాలను, తెలుగుగంగతోపాటు, నెల్లూరు, ప్రకాశం జిల్లాలలో ఉన్న దుర్భిక్ష ప్రాంతాలకు కూడ మళ్లించే అవకాశం ఉందేమో పరిశీలించాలని కోరుతున్నాను. దానితోపాటు శ్రీశైలం లెఫ్ట్ కెనాల్‌కు నికర జలాలు యిస్తున్నారా లేదా? నల్లగొండజిల్లా ప్రజలను అవమానపరిచే విధంగా – ఎన్నోమార్లు మొత్తుకుంటే, మీరు కెనాల్ త్రవ్వించిపెట్టారు కొన్ని కోట్లు ఖర్చుపెట్టి, కాని దానికి నోర్స్ ఐడెంటిఫైకాలేదు. లెఫ్ట్‌ద్వారా నీళ్లుయిస్తున్నారా టన్నల్ ద్వారా నీళ్లుయిస్తున్నారా అనేది చెప్పలేదు. నికర జలాలు యిస్తున్నారా? 30 టి.యం.సి. అవసరం ఉంది. నికర జలాలు యిస్తారా లేదా అనేది ముఖ్యమంత్రిగారు స్పష్టం చేయాలి. నికర జలాలు యివ్వకపోతే, సర్‌ప్లస్ జలాల ఫ్లడ్ ఆధారపడితే, మీరు నల్లగొండ ప్రజలకు లెఫ్ట్ కెనాల్ నీరు యివ్వలేరు. తెలుగుగంగ అంటే అక్కడ రిజర్వాయర్సు ఉన్నవి, ప్లడ్స్‌వచ్చినప్పుడు వాటిల్లో నీళ్లు రిజర్వ్ చేసుకోవచ్చు తద్వారా పంటపొలాలకు నీరు తీసుకుపోవడానికి అవకాశం ఉంది. కాని లెఫ్ట్ కెనాల్‌కు మీరు ఎస్యూర్డ్ వాటర్ యిస్తే తప్ప నికర జలాలను నిలువచేసుకోడానికి అవకాశంలేదు. మరి ముఖ్య మంత్రిగారు క్రొత్తగా ఏదైనా ప్లాన్‌చేసి ఆకాశములో మిగులు జలాలు నిలువచేసే పద్ధతి కనుక్కుంటే తప్ప మిగులు జలాలను నిలువచేసే అవకాశం శ్రీశైలం లెఫ్ట్ కెనాల్‌కు లేదు. కాబట్టి మీరు వెంటనే అధికారుల సమావేశాన్ని ఏర్పాటుచేయండి. ఈ 1·40
సమస్య పరిష్కారం గురించి మార్గాన్ని కనుగొనాలని మీ ద్వారా మ. ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. ఈ ప్రభుత్వం రాకముందు

రాష్ట్రములో గతములో తెలుగుదేశం ప్రభుత్వాన్ని పడగొట్టడానికి కులము పేరిట చిచ్చురేపబడింది. కొన్ని వేల మంది చనిపోయారు. కోట్ల రూపాయలు కొలది ఆస్తి నష్టమైనది. అప్పటి నుండి అధికారము కోసము చిచ్చుపెట్టారని భారతదేశానికి తెలుసు. మొన్న ముఖ్యమంత్రిని మార్చడానికి మతకలహాలు సృష్టించి టెన్షనుపెంచారు. ముఖ్యమంత్రిగారికి మనవి చేస్తున్నాను.

ఛైర్మన్ :- కంప్లీటు చేయండి.....

(Interruptions)

Sri Ch. Vidyasagara Rao:- Sir, let me speak, Sir. Let there not be any interruptions. I will conclude.... మీ యిష్టము వచ్చినట్లు చేసుకుంటూ పోతూ ఉంటే – రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పవలసిన అవసరం లేదా? సర్వనాశనము చేస్తూ ఉంటే మేము ఊరికే కూర్చుని చూస్తూ ఉండాలా? కమ్యూనల్ టెన్షన్స్ వైదరాబాదులో వచ్చినప్పుడు విభిన్నమైన అభిప్రాయాలు గత ముఖ్యమంత్రిగారు తెలియచేశారు. అసమ్మతి వలన కారణము అయినది. దీనికి కారణాలు ఏమిటి? యిది పునరావృత్తం కాకుండా ముఖ్యమంత్రిగారు ఏమి చర్యలు తీసుకుంటున్నారో తెలియచేయాలి. త్రిముఖవ్యూహం విషయంలో – నక్సలైట్లు డబ్బులు వసూలుచేశారు. రాష్ట్ర ప్రభుత్వం శాంతిభద్రతలు పరిరక్షించలేకపోయినారు. మొత్తం ఆంధ్రదేశములో ఎన్ని కోట్ల రూపాయలు వసూలుచేశారనేది ప్రభుత్వం యింతవరకు ప్రకటించలేదు. యిప్పటికైనా ప్రభుత్వం ప్రకటించాలి అని కోరుతున్నాను. నక్సలైట్లు అయినా ప్రకటించాలి. వారు ప్రకటించలేదు. ప్రభుత్వమూ ప్రకటించలేదు. త్రిముఖవ్యూహం విఫలమైనది. ఎన్ని కోట్ల రూపాయలు వసూలుచేశారు, ఆ విధముగా ఎంత నష్టము ఏర్పడినదనే విషయం ముఖ్యమంత్రిగారైనా ప్రకటన చేయాలని కోరుతున్నాను.

ఛైర్మన్:- ... శ్రీ సయ్యద్ సజ్జాద్ ....

శ్రీ నర్సిరెడ్డి:- అధ్యక్షా, నేను మాట్లాడాలి.

ఛైర్మను:- మీరు ఒక్కరే. సజ్జాద్‌గారు మాట్లాడాక మీరు మాట్లాడుదురుగాని ... మీరు వన్‌మాన్ పార్టీ ...

శ్రీ సయ్యద్ సజ్జాద్ :- చీఫ్ మంత్రి గారి గవర్నర్ గారి ప్రసంగం పై చర్చ జరుగుతున్నప్పుడు ఈ విషయం ప్రస్తావించడం జరిగింది. ఈ విషయం ప్రస్తావించడం జరిగింది. ఈ విషయం ప్రస్తావించడం జరిగింది.

శ్రీ నర్సిరెడ్డి:– నాకు రావాలి కదా. నాది నేషనల్ పార్టీ. ప్రాసీజరు డిపియేట్ చేస్తే ఎట్లాగు?

ఛైర్మన్:– డిప్యూటీ స్పీకరుగారు వ్రాసిన దాంట్లో ఆ విధముగా ఉంది.

శ్రీ సి. నర్సిరెడ్డి:– నాకు మొదట మీరు విద్యాసాగరు రావుగారి తరువాత అని చెప్పారు.

ఛైర్మన్ :– ఓవరుస్లెట్‌గా చెప్పాను.

శ్రీ సి. నర్సిరెడ్డి:–ఒన్ మెన్ పార్టీ అన్నారు మీ కామెంట్‌లో.

ఛైర్మన్ :– సోఎరిబ్‌వ్‌గా తీసుకోండి. ప్లీజ్ కోఅపరేట్.

శ్రీ సి. నర్సిరెడ్డి:– ఒన్ మెన్ పార్టీ అని ప్రక్కకు పెట్టాను అని అంటే నేను. కోఅపరేట్ చేయను. ఈ విధమైన కామెంట్‌చేస్తూ ఉంటే ఎట్లాగు?

ఛైర్మన్ :–సోఎరిబ్‌వ్‌గాతీసుకోండి. సజ్జాద్‌గారు మాట్లాడండి.

శ్రీ సయ్యద్ సజ్జాద్ (ఆసిఫ్ నగర్):– జనాబ్ డిప్టీ స్పీకర్ సాహబ్ – రియాస్తీ అసెంబ్లీ మేం గవర్నర్ సాహబ్ కే ఖుత్బే కే బారే మేం సిర్ఫ్ యహీ కహా జాసక్తా హై కి కోయీ భీ మా-బాప్ అప్నే మఫ్లూజ్, అపాహిజ్ ఔర్ నాకారా బచ్చోం మేం భీ కోయీ ఐబ్ నహీం ఢూంఢ్‌తే ఔర్ గవర్నర్ సాహబ్ జిన్ జిన్ ఉమూర్ కే బారే మేం అపనీ సర్కార్ కీ తాయీద్ ఔర్ సతాయిష్ కే జుమ్లే బాంధే హైం, ఉసే సిర్ఫ్ ఫేథర్ రాజ్ షఫ్ఖత్ హీ ఖరార్ దియా జాసక్తా హై. మర్కజ్ మేం చంద్ర శేఖర్ అఖల్లియతీ హుకూమత్ కాంగ్రెస్ ఆఈ కీ బైసాఖీ కే సహారే చల్ రహీ థీ ఔర్ రోజ్ అవ్వల్ సే హీ ఆక్సీజన్ పర్ రహీ హై. లేకిన్ ఆంధ్రా ప్రదేశ్ మేం అభీ బమ్‌కిల్ చంద్ మాహ్ ఖబ్ల్ భారీ అక్సరియత్ కే సాథ్ బర్‌సరే ఇఖ్తిదార్ ఆనే వాలీ కాంగ్రెస్ ఆఈ జమాఅత్ కీ కమ్‌జోరీ కా ఏక్ వాజిహ్ సుబూత్ ఓట్ ఆన్ అకౌంట్ (vote on account) కే లియే తల్బ్ కర్దా యహ్ ఇజ్లాస్ భీ హై. రియాస్తీ హుకూమత్ అప్నే వాదోం మే బేజా తౌర్ హల్కా మజాక్ కర్ రహీ హై ఔర్ గవర్నర్ సాహబ్ కే ఖుత్బే సే కిసీ భీ షోబే కే బారే మేం హుకూమత్ కే ఠోస్ అజ్మ్ ఔర్ ఐఖాన్ కా కోయీ పతా హీ నహీం చల్తా ఔర్ ఐసా మాలూమ్ హోతా హై కి జనాబ్ దిన్ దహాడే హుకూమత్ పర్ యే ఖౌఫ్ ఔ దహ్‌షత్ కీ కైఫియత్ మస్లత్ హై. ఇస్ ఖుత్బే మేం రియాస్త్ మేం ఫిర్‌ఖా వారానా సూరత్ హాల్ పర్ తమామ్ తర్ ఇత్మీనాన్ ఔర్ మస్రత్ కా ఇజ్హార్ కియా గయా హై జో సరాసర్ గైర్ హఖీఖత్ పసందానా ఔర్ దరోగ్ గోయీ కీ ఏక్ తర్‌నాక్ మిసాల్ హై. అభీ అక్టోబర్ నాథ్ సంబర్ కే దౌరాన్ కర్ఫ్యూ కే సియాసీ గుండోం సే పురానా షహర్ హైదరాబాద్ పర్ ఖత్ల్ ఔ గారత్‌గరీ మస్లత్ కీ. జిస్‌మేం తఖ్‌రీబన్ 200 అఫ్రాద్ కో జాన్ బహ్‌ఖ్ కర్ దియా. సైంకడోం లోగ్ జఖ్మీ హుయే హజారోం బేఖుసూర్ అఫ్రాద్ కీ గిర్‌ఫ్తారీ అమల్ మేం లాయీ గయీ. పోలీస్ ఔర్ మిలిటరీ ముల్‌జిమీన్ నే ముస్లిమానోం పర్ మజాలిమ్ ఢాహే. పోలీస్ ముస్లిమానోం కో పరేషాన్ కర్ రహీ హై. పురానే షహర్ మేం ముస్లిమానోం కా బేరహ్మానా ఖత్ల్ కియా గయా. బేఖుసూర్ ముస్లిమానోం కో పక్‌డ్ కర్ జేల్ మేం డాల్ దియా గయా. ఏక్ ఫిర్‌ఖా పరస్త్ పోలీస్ కమిష్నర్ కో సిటీ పర్ మస్లత్ కియా గయా. మసాజిద్ మేం లాఉడ్ స్పీకర్స్ ఔర్ సైరన్ లగానే కీ ఇజాజత్ నహీం దీ గయీ. రమ్‌జాన్ కా మహీనా ఆగయా హై చీఫ్ మినిస్టర్ సాహబ్ ఐలాన్ కర్‌తే హైం కి లాఉడ్ స్పీకర్స్ ఔర్ సైరన్ లగానే కీ ఇజాజత్ దీ జాయేగీ లేకిన్ కమిష్నర్ పోలీస్ ఇస్కో రద్ కర్ దేతే హైం.

سے کہا تھا کہ پرانے شہر میں ایک پولیس اسٹیشن میں وہ میرے ساتھ بدتمیزی کی ہے - ایک ایم ایل اے کے ساتھ یہ رویہ ہے تو بتائیے عوام کے ساتھ کیا سلوک ہوگا - میں حکومت سے مطالبہ کرتا ہوں کہ ایسے فرقہ پرست آفیسرس کو فوری معطل کریں - شہر حیدرآباد کے فسادات کی سپریم کورٹ کے برسر عہدہ جج کے ذریعہ تحقیقات کا مطالبہ کرتا ہوں - سپریم کورٹ کے جج کے ذریعہ تحقیقات کروانے کیلئے ساری پارٹیوں نے مطالبہ کیا ہے لیکن چیف منسٹر اس مطالبہ کو نظر انداز کر دیا ہے - سپریم کورٹ کے جج بجائے کیرالا کے ہائی کورٹ کے ایک ریٹائرڈ جج کے ذریعہ تحقیقات کرانے کا اعلان کرتے ہیں - آپس ان دونوں میں کیا ملی بھگت ہے ہمیں نہیں معلوم - اگر سپریم کورٹ کے جج کے ذریعہ تحقیقات نہیں کروائینگے تو ہم بائیکاٹ کرینگے - اردو کے مسائل کے تعلق سے چیف منسٹر جب ڈاکٹر ایم چنا ریڈی صاحب تھے ان کو اردو کے مسائل کی طرف توجہ دلائے اور اب این جنار دھن ریڈی صاحب چیف منسٹر ہیں انھیں بھی کئی مرتبہ اردو کے مسائل کے تعلق سے توجہ دلائے ہیں - اردو کے ساتھ بالکل ناانصافی کی جارہی ہے - آندھرا پردیش میں اردو بولنے والے عوام تقریباً ڈیڑھ کروڑ ہیں جو اردو بولتے ہیں - حکومت انکے مسائل کو حل کرنے کی کوشش نہیں کر رہی ہے - اردو تحریک چلانے والے اب ایجیٹیشن چلانے والے ہیں - چیف منسٹر صاحب سے اردو کے تعلق سے کئی بار نمائندگی کئے ہیں تو چیف منسٹر صاحب نے کہا کہ عنقریب ایک اجلاس بلانے والا ہوں - لیکن آج تک کوئی اجلاس نہیں بلایا - چیف منسٹر صاحب آنکو آنیوالے پارلیمنٹ الیکشن میں اس چیز کو بھگتنا پڑیگا - آپ نظر انداز کرنیکی پالیسی پر عمل پیرا ہیں - تلنگانہ کی بیماندگی کا کیا حال ہے - تلنگانہ ڈیولپمنٹ کے جو فنڈس ہیں وہ فنڈس ایڈمنسٹریشن اور آندھرا میں استعمال کئے جارہے ہیں - تلنگانہ کے اندر زراعت میں کوئی ترقی نہیں ہے یہاں کے روڈس انتہائی خراب حالت میں ہیں - اگر یہاں کے روڈس پر ایک کار چلاتے جائیں تو اسکا سامان صحیح نہیں رہتا اور کار کے شاک ابزرز خراب ہوجاتے ہیں - تلنگانہ میں جو صنعتیں ہیں وہ ناکارہ ہوگئے ہیں - یہاں پر کوئی ڈیولپمنٹ نہیں ہے - میں چیف منسٹر صاحب سے مطالبہ کرتا ہوں کہ تلنگانہ کے ڈیولپمنٹ کیلئے فنڈس اجرا کیا جائے - تلنگانہ کے مقامی امیدواروں کیلئے مختص کردہ 56 ہزار سے زاید سرکاری ملازمین پر نان گزٹیڈ کا قبضہ ہوگیا ہے - تلنگانہ کیلئے (Two is to one ratio) 2:1 پر کس حد تک عمل کیا جارہا ہے - تلنگانہ کے عوام میں بیچینی پھیلی ہوئی ہے - وقت آنے سے پہلے تلنگانہ کے جائز مطالبات کو پورا کرنے کی کوشش کریں - سیکریٹریٹ میں دیکھیں تو معلوم ہوگا کہ نیچے سے لیکر اوپر تک آندھرا ہی کے آفیسرس ہیں - کوئی بھی تلنگانہ کا بڑا آفیسر نہیں ہے - تلنگانہ والوں کے ساتھ ناانصافی ہو رہی ہے - بیروزگاری کے اضافہ پر تنقید کرتے ہوئے چلوں - بیروزگاروں کیلئے گورنمنٹ اپنے طور پر کوئی اسکیم کو روبعمل لانے کیلئے تیار نہیں ہے - جائدادوں کے تقررات پر پابندی لگادی ہے - بیوروکریسی کا عالم ہے کہ چیف منسٹر صاحب کی ہدایات کو کوئی بھی آفیسر روبعمل نہیں لا رہا ہے - سیکریٹریٹ کے اندر وزراء کے آرڈرز کو کوئی آفیسر روبعمل نہیں لا رہا ہے - میں حکومت سے مطالبہ کرتا ہوں کہ پارلیمنٹ الیکشن کے ساتھ میونسپل کارپوریشن کے الیکشن بھی کروائیں یا نہیں تو میونسپل کارپوریشن کی معیاد میں توسیع کریں - شہر حیدرآباد کے پینے کے پانی کیلئے واٹر بورڈ جو لون دیرہا ہے اس لون کا صحیح استعمال ہو - قلی قطب شاہ اربن ڈیولپمنٹ اتھاریٹی کو برائے نام رکھا گیا ہے - اسکے چیرمن خود ہمارے چیف منسٹر صاحب ہیں وہ ہمیشہ ڈیماکریسی کی بات کرتے ہیں کیوں اس قلی قطب شاہ ڈیولپمنٹ اتھاریٹی کا اجلاس آج تک طلب نہیں کیا گیا - اس اتھاریٹی کے سیکریٹری مسٹر رمناچاری صاحب تھے انکے زمانے میں کچھ کام ہوئے ہیں - لیکن اب اس

ఇంతవరకు నాలుగారు మాట్లాడారు. నేను చీఫ్ మినిస్టర్ గారి దృష్టికి ఒక విషయం తీసుకొని వస్తున్నాను. ఆయన ఇక్కడ ఉన్నారు. ఆయన ఇక్కడ ఉన్నప్పుడే ఈ విషయం చెప్పాలని నేను అనుకుంటున్నాను. ఆయన ఇక్కడ లేనప్పుడు చెప్పడం నాకు ఇష్టం లేదు. ఆయన ఇక్కడ ఉన్నప్పుడే చెప్పాలని నేను అనుకుంటున్నాను

గవర్నరు ప్రసంగానికి కృతజ్ఞతా ప్రతిపాదనపై చర్చ.

శ్రీ సి. నర్సిరెడ్డి:– అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు, మంత్రులు, భోజనముచేసి పండుకున్నట్లున్నారు.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– లేదు, లేదు, మంత్రులు వచ్చారు.

శ్రీ సి. నర్సిరెడ్డి:– అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగం ప్రభుత్వంవారు రాసి క్యాబినేట్‌లో మంజూరుచేసి ఆ పాఠాన్ని ఈ సభలో వారి ద్వారా మా అందరికి వినిపించడం జరిగింది. మరి దానికి గాను ప్రభుత్వం తరఫున పురుషోత్తమరావుగారు, మైసూరారెడ్డిగారు ఈ ప్రసంగానికి గవర్నరు ఎంతో కష్టపడి ప్రయాసపడి ప్రభుత్వ విధానాలను, కార్యక్రమాలను ఈ సభకు చదివి వినిపించారు కాబట్టి వారికి ధన్యవాదాలు అర్పించాలి అని ఒక మోషన్ మూవ్ చేసినారు అధ్యక్షా. అయితే అధ్యక్షా, ఈ మోషన్‌లో ముఖ్యమంత్రిగారు, నర్రా రాఘవరెడ్డిగారు మాట్లాడుతున్న దానిని బట్టి వారు ఏమి చెప్పారు అంటే మీ ఉపన్యాసంలో ఏమి పాయింట్సులేవు, ఏమిటి మీకు జవాబుచెప్పేది అని అన్నారు. నాకు ఏమి కనిపిస్తుంది అంటే ఈ ప్రసంగంలో అంత కంటే పాయింట్సు ఏమీ లేవేమో దానికి నిదర్శనం ఈ తీర్మానాన్ని పురుషోత్తమరెడ్డిగారు లేకపోతే మైసూరారెడ్డిగారు గానీ దాంట్లో ఉండే కార్యక్రమాలుగాని పోలసీలుగానీ విశదీకరించి చెప్పకుండా ఎంతసేపటికి ఈ పక్షంలో ఉండే వారిని తిట్టడమో లేకపోతే దేంట్లో ఇంకా ఇది పొందుపరచాలి అది పొందుపరచాలి ప్రభుత్వం అది చేయాలి, ఇది చేయాలి అనేటటువంటి మాటలు చెప్పినారేగాని ఇది చాల బాగుంది ఈ కార్యక్రమం ప్రభుత్వం అమలుపరుస్తూ ఉంది రేపు ఈ ఆంధ్రరాష్ట్రానికి ఎంతో మేలు కలుగుతుంది, ఈ పోలసీలవల్ల ఈ కార్యక్రమం వల్ల అనే మాట ఒక్కమాట కూడ చెప్పలేదు. మమ్మలను తెలుగుదేశం వారిని తిట్టి తిట్టి ఏమి అంటున్నారు అంటే తుదకు మీరంతా కూడ థాంక్సు చెప్పాలి అని ఒక మోషన్ పెట్టారు. నేను వారిని, వారి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను. ఇదేనా పద్ధతి ఒక మోషన్ ప్రవేశపెట్టడం అని నేను అడుగుతున్నాను. ఏద్నెనా ఒక మోషన్ ప్రవేశపెట్టినప్పుడు ఏద్నెనా తీర్మానాన్ని ప్రతిపాదించినప్పుడు అయ్యా, ఈ తీర్మానంలో ఉండే మంచి గుణాలు ఇవి. ఇవి మనందరికీ ఎంతో లాభదాయకంగా ఉంటాయి, పనికి వచ్చేటట్లుగా ఉంటాయి, దీనిని మనం అంతా ఒప్పుకుని దీనిని మనం తీర్మానంచేయాలి అనేటటువంటి మాటలు చెప్పడం కాకుండా దానికి భిన్నంగా వారు మాట్లాడి దానికి ఈ మోషన్ ఆఫ్ థాంక్సు అని దానికి మనం అంతా ఒప్పుకోవాలి అంటే అది చాల విచిత్రంగా ఉంది. మంచి పద్ధతికాదు. సరి అయినది కాదు. ఇక ముందు అయినా గాని కనీసం ముఖ్య మంత్రిగారు లేకపోతే ప్రభుత్వంలో ఉండే వారు ఈ ప్రతిపాదన

వారు చేస్తే బాగుంటుందని పాఠము చెప్పి అయినా గాని అయ్యా ఈ విధంగా మాట్లాడండి ఈ విధంగా చేస్తే సక్రమంగా ఉంటుంది అని వారికి నేర్పించి పంపిస్తే బాగుంటుంది. ఈ విధంగా తప్పుడు మాటలు మాట్లాడి మమ్మల్ను తిట్టే దానికి యీ గవర్నరుగారి ప్రసంగాన్ని ఉపయోగించుకుంటే అది సబబైన పద్ధతి కాదు. ఈ పద్ధతి సక్రమమైనది కాదని మనవి చేస్తున్నాను. 3-10 ఉ.

ఇకపోతే యీ గవర్నరుగారి ప్రసంగంలో పాయింట్లు ఏమైనా ఉన్నాయా అని చూస్తే యీ ప్రభుత్వం ఏమి చేయబోతున్నది, యీ ప్రభుత్వం కార్యక్రమం ఏమిటనేది ఎక్కడా కనపడడంలేదు. సాధారణంగా యీ ప్రభుత్వం పొందుపరచవలసిన విషయాలు యీ హౌస్‌ను, అటు ప్రజలను కాన్‌ఫిడెన్స్‌లోనికి తీసుకొని వచ్చే సంవత్సరంలో ఏ కార్యక్రమాలు చేయబోతున్నారు అనేది బడ్జెటు ద్వారా, గవర్నరు ప్రసంగం ద్వారా చెప్పాలి. అది లేకుండా యీ బడ్జెటు ప్రసంగం ఉంది. ఇక యీ ప్రసంగంలో ఉన్న విషయాలు తీసుకుంటే నిరుద్యోగుల గురించి చర్చించినపుడు, నిరుద్యోగుల సంఖ్య పెరుగుతున్నపుడు దీనికి పరిష్కారమార్గంచూపి, ఉద్యోగాలు ఏవిధంగా కల్పిస్తారో యీ గవర్నరుగారి ప్రసంగంలో ఎక్కడాలేదు. 30 లక్షల మంది ఎంప్లాయిమెంటు ఎక్సేంజి మట్టా తిరుగుతున్నట్లు ఏ రికార్డు చూసినా తెలుస్తుంది. ఇంకా యీ సంఖ్య దినదినమూ పెరుగుతున్నది. దానిని తగ్గించే మార్గం ఏమి ఆలోచిస్తున్నారో తెలియడంలేదు. ఏమేరకు యీ సంవత్సరంలో యీ 30 లక్షల నిరుద్యోగులకూ ఉద్యోగాలు కల్పిస్తారో చెప్పలేదు. ఇపుడు మేము చెప్పే సలహాలన్నా తీసుకోవడానికి మీరు సిద్ధంగా ఉన్నారా? ఈరోజు ప్రభుత్వరంగంలో ఎన్నో ఖాళీలు ఉన్నాయి. ఈ ఖాళీలు ఎంతోకాలంనుంచి వస్తున్నాయి; అవి భర్తీచేస్తే నిరుద్యోగులకు ఎంతో మందికి ఉద్యోగాలుయిచ్చి ఆ సమస్యను పరిష్కారం చేయవచ్చును. ఈ విషయంలో ఉద్యోగస్తులు ఉద్యోగాలుకోసం ఖాళీలు పూర్తిచేయమని బయట బొంటులు వేశారు. అందువల్ల కొంతమేరకైనా యీ ఖాళీలు భర్తీచేస్తే కొంత ఆందోళన తగ్గుతుంది. అందుకు యీ ప్రభుత్వం ఏమీ కృషిచేయడంలేదని చెప్పాలి.

ఇకపోతే స్వయంఉపాధి శిక్షణ ద్వారా ఉద్యోగాలు కల్పించే విధానాలు ఉన్నాయి. ఆ విధంగా అన్‌ఎంప్లాయిమెంటు ప్రాబ్లెమ్ సాల్వ్ చేయవచ్చును. ఆ విధంగా చేస్తామని యీ కాంగ్రెసు ప్రభుత్వం అధికారంలోకి వచ్చినపుడు చెప్పారు. ఇకపోతే నిరుద్యోగులైన వారికి గ్యాడ్యుయేట్సుకు ఇండస్ట్రీస్ పెట్టుకోవడానికి బ్యాంకులద్వారా అప్పులు యిప్పిస్తామని చెప్పడం జరుగుతోంది. కాని దీనికి పరిష్కార మార్గం ఏమిటో తెలియడంలేదు. ఇంప్లిమెంటేషన్‌లో బ్యాంకులవారు ముందుకు

రావడంలేదు. ఈ విధంగా అన్‌ఎంప్లాయిడ్ గ్రాడ్యుయేట్స్‌కు శిక్షణ యిప్పించి ఇండస్ట్రీస్‌ను ప్రారంభిస్తే తప్పక యీ సమస్య పరిష్కారం అవుతుందని మనవిచేస్తున్నాను. ఏదో నిరుద్యోగులైనవారికి 30,50 వేలు ఉద్యోగాలు చూపిస్తున్నామంటే యిదీ గవర్నరుగారు యిచ్చే ప్రసంగమా అని ప్రశ్నిస్తున్నాను. అదే విధంగా పవర్‌కట్ విషయంలో చూస్తే మనం మన ఇండస్ట్రీస్‌కు సరిపోయే ఇండస్ట్రీస్‌ను ఎపుడూ మనం ఉత్పత్తి చేయడంలేదు. మన విద్యుచ్ఛక్తి రిక్వయిర్‌మెంటు ఎంతో అర్థం చేసుకొని ఏమేరకు విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అవసరం అవుతుంది ఏమేరకు యీ పవర్‌కట్ ఎవరికి ఎంత తగ్గించవలసి ఉంటుంది? యీ పవర్‌కట్ అనేది యిన్ని సంవత్సరాలలో తీర్చగలుగుతామో అనేది ఎక్కడా కూడా యీ గవర్నరుగారి ప్రసంగంలో చూపలేదు. వచ్చే సంవత్సరం కొన్ని మెగావాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి పెంచడానికి స్కీములు తయారుచేస్తున్నామని చెప్పారు తప్ప వీటికి శాశ్వత పరిష్కారమార్గం ఏమిటో యీ ప్రభుత్వం చూపలేకపోతున్నది. ఇకపోతే రాష్ట్రంలో నీటిపారుదల ప్రాజెక్టుల విషయం తీసుకుంటే నిర్మాణం చేసిన నాగార్జున సాగర్, కృష్ణాబారేజీ కాని గోదావరి మీద బారేజీగాని యివన్నీ నిర్మాణం అయిన ప్రాజెక్టులు. ఇంకా పూర్తికాని ప్రాజెక్టులు చాలా ఉన్నాయి. వెనుకబడిన ప్రాంతాలలో అవి ఉన్నాయి. వాటిని పూర్తిచేయడం విషయంలో యీ గవర్నరుగారి ప్రసంగంలో ఏమీ చెప్పలేదు. భీమా ప్రాజెక్టు, ఆర్.డి.ఎస్. కెనాల్ ప్రాజెక్టు మహబూబ్‌నగర్ జిల్లాకు సంబంధించిన వెనుకబడిన తెలంగాణా ప్రాంతంలో ఉన్న యీ ప్రాజెక్టులు పూర్తికావలసి ఉన్నాయి. వర్షపాతము లేనపుడు ఆర్.డి.ఎస్. కెనాల్ పనులు పూర్తిచేయనపుడు ఆ పనులన్ని ఎక్కడ వేసినవి అక్కడే ఉన్నట్లు ఉన్నాయి. ఇపుడు 80,000 ఎకరాలు యీ ఆర్.డి.ఎస్. కెనాల్ ద్వారా నీరు రావలసి ఉంటే కేవలం 50 వేల ఎకరాలకు మాత్రమే నీరు అందించగలుగుతున్నాము మిగతా 30,000 ఎకరాలకు నీరు అందించడానికి ఆర్.డి.ఎస్. కెనాల్ పనులు పూర్తిచేయడానికి డబ్బు అవసరం ఉందో లేదో యీ ప్రభుత్వం గ్రహించి కేటాయింపులు చేయడంలేదు. కాని ఆ జిల్లాలో ప్రజలకు మాత్రం ఆర్.డి.ఎస్. కెనాల్ ద్వారా 1991 సంవత్సరం నాటికి నీరు అందిస్తామని హామీయిచ్చారు. గత సంవత్సరం కేటాయించిన డబ్బు ఆర్.డి.ఎస్. వర్కర్సుకు చాలలేదు. ఈ సంవత్సరమైన సరైన విధంగా డబ్బుకేటాయించి చేస్తామని చెప్పి ఎక్కడా గవర్నరుగారి ప్రసంగంలో పొందుపరచలేదు. ఇక భీమా ప్రాజెక్టును పూర్తిచేయడం విషయంలో అక్కడ ప్రజలకు చాలా అన్యాయం చేశారు. ఎందుకు యీ భీమా ప్రాజెక్టు పని పూర్తిచేయడానికి నిర్లక్ష్యం చేస్తున్నారో తెలియడంలేదు. మాక్కొంత ఆలోచన చేయడానికి శక్తిలేదని చెప్పండి. అది కూడా మీరు చెప్పలేక పోతున్నారు.

ఇక వ్యవసాయ రంగానికి సంబంధించి కూడా ఎంతో అభివృద్ధి సాధించాలని రైతుల ఆర్థిక పరిస్థితిని మెరుగు పరచాలనీ యీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేటపుడు చెప్పడం జరిగింది. కాని యీ ప్రభుత్వం పూర్తిగా రైతులను విస్మరించిందనే చెప్పాలి. ఈరోజు రైతులకు కోఆపరేటివ్‌ల ద్వారా లోనులు అందడంలేదు. అవి అసలు పనిచేయడంలేదు. వాటి సంఘాలనుండి ఎవరికీ అప్పుడు యివ్వడంలేదు. ఇక రైతులకు పెట్టుబడిపెట్టే సొమ్ము లేక వారు పంటలు పండించలేక పోతున్నారు. ఆ విధంగా రైతు, తద్వారా యీ రాష్ట్రం వెనుకబడిపోతున్నదని మనవిచేస్తున్నాను. ఇక రైతులకు మంచి విత్తనాలు అందించాలని చెప్పి ఆంధ్రప్రదేశ్ సీడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను స్థాపించడం జరిగింది. కాని ఆ రైతులకు సీడ్స్ మంచివి సప్లయిచేసే విధంగా ఆ కార్పొరేషన్ ఎదగలేదు. రైతులకు మంచి విత్తనాలు అందజేయడం అనేది చాలా ముఖ్యమైన విషయం. మరి యివన్నీ చూసిన తరువాత యీ రోజు వ్యవసాయ రంగంలో ఆధునికమైన వ్యవసాయాన్ని అవలంభించడానికి ప్రయత్నం చేయాలనుకున్నపుడు వ్యవసాయదారులకు అవసరమయ్యే ఆధునికమైన పరికరాలు యీ రాష్ట్రప్రభుత్వం రైతులకు సరఫరా అయ్యేట్లు చూడాలి. ఈ రోజు ప్రభుత్వ యంత్రాంగంలో ప్రభుత్వోద్యోగులు - సక్రమంగా పనిచేయడంలేదు. అనధికారులు ఏ చట్టాలపైన సవరణచేస్తే వాటిని వారు అమలు జరపడంలేదు. అందువల్ల చాలా నష్టం ప్రజలకు జరుగుతున్నది. ఇకపోతే రాష్ట్రంలోని శాంతిభద్రతల విషయంలో పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉన్నది. చాలా సంతోషం ఈ శాంతి 3-20
భద్రతలు బాగుపడాలనీ, తప్పకుండా రాష్ట్రములో శాంతి మా
భద్రతలు బాగుపడినప్పుడు సర్వవిధాల అభివృద్ధిని అందుకొనేదానికి అవకాశం ఏర్పడుతుంది. కాని అది ఎక్కడా కనపడడం లేదు. మనము మాటలలో చెప్పుకోడానికి మాత్రం పనికి వస్తుంది. నిన్న కాక మొన్న మన మంత్రిగా ఉన్నటువంటి నరసింహారెడ్డిగారి ఇల్లు బాంబులుపెట్టి కూల్చివేశారు. మహబూబ్‌నగర్ జిల్లాలో రామచంద్రారావుగారి ఇల్లు, చిన్నారెడ్డిగారి ఇల్లు బాంబులుపెట్టి కూల్చివేశారు. మరి ఈరోజు ఎందరో శాసనసభ్యులు తమ నియోజకవర్గాలకు వెళ్లడమనేది లేదు. అటువంటప్పుడు శాంతిభద్రతలు కోలుకుంటున్నాయని అంటే మాకు ఎలాంటి ఇబ్బందిలేదు. మనము బాగానే బ్రతుకుతున్నాము ఈ దేశములో, ఈ రాజ్యములో అని మాటలు చెప్పుకొని సంతోషపడితే అది సమంజసమైనది కాదు. మరి మతకలహాలు చూస్తే మొన్న గల్ఫ్ యుద్ధములో ఎంత మంది మరణించారో ఎలక్ట్రానిక్ యుద్ధ పరికరాలు ఉపయోగించి మరణించారో అవి ఏమీ లేకుండానే దాదాపు అంతమంది మరణించారు వ్యైదరాబాదులో ఈ మతకలహాలలో. మరి ఇవన్నీ ప్రభుత్వం పరిశీలనలోకి తీసుకుందా? మరి తీసుకుంటే ఇలాంటి

కలహాలు జరగకుండా, ఇలాంటి ఘటనలు ఘటించకుండా ప్రభుత్వం ఏమి ప్రయత్నము చేస్తున్నది అని నేను ఆలోచించినప్పుడు నాకు అటువంటిది ఎక్కడా కనపడడం లేదు. ఎందుకు ప్రభుత్వం ఆలోచన చేయడంలేదు? ఎందుకు ఆలోచించడం లేదని నేను ఒకసారి ఆలోచించినప్పుడు ఎందుకు చేయడంలేదు, ఈ ప్రభుత్వం ఈ ప్రజల మేలుకోరి, ప్రజల శ్రేయస్సుకోరి వారి మేలు కొరకు ఏమ్మనా చేయాలి కదా అంటే మరి ఈ ప్రసంగములో ఈ విషయాన్ని చేర్చాలి కదా! ఇది లేకపోయినా ఇంకొక విధంగా చేస్తారనే ఆలోచనకు వచ్చినప్పుడు నేను బాగా ఆలోచించినప్పుడు, నాకు తెలిసినంతవరకు మన ఆంధ్రరాష్ట్రములో ప్రజలు కాంగ్రెస్ వారికి దాదాపు 182 ఎమ్.ఎల్.ఏ.లను ఎన్నిక చేసి, అయ్యా, మీరు మా అభీష్టానుసారం, మా కోరికమేరకు, మా అభిలాషమేరకు పరిపాలన సాగించమని వీరికి అధికారం అప్పగించారు. కాని దురదృష్టం ఏమిటంటే వీరు ఈ ప్రజానీకం యొక్క ఆశలమేరకు పరిపాలనను అందించడములో విఫలమవుతున్నారని చెప్పడానికి ఏమాత్రం అనుమానం లేదు. దానికి కారణం నేను ఏమి అనుకుంటున్నాను అంటే ఒక సంవత్సరములో ఇద్దరు ముఖ్యమంత్రులు మారారు. ఒక సంవత్సరములో ముఖ్యమంత్రులను మార్చడం, మంత్రులను మార్చడం, అధికారాన్ని హస్తగతం చేసుకోవడం, నేను ఏ విధంగా పెద్దకావాలి, నేను ఏ విధంగా ముఖ్యమంత్రి కావాలి, నేను ఏ విధంగా పదవి సంపాదించాలి అనేటటువంటి వాటిలో గోడవపడుతున్నారు కాని ప్రజానీకాన్ని, ఓటువేసిన వారిని మరచిపోయారు. అయిదు సంవత్సరాలు కదా, తొందర ఏమి వచ్చింది అని అనుకుంటున్నారేమో కాని దురదృష్టవశాత్తు మళ్ళీ తొందరగానే ముందే వచ్చి కూర్చున్నాయి ఎన్నికలు. ఇంత తొందరగా మనము ప్రజానీకాన్ని మభ్యపెట్టి, ప్రజానీకాన్ని మరచిపోయి మనము అధికారాన్ని హస్తగతం చేసుకోడానికి ప్రయత్నము చేసినట్లయితే అది సమంజసమనేటటువంటిది కాదనే విషయం నేను మనవి చేస్తున్నాను. దీనిని ఎందుకు చెప్పవలసి వచ్చిందీ. అంటే మీకు ఇంత మెజారిటీ ఉన్నప్పటికి, ఇంత మంది శాసనసభ్యులు ఉన్నప్పటికి కూడా ఎందుకు ఈరోజు స్పీకర్ ఎన్నిక జరుపుకోలేకపోతున్నారు, ఎందుకు మంత్రి వర్గాన్ని విస్తరించలేకపోతున్నారు, ఎందుకు ఫుల్ బడ్జెట్ పెట్టలేకపోతున్నారు – వీటికి సమాధానం చెప్పాలని తమరి ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను, మీరు నిజంగా ప్రజా సమస్యలు అటెండ్ చేస్తున్నారా; ప్రజా సమస్యలను పరిగణలోకి తీసుకుంటున్నారా; ప్రజలకు ఈ పరిపాలన ఏ విధంగా అందించాలని ఆలోచన చేస్తున్నారా, లేక – అంటే మీరు ఢిల్లీవెళ్ళి కూర్చొని *** కాస్తున్నారు రాజీవ్‌గాంధీగారి దర్శనం కోసం

*** Expunged as ordered by the Chair.

అక్కడ అధ్యక్షా. మిమ్ములను ఎన్నుకొని అధికారాన్ని మీకు అప్పచెప్పిన....

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:-నర్సిరెడ్డిగారు *** అన్న మాట బాగుండలేదు - డిలీటెడ్.

శ్రీ సి. నర్సిరెడ్డి:- మేము మిమ్ములను ఎన్నుకొని అధికారం మీకు అప్పచెప్పి అయ్యా మీరు పరిపాలించండి అన్నారు. మీరు ఈ అధికారం చేతిలో పెట్టుకుంటూ ఈ ప్రజానీకానికి అవసరం ఉన్నమేరకు ఎదగండి, వారికి సహాయం చేయండి అంటే మీరు దానిని ఉపయోగించక మీ అధికారాన్ని ఇతరుల చేతిలో పెట్టి వారి దిక్కుమాస్సూ వారి ఆర్డర్స్‌కోసం చూస్తున్నారు. అది చాలా విచారకరమైనది. అది ప్రజాస్వామ్యాన్ని వమ్ముచేయడమే కాకుండా ఆంధ్ర రాష్ట్ర ప్రజానీకం యొక్క ఆత్మగౌరవాన్ని కూడా వమ్ముచేస్తున్నారని ఆ విషయాన్ని గమనించాలని మనవి చేస్తున్నాను.

(కొందరు తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు షేమ్ షేమ్ అని అరిచారు)

ఏది ఏమైనా కాని ఎన్నికలు ఇప్పుడు అనుకోకుండా ముందే వచ్చాయి, ఆ ఎన్నికలలో మేమంతా వెళ్ళి ప్రజానీకానికి జవాబు చెప్పుకోవలసిన అవసరం ఏర్పడింది. ఈ ఒక సంవత్సరములో మనము ఏమి చేశాము, ప్రజలను దృష్టిలో ఉంచుకొని వారికి ఏమి చేశాము....

(ఇంటరప్షన్స్)

వారి ప్రచారం గురించి బాధపడడంలేదు. నా ప్రచారం కోసం బాధపడుతున్నాను. నేను ఏమి చేయించగలిగాను వీరితో అని బాధపడుతున్నాను. నా పైన కూడా కొంత బాధ్యత ఉంది. వారి తప్పులు సరిదిద్దాలి, వారికి సలహాలు ఇవ్వాలి. వారు సక్రమంగా పనిచేసేలా చూడవలసిన బాధ్యత నాపైన ఉంది. ఆ బాధ్యతను ఎంతవరకు సక్రమంగా నిర్వహిస్తున్నాను, ఏమేరకు అందులో నా కోర్కెమేరకు ప్రజల కోర్కెమేరకు ఈ నా బాధ్యతను నిర్వహించాను అనేటటువంటి విషయాన్ని గురించి ప్రజలకు జవాబు చెప్పుకోవలసిన బాధ్యత, అవసరం నాకు ఉంది. దాని కొరకు అయినా ఈ సభలో వారికి చెప్పవలసిన విషయాలను అన్నీ చెప్పక తప్పదు. నేను ప్రజలయొక్క గౌరవం, ప్రజల మేలు, ప్రజలయొక్క అభివృద్ధి, ఇవన్నీ

*** Expunged as ordered by the Chair.

దృష్టిలో ఉంచుకొని వారి తరఫున ప్రాతినిధ్యం వహించవలసిన బాధ్యత నాపైన ఉంది. అందుకనే చెపుతున్నాను. కానీ, మీరు, కాంగ్రెస్ వారు రేపు ఓడిపోతున్నారు అన్న బాధ నాకు లేదు. మీరు ఓడిపోతే నాకు పోయయేది ఏమీ ఉంది. మీరు బాగా చేస్తే మీరు గెలుస్తారు, బాగా చేయకపోతే ఓడిపోయినంత మాత్రాన నేను బాధపడవలసిన అవసరం ఏమీ లేదు. ప్రజలు ఇష్టం ఉన్నవారిని ఎన్నుకుంటారు, ఇష్టములేని వారిని వారు తిరస్కరిస్తారు, ఆ తిరస్కరణకు మీరు బాధ్యులైతే నేను చెప్పగలిగేది ఏమీ ఉండదు, నేను చేయగలిగేది ఏమి ఉండదు. అందుకని నేను మీకు చెపుతున్నాను.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– కంక్లూడ్ చేయండి.

శ్రీ సి. నర్సిరెడ్డి:– మీ పట్ల నాకు గౌరవం ఉంది అధ్యక్షా, మీరు చెప్పినందుకు ఒక్కమాట మాత్రము చెప్పి ముగిస్తాను. ఈ ప్రసంగము గవర్నరుగారు చదివారు. గవర్నరుగారికి కృతజ్ఞతలు చెప్పడములో మాకు ఏమీ అభ్యంతరంలేదు. కాని ఈ ప్రసంగము ఏద్దేతే వ్యాశారో అది సక్రిమంగా లేదని తమరి ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎమ్. ఓంకార్:–అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగము వాస్తవానికి రాష్ట్రములో జరుగుతున్నటువంటి అసలు విషయాలు బయటపెట్టకుండా పూర్తిగా కప్పిపుచ్చుతున్నట్లు – ఈ ప్రభుత్వం కూడా – పోనీ చెన్నారెడ్డిగారు పోయారు, జనార్ధనరెడ్డిగారు వచ్చారు .....

(ఇంటరప్షన్స్)

నేను ఏమీ దురుద్దేశముతో అనడంలేదు. మా ప్రాంతములో మాండలిక వాడుక ఇది. మీరు తప్పు పట్టుకుంటే నేను ఏమి చేయాలి.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– చెన్నారెడ్డిగారు తప్పుకున్నారని వారి అభిప్రాయం.

శ్రీ ఎమ్. ఓంకార్:– జనార్ధనరెడ్డిగారు వచ్చిన తరువాత అయినా ఏద్దేనా పనిచేయాలనుకుంటే అసలు వాస్తవం ఏమిటి, కాస్త తెలుసుకొనే విధముగా వారికి ఉండాలి, వారి ద్వారా ఈ సభకు ఉండాలి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారములోకి వచ్చిన గత సంవత్సరం పైకాలములో మొత్తం మీద రాష్ట్రంయొక్క పరిస్థితి చూచినప్పుడు అభివృద్ధి కార్యక్రమాలు అన్ని కూడా

ఆగిపోయినవి. అది ఇరిగేషన్ కానివ్వండి. పంచాయతీ రాజ్ డెవలప్‌మెంటల్ వర్క్స్ కానివ్వండి, విద్యుచ్ఛక్తి కానివ్వండి, వైద్యశాఖ కానివ్వండి – ఏదైనప్పటికి హైదరాబాదులో మొన్న జరిగిన కమ్యునల్ రైట్స్ తరువాత వేసిన రోడ్ల రిపేర్ ఒక్కటి తప్ప మిగతావి మొత్తం మీద అభివృద్ధి కార్యక్రమాలు పూర్తిగా స్తంభించి ఉన్నాయి. అదే విధంగా ఆర్థిక వ్యవస్థ పూర్తిగా చిన్నాభిన్నమైపోయింది. ఈ ఆర్థిక వ్యవస్థ తలాతోకలేని వ్యవస్థలా ఉన్నది. ఆ దుస్థితి గనక మీరు గమనించకపోతే, ఏమీ చేయాలనే విషయములో మీరు విఫలమై పరిపాలన చిన్నాభిన్నమైపోయి మొత్తం అస్తవ్యస్థమైపోతుంది. ఒకడి మీద ఒకడికి కంట్రోలులేదు. పనిచేసే అధికారిని చెయ్యిర్యనే వాడు లేడు. చేయని వారిని చేయమని చెప్పే దిక్కులేదు. చివరకు ఒక అధికారి క్రింద ఉన్నటువంటి సబార్డినేట్స్ ఆ అధికారి మాట వినే పరిస్థితిలేదు. ఫైల్స్ ఎక్కడికక్కడ కుళ్ళిపోతున్నాయి. ఒక రూల్, ఒక చట్టబద్ధమైన పరిపాలన అని చెప్పుకోడానికి తగిన పరిపాలన మన రాష్ట్రములో లేదు. పైగా లంచగొండితనం అంతులేకుండా పెరిగింది. ఎంత పెరిగిందని చెప్పడానికి వీలు లేకుండా పోతున్నది.

(ఇంటరప్షన్స్)

మీరు ఎంతన్నా చంకలు కొట్టుకుంటూ దాన్ని సమర్థించుకోండి. అధికారములో ఉన్నటువంటి మీరు ఏమైనా గుణపాఠాలు నేర్చుకుంటే మీకు ఉపయోగపడుతుంది. నేర్చుకోకుండా ఉంటే మీరు ఇంకాస్త అగాధంలో పడిపోతారు. ఒక విషయం మాత్రం చెప్పవలసి ఉంటుంది. ఈ లంచగొండితనం అరికట్టబడాలి అంటే పైన స్థాయిలో మంత్రివర్గం నుంచి రాజకీయస్థాయిలో ఉన్నటువంటి వారందరూ కూడా ఆదర్శంగా ఉంటేనే క్రింద ఉన్న లంచగొండులను అదుపులో పెట్టడానికి మీకు బలం ఉంటుంది. నైతికంగా బలం ఉటుంది. పైగా వారు కూడా భయపడతారు. కాని పైలెవల్లో ఇది ఆగకుండా క్రింది అధికారులను ఎవరి దారికి వారిని వదిలివేస్తే ఈ లంచగొండితనమును ఆపుచేయడం ఏవిధంగాను సాధ్యంకానే విషయం. శాంతిభద్రతల వరకు వచ్చే టప్పటికి శాంతిభద్రతలు అన్ని రంగాలలోను క్షీణించినవి. మన రాష్ట్రములో ప్రత్యేక పరిస్థితిలో శాంతిభద్రతలు నాలుగు రకాలుగా మన ముందు ఉన్నవి. ఒకటి మతకలహాలు – వాస్తవంచెప్పాలంటే ఈ మతకలహాలు ఎంత దూరం పోయాయి అంటే ఇటీవలి కాలములో కనీవినీ ఎరుగని దుస్థితికి పోయాయి. చివరకు ఈ జనములో వచ్చిన వాతావరణం ఏమిటి – ఏమాత్రం నాగరిక జ్ఞానము కలిగిన, లౌకికభావం కలిగిన వారు తలకాయ దించుకొని కన్నీళ్ళు పెట్టవలసిన దుస్థితిలో ఉన్నాము. మత కలహాలు జరుగుతున్న రోజులలో బజారులో చర్చలు – తురకలు

ఎక్కువ చచ్చారా, హిందువులు ఎక్కువ చచ్చారా అని. తురకోళ్ళు ఎక్కువచస్తే, హిందువులు చంకలు కొట్టడం, హిందువులు ఎక్కువచస్తే, తురకోళ్ళు చంకలు కొట్టుకోవడం ...

(ఇంటరప్షన్స్)

మేము వాడే భాషను నేను వాడుతున్నాను. ఏది ఏమైనప్పటికీ, ఎవరిన్నైనా కించపరచడంకాదు. అసలు జనాభా చచ్చిపోతున్నారు. మనుషులను మనుషులే చంపుతున్నారు. అది కూడా కాకుండా, ఒక మతస్థుడు యింకొకడిని చంపితే చంకలు కొట్టుకొనేవరకు పోయింది పరిస్థితి. అంటే ఇంతకంటే దారుణం మరొకటి లేదు. మతకలహాలను ఆసరాగా చేసుకొని గూపు రాజకీయాలు, ముఠా రాజకీయాలు అందులో, భూబకాసురులు అందరూ కలిసి చాలా అతిదారుణ పరిస్థితికి ఈ రాష్ట్రి ప్రభుత్వమును తీసుకొని వెళ్ళాయి. దాని మీద ఎంక్వయిరీవేసి, విచారణ చేయించవచ్చు. వాస్తవాలను బయటపెట్టండి. ఈ రోజువరకు ఎన్నోసారులు ఎన్నో ప్రభుత్వాలకు చెప్పిచూచాను. ఏ ప్రభుత్వము మందుకు రాలేదు. జనార్థనరెడ్డిగారు ముఖ్యమంత్రి పదవి స్వీకరాము చేసిన మరుక్షణమే మతకలహాలు ఆగాయి అనేదానికి ఎవరెవరు ఎన్ని అర్థాలు తీస్తున్నారో మీ చెవున పడికపోవచ్చునేమో కానీ లోకము కోడ్కెకూస్తున్నది; పదవికోసము చేశారనేది. వాస్తవాలు ఏమో కళ్ళుతెరచి చూడండి. మీ మీద అభాండాలు వేయడం లేదు. నేను చెప్పింది గమనించి సెట్రెట్చేస్తే, మంచిగా ఉంటుందని మనవిచేస్తున్నాను.

మతకలహాల విషయానికివస్తే, భవిష్యత్తులోన్నైనా ఈ మత కలహాలు రాకుండా ఉండాలంటే, ప్రభుత్వము, అన్ని రంగాలలో చాలా తీవ్రమైన చర్యలు తీసుకోవలెను. పోలీసు యంత్రాంగములో ఇంటెలిజెన్సు పెరిగి పెచ్చరిల్లి ఉన్నాయనే విషయాన్ని ప్రభుత్వము గమనించాలి. ఇటీవల కాలంలో జరిగినవి కూడా చాలా స్పష్టంగా బయటకు వచ్చాయి. సాధారణమైన శాంతిభద్రతల సమస్యలు గురించి కామ్రేడ్ రాఘవరెడ్డిగారు చాలా వివరంగా, ఎన్నో దొంగతనాలు, ఎన్నో మానభంగాలు, ఎన్నో హత్యలు, ఎన్నో లూటీలు జరుగుతున్నాయని చెప్పారు. ఇవన్నీ జరుగుతూనే ఉన్నాయి. చూస్తూనే ఉన్నాము. అవి రోజురోజుకు పెరిగి పోతున్నాయి. ఇది క్షేమకరముకాదు. దీన్ని అరికట్టడానికి తగిన చర్యలు తీసుకోవలసి ఉంది.

మూడవది, పోలీసులయొక్క అత్యాచారాలు. ఒకవైపు ఊరు తగలబడిపోతున్నదని అంటే పప్పులు వీరకతినే బాపతుగా తయారైంది. పోలీసు డిపార్టుమెంటుకు ప్రభుత్వ విధానాల మీద, ప్రజలపట్ల ఎలా ఉండాలి. ఏమిటి అనే విషయం క్రింది స్థాయిలో

కృతజ్ఞతా ప్రతిపాదనపై చర్చ.

అవి బుర్రకు ఎక్కడంలేదు. ఏదయినా సందు దొరికితేచాలు, తీసుకొని రావడం కొట్టడం, లాకప్ మరణాలు పెరుగుతూనే ఉండె. మానభంగాలు పెరుగుతూనె ఉండే.. చిత్రహింసలు పెరుగుతూనే ఉండే. ఎక్కడికక్కడ లంచాలు తీసుకోవడం జరుగుతూనె ఉండే. శాంతిభద్రతలకు ఇవి ప్రధానమైన సమస్యలుగా కూర్చొని ఉండాయని చెప్పడానికి విచారిస్తున్నాను. అత్యంత తీవ్రమైనటువంటిది పీపుల్స్‌వార్ గ్రూపుకు సంబంధించిన నక్సలైట్ల సమస్య. జనార్ధనరెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన తరువాత అంతకు ముందు చెన్నా రెడ్డిగారు అనుసరించిన విధానాలకు భిన్నమైన లైను తీసుకొన్నారు. చెన్నారెడ్డిగారు వారిని నెత్తిమీద పెట్టుకొని పూరేగితే, అలా కాకుండా శాంతి భద్రతల విషయం గట్టిగా చూడాలని పోలీసులకు చెప్పారు. అంతవరకు మంచిగా పనిచేశారు. కానీ ఆ తరువాత తీసుకోవలసిన కార్యక్రమాల గురించి ముఖ్యమంత్రిగారికి ఎంతవరకు అవగాహన ఉంది. వారియొక్క అధికారులు ఏమేరకు అవగాహన చేసుకొని ఆకళింపు చేసుకొని పోతున్నారు? అన్న విషయం చెప్పడానికి నాకు కష్టంగానే ఉంది. జరుగుతున్నది ఏమిటో చెప్ప గలను. వీరు ఈ లైఖరి తీసుకొన్న తరువాత, బహిరంగంగా వారు తిరగే తిరుగుడు ఒకటి మాత్రం ఆగింది. దళాల సంఖ్య తగ్గలేదు. మైదాన ప్రాంతాలలో దుర్మార్గ కార్యక్రమాలు ఆగలేదు. హత్యలు ఆపలేదు. దౌర్జన్యాలు ఆగలేదు. క్రింది స్థాయివారు చేస్తున్న దుర్మార్గాలలో । శాతం కూడా పోలీసు దృష్టికి రావడంలేదు. అది గమనించాలని కోరుతున్నాను. అంతకన్నా బాధాకరమైన విషయం ఏమిటంటే ఎస్.ఐ., సర్కిల్ ఇన్స్‌పెక్టరు లెవెల్‌వరకు, కానిస్టేబుల్ లెవెల్‌నుండి సర్కిల్ ఇన్స్‌పెక్టరు లెవెల్ వరకు వాళ్ల కుటుంబాల వాళ్లు ఏమంటున్నారంటే నక్సలైట్ల ఏరియాలోకి వెళ్లవద్దని అంటున్నారు. ఆ కుటుంబాలు అలల్లాడి పోతున్నాయి. ఎం.ఆర్.ఓ., ఎం.డి.ఓ వాళ్లు అల్లల్లాడి పోతున్నారు. క్రింద ఉన్న ప్రభుత్వ సిబ్బంది యొక్క కుటుంబాల వాళ్లు అలల్లాడి పోతున్నాయి. ఈ రోజు వరకు తెలంగాణా జిల్లాలో వాళ్ల రాజ్యమే సాగుతున్నది. అది గమనించకపోతే, గుడ్డితనమే అవుతుందితప్ప, యధార్థము తెలుసుకొనే విషయం కాదు. చివరకు వారి అభిప్రాయాలను బేధించేవారు ఆ ఊరిలో ఉండే పరిస్థితి లేదు. జెడ్.పి. ఛైర్మన్లు, ఎం.ఎల్.ఏ.లకు ఉత్తరాలు వస్తున్నాయి. మా వర్కర్లను విడిపించండి, మా మీద దాడులను ఖండించండి,- అని బెదిరిస్తున్నారు. లేకపోతే మీ ఇండ్లను తగులబెడతామని, చంపేస్తామని అంటున్నారు. ఎం. నరసింహారెడ్డిగారి ఇండ్లు తగలబెట్టారని చూపెట్టి నందుకు ఏమి జరిగింది? నక్సలైట్ల మీద సాగిస్తున్న దమనకాండను

ఖండించలేదు కాబట్టి, మేము తగులబెట్టామనీ అంటున్నారు. అంటే ఇది మనకు అర్థమవుతున్నది. ఎక్కడికి పోతున్నది ఈ గాలి? రేపు ఎలక్షన్ జరిపితే, మా ఎం.సి.పి.ఐ. పార్టీ నుండి సహకార సంఘములోగాని, పార్లమెంటులోగాని, నిలబడగలమా అనేది ప్రశ్నార్థకంగా మిలిగింది అన్నమాట. మా కార్యకర్తలు ఇండ్ల వదలి బయటకు వెళ్లే పరిస్థితి లేదు. బయటవున్నవాడు వూరిలోకి వెళ్లే పరిస్థిఇ లేదు. నేను ఎం.సి.పి.ఐ. చెప్పుకోడానికి కూడా సిద్ధంగాలేని పరిస్థితి వచ్చింది. గతవారం రోజులలో 16 మంది మా కార్యకర్తల మీద దాడి జరిపితే ముగ్గురు పసివారు బయట పడ్డారు. ఒకరు చనిపోయారు. మిగతా వాళ్ల కాల్లు చేతులు విరిగాయి. ఇప్పటి వరకు పోలీసు దగ్గర కూడా కొన్ని కంప్లయింట్స్‌లేని సంఘటనలు ఉన్నాయి. దీన్ని ఎలా ఆరికట్టాలి? ప్రతి విషయాన్ని ఎన్ని పోలీసు దళాలు దిగాయి? ఎన్ని ఆయుధాలు వచ్చాయి అని అడగడంలేదు. మీరు ఏమి చేస్తారో అది వేరే విషయం. కానీ బహిముఖంగా తీసుకోవలసిన కార్యక్రమాలు దగ్గరకు వచ్చేసరికి మొట్టమొదటిది ఏమంటే, మీ రాజకీయ పార్టీవారిని రంగంలోకి దించండి. రాజకీయంగా వారు చేస్తున్న తప్పుడు పనులను ఎక్స్‌పోజ్ చేయమనండి. సిద్ధాంతరీత్యా, అతి నరహంతకుల మురా, విద్రోహుల ముఠాలోని మీ వాళ్లందరికి బయట చెప్పండి. యింకో విషయం గమనించండి. వరంగల్ జిల్లాకు వస్తే, ఈనాడు నక్సల్బెట్లకు ప్రజా పునాది ఏమిటంటే, కాంగ్రెసు పార్టీ. కొన్ని రకాల తెలుగుదేశంలో సెక్షన్స్ ఉన్నాయి. ఈ వాస్తవాన్ని గమనించకపోతే వాళ్లను అరికట్టడం సాధ్యముకాదు. మీ పార్టీని మొదటగా రంగంలోకి దించితేనే జనములో ఒకరకమైన ఉత్సాహము వస్తుంది. ఎవర్నైనా ఎదిరించుటకు నిలబడగలరు. దీన్ని ఆషామాషిగాగాని, చూడటానికి వీలులేదు. రాజకీయంగా వాళ్లను ఫ్లోగా వదిలిపెట్టి మీరు దాన్ని అరికట్టడం అంటే తప్పు. ఆ పార్టీని నిషేధించాలి. దాని ప్రజా సంఘాలను నిషేధించాలి.

అదే విధంగా ప్రజలయొక్క సమస్యలను పరిష్కరించడానికి మీ రెవిన్యూ డిపార్టుమెంటు, పంచాయితీరాజ్ ఇతర అన్ని డిపార్టుమెంటుల పరిపాలనను ప్రజలకు అనుకూలంగా తీర్చిదిద్దేటట్లుగా మీరు చర్యలు తీసుకోవలసి ఉంటుంది. ఇలాంటి చర్యలు తీసుకోకపోతే లాభములేదు. పోలీసులు నలుగురిని చావబాదితే అయిపోతుందిలే అనుకుంటే లాభములేదు. సమగ్రంగా వీటన్నిటిని సమన్వయంగా నడపవలసిన అవసరం ఉంది. మీ డిపార్టుమెంట్సులో ఎవరి రాజ్యము వారిదే. ఒకరి విషయం యింకొకరు పట్టించుకొనేదిలేదు. సమగ్ర అవగాహన, సమైక్యతలేదు. ఏవైపు ఈ రాష్ట్రాన్ని

తీసుకొని పోవాలో వారికి పట్టలేదు. ఇలాంటి దుస్థితిలో మీ ప్రభుత్వముంది. మేము అందులో బ్రతకవలసి వస్తున్నది. ఇది బాధతో చెబుతున్నాను.

గిరిజనుల అభివృద్ధికి మీరు తీసుకొంటున్న కొన్ని చర్యలను మాచినట్ల యితే, నేను కొన్ని విషయాలను కఠినంగా చెప్పవలసి వస్తుంది. మన రాష్ట్రములో కొన్ని జిల్లాలు ఆదిలాబాదు నుండి శ్రీకాకుళం వరకు షెడ్యూలు ఏరియా అని కొన్ని ఏరియాలున్నాయి. అక్కడ పుట్టి పెరిగిన కోయలు, గోండులు, కొండరెడ్డి వగయిరా జాతులున్నాయి. లంబాడీలను, ఎరుకలను 1976లో ట్రయిబల్స్‌గా చేర్చారు. వారి అభివృద్ధికొరకు అనేక విధాల వాళ్లకు ఏవిధావాలో వాటన్నింటిని వారికి రిజర్వుచేయండి. వారిని ఏమీ కించపరచవద్దు. కానీ లంబాడీలు షెడ్యూల్డ్ ఏరియాల్లోకిపోయి అక్కడున్న కోయలు, గోండుల భూములను కొనవద్దు. వారియొక్క రిజర్వేషన్ గురించి ఒక నీటుకూడా పొందకూడదు. అది విద్యాలయాల్లోగాని, ఉద్యోగాల్లోగాని, రాజకీయ సంస్థల్లోగాని, అదేవిధంగా వారికి కేటాయించబడిన సబ్‌ప్లాన్ ఏరియాలో వార్షిది ఒక పైసా కూడా వాడకూడదు. షెడ్యూల్డ్ ఏరియాకు సంబంధించినంతవరకు లంబాడీలను, ఎరుకలను నాన్‌ట్రయిబల్‌గా ట్రీట్ చేయాలి. లేకపోతే 100 శాతం వారి బెనిఫిట్స్‌ను లంబాడీలు కాజేస్తున్నారు. కోయల, గోండుల నోట్లో మన్నుపడుతున్నది. అప్పుడే మా కోయల కూడాలో లంబాడా తండాలు వెలుస్తున్నాయి. కోయలు వెళ్లిపోయారు. ఈ స్థితిని ఎన్నిసార్లు ఏ ప్రభుత్వానికి చెప్పినా దాన్ని పట్టించుకోవడంలేదు. దయచేసి ఇప్పుడయినా ఆలోచనచేయండి. ట్రయిబల్ ఏరియాను ఒక రీజినల్ ఎటానమీగా స్థాపించి, రాష్ట్ర ప్రభుత్వము క్రింద ఉండేటట్లు ఆ రకంగా వారికి ప్రత్యేక ప్రభుత్వాన్ని ఏర్పాటుచేస్తేనే అది అవుతుంది. లేకపోతే వారి బాగోగులు ఉండవు.

మంత్రివర్గము విషయం వచ్చేటప్పటికి ఒకటి చెప్పక తప్పదు. ఈ రోజువరకు మంత్రివర్గాన్ని విస్తరించలేదు. ఇది మీరు బలాన్ని నీదర్శన అనుకొంటున్నారా? లేక మీ సమర్థతకు నిదర్శన అనుకొంటున్నారా? ఏమీ అనుకొంటున్నారోగాని, వాటికి విరుద్ధమైన లక్షణాలండి. మీ అంతర్గత కుమ్ములాటలు చివరకు ముఖ్యమంత్రియొక్క పదవికి ప్రమాదంగా పరిణ మించే వాతావరణం సూచిస్తున్నది తప్ప, ప్రభుత్వ పరిపాలనకు ఆరోగ్యకర మైన సూచనకాదు. అది ఏదో ఒకటి తేల్చేయండి. లేకపోతే సంక్షోభము పెరుగుతుంది. స్వీకరులేని పద్ధతి ఏమిటి? ఇంత పెద్ద మెజారిటీని పెట్టుకొని

నరిసిరెడ్డిగారు చెప్పినట్లుగా ఇది చాలా అన్యాయం. మీకది నవ్వులపాలు కావచ్చు. కానీ మాత్రం తలవంపులే. స్పీకరు లేకపోవడం స్టేటీకు మంచిది కాదు. ముఖ్యమంత్రిగారు రాష్ట్రంలో అనేక జిల్లాలు తిరుగుతూ కొన్ని
3-40 ప్రకటనలు చేశారు. మా జిల్లాకు వచ్చి ఏమి చేశారు? పంచాయతీలకు,
మ. ఇరిగేషన్‌కు ఒక కోటి రూపాయలు, ఐడిటి క్రింద ఒక కోటి రూపాయలు ఆర్ అండ్ బికి 3 కోట్ల 3 లక్షలు 3 వేలు కోత్త పవర్ కనెక్షన్లకు ఒక కోటీ; ఒక వంద ట్రాన్స్‌ఫారమ్స్‌కు, 5 వేల పక్కా హౌసెస్‌కు 31 మార్చి లోపల కావాలని అన్నారు. మేము అంతా సంతోషపడ్డాము. ఈరోజు వరకు కూడ జీవో విడుదలకాలేదు. ఒక్క పైసకూడా విడుదలకాలేదు. జనార్ధనరెడ్డిగారి గురించి నాకు బాగా అనుభవం ఉన్నది. 1978లో (సబ్జెక్టు టు కరెక్షన్) రెవిన్యూ మినిష్టరుగా ఉన్నప్పుడు యీ భూముల పట్టాలుపొంది, భూములు స్వాధీనంలోలేని వారికి రాష్ట్రం మొత్తంలో 15 రోజులలో చేస్తామని చెప్పారు. శాసనసభలో అంతా పంపకం అయిపోయింది అన్నారు. ఈ రోజుకు ఆ సమస్య పరిష్కారంకాలేదు. 1980 ఎక్కడ 1990 ఎక్కడ? వారు సింప్లిఫై చేయకూడదని విజ్ఞప్తి చేస్తున్నాను. మీరు అన్నారు సంతోషపడుతున్నాము కాని దాన్ని సీరియస్‌గా తీసుకుని అమలుజరపాలని కోరుతున్నాను. బలహీనవర్గాలకు ఇళ్లుఇచ్చే కార్యక్రమం – ముఖ్యమంత్రిగారికి కోటా ఎందుకండి? ఎం.ఎల్.ఎ. వచ్చి ముఖ్యమంత్రిగారి చుట్టూ తిరగాలా? కోటా అంతా ఎం.ఎల్.ఎ.లకు ఇచ్చి, ఎం.ఎల్.ఎలు వాసుకోవడానికి అయినా అవకాశం కల్పించండి. మీ హక్కును ధారదత్తం చేయండి? అధ్యక్షా, పబ్లిక్ సెక్టార్, ప్రైవేట్ సెక్టార్ విషయంలో కొంత వివాదం నడుస్తున్నది. ఒక విషయం మనవిచేస్తున్నాను. ఇవాళ తూర్పు యూరోపియన్, రష్యాలో ఏమి జరిగినా మంచి కోసమే జరుగుతున్నది. చెడుకోసం కాదు. పబ్లిక్ సెక్టార్‌ను బలపరచడం మీదనే భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. ప్రైవేట్ సెక్టార్‌యొక్క దురాగతాలను ఎదుర్కొవడానికే పబ్లిక్ సెక్టార్ అవతరించింది. అందుకని, ముళ్లు ఉన్నాయని చేపలను, పాటు ఉందని పండ్లను పడేయ్యరు. వాటి బలహీనతలను, లోపాలను తీసివేయాలి. పబ్లిక్ సెక్టార్‌ను కించపరచకూడదు, బలపరచాలని మనవిచేస్తున్నాను. ఈ సందర్భంలో కాంట్రాక్టు వర్కు విషయంలో కాంట్రాక్టర్లు ఒక రింగుగా తయారయ్యారు. గవర్నమెంటును ఒక కార్నర్‌లోకి నెట్టుతున్నారు. 300-400 రెట్లు పాటలుపాడి తీసుకుంటున్నారు. ప్రైవేట్ సెక్టార్‌గా, రింగుగా దెబ్బ కొడుతున్నారు. ఆల్టర్‌నేటివ్ ఎరేంజ్‌మెంటు మన దగ్గరలేదు. ఇదివరకు,

ఎ.పి. కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్ ఉండే. తెలుగుదేశం వారు దీన్ని రద్దు చేశారు. ఎన్నోసార్లు చెప్పినా వినలేదు. ఎ.పి. కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్‌ను రంగంలోకి దించండి? అది వస్తేనే యీ ప్రైవేటు వ్యక్తుల కాంట్రాక్టు రాజకీయాన్ని ఆపగలము. గవర్నరు ప్రసంగంలో ఎక్కడ కూడా ఎస్‌సి., ఎస్‌టి., బిసిల రిజర్వేషన్ అమలు గురించి చెప్పలేదు. వాస్తవంగా నూటికి 50 శాతం కూడా అమలు జరగడంలేదు. కళాశాల నుంచి యూనివర్సిటీ వరకు, వివిధ డిపార్టుమెంటులలో ఇవి సక్రమంగా అమలుచేయడానికి కఠిన చర్యతీసుకోవలసి ఉంటుంది. ల్యాండు గ్రాబింగ్ కేసుల్లో కోర్టులను పునరుద్ధరించండి, తగిన స్టాఫ్‌ను ఇవ్వండి; జడ్జిలను నియమించండి, వాటిని పటుత్వం చేయాలని కోరుతున్నాను. లోకాయుక్తను అదే విధంగా బలపరచండి. ఎడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్‌ను కూడా బలపరచాలని మనవి చేస్తున్నాను. రైతులకు గిట్టుబాటు ధరలు లభించడానికి మీరు చేసే ప్రయత్నం ఏమిటి? తెలుగుదేశం వారు కర్షక పరిషత్తు ద్వారా కొన్ని గ్యారంటీలు ఏర్పాటు చేశారు. అమలులోకి రాకముందే ఆ ప్రభుత్వం పడిపోయింది. ఇప్పుడు మీరు రద్దుచేశామంటున్నారు. పోనీ, రద్దుచేసినా, ఏమిటి మార్గాలు గిట్టుబాటు ధరలు లభించడానికి మీరు తీసుకున్న చర్యలను దయచేసి స్పెసిఫిక్‌గా చెప్పాలని అటువంటి చర్యతీసుకోవాలని కోరుతున్నాను. మొత్తం మీద గవర్నరుగారి ప్రసంగం 'మేడిపండులాంటిది' వాస్తవాలను కప్పిపుచ్చుతున్నది. అభినందనలు తెలుపడానికి విచారిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి. శ్రీపాదరావు:– ఇంతకు ముంగు సోదరులు, సజ్జాద్‌గారు మాట్లాడుతూ – ఉర్దూలో స్పీచ్ ఇస్తూ xxx అది కించపరిచే విధంగా ఉంది, అయితే, దాన్ని మీరు రికార్డు నుంచి ఎక్స్‌పంజ్ అయినా చేయండి దానికి సాక్ష్యం ఇచ్చి చెప్పిస్తే బాగుంటుంది; ఎంక్వయిరీ చేసినా తప్పులేదు. రూ. 30 లక్షలు ఇచ్చి, పోలీసు డిపార్టుమెంటును డిమోరల్‌జ్ చేయడం బాగాలేదు కాబట్టి, దాని మీద చర్యతీసుకుని ఎక్స్‌పంజ్ చేయండి. సాక్ష్యాన్ని తెచ్చి రుజువుచేయడానికి మీరు దాని మీద చర్యతీసుకోవాలని కోరుతున్నాను.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– ఆ స్పీచ్ అప్పుడు నేను లేను ... ఇప్పుడు సభ్యుడు లేడు ... I will go through the record and do it, if it is unparliamentary. The Press also may please make a note of it.

---

xxx Expunged as ordered by the Chair.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, the question is - any member, if they bring anything to the House, they will bring it with full knowledge. The things should not be removed from the House (records) unless it is obnoxious, it is against the rules of the House or against the Constitution. Sir, there is nothing like that. Ofcourse there are individual things between an individual officer and the individual M.L.A. Nothing need be removed/changed in the records of the House. Sir, unfortunately we are having (a practice) that if any Member says anything - it is being removed from the records of this House and this is depriving the Members of their rights in the House. Sir, this should not be there.

Mr. Deputy Speaker:- If it is in conformity with the rules, I do not remove it. I cannot understand Urdu - but anyhow, I will get it removed when it is only contrary to the rules. Then only, I will do it.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, that is what my submission is. We should uphold the healthy democratic practice. This is important Sir, and you please look to the same and uphold the healthy democratic practice.

Mr. Deputy Speaker:- Yes - we are all interested in upholding the healthy democratic principles and practice of this House and also in maintaining decency and dignity of this House.

శ్రీ కె· బాపిరాజు:– అశోకగజపతిరాజుగారు అనే దానికి చిన్న క్లారిఫికేషన్ అవసరం·· I got reacted for his opinion.

శ్రీ పి· అశోకగజపతిరాజు:– నేను క్లారిఫికేషన్ ఇవ్వలేదు·

శ్రీ కె· బాపిరాజు:– మా ఒపినియన్ – ఆయన ఏమన్నారంటే – ఒక ఎం·ఎల్·ఏ· యొక్క స్వాతంత్ర్యాన్ని, భావనను, ఆయనకు ఉన్న అనుభవాన్నిచెప్పే హక్కుపోకూడదు, అవకాశం ఇవ్వాలని అన్నారు· రికార్డు నుంచి తొలగించవద్దు అన్నారు· నేను కూడా ప్రివిలేజ్ కమిటీ మెంబరుగా 5 ఏళ్లు పనిచేశాను· అక్కడ ఒకటి క్లియర్‌గా ఉన్నది· ఒక ఎం·ఎల్·ఏ· వచ్చినప్పుడు అధికారులు రేజ్ ఆన్ హిజ్ లెగ్స్ అండ్ రిసివ్ అని ఉంది· ఎంత వరకు వచ్చిందంటే, అడిగినా నిల్చునే స్థితిలోలేరని, అల్లాంటప్పుడు దాన్ని విత్‌డ్రా చేసుకోవాలని అన్నాను· ఒక ఆఫీసర్‌ను ఎన్ని –అయినా మాట్లాడుతుంటాము· ఒక ఆఫీసర్‌ను రోడ్డుమీద మాట అనేసినా, తరువాత అతని జీవితాన్ని బాగుచేయలేము – ఎం·ఎల్·ఏ· రెస్క్యూకు రాలేదు· ఒక వ్యక్తి గురించి ఏరకమైన నిర్ణయం తీసుకోవాలన్నా చాలా పెర్సీవ్‌డ్ పీపుల్ అనుకుంటున్నాము· Any individual, should not be allowed. If at all, it should be allowed, ప్రత్యేక పరిస్థితుల్లో చెప్పాలి తప్ప ఒక ఇండివిజ్యుయల్ పేరు ఎత్తడానికి సభను వాడుకోవద్దని మనవి చేస్తున్నాను·

శ్రీ పి· రామచంద్రారెడ్డి:– నేను లేకుంటినికాని, వారి ఉపన్యాస సారాంశము విన్నాను· అశోకగజపతిరాజుగారు నిరాకరింపరు అనుకుంటాను· Whoever is not a Member of this House and cannot defend himself, there should not be any allegation unless there is material given to the competent authority to investigate and take action. ఒక ఆఫీసర్‌ను ఎవరు అయినా లంచగొండి అనకముందు దానికి వేరియస్ ఏజెన్సీస్ ఉన్నాయి; గవర్నమెంటు ఉన్నది; మినిష్టరుగారు ఉన్నారు, వారు ఫార్వర్డు చేయాలిగాని, ఫోర్‌మీద డినోటెడ్ ఆఫీసర్‌మీద ఎలిగేషన్ పెట్టడం మంచిదికాదు· దాన్ని డిబేటబుల్ పాయింటు చేయకండి· దాన్ని రికార్డు నుంచి ఎక్స్‌పంజ్ చేయాలని కోరుతున్నాను·

Shri P. Ashok Gajapathi Raju:– Sir, while the Minister incharge of Legislative Affairs has put

forward the rule position - now here, the basic thing is this:- During the course of his speech, an Hon'ble Member mentioned something. He mentioned about dishonesty - etc., whatever it is - and at that time no Point of Order was raised. Subsequently it is being raised. Sir, the question is - I personally cannot vouch for the authenticity or what the Hon'ble Member said. But, it is the duty before anything is removed from the records, of this House which confines to the Parliamentary decorum etc., but come against other types of rules, the Hon'ble Speaker could call for the Members, interrogate them and then do whatever you think right. But he should be given an opportunity. Now that he is (the concerned Member) not here in the House, we are going round trying to remove his speech - which would amount to something. Sir, when I said something - and when I am not in the House, if my speech is removed - where does it lead us?

Mr. Deputy Speaker:- No - it is not the question of removing the whole speech. I will follow it as to whether there is any proof for it or not - that also I will know from the Member and if everything is alright, I will allow it to be on the record. Otherwise I will remove it. I do not do anything in haste....

Shri P. Ashok Gajapathi Raju:- But Sir, please give him (to the concerned Hon'ble Member) an opportunity. The Member should be given an opportunity.

Mr. Deputy Speaker:- Yes - I will also get the Hon'ble Member - I will give him an opportunity - and also do the needful.

(Interruptions)

5-50 గ. Please leave it there. I will go through the proceedings and do the needful. లెజిస్లేషన్ మినిష్టరుగారు చెప్పాలు కదా. Please leave it there.

శ్రీ వి. జగపతిరావు (కరీంనగర్):- అధ్యక్షా, గవర్నర్‌గారి ప్రసంగానికి సంబంధించిన అభినందన తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను. కానీ నాన్ని చదివిన తరువాత నాకు కొన్ని రిజర్వేషన్స్ ఉన్నాయి వాటిని ఎక్స్‌ప్రెస్ చేయడానికి నేను సందేహించడంలేదు ప్రభుత్వంకొన్ని ఆర్థిక యిబ్బందులలో ఉన్న విషయం నాకు తెలుసు ఆర్థికంగా అస్థవ్యస్థంగా ఉండబట్టువంది

రాష్ట్ర పరిస్థితిని దృష్టిలో వుంచుకొని, ప్రభుత్వం ప్రాధాన్యత గల విషయాల పైన అక్కడా, యిక్కడా కొంత వడ్డింపు చేసినట్లు కనబడుతున్నది. ప్రాధాన్యత గల విషయాలలో అభివృద్ధికి సంబంధించిని కొన్ని వున్నాయి. ఈ అవశ్యకత గల విషయాలలో తగినంత ప్రాధాన్యత యివ్వకపోవడం వల్ల అభివృద్ధి పైన ఎలాంటి యిబ్బంది కలుగుతుందనే దాన్ని విమర్శనాత్మక దృష్టితో చూస్తే బాగుంటుందని అనుకుంటున్నాను. ముఖ్యంగా గత సంవత్సరం ఒక వైట్ పేపరును ఇక్కడ ప్రవేశపెట్టడం జరిగింది. పబ్లిష్ చేయడం కూడా జరిగింది. దాంట్లో రాష్ట్రంలో ఉండే ఆర్థిక పరిస్థితిని సమగ్రంగా పరిశీలించడం సభ ముందు వుంచడం జరిగింది. అప్పటి నుండి యిప్పటివరకు ఆ ఆర్థిక పరిస్థితిలో జరిగినటువంటి అభివృద్ధి ఏమిటి? రిసోర్సెస్ మొబిలైజేషన్ విషయంలో ప్రభుత్వం ఎటాంటి స్టెప్స్ తీసుకోవడం వల్ల మన రాష్ట్ర పరిస్థితి అభివృద్ధి చెందుతుందనే విషయం, దీనిలో ప్రకటించలేదు. అయినప్పటికి, అప్పటికీ, యిప్పటికీ పరిస్థితి మరింత అధ్వానంగా వుందని నేను అనుకుంటున్నాను. ఈ రెండు జనరల్ విషయాలు చెబుతూ నేను ప్రత్యేకంగా గవర్నర్ గారి ఉపన్యాసంలో చెప్పిన నాలుగైదు ముఖ్య విషయాల మీద నా అభిప్రాయం యిక్కడ చెప్పడానికి సాహసిస్తున్నాను.

ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి విషయం గవర్నర్ గారి ఉపన్యాసంలో ఎక్కడా చెప్పలేదు. సామాన్యంగా ప్రతి వారూ చెబుతూనే వున్నారు. రాయలసీమ వెనుకబడిన ప్రాంతం అని, ఆ ప్రాంత అభివృద్ధి విషయంలో చాలామంది సుదీర్ఘంగా మాట్లాడారు. కొంతమంది సభ్యులు తెలంగాణా జిల్లాలలోని వెనుకబడినతనాన్ని గురించి మాట్లాడారు. ఈ విషయంలో నా అభిప్రాయం ఏమిటంటే, రాష్ట్రంలో వుండే వెనుకబడిన ప్రాంతాలలో ఏదయితే అభివృద్ధి ఈ రోజు వున్నదో, దాన్ని గత 30 సంవత్సరాలలో వెనుకబడినతనాన్ని నిర్మూలించడానికి తీసుకున్న స్టెప్స్ ద్వారా ఈనాడు ఏ లెవెల్స్‌లో డెవలప్‌మెంట్ వుందో ఆంచనా వేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. వివిధ రాష్ట్రాల్లో ఈ విషయంలో సుదీర్ఘ చర్చలు కూడా జరిగాయి. అటువంటి విషయాల్లో ఎక్స్‌పర్ట్ కమీటిని ప్లానింగ్ మరియు రాష్ట్ర అడిమినిస్ట్రేషన్ నుండి తీసుకొని వేయడం జరిగింది. రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాలు వెనుకబడుతూనే వున్నాయి అనేది వాస్తవం కాదు. డెవలప్‌మెంట్ ఏ విధంగా వున్నది? వెనుకబడిన ప్రాంతాలు యింకా వెనుకబడే వున్నాయనే అభిప్రాయం ఎక్స్‌పర్ట్ కమిటీ రిపోర్టు ద్వారా దొరుకుతే వాటిని ఆధారంగా చేసుకొని ప్రణాళికలు రూపొందించవలసిందిగా ఈ సందర్భంగా

సునవి చేస్తున్నాను. మనం ప్రణాళికల్లో చెప్పిన విషయాలు చాలావరకు ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ముఖ్యంగా ఆంధ్రదేశంలో పరిపాలించిన ఏ ప్రభుత్వం కూడా, సెంట్రల్ ప్లాన్స్, స్టేట్ ప్లాన్స్ ద్వారా చెప్పిన దానిక చేతలకు ఎటువంటి సంబంధం లేకుండా డీవియేషన్ కనబడుతోంది. కాబట్టి వీటి మీద నమ్మకం లేదు. ప్లాన్స్‌లో డీవియేషన్ జరిగిందనేది ఎన్నోసార్లు బుజువులు, లెక్కల రూపకంగా ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరిగింది. వెనుకబడిన ప్రాంతాలలో వుండేటటువంటి ఆర్థిక వెనుకబాటుతనాన్ని మరొక సారి లెవల్స్ ఆఫ్ డెవలప్‌మెంట్ ఎసెస్ చేసి, అందుకొరకు సమగ్రమైన ఎక్స్ పర్ట్ కమిటీని కానిస్టిట్యూట్ చేయవలసిందిగా ఈ సందర్భంగా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను: ఈ మధ్య పోయిన ప్రభుత్వంలో చెన్నారెడ్డి గారు డెవలప్ మెంట్ కమిటీలను వేశారు. వారిని నేను భాధ్యతగల మనిషి అని అభినందిస్తూనాను వారు ఆలోచన చేసి వుంటారు. డెవలప్‌మెంట్ కమిటీలు వున్నాయనే విషయమే మాకు తెలేదు. కొంతమంది జీవోస్ యిస్యూ అయ్యాయని, కొంతమంది ఆర్డర్స్ వస్తున్నాయని అంటున్నారు. అసలు వున్నాయా, లేదా అనే విషయం గురించి తెలియజేస్తే బాగుంటుంది. ఈ సందర్భంగా ఒక విషయం మనవి చేస్తాను. మనం రీజినల్ కమిటీస్‌ను ఎబాలిష్ చేశాము. చేసినప్పుడు అందుకుగల కారణాలు ఏమిటో చెప్పలేదు. స్టాట్యుటరీ కమిటీస్ వున్నప్పుడు కొన్ని ప్రొటెక్షన్స్, కొన్ని మానిటర్ చేయడానికి, లెక్కలు చూడడానికి అవకాశం లభించేది. ఈ రోజు ఆ అవకాశం లేదు. డెవలప్‌మెంట్ బోర్డు కమిటీస్ అన్నారు. వాటిని తీసివేసినప్పుడు తెలంగాణా, రాయలసిమ ప్రాంతాల వారిని కాని, ఇతర అభివృద్ధి చెందిన ప్రాంతాల వారిని కాని, ఎం.ఎల్.ఏ.లను కాని ప్రజలను కాని విచారించి చేయలేదు. అప్పుడు కూడా సూయో మోటోగా రద్దు చేయడం జరిగింది. స్టాట్యుటరీ కమిటీస్‌ను ఈ విధంగా రద్దు చేయడం, అభివృద్ధి కమిటీస్‌ను తీసివేయడం మంచి పద్ధతి కాదు. ఈనాడు ఎవర్నైనా ప్రాంతీయ కమిటీలు కావాలనడంలో తప్పు లేదు. మీకు తెలుసు, మహారాష్ట్రలో, ఆంధ్ర రాష్ట్రంలో వున్నట్లుగానే 3 వెనుకబడిన ప్రాంతాలు వున్నాయి. ఆ ప్రాంతాలలో తీవ్రమైన ఆందోళన, పోరాటాలు గత 15 సంవత్సరాలుగా జరుగుతున్నాయి. అందువల్ల మహారాష్ట్ర గవర్నమెంట్ అసెంబ్లీ డైరెక్షన్ పాస్ చేసి స్టాట్యుటరీ డెవలప్‌మెంట్ కమిటీస్‌ను కానిస్టిట్యూట్ చేయడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది. గవర్నర్ అసెంట్, హోమ్ మినిస్టర్ అసెంట్ దొరికింది. ప్రెసిడెంటుకు పంపించారు. అక్కడ పరిస్థితికి మన పరిస్థికి తేడా లేదు. ఈనాడు లెక్కలు మానిటర్ చేయడానికి, డెవలప్‌మెంట్

చేసుకోవడానికి సరిపోయేటటువంటి అభివృద్ధి కమిటీలు వుంటే బాగుంటుందని చెబుతున్నాను. ముఖ్యమంత్రి గారిని పరిశీలించ వలసిందిగా సవినయంగా కోరుతున్నాను. వెనుకబడిన ప్రాంతాల వారి కన్సల్టేషన్‌తో వారి అభిప్రాయంతో నిర్ణయం చేయాలేతప్ప స్వంతగా నిర్ణయం చేయరాదు.

ఇక్కడ ప్రభుత్వం కొన్ని పాలసీస్ డిక్లేర్ చెసింది. ఉత్పత్తిని పెంచాలని, ఆంధ్ర, రాయలసీమ, తెలంగాణా డెవలప్‌మెంట్ పోగ్రామ్ చేపట్టాలని చెప్పింది. కానీ చెప్పే దానికి చేతలకు సంబంధం లేదు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు క్రింద ర్నెస్ డెవలప్‌మెంట్ విషయంలో గత రెండు మూడు దశాబ్దాల క్రితమే వరి ఎంత, ఐ.డి. ఎంత అనేది డిక్లేడ్ చేయడం జరిగింది ఎలక్టెడ్ ఎం.ఎల్.ఏ. లను అడగకుండా, ప్రజలను అడగకుండా వాస్తవ పరిణామాలను తెలుసుకోకుండా, వరల్డ్ బ్యాంక్ దగ్గరకు వెళ్ళి, వరి, చెఱకు పండే భూములను ఐ.డి. క్రింద కన్‌వర్ట్ చేస్తామని ఎగ్రిమెంట్ చేసుకున్నారు. ఆ కాపీ నా దగ్గర వుంది. అక్కడ ఏమి ఎగ్రిమెంట్ ఎంటర్ అయ్యారంటే 25 సంవత్సరాల క్రితం శ్రీరాంసాగర్ ప్రాజెక్టు క్రింద లోకల్ జేషన్ అయిన భూములను, అప్పులు తీసుకొని వరిమళ్ళుగా పాగుబడి చేసిన భూములను ఐ.డి. క్రింద కన్‌వర్ట్ చేసి జీవో, ఆర్డర్స్ యిస్యూ చేశారు. దాని మీద ఆందోళన జరిగింది. కమిటీని కానిస్టిట్యూట్ చేశారు. చేసికూడా మూడు సంవత్సరాలయింది. ఇంతవరకూ రిపోర్టు రాలేదు. బీయ్యానికి వేరే ప్రాంతాల మీద ఆధారపడే పరిస్థితి శ్రీరాంసాగర్ ప్రాంతవాసులకు, తెలంగాణా ప్రజలకూ చేయరాదని మనవి చేస్తున్నాను.

పాడి పరిశ్రమ: 30 కోట్ల లీటర్ల మిల్క్ ప్రొక్యూర్ చేస్తున్నట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ సస్యశ్యామలమ్మెంది కనుక, పాడి పరిశ్రమ' ముఖ్యమ్మెంది కనుక ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. డెయరీ డెవలప్‌మెంట్‌ను అభినందిస్తున్నాను. 30 కోట్ల లీటర్ల పాల సేకరణలో కరీంనగర్ జిల్లాలో 8 వేల లీటర్లు, నల్గొండ జిల్లాలో 9 వేల లీటర్లు, ఆదిలాబాదు జిల్లాలో 6 వేల లీటర్లు – ఈ రకంగా మొత్తం మీద 80 వేల లీటర్ల పాల సేకరణ ఈ 8 జిల్లాలలో జరిగింది. మిల్క్ చిల్లింగ్ సెంటర్స్ దాదాపుగా 93 పెట్టారు. కానీ 15, 20 మాత్రమే పెట్టారు. పెట్టినవి కూడా పని చేయడం లేదు. ఒక్కొక్క జిల్లాలో రోజుకి 1,80,000 లీటర్లు, 1,50,000 లీటర్లు, 1,20,000 లీటర్ల చొప్పున 13 లక్షల లీటర్లు సేకరణ చేస్తూ, అందులో కనీసం 50 వేల లీటర్లు తెలంగాణాలో వెనుకబడిన ప్రాంతాలలోని పేద

ప్రజలకు, పాల మీద ఆధారపడే వ్యవసాయదారులకు ద్రోహదపడే విధంగా పాల శీతల కేంద్రాలు ఉండాలి. గ్రామాలలోని రైతులకు సహకారంగా ఉండాలని సూచిస్తున్నాను.

సాగునీరు: ఇది చాలా సుదీర్ఘమైన సబ్జెక్ట్ అయినప్పటికీ కుప్పలంగా చెబుతాను. "సాగునీటి రంగానికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నది" అన్నారు మంచి విషయమే. "వెనుకబడిని ప్రాంతాలను, గిరిజన ప్రాంతాలను అభివృద్ధి పరచడానికి వీలుగా నా ప్రభుత్వం సేద్యపు నీటి రంగంలో ప్రాంతీయ అసమానతను నివారించాలని కృతనిశ్చయంతో ఉంది" అన్నారు. చాలా సంతోషం. కానీ వాస్తవంగా 17 వందల టి.ఎం.సి. నీరు ఉంటే ఇంత వరకూ 38 సంవత్సరాలుగా 150 టి.ఎం.సి. నీరు కూడా రైతులకు అందుబాటులోకి ఇవ్వలేదు. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత ఇంతవరకూ 1956 సంవత్సరం నుంచి ఇప్పటి వరకూ 11 మీడియం ప్రాజెక్టులు మాత్రమే పూర్తి చేసి ఇవ్వగలిగాము. ఒక్క మేజర్ ప్రాజెక్టు కూడా తెలంగాణా ప్రాంతంలో పూర్తి కాలేదనేది అందరికి తెలుసు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు కంబైన్డ్ ప్రాజెక్టు ఒకే ఒకటి శ్రీరాంసాగర్. 35 సంవత్సరాల క్రితం ప్రారంభించినది నేటి వరకూ 50 శాతం పని కూడా కాలేదు. ముసలిదై పోయింది. కాలువలు తెగిపోతున్నాయి. తూములు పాడవుతున్నాయి. ప్రాజెక్టు కూడా సింక్ అయింది. దాని క్రింద 16 లక్షల ఎకరాలకు సాగు నీరు రావాలని నిర్ణయించగా, నేటి వరకూ కేవలం నాలుగయిదు లక్షల ఎకరాలకు కూడా నీరు ఇవ్వలేదు. 1990లో 45 లక్షల రూపాయలు ప్రొవైడ్ చేస్తే ఫిబ్రవరి ఆఖరు వరకూ, మార్చి వరకూ కూడా రు. 23 లక్షలు కూడా ఖర్చు చేయలేదు. ప్రపంచ బ్యాంక్ ఆమోదంతో 1993 నాటికి శ్రీరాంసాగర్ పూర్తి చేస్తామని అగ్రిమెంట్ చేశాము. దానిని తిరిగి 1996కి పూర్తి చేస్తామన్నారు. ఈ రోజు పూర్తి చేయాలి అంటే మనకు రు. 550 కోట్లు ఖర్చు అవుతుంది. మనం ప్రొవైడ్ చేసింది సంవత్సరానికి రు. 40 కోట్లు. సంవత్సరానికి రు. 150 కోట్లు ఖర్చు చేస్తే తప్ప శ్రీరాంసాగర ప్రాజెక్టు పూర్తి కాదు. ఇచ్చింది రు. 40 కోట్లు, చేసిన ఖర్చు రు. 23 కోట్లు. ఒక్కొక్క ప్రాజెక్టు విషయం మాస్తే చాలా తీవ్రమైన ఆందోళన కలుగుతుంది. శ్రీరాంసాగర ప్రాజెక్టు క్రింద 120 టి.ఎం.సి. లలో 50 టి.ఎం.సి.లు మాత్రమే వాడడానికి ఇచ్చాము. జూరాల ప్రాజెక్టు మొదలయి 10 సంవత్సరాలయినా ఒక్క చుక్క నీరు కూడా ఇవ్వలేదు. సింగూరు క్రింద సేద్యానికి ఇవ్వడానికి నిర్ణయించిన రైండు,

కృతజ్ఞతా ప్రతిపాదనపై చర్చ.

మూడు బి.ఎం.సిల నీరు, ఎన్ని పోరాటాలు జరుగుతున్నా ఇవ్వలేదు. శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ గురించి చాలా మంది చెప్పారు. దీని విషయంలో ఇంతవరకూ అన్ని ప్లాన్స్‌లో, ఇరిగేషన్ బడ్జెట్‌లో, గవర్నరు ప్రసంగంలో ప్రామిసెంట్‌గా చెప్పారు. మరచిపోయారేమో? పొరపాటు జరిగిందా? ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వలేదా? ప్రాధాన్యత ఉన్నట్లు లేదు. దాదాపు 9 మేజర్ ప్రాజెక్టులకు గాను రు. 4,068 కోట్లు వెలువ గలవి పెండింగ్‌లో ఉన్నాయి. అవి. ఎస్.ఆర్.ఎస్.పి. స్టేజ్-II, పర్లడ్ పోర్ట్ కెనాల్ శ్రీరాంసాగర్, ఇచ్చంపల్లి మల్లెపర్వస్ ప్రాజెక్టు, ప్రాణహిత లిఫ్ట్ ఇరిగేషన్, భీమా లిఫ్ట్ ఇరిగేషన్, కృష్ణా నది మీద లిఫ్ట్, మహబూబ్‌నగర్ జిల్లాకు ఉపయోగపడుతుంది, మెట్టంపాడు లిఫ్ట్ ఇరిగేషన్, లిఫ్ట్ ఫ్రం లోయర్ పెనుగంగ ప్రాజెక్టు. ఈ ప్రాజెక్టులకు రు. 4 వేల 68 కోట్లు అవసరం ఉంటుంది. 20, 30 సంవత్సరాల క్రితం పూర్తి చేసి ఉంటే, సంవత్సరానికి రు. 5వేల కోట్లు ఇన్‌కం తెలంగాణాకు వచ్చేది. కానీ చేపట్ట లేదు. ప్రతి ప్రణాళికలో చర్చించి, ప్రక్కకు పెడుతున్నారు. ప్రాధాన్యత ఉందా లేదా? చెప్పాలి. 37 మీడియం ప్రాజెక్టులున్నాయి. చేతి మీద ఉండే వేటిని పూర్తి చేయడానికి రు. 1108 కోట్లు ఖర్చు చేస్తే తప్ప ఈ మీడియం ప్రాజెక్టులు, దీంతో పాటు శ్రీరాంసాగర్ పూర్తి కావు. నాగార్జున సాగర్‌ను తెలంగాణాకు సంబంధించిన భారీ ప్రాజెక్టు నేను లెక్క పెట్టను. అది కంప్లీటెడ్ ప్రాజెక్టు. నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల మీద రు. 1108 కోట్లు 9 మేజర్ ప్రాజెక్టుల మీద రు. 4068 కోట్లు, 37 మీడియం ప్రాజెక్టులకు గాను రు. 5021 కోట్లు కావాలి. ఈ ప్రాజెక్టులు తెలంగాణాలో ఏళ్ల తరబడి పెండింగులో ఉన్నాయి. చాలా మందికి కూడా తెలుసు, నిజాం ప్రభుత్వం ఏర్పడిన తరువాత 16 మీడియం ప్రాజెక్టులు, కడెం, నిజాం సాగర్ తప్ప ఏ ఒక్క మేజర్ ప్రాజెక్టు తెలంగాణాలో పూర్తికాలేదు. ఒకటో చేపట్టారు. 35 సంవత్సరాలుగా 40 శాతం పనికూడాకాలేదు. 50టి.ఎం.సిల నీరు మాత్రమే విడుదలచేశారు. 16 లక్షల ఎకరాలకుగాను 4 లక్షల ఎకరాలకు కూడా సాగు నీరురాలేదు. వరంగల్ వరకు 1984కి రావలసింది, 1984 నుంచి 1991 వరకూ దాని మీద ఎంత ఖర్చుచేశారో కానీ కేవలం 7 వేల హెక్టార్లకే నీరు ఇచ్చారు. రికార్డులు చూసి చెబుతున్నాను. గవర్న మెంట్ పబ్లిష్‌చేసిన డాక్యుమెంట్స్ ప్రకారం చెబుతున్నాను. 1982 తరువాత దీని ప్లాన్ డెవలప్ అయిన ఆయకట్టు ఎంత, ఖర్చు ఎంత అనేది చూస్తే, 1985-91 సంవత్సరాల మధ్యన 7 వేల హెక్టార్లకు మాత్రమే శ్రీరాంసాగర్ క్రింద వాటర్ ఇచ్చారని ప్రభుత్వ రికార్డులలో ఉంది. దీనిని గమనించాలి.

ఏమి డెవలప్ చేస్తున్నట్లు? దీని మీద పెట్టిన పెట్టుబడిలో ప్రతి సంవత్సరమూ రూ. 15 కోట్లు ఎస్టాబ్లిష్‌మెంట్ ఖర్చులకు, రూ. 10 కోట్లు కాంపెన్‌సెషన్ కోసం, రూ. 5 కోట్లు మెషినరీ మెయిన్‌టెన్స్ కోసం, ఈ రకంగా పోతోంది. కాబట్టి రూ. 45 లక్షలు పెడతారు. రూ. 30 లక్షలు ఖర్చుచేస్తారు. అందులో 15 లక్షల రూపాయలు జీతాలకే పోతాయి. ఒక ప్రాజెక్టు ఎప్పటికి పూర్తిచేస్తారు? 20 పాయింట్ ప్రోగ్రాం క్రింద రెవ్యూ క్రింద క్యాబినెట్ మినిష్టరును పెట్టారు. అట్లాగే వెనుకబడిన ప్రాంతాలలో అభివృద్ధి విషయంకంగా రెవ్యూకు క్యాబినెట్ మినిష్టరును, ప్లానింగ్ కమిటీ మెంబర్స్‌ను, ఎకనిమిస్ట్‌లను పెట్టండి. ఆయా ప్రాంతాలలో ఏ విధంగా అభివృద్ధిజరగాలి, ఎందుకు అభివృద్ధి కుంటుపడింది అనే విషయాలలో రెవ్యూ మీటింగ్స్ పెట్టకపోతే ఈ విషయాలన్నీ ఎట్లా తెలుస్తాయి? ఈ ప్రాజెక్ట్‌ను లక్షల ఎకరాలకు నీరు ఇచ్చాయని అనుకుంటున్నారేమో, 7 వేల ఎకరాలకు కూడా నీరు ఇవ్వలేదని రుజువుచేస్తాను. ముఖ్యమంత్రిగారు కూడా దీనిని చూడాలి.

ఆంధ్రప్రదేశ్‌లో వరదలు, తుఫాను వచ్చాయి, ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. అక్కడుండే కోస్తా ప్రాంత సోదరులను అభినందిస్తున్నాను. వరదలకు, తుఫానుకు గురైన వాటిలో నెల్లూరు మొదలైన ప్రాంతాలు కూడా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ అడ్మినిస్ట్రేషన్, ముఖ్యమంత్రిగారు కూడా ఎంతో కష్టపడి తీసుకువచ్చారు. ఎంతోమంది చనిపోయారు. ఎంతో నష్టం జరిగింది. ఫ్లడ్స్‌కి సంబంధించిన రికార్డులు, రిలీఫ్ కమీషనర్ రికార్డులు మీ ముందు పెడతాను. 1983వ సంవత్సరంలో ఫ్లడ్స్ మీద మన రాష్ట్రంలో తయారుచేసిన రిపోర్టులు; కలెక్టరుతో పంపాము, జిల్లాపరిషత్‌లో తీర్మానం చేశాము. అధికారుల ద్వారా గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు పంపారు.

4.10 సా. దీనిలో 266 కోట్ల రూపాయల నష్టం జరిగింది. నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం ఇంకా లోపలకు వెళితే ఎంతో మంది చనిపోయారు. ఎన్నో ఇళ్లు కూలిపోయాయి. ఎన్నో పశువుల ప్రాణాలు పోయాయి. లక్షల ఎకరాలలో నష్టం జరిగింది. 1983వ సంవత్సరంలో రూ. 266 కోట్లు నష్టం జరిగితే దీనిలో రూ. 4 కోట్ల కంటే ఎక్కువ రిలీఫ్ ఇవ్వలేదు. కాబట్టి—వర్క్స్ ఎన్ని నడుస్తున్నాయి ఎన్ని పెండింగ్ ఉన్నాయి అన్నది షార్ట్‌గా చెబుతాను. పిసిగించను 1986లో మళ్లీ ఫ్లడ్స్ వచ్చాయి. దీనిలో ఖమ్మం, వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, విశాఖపట్నం, గుంటూరు, కృష్ణా, వెస్ట్‌గోదావరి,

ఈస్ట్‌గోదావరిలలో రూ 1226 కోట్ల నష్టం జరిగింది. దీనిలో తెలంగాణా ప్రాంతంలో రూ 570 కోట్ల నష్టం వచ్చింది. మేము తీర్మానంచేసి పంపించాము రిలీఫ్ కమీషర్‌గారు తయారుచేసిన డాక్యుమెంటు ఇది మీ ముందు ఉంచుతున్నాను. 1988కి వస్తే రూ. 245 కోట్ల ఎంట్లెర్ తెలంగాణా డిస్ట్రిక్ట్ – ఇంక ఎక్కడా లేదు. ఆదిలాబాదు, కరీంనగర్ - ఆర్మీ పిలిపించారు. బోట్స్, హెలికాప్టర్లు వచ్చాయి 15 జిల్లాలు వేస్తే వెళ్ల లేదు. ఖమ్మం మనుషులు పోలేదు కరీంనగర్ మొత్తం కట్ అయిపోయింది. ఇది 1988లో జరిగితే దాని మీద రూ. 10 కోట్ల ఇంతవరూ రిలీజ్ కాలేదు. మళ్లీ 1989లో మళ్లీ ఒక కమీషనర్‌గారి రిపోర్టు – దీనిలో రూ. 644 కోట్ల నష్టం నిజామాబాదు, కరీంనగర్, ఆదిలాబాదు, వెస్ట్‌గోదావరి, కృష్ణా జిల్లాలున్నాయి. ఈ రకంగా దాదాపు రూ. 2 వేల కోట్లన్నెన తెలంగాణాలో 1983లో 86లో 88లో 89లో మేము పదేపదే ఈ ఫోరమ్ మీద ఇంతమందిమి చెబుతుంటే, బాధపడుతుంటే జిల్లాపరిషత్తు సమావేశంలో తీర్మానం పాస్‌చేసుకుని ముఖ్యమంత్రిగారికి ఒక మెమోరాండం కూడా ఇచ్చాము. మీరు ఈ ఫ్లడ్ డ్యామేజెస్ ఎట్లా పూడుస్తారు? తెగిపోయిన కుంటలు ఎలా పూడుస్తారు? పంచాయతీరాజ్ రోడ్స్ అన్ని డ్యామేజ్ అయ్యాయి. వాటర్ స్కీమ్ సప్లయిస్ డ్యామేజ్ అయ్యాయి. ఆర్ అండ్ బి రోడ్స్ డ్యామేజ్ అయ్యి, వెల్త్ జనరేటింగ్ రిసోర్సెస్ సిస్టం మొత్తం డ్యామేజయ్యి వేల కొద్దీ కోట్ల రూపాయలు నష్టం జరిగింది. మీరు ప్లాన్‌లో నాన్ ప్లాన్‌లో ఒక్కరూపాయి ఇవ్వరు. ఏళ్ల తరబడి వాటిని పూడ్చుకుండా మిగిలిస్తే ఈ అన్యాయాన్ని ఎట్లా ఓర్చుకోవాలి. వెల్త్ ఎట్లా జనరేట్ అవుతుంది? ఎక్కడ డ్యామేజ్ జరిగిందో వాటిని అన్నిటినే దృష్టిలో పెట్టుకుని న్యాయం చేయాలని కోరుతున్నాను. ఏదో ఒక ప్రాంతానికి ప్రాముఖ్యం ఇచ్చి ఇంకో ప్రాంతంలో జరిగిన దానికి, ఏళ్లతరబడి బాధపడుతుంటే, మీరు పేద ప్రజానీకం బాధలు అర్థంచేసుకోవాలని మనవి చేస్తున్నాను.

ఎలక్ట్రిసిటీ విషయంలో చాలా మంది మిత్రులు చెప్పారు. దాదాపు 5, 6 లక్షల అగ్రికల్చర్ సర్వీసు కనక్షన్లు ఇవ్వవలసిన అవసరం ఉంది. 220 కె.వి. లైన్లు కావాలి. ఎన్నో ట్రాన్స్‌ఫార్మర్స్ కావాలి. పెద్దవీ లేవు, చిన్నవీ లేవు. ఎవరు చేసారని చెప్పి ఏ ప్రభుత్వాన్నో పేరుపెట్టి అనడంలేదు. ఎంతో ఘోరం చేసారు. గత 5,6 సంవత్సరాల నుంచీ ఒక ప్రక్క ఆగ్రో సర్వీస్ కనక్షన్లు లేవూ అంటూనే ఇల్లీగల్‌గా అగ్రికల్చరల్ కనక్షన్లు తీసుకున్నవి చెప్పలేదు. ఈ మధ్య నేను చూసాను. ఎంతమందయితే ఇల్లీగల్ సర్వీస్ కనక్షన్లు

తీసుకున్నారో వాటిని ప్రభుత్వం లీగల్‌ఫైజ్ చేస్తున్నాము అన్నారు. ఒక ప్రాంతంలో 50, 60 వేలు ఇల్లీగల్ కనక్షన్లు తేలితే ఇంకో ప్రాంతంలో 5, 6 వేలు తేలాయి. ఇల్లీగల్ కనక్షన్లు లీగల్‌ఫైజ్‌చేసే దానిలో కూడా అన్యాయం ఓరిగింది. తెలంగాణా ప్రాంతంలో 5, 6 వేల ఇల్లీగల్ కనక్షన్లు రాటిఫికేషన్ వస్తే ఇతర ప్రాంతాలలో చదువుకున్న వాళ్ళూ, విద్యావేత్తలూ, బుద్ధిమంతులూ, డైనమిక్ పీపుల్‌గా 50, 60 వేలల కనక్షన్లు లీగల్‌ఫైజ్ చేసారు. ఈ రకంగా సర్వీస్ కనక్షన్లు లేవని గతే 5,6 సంవత్సరాల నుంచి చెప్పకుంటూ వస్తున్నాను. ఈ సర్వీసు కనక్షన్లు ఎలా వచ్చాయి? గవర్నమెంటు ఏమీ చేస్తున్నట్లేదా? నిద్రపోతున్నారా? 50, 60 వేల కనక్షన్లు ఒక్క రోజులో రావు. చెప్పేది ఒకటి చేసేది ఒకటి చూపించేది ఒకటి. దొడ్డిదారిని రవాదారి చేస్తున్నాము. ఈ రకంగా భవిష్యత్తులో జరగకుండా చూడాలని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

చక్కెర ఫ్యాక్టరీ ఒక్కటయినా పెట్టారా? సహకార రంగంలో ఒకటి పెట్టించారు ఎన్.టి. రామారావుగారు ఎనౌన్సుచేసారు. దానికి షేర్ క్యాపిటల్ ఇవ్వలేదు. వాటర్ ఇవ్వలేదు. చాలా వివిత్రమయిన విషయం. ప్రజలను నమ్మించడానికి ప్రభుత్వం ఏది కూడా చెప్పవచ్చు. కానీ ఇక్కడ కూర్చుండే ఎం.ఎల్.ఏలకూ ఆడ్మినిస్ట్రేటర్సుకూ, మంత్రులకూ తెలియదా? ఒక షుగర్ ఫ్యాక్టరీ కావాలంటే దానికి వాటర్ ఇవ్వాలి. వాటర్ ఇవ్వాలంటే ప్రాజెక్టు వాళ్లకు చూపించి దాదాపు 11 నెలలకు సరిపోయేలా కాలువలు మరమ్మత్తు చేయాలని ముందుగానే చెప్పాలి. దానికి సరిపోయే బాడీని కాన్‌స్టిట్యూట్‌చేసి, గవర్నమెంటు ఆడ్మినిస్ట్రేషన్‌నుపెట్టి చేయాలి. ఎనౌన్సుచేసి 4 సంవత్సరాలయింది. గవర్నమెంటు నుంచి షేర్‌క్యాపిటల్ రాలేదు. ఒక్కరూపాయి కూడా రాలేదు. ఇప్పటి వరకూ రూ. 10 కోట్లు షేర్‌క్యాపిటల్ ప్రజల నుంచి కలక్టు చేసాము. మెడికల్ కాలేజీ ఎనౌన్సుచేసారు. 4 సంవత్సరాలయింది. మెడికల్ కాలేజీకి కనీసం డబ్బుకూడా ఇవ్వలేదు. నో మెడికల్ కాలేజీ. ఆదిలాబాదులో ఇంకో కాలేజీ అన్నారు. నో కాలేజ్. కరీంనగర్‌లో పాలిటెక్నిక్ కాలేజీ అన్నారు. నో కాలేజ్. కరీంనగర్ జిల్లా పరిషత్తు సమావేశంలో అందరమూ కలసి అప్పటి ముఖ్యమంత్రిగారికి రిక్వెస్టుచేస్తే ఏమన్నారంటే ర్నెల్వేల్నెను లేదు, ల్యాండ్ అక్వయిర్‌చేసి సరిపోయే డబ్బు ఇస్తామూ అన్నారు. కమ్యూనికేషన్ డిఫికల్టీ ఉంది కాబట్టి రూ. 10 కోట్లు అయినా ఫర్వాలేదు, ల్యాండ్ అక్వయిర్‌చేసి తప్పకుండా సెంట్రల్ గవర్నమెంటకు పంపిస్తాము అంటే – దానికి ఎంత ఖర్చయినా ఫర్వాలేదని చెబితే మేము తీర్మానం చేసాము.

ముఖ్యమంత్రిగారి పేరు హెడ్‌లైన్సులో వచ్చింది 6,7 సంవత్సరాలయింది ల్యాండ్ అక్విజిషన్ కాదు కదా, ఆ సబ్జక్టు ఎత్తితే తీసివేస్తున్నారు. ప్రతి విషయం కూడా అలాగే ఉంది. డెవలప్‌మెంట్స్, ఇరిగేషన్ ..... ముఖ్య మంత్రిగారికి విద్య విషయంచెప్పే అర్హత నాకు లేకపోవచ్చు. వారు చాలా రోజుల నుంచే విద్యారంగంలో ఉన్నారు. వారు స్పెషలైజేషన్ విద్య. కాబట్టి 2,3 మాటలు వారి దృష్టికి తీసుకువస్తాను. ప్రాథమిక విద్యమీద రూ. 42 కోట్లు, సెకండరీ విద్యమీద 31 శాతం, ఉన్నత విద్యమీద 18 శాతం అన్నారు. సాంకేతిక విద్య, సంక్షేమ విద్యపై 9 శాతం అన్నారు. అన్ని విద్యలూ ఉన్నాయి కానీ వృత్తిపరమైన విద్యమీద ఎంత ఖర్చుపెట్టాలో చెప్పలేదు. స్వయం ఉపాధి చేయాలన్న కార్యక్రమం ప్రభుత్వానికి ఉంది. శిక్షణా, సాంకేతిక వ్యాపార వ్యయానికి సంబంధించి ప్రపంచంలోనే పాప్యులారిటీ ఉంది. దానిని యుటిలిటీ విద్య అంటారు. యుటిలిటీ ఎడ్యుకేషన్ అంటే మనం సిగ్గుపడతాము. ఇతర కంట్రీస్‌లో The crux of American educational system is the utility education. అని ఘంటాపథంగా వాళ్లు ఎడ్యుకేషనిస్టులూ, ఆడ్మినిస్ట్రేటర్లూ చెబుతున్నారు. ఇక్కడ వాళ్లు మోరల్స్, ఎథిక్స్, నీతిశాస్త్రాలు, వేదం, భాష చెబుతారు. Nothing doing. We want utility. మనంఇండివిడ్యుయల్‌గా ఉపయోగపడే విద్యపైన గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఎడ్యుకేషన్. మాడర్న్ ఎడ్యుకేషన్ అన్నాము. 10 శాతం స్కూల్స్‌లో విద్య ఇంతవరకూ ఇంప్లిమెంటుకాలేదు. 1986, 87లో ఎనౌన్సు చేసిన దానికి ఎక్స్‌పెరిమెంటల్ బేసిస్‌గా కొన్ని స్కూల్సులో ప్రవేశపెట్టినా అది ఎక్కడా ఇంప్లిమెంటు కాలేదు. ఇన్ని శాతాలు చెప్పారు. What is the amount allocated for utility Education? It is the utility of the individual, familty and the country. Today the education is not required for anybody else, it is required for the self and the country. I request the Hon'ble Chief Minister who has got lot of interest in the subject ఈ వృత్తిపరమయిన విద్యపైన ఎక్కువ ఖర్చుపెట్టండి. యుటిలిటీకి ఎక్కువ ఖర్చుపెట్టండి. స్వయం ఉపాధి పథకాలపైన ఎక్కువ ఖర్చుపెట్టండి. Unless you change the system of education, you cannot tackle the unemployment problem. The whole problem is with the education. You start with the education and then you tackle the unemployment problem.

4 — 19 (బెల్)

ప్రాథమిక విద్యవిషయం ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. I am a firm integrationist and I think I need not repeat it. People might mistake me when I talk about the regional problems. Because everybody is doing that, I am also doing it. ప్రాథమిక విద్యమీద మొత్తం 57 వేల స్కూల్సు అన్ని జిల్లాల్లో ఉండాలి. దాదాపు 12 వేలు మాత్రం తెలంగాణాలో ఉన్నాయి. 44299 ప్రాథమిక స్కూల్సు ఒక ప్రాంతంలో ఉంటే తెలంగాణాలో మొత్తం కలిపి 12882 స్కూల్సు ఉన్నాయి. మీరు ప్రాథమిక విద్య 100 శాతం ఇస్తామంటున్నారు. ఈ ఫిగర్స్ ఎక్కడి నుంచో తీసుకు రాలేదు. మీరిచ్చిన బుక్స్ నుంచే తీసుకున్నాను. కావాలంటే చూపిస్తాను. జూనియర్ కాలేజీల విషయం. తెలంగాణా ప్రాంతంలో 444 మండలాలున్నాయి. ప్రభుత్వ పాలసీ ప్రకారం 444 జూనియర్ కాలేజీలు పెట్టాలి. 174 మాత్రం పెట్టారు. సహకార కాలేజీలు. కమర్షియల్ కాలేజీలు, ప్రైవేటు కాలేజీలు పెట్టుకోమన్నాము. నేను అడుగుతున్నాను. 444 మండలాలలో మీరు జూనియర్ కాలేజీలు పెడతామనిచెప్పి ప్రభుత్వ పాలసీ డిక్లేర్‌చేసి ఒక ప్రాంతంలో పెట్టించి మరొక ప్రాంతంలో రద్దుచేస్తారా? ఇంకా 174 జూనియర్ కాలేజీల అవసరం ఈ మండలాలో ఉంది. అదే విధంగా డిగ్రీ కాలేజీలు 66 మాత్రం ఉన్నాయి. మొత్తం 300 డిగ్రీకాలేజీలు తెలంగాణా ప్రాంతంలో అవసరం ఉంటే 66 మాత్రం ఉన్నాయి. ఇంకా 82 చోట్ల డిగ్రీకాలేజీలు పెట్టవలసిన ఆవశ్యకత ఉంది. ప్రభుత్వ పాలసీ ప్రకారం ప్రతి మూడు మండలాలకు ఒక డిగ్రీకాలేజీ కావాలన్నప్పుడు ఇంకా 82 చోట్ల డిగ్రీకాలేజీలు తెలంగాణా ప్రాంతంలో అవసరం ఉందని మీ ద్వారా ముఖ్యమంత్రిగారికి మనవిచేస్తున్నాను. సాంకేతికరంగంలో చెప్పాలంటే చాలా అన్యాయం ఉంది. ఘోరంగా ఉంది.

4.20 సా. మంచినీటి విషయంకూడా మనవిచేస్తున్నాను.. వారికి కూడా బాగా అనుభవం ఉన్నది. ముఖ్యమంత్రిగారు వారి గ్రామంలో 20 సంవత్సరాల క్రింద మొదలు పెట్టిన స్కీము ఇంతవరకు పూర్తికాలేదని అన్నారు. నా అనుభవం కూడా అదే. తెలంగాణా ప్రాంతంలో మొదలుపెట్టిన మంచినీటి స్కీము 20 సంవత్సరాలు అయినా పూర్తికాలేదు. వారు గ్రామాలకు వెళ్లిచూస్తే తెలుస్తుంది. నాది అర్బన్నెడ్ నియోజకవర్గం. నా నియోజకవర్గంలో 43 గ్రామాలు 5 కిలోమీటర్ల లోపల ఉన్నాయి. 5 చోట్ల వాటర్ సప్లయి స్కీములు ఉన్నాయి. అ 5 పనిచేయడంలేదు.

కూడు, గుడ్డ, నీరు, అన్నము. వారు కూడు పెడుతున్నారో లేదో, గుడ్డ అఫ్ ఇస్తున్నారో, ఫుల్ ఇస్తున్నారో, క్వార్టర్ ఇస్తున్నారో ధోతి ఇస్తున్నారో తెలియదు. కనీసం నీటికొరకు అత్యవసరమయిన ప్రాధాన్యత యివ్వాలని మనవిచేస్తున్నాను. వచ్చేది ఎండాకాలం. మరి పార్లమెంట్ ఎలక్షన్స్‌కు పోతున్నారు. ప్రతి గ్రామంలో మంచినీటి సమస్య విషయంగా చాలా ప్రాబ్లెమ్స్ వస్తున్నాయి కాబట్టి అర్బన్ ఏరియా డెవలప్‌మెంట్స్ మీద కూడా ఒక మాట చెప్పాలి. మరొక్కసారి చెబుతున్నాను. ఇది ప్రాంతీయ విషయంకాదు. ఇది హైదరాబాద్ పట్టణము. రూ. 11 కోట్లు ఇచ్చామని బ్రహ్మాండంగా చెప్పారు. రూ. 11 కోట్లు ఏమి ఖర్మ 11 వేల కోట్లు కాపిటల్ ఇది. రూ. 11 వేల కోట్లు ఖర్చుపెడితే కూడా కానటువంటి క్యాపిటల్. దీని మీద ఒక్క నయాపైసాకూడా ఖర్చుపెట్టలేదు. దీనిని అభివృద్ధి చేయడానికి రూ. 3 వేల కోట్లు, 4 వేల కోట్లు, 5 వేల కోట్లు టు డే యు హేవ్ ఓపన్ ఇట్. వారే చెప్పారు. మా సోదరులు చెప్పారు. ఇక్కడ విద్య కానీ, వైద్యంకానీ, గృహవసతికానీ, అడ్మిషన్స్‌కానీ అందరికి ఓపన్ అప్ కావాలన్నారు. సుహృద్భావంతో ఓపన్ అప్‌చేశాము. కాబట్టి ఈ టౌన్‌ను అభివృద్ధిపరచడానికి వారు రూ. 3 వేల కోట్లు ఖర్చుపెట్టినా తక్కువే. కాబట్టి పట్టణాభివృద్ధి విషయంలో వారు అలా చేయవచ్చని సవినయంగా మనవిచేస్తున్నాను. మిగతా చాలా విషయాలు ఉన్నాయి. మరొక్కసారి మేము కోరేది విద్యావంతుల నిరుద్యోగ విషయంగా పోయిన ప్రభుత్వం – మరి ఏదో రోశయ్యగారు ఇక్కడే ఉన్నారు. ఒకసారి 25 కోట్లు అన్నారు. ఒకసారి 50 కోట్లు అన్నారు. ఒక రోజు ముఖ్యమంత్రిగారు ఉత్సాహంతో రూ. 100 కోట్లు అన్నారు. నేను చాలా సంతోషించాను. ఎందుకంటే ఇంతకంటే విప్లవాత్మకమైన, ఇంతకంటే ప్రయోజనాత్మకమైన కార్యక్రమం ఇంకొకటి లేదు. విద్యావంతులైన నిరుద్యోగుల కొరకు ఉపాధికల్పన చేయడానికి వారిని పర్మనెంట్‌గా సెటిల్ చేయడానికి రూ. 100 కోట్లు ఇస్తే దాని ద్వారా ఇంకా రూ. 7, 8 వందల కోట్లు జనరేట్ అయితే ఎంతో అభివృద్ధివస్తుందని ఆశపడ్డాను. కానీ ఆ స్కీము ఎక్కడ ఉన్నదో, ఎవ్వరికి ఉపయోగపడుతున్నదో ఇంతవరకు బయటకురాలేదు. మరి ఏదో 'కోర్ గ్రూప్' అంటున్నారు. ఆ కోర్ గ్రూప్ ఏమిటి? ఆ స్కీము ఎక్కడ ఉన్నది? ముఖ్యమంత్రిగారితో మనవిచేస్తున్నాను. ఇది చాలా ముఖ్యమైన విషయం. తల్లిదండ్రుల శ్రమశక్తిమీద వేల గంటలు శ్రమతోటి చదువుకున్న 30 లక్షల మంది నిరుద్యోగులు మార్కెట్‌లో తిరుగుతున్న వారి కొరకు ఏమయినా

పర్మనెంట్ స్కీమ్ ఆచరణలో పెట్టాలి. మరి ఎక్స్‌ఛర్‌తో ఏదో ఒక స్కీము తయారుచేయాలి. దానిమీద రూ. 100 కోట్లు కేటాయించి బ్యాంకుల ద్వారా కానీ, ఇతర సంస్థల ద్వారా కానీ రూ. 5, 6 వందల కోట్లు రూపాయలు కన్సాలిడేటెడ్ ఫండ్ అని, రివాల్వింగ్ ఫండ్ అని పెట్టి వాటి ద్వారా పర్మనెంట్ ఉపాధికల్పన చేయాలని కోరుతూ ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఇంకా చాలా విషయాలు ఉన్నాయి. మీరు సమయం యివ్వ లేదు. మేము 10 మంది గ్రూప్ ఉంటే, అందరి కంటే తుదకి 10 నిముషాలే సమయం ఇచ్చి మలకనగా చూస్తున్నారు. ముఖ్యమంత్రిగారికి కూడా చెబుతున్నాను. వచ్చే మీటింగ్‌లో ఇలాగే చేస్తే సెషన్స్ బాయకాట్ చేస్తాము.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- ఆ విధంగా ఫీల్‌కావద్దు. లోగడ నుంచీ వచ్చిన ప్రోసీజర్‌ను ఫాలోఅవుతున్నాము. దానిని ఏమన్నా సవరణ చేసుకుందామంటే చేసుకోవచ్చు.

Sri V. Jagapathi Rao:- Next time we will boycot the Session. We would not represent till it is completed. What is that. Though we are ten Members you did not give the time at all. You give time for others. We are given the time in the last. We are ill-treated here.

Mr. Dy. Speaker:- No. Please do not feel like that.

Sri V. Jagapathi Rao:- There was a procedure. You ask. There were so many independent Members in the Opposition. They were being given half of the time. I quote it is also the tradition of the House all the time. It is not followed. We are ten Members. We are participating in the deliberations. We are trying to project the people's problems. We want to discuss the problems of the people.

Mr. Dy. Speaker:- We try to review the matter at the appropriate time.

Sri V. Jagapathi Rao:- I thank you very much for the opportunity that you have given to me.

Mr. Dy. Speaker:- Now, the Hon'ble Chief Minister will reply.

శ్రీ ఎన్. జనార్దన్‌రెడ్డి:– అధ్యక్షా, మన గవర్నరుగారు ఎంతో జాగ్రత్తతో మన రాష్ట్ర పరిస్థితిని ప్రతిబింభించే రీతిలో సభకు సమర్పించిన నివేదికను, వారికి కృతజ్ఞతలు తెలిపే మోషన్‌ను బలపరచిన మిత్రులు ఆ విషయమై చర్చకు వచ్చినప్పుడు ఇటు వైపు, అటు వైపు చేసిన ఉపన్యాసములను చాలా సేపు సభలో కూర్చుని విన్నాను. బహుశ ఏ ముఖ్యమంత్రి సభలో ఇంత సెపు కూర్చొని – నాకు దీని వల్ల ప్రయోజనం వుంటుందని, ప్రభుత్వానికి స్రయోజనం వుంటుంచనే ఉద్దేశ్యంతో ఈ సలహాలు తీసుకురటే మరి కొంచము మెరుగు చేయవచ్చనే భావనతో కూర్చున్నాను తప్ప వేరొక విధంగా కాదు. కానీ నిరుత్సాహపడ్డాను. ప్రతి పక్షంలో కూర్చున్న కొంత మంది సలహాలు ఇచ్చారు. నేను కాదనలేదు. ప్రతిపక్షం . అనేది విమర్శించడం చాలా అవసరం. అది మాకు చాలా ఉపయోగపడుతుంది. కానీ విమర్శకోసం విమర్శించినప్పుడు చాలా బాధకలుగుతుంది. అతి పెద్దదయి నటువంటి ప్రధాన ప్రతిపక్ష ఉపనాయకుడు ఇంజనీర్ అయినా తెలుగుదేశం అడ్వకేట్‌గా మాట్లాడినారే కానీ ఈ సభలో ఒక పార్టీ ఉపనాయకుడిగా నాకు ఏదయినా సలహాలు ఇస్తారని ఆశించిన నాకు నిరాశకలిగింది. ఆ ప్రక్క చంద్రబాబునాయుడు, ఈ ప్రక్క రఘుమారెడ్డి ఇద్దరు వెనక కూర్చుని తోమ, తోమ అంటే ఎలా. నేను ఎందుకు మనవిచేస్తున్నాను అంటే ఈ సభ ప్రారంభం కాగానే ఆరోజున రామారావుగారు ఈ సభను కొద్ది రోజులే పెడుతున్నారని నిరసన వ్యక్తంచేశారు. నా దగ్గర కూడా అన్నారు. కొద్ది రోజులే పెట్టినా ఆయనకు ఎక్కువ సమయం ఇవ్వాలనుకున్నాను. కానీ ఆ రోజు వెళ్లిన నాయకుడు ఈరోజు వరకు అంతు లేరు. ఈ సభకు వారు వస్తారేమో, ఏమయినా సలహాలు చెబుతారేమో, 7 సంవత్సరాలు పరిపాలన సాగించిన నాయకుడుగా ఏమయినా సలహాలు చెబితే విని నేర్చుకుందామని అనుకున్నాను. ఈ కొద్ది రోజులలో వారికి ఎంత సమయం కావాలన్నా ఇవ్వడానికి సిద్ధపడ్డాను. కానీ వారు లేరు. వారి తరువాత ఉప నాయకుడు విద్యాధరరావుగారు మాట్లాడుతూ ఒకటి అన్నారు. గత సంవత్సరం యొక్క గవర్నర్‌గారి ప్రసంగం ఈ సంవత్సరం గవర్నర్‌గారి ప్రసంగం చూపించి ఇది ఆ నాయకుడి ఉపన్యాసం. ఆ ముఖ్యమంత్రి దానికి, ఈ ముఖ్యమంత్రి దానికి పొంతన లేదు. ఇది వ్యక్తుల యొక్క పార్టీ అన్నారు. మహానుభావా నువ్వుకూడా ఈ పార్టీనుంచి పోయిన వాడివే. మాది వ్యక్తుల పార్టీయే. మీది వ్యక్తి పార్టీ అది మరచిపోవద్దు. ఏ పార్టీ అయినా–

(Interruptions)

Let me have my say. I never disturbed any one including my members. Do not get perturbed when we speak the turth.ఈ సభలో నిజం మాట్లడడానికి ప్రయత్నం చేద్దాము. భుజాలు తడుముకోడానికి ప్రయత్నం చేయవద్దు. నిజమే. మాది ప్రజా స్వామ్యం కలిగిన పార్టీ కాబట్టి ఒక ముఖ్యమంత్రిని కాదని, ఇంకో నాయకుడిని కాదని, మరో నాయకుడిని పెట్టుకోగలిగాము. మీ నాయకుడిని మార్చు శక్తి లేదే.

(కాంగ్రెస్ పార్టీనుండి బల్లలు చరిచారు)

Can you think of changing your leader?

Sri K. Vidyadhara Rao:- We did not find the necessity of changing our leader.

Mr. Dy. Speaker:- Leave it there. No controversy. Let us enjoy. Let us take it sportively. Raghurama Reddygaru, take it sportively. When the Leader of the House is on his legs take it sportively.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- ముఖ్యమంత్రిగారు విన్నట్లయితే ఒకమాట చెబుతాను. ఢిల్లీలోవున్న వారి నాయకుడిని మార్చే శక్తి వారికివున్నదా? రాజీవ్‌గాంధీని రీప్లేస్ చేసే శక్తివున్నదా?

Mr. Dy. Speaker:- Raghuma Reddy Garu, take it sportively. When the Leader is on his legs take it sportively.

శ్రీ ఎన్. జనార్థనరెడ్డి:- ఢిల్లీలోవున్న మా నాయకుడిని గురించికూడా విమర్శించుకునేది మా పార్టీలో కద్దు. కానీ అది మీకు లేదే మహానుభావా. మీరు ***.

(వప్పట్లు)

*** Expunged as ordered by the Chair.

శ్రీ కె. విద్యాధరరావు:– పాయింట్ ఆఫ్ ఆర్డర్–

శ్రీ ఎన్. జనార్థనరెడ్డి:– నేను పార్టీలో *** వున్నారన్నాను కానీ, మిమ్ములను అనలేదే?

(అంతరాయం)

శ్రీ కె. విద్యాధరరావు:– ముఖ్యమంత్రిగారు వివరణ చేసుకోవాలి..

(Interruptions)

Sri K. Vidyadhara Rao:- Sir, when you have permitted me we have to say. I hope the Chief Minister knows the meaning of the words ***. In a House.....

(Interruptions)

Mr. Dy. Speaker:- Let us hear.

Sri K. Vidyadhara Rao:- We are people's representatives sitting in the House with equal rights and authority as that of the Chief Minister. He has no business in insulting a Member as a ***. I request you to give a ruling on it. I request the Chief Minister also, in keeping with the healthy traditions of the House, to upkeep the standard of the House and withdraw the statement about the ***. No. He could not speak like that.

Mr. Dy. Speaker:- Vidyadhara Rao garu, leave it there.

(At this juncture, almost all the T.D.P. Members were on their feet.)

Sri K. Vidyadhara Rao:- No, Sir. He has to apologise. He has to withdraw those words. If he has got any decency he has to withdraw those words. He has charged us as ***. He has to withdraw those words.

*** Expunged as ordered by the Chair.

Sri P. Nageswara Rao:- Sir,.....

Mr. Dy. Speaker:- I will hear you.

Sri K. Vidyadhara Rao:- He lacks decency. He has to withdraw those words.

Sri N. Janardhan Reddy:- Let me answer.

Sri K. Vidyadhara Rao:- What is that he can answer? He has to apologise.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్ష, హౌస్ డిజార్డర్‌లోవున్నప్పుడు ఆర్డర్‌లో పెట్టవలసిన బాధ్యత మీకు ఉంది. ఈ హౌస్‌యొక్క మర్యాద కాపాడవలసిన బాధ్యత మన అందరిమీద ఉంది. టేస్ట్‌లెస్ వర్డ్స్ మాట్లాడడం ఎందుకైనా మంచిది. Tasteless words some times create some problems. I request the Chief Minister to withdraw the words in the larger interested and the healthy traditions of the House.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:- నాగేశ్వరరావుగారు చెప్పినట్లు నేను విత్‌డ్రా చేసుకోడానికి అభ్యంతరం లేదు.

Sri P. Nageswara Rao:- I agree. Any utterances from either side can be withdrawn.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:- రాజీవ్‌గాంధీ మీద రఘుమారెడ్డిగారు అన్నది ఢిల్లీలో మీ నాయకుడు అన్నది విత్‌డ్రా చేయమనండి. నేను విత్‌డ్రా చేస్తున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:- ఎవరిని ఎవరు హర్ట్ చేసుకోవడం మంచిది కాదు. నేను చేఫ్‌మినిస్టర్‌గారు ఆ విధంగా అంటారని భావించలేదు. In the larger interests of the House I request the Hon'ble Chief Minister. ఈ వర్డ్ విత్‌డ్రా చేసుకోండి. Automatically tensions will ease.

శ్రీ ఎన్. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్ష, జరిగిన సందర్భం ఒకసారి రికార్డ్ చూడమనండి. రాజీవ్‌గాంధీగారి గురించి రఘుమారెడ్డిగారు

మాట్లాడిన తరువాతనే నేను మాట్లాడడం జరిగింది. మీరు పరిశీలించి రెండూ తెలుసుకోండి. నేను విత్‌డ్రా చేసుకుంటాను.

Sri K. Vidyadhara Rao:- I seek a point of clarification. You adjourn the House and verify the records. రఘుమారెడ్డిగారు ఏదైనా అన్‌పార్లమెంటరీ వర్డ్ అనివుంటే రికార్డ్ విరిపైచేసి అందులోవుంటే వారు అపాలజీ చెప్పడానికి కాదనము. లీడర్ ఆఫ్ దిహౌస్ వారు మాట్లాడినదానికి ఆయన అపాలజీ చెప్పాలని కోరుతున్నాను. రఘుమారెడ్డిగారు అన్‌పార్లమెంటరీ వర్డ్ మాట్లాడితే వారు తప్పకుండా అపాలజీ చెబుతారు. He is prepared to apologise. For what the Chief Minister has said, is he prepared to apologise?

Mr. Dy. Speaker:- Let the House come to the order please. I request you all to resume your seats and co-operate with me. విద్యాధరరావుగారు పాయింట్ చేశారు. దానిమీద నాగేశ్వరరావుగారు పద్ధతి సజెస్ట్ చేశారు. దానిని చీఫ్ మినిస్టర్‌గారు యాక్సెప్ట్ చేశారు. రఘుమారెడ్డిగారు అన్నదాంట్లో అన్ పార్లమెంటరీ వర్డ్ ఉంటే రికార్డ్‌నుంచి రిమూవ్ చేస్తాము. ఇది ఒక పద్ధతి. అలాకాకుండా తనమాటను రికార్డ్‌నుంచి తొలగించాలని కాక వారే రిమూవ్ చేసేది రెండవ పద్ధతి. ఈ విధంగా చేస్తే బాగుంటుంది. ముఖ్యమంత్రిగారి మీద అపాలజీ అని ప్రెస్ చేయవద్దు.

శ్రీ కె. విద్యాధరరావు:- రఘుమారెడ్డిగారు అన్నది ఏమిటంటే రాజీవ్ గాంధీగారిని రేప్లస్ చేయగలరా అని. రాజీవ్‌గాంధీగారిని అవమానపరిచే విధంగా అనలేదు. రఘుమారెడ్డిగారు రాజీవ్‌గాంధీగారిని ఒక్కమాటకూడా అనలేదు. ఇకపోతే లీడర్ ఆప ది హౌస్ *** అనడం హౌస్‌యొక్క హుందాకు తగినది కాదని వారు తెలుసుకోవాలి. ప్రతిపక్షాలను అవమానపరచడం సభ్యత కాదు. వారు క్షమాపణ చెప్పాలి.

*** Expunged as ordered by the Chair.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు కోరినవిధంగా ఈ హౌస్ వర్క్ చేయాలంటే అది సబబు కాదు· ముఖ్యమంత్రిగారు అడిగితే రఘుమారెడ్డి గారు అడిగిన దానికి చెప్పాను అన్నారు· నాగేశ్వరరావుగారు సజెస్ట్ చేశారు కాబట్టి దానికి వారు విత్‌డ్రా చేసుకుంటానని అన్నారు· దీనిని గురించి ప్రెస్ చేయడం సబబు కాదని నేను అనుకుంటున్నాను·

శ్రీ కె· విద్యాధరరావు:- ప్రతిపక్షాలను అవమానపరచడం మంచిది కాదు· వారు క్షమాపణ చెప్పాలి·

Mr. Dy. Speaker:- Inspite of P. Nageswara Rao's suggestions. సభ జరగకుండా అడ్డుకోవాలని అనుకుంటే మేము ఏమీ చేయలేము· నాగేశ్వరరావుగారు పద్ధతి సజెస్ట్ చేశారు· దానిప్రకారం మనం ఫాలో అవుదాము· I hope you all agree with me.

శ్రీ కె· విద్యాధరరావు:- అధ్యక్షా, మమ్మలను ముఖ్యమంత్రిగారు అవమానపరిచే విధంగా మాట్లాడిన దానికి ···*** అనేమాట వారు ఉపయోగించారా, లేదా, వారినే అడగండి·

Mr. Dy. Speaker:- We cannot help it. That is a different issue. అమాట అన్నారని వారే ఒప్పుకున్నారు· Are you not prepared to follow the agenda?

Sri K. Vidyadhara Rao:- He has to apologise. He cannot insult the House. *** అని శాసన సభలో అంటే మేము ఊరుకోవాలా? He must apologise. He cannot insult the House.

(Interruptions)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- విద్యాధరరావుగారు, దయచేసి రూలు 308 చూడండి· అన్‌పార్లమెంటరీ గాని అన్‌డిగ్నిఫైడ్ గాని యిండిసెంటు మాట గాని వాడినప్పుడు వారు విత్‌డ్రా చేసుకోవాలి· లేకపోతే ఎక్స్‌పంజ్ చేయాలనివుంది· అంతవరకు జరిగిపోయింది· లేదు యీసభను నడవనీయమంటే యీసభ

*** Expunged as ordered by the Chair.

కేవలం మీ మీదనే ఆధారపడివుంటుంది అనుకోబోకండి. మీ ఒక్క పార్టీ సొత్తు కాదు యీసభ. అందరు మెంబర్సుకు సమాన హక్కువుంది.

Sri K. Vidyadhara Rao:- Sir, the dignity of the House is involved. The Leader of the House cannot insult the House. He cannot insult all the members of our Party. Tomorrow, he will insult others. Are we here ...

(Interruptions)

మిష్టర్ డెప్యూటీ స్పీకరు:- *** అనే మాట వాడారు. ఆ మాట రికార్డులోకి పోదు. వారు విత్‌డ్రా చేసుకున్నారు. రికార్డులోకి పోదు అంటే మీకు బాధ ఏమిటి? Don't take it so seriously. Do not take it so rigidly.

(Interruptions)

మీ రెమార్క్స్ ఏమీ ఎఫెక్టుకాలేదు. అనవసరంగా యీ హౌస్ బిజినెస్‌ను అడ్డుకోవాలంటే, అది వేరే సంగతి. ఆ మాట వారు విత్‌డ్రా చేసుకున్నారు గదా.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అసలు అనవచ్చా?

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- అట్లా అనకూడదు గాబట్టి వారు విత్‌డ్రా చేసుకున్నారు. అనవచ్చు అంటే విత్‌డ్రా చేసుకోవడం ఎందుకు? అనకూడదు గాబట్టి విత్‌డ్రా చేసుకున్నారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- వారు క్షమాపణ చెప్పుకోవాలి.

Mr. Deputy Speaker:- Is there any Rule? Please show me some Rule where we can demand apology? My power is only to expunge....

(Interruptions)

All these things will not go into records. I request all of you to resume your seats.

(ఇంటరప్షన్స్)

*** Expunged as ordered by the Chair.

శ్రీ ఎ. సుభాస్‌చంద్రబోసు:- అధ్యక్షా,....

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- బోసుగారు, ఇంకా ఫర్దర్‌గా డిస్కషనును ప్రొలాంగ్ చేయవద్దు. ముఖ్యమంత్రిగారు సభిషియంట్‌గా దానిని క్లారిఫై చేశారు.

Sri M. Raghuma Reddy:- Sir, you adjourn the House and then అపోజిషన్ లీడర్సును మీ ఛాంబర్స్‌లోకి పిలిచి మాట్లాడండి. Let us discuss there.

శ్రీ ఎ. సుభాస్‌చంద్రబోసు:- అధ్యక్షా,.... Point of order.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- బోసుగారు, ఫర్దర్‌గా యింటర్‌ఫియరెను, అక్కరలేదు. దయచేసి కూర్చోండి.

Sri A. Subhashchandra Bose:- Mr. Dy. Speaker, Sir. There is clear cut rules and rulings. A person who cannot defend himself in this House, he cannot be called by name here. They are naming Sri Rajiv Gandhi by name. That should not be permitted. There is clear cut ruling.

Mr. Dy. Speaker:- Yes. Please resume your seat.

(Interruptions)

శ్రీ కె. విద్యాధరరావు:-లేనిపోని అనుమానాలు ఎందుకు? ఈ హౌస్‌ను ఎడ్జర్న్‌చేసి టేప్ వినిపించండి, సరిపోతుంది.

శ్రీ యం. రఘుమారెడ్డి:- అధ్యక్షా,....

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- రఘుమారెడ్డిగారు, మీ స్పీచ్‌ను ఆటోమేటిక్‌గా నేను కర్బ్‌చేయడంలేదు, రిమూవ్ చేయడంలేదు. అది, ఏదైనా విని అన్‌పార్లమెంటరీగా ఉంటేనే అప్పుడు మాత్రం తప్ప నేను ఆటోమేటిక్‌గా దానిని తీసివేయడంలేదు. వింటాను.

శ్రీ పి. వెంకటరావు:- అధ్యక్షా, ఇప్పుడు జరిగిన దానికి ఒక అయిదు నిముషాలు వెనక్కు వెళ్లమని అడుగుతున్నాను అపోజిషను పార్టీ లీడర్సును. జగపతిరావుగారు మాట్లాడిన తర్వాత సభానాయకులు మాట్లాడుతూ -- మొత్తం సభలో సరదాగా, వ్యాపేగా మాట్లాడుతూ -- గౌరవ సభ్యులు చేసిన హాస్యానికి బదులు చెప్పాలనే కాన్సెప్ట్‌తో జోక్స్ మొదలుపెట్టారు.

(ఇంటరప్షన్స్)

Kindly bear with me. I am also a Member here... Several other persons are looking at us....

(Interruptions)

ఆయన జోక్స్‌తో మాట్లాడుతూ, సరదాగా మాట్లాడుతూ, మొత్తం సభను, మెంబర్స్‌ను ఆకట్టుకొని తనయొక్క భావాలను చెప్పడానికి – సభా నాయకులు – ప్రయత్నం చేస్తున్నారు. అందరు హ్యాపీ మూడ్‌లో దానిని రిసీవ్ చేసుకుంటున్నారు. తరువాత యీ సంఘటన జరిగింది. వారు చెప్పారు – అందులో వున్న రికార్డునుబట్టి మీరు చేయండి అని చెప్పారు. తరువాత వువ్వాడ నాగేశ్వరరావు గారు చెప్పారు. ఇంకా, తరువాత గలాభా చేసుకొని మాట్లాడడం ఎందుకో అర్థం కావడం లేదు. How long we can continue like this?

(Interruptions)

శ్రీ యం. రఘుమారెడ్డి:– ఏదైనా మాట్లాడితే. సరిపోతుందా? తరువాత ఎక్స్‌పంజ్ చేస్తామంటే సరిపోదు.

Mr. Deputy Speaker:- Mr. Vidyasagar, what is your view?

శ్రీ సిపాచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, ఏ సందర్భములో ఆ పదాన్ని ఉపయోగించినా, నేను విన్నంత వరకు రాజీవ్ గాంధీ గారి పేరు తీస్తే తప్పు లేదు – ఎక్యూజ్ చేస్తే తప్ప – రఘుమారెడ్డిగారు కేవలం వారి పేరు మాత్రము మెన్షన్ చేయడం జరిగింది గాని ఎలాంటి ఎక్యూజేషను చేయ లేదు. జోకులర్‌గా పాలడుగు వెంకటరావు గారు అన్నట్లుగా ముఖ్య మంత్రిగారు యీజీగా తీసుకొని ఆ పదం అన్నా *** అనేది – వెట్టిచాకిరి నుండి అందరు విముక్తి కావాలని ఎన్నో పోరాటాలు చేస్తున్నారు, చట్టాలు చేస్తున్నారు. వెట్టిచాకిరి అనే దానిని జోకులర్‌గా తీసుకోవాలనేది నేను యీ కాంటెక్స్ట్‌లో వూహించడం లేదు. ఆ పదానికి గౌరవం యివ్వాలి. దానిని రెఫర్ చేసి వారిని కించపరచడం, రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఆ పదాన్ని వుప యోగించడం మంచిది కాదంటున్నాను.

(ఇంటరప్షన్స్)

*** Expunged as ordered by the Chair.

అయ్యా, సోదరులు ఏదో చాలా అంటున్నారు. ఢిల్లీలో ఇందిరా గాంధీ గారు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలో, యిందులో మేరు ఒక్కడు కూడ మగవాడు లేడని ధైర్యంగా అంటే ఒక్కడు కూడ కుయ్యమన లేదండి. ఒక్కరు మాట్లాడ లేదు. ఇవి అన్ని వస్తూ వుంటాయి. ఇవాళ మా పార్టీలో వస్తూ వుండవచ్చు, మీ పార్టీలో వస్తూ వుండవచ్చు, వేరే పార్టీలో రావచ్చు. But, you are the Leader of the House and why do you refer to *** It is quite unbecoming....కాబట్టి దీనిలో ఎవరు అపాలోజి చెప్పవలసిన అవసరం లేకుండా – దయచేసి, ముఖ్య మంత్రిగారు ఉపసంహరించుకుంటామన్నారు, ఉపసంహరించుకోండి. దానిని రిపీట్ చేయకండి. Let us go to the rext business.

4.50 సా. శ్రీ సి. నర్సిరెడ్డి:– అధ్యక్షా, ఇటువంటి సమయాలలో మనమంతా ఈ గౌరవ సభలో మాట్లాడుతూ ఉన్నప్పుడు కొన్నిసార్లు ఉద్దేశపూర్వకంగా అంటాము, కొన్నిసార్లు నోరు జారుతుంది, రకరకాలుగా ఇటువంటి పరిస్థితులు ఏర్పడతాయి. మొన్న శ్రీ రఘుమారెడ్డిగారు ఏమన్నారో ఎవరూ అక్షేపణ చెప్పలేదు. ముఖ్యమంత్రిగారు ఈ సందర్భంలో ఫలోక్తిగా అన్నారా లేకపోతే ఉద్దేశపూర్వకంగా అన్నారా అనేది మాకన్నా వారికే బాగా తెలుసు, ఎందుకు అన్నారో చెప్పడం అనవసరం అనుకుంటాను. కాని దీనికి ఎక్కడో ఒకచోట మనం ఫుల్‌స్టాప్ పెట్టకతప్పదు. దీనిని ఆధారంగా చేసుకొని పెద్ద గొడవ చేస్తే మన సభా సాంప్రదాయానికి మంచిది కాదేమో. వారు విత్‌డ్రా చేసుకున్నారు. విత్‌డ్రాయల్, అంటే అది మోర్ ఆర్ లెస్ అపాలజీ చెప్పినట్లుగానే ఉంటుంది. అందుకని అది ఇంతటితో ముగించి సభను ముందుకు సాగనిస్తే బాగుంటుందని తమతో నేను మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అధ్యక్షా.....

(కాంగ్రెస్ పార్టీ సభ్యులనుంచి ఇంటర్‌ప్షన్స్)

డిప్యూటీ స్పీకర్:– మీరంతా దయచేసి కూర్చోవాలి వారు ఏదో చెప్పడానికి ప్రయత్నంచేస్తే వారికి నేను పర్మిషను ఇచ్చాను, దయచేసి కూర్చోండి. ఇటునుండి శ్రీ అంజాగి సుభాష్ చంద్రబోసుగారు అడిగితే పర్మిషను ఇచ్చాను. అటునుంచి ఆయన అడిగితే వారికి పర్మిషను ఇచ్చాను. అందుచేత దయచేసి కూర్చోండి

డాక్టర్ వి. శివరామ కృష్ణారావు:– అధ్యక్షా, పాయింటు ఆఫ్ ఆర్డర్. Hon. Chief Minister has come forward to

*** Expunged as ordered by the Chair.

withdraw the words. So many floor leaders have given their opinion. You are asking the opinion of Mr. Chandrababu Naidu. Under what Rule you have given permission? Under what capacity.....

(Interruptions)

Mr. Deputy Speaker:- He is an M.L.A..... Why you are charged with so much emotion? Let us hear what he says.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులనుంచి ఇంటర్ప్షన్స్)

మిగిలిన ఫ్లోర్ లీడర్స్ యొక్క ఒపినియన్‌తో అయన ఏకీభవించ బోతున్నా డేమో, అయన చెప్పకముందే మీరు అబ్జక్షను చేస్తే ఎలాగ? Let us hear what he says.

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:- అధ్యక్షా·····

(కాంగ్రెస్ పార్టీ సభ్యులనుంచి ఇంటర్ప్షన్స్)

Mr. Deputy Speaker:- I appeal to all Members to resume your seats.

డాక్టర్ ఎమ్·వి· మైసూరారెడ్డి:- అధ్యక్షా·····

మిస్టర్, డెప్యూటీ స్పీకర్:— చంద్రబాబు నాయుడుగారు రైట్‌గా చెబుతారో, రాంగ్‌గా చెబుతారో - ఆయన ఏమి చెబుతారో వినకుండానే మీరు అబ్జెక్ట్ చేస్తే ఎలాగ? దయచేసి కూర్చోండి·

(ఇంటర్ప్షన్స్)

శ్రీ పి· నాగేశ్వరరావు:- అధ్యక్షా, ఇటువంటి సందర్భాలలో మనం స్మూత్ రన్నింగ్ కోసం అనేక ప్రయత్నాలు చేస్తున్నాము· ఆ ప్రయత్నంలో మీకు తోడ్పాటు ఇవ్వదలచుకున్నాను· టీ కోసం రెండు నిముషములు బ్రేక్ ఇవ్వండి· Then, the House will be continued in a smooth and calm atmosphere. I request the Hon. Chair to adjourn the House for Tea-break.

శ్రీ పి· రామయ్య:- అధ్యక్షా, శ్రీ నాగేశ్వరరావుగారు చెప్పింది సమంజసంగా ఉంది· 4 నిముషములు టీ బ్రేక్ ఇవ్వండి· మీ ఛాంబరులో మాట్లాడుకుందాము, స్మూత్‌గా పోతుంది· ఇప్పుడు హౌసు ఎడ్జర్న్ చేయండి·

శ్రీ కె. ఎర్నన్నాయుడు:- అధ్యక్షా, మీరు కూడా ఈ సభలో సభ్యులుగా ఉన్నారు. ఈ హౌసులో ఇటువంటి సందర్భాలు ఎన్నో వచ్చాయి. నేను ఉదాహరణకు మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. చీఫ్ మినిష్టరుగారు ఏదో అన్నారని చెబుతున్నారు. కొన్నిసార్లు ఇంతకన్నా తేవ్రమైన పదాలు ఈ హౌసులో ఉపయోగించడం, ఇటువంటి సంఘటనలు జరగడం జరిగింది. నిన్ననే ఈ హౌసులో ఉన్న గౌరవసభ్యులు అమ్ముడు పోయారనే పదం తెలుగు దేశం పార్టీవారు ఉపయోగించారు, అది మీరు రికార్డునుంచి తొలగించారు. అంతకన్నా ఇది పెద్ద పదం కాదు. ఇటువంటివి వస్తూ ఉంటాయి. చీఫ్ మినిస్టరుగారు రిప్లయి చెప్పడం మంచిదని ఇప్పుడు అపోజిషను లీడర్సు చెప్పారు. అందుచేత చీఫ్ మినిస్టరుగారు రిప్లయి చెప్పడం మంచిదని, ఈ విధంగా టైమ్ వృధా చేసుకోవడం మంచిది కాదని నేను మనవిచేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- చంద్రబాబు నాయుడుగారు - All the Floor Leaders have given their opinion.....

(Interruptions)

5.00 సా.— Hon'ble Chief Minister may continue his speech.

(Interruptions)

శ్రీ పి. నాగేశ్వరరావు:- యిటు వైపు సభ్యులను, అటువైపు సభ్యులను అపు చేయాలి అధ్యక్షా.

శ్రీ యన్. జనార్ధన్‌రెడ్డి:- నేను వాడిన పదము అన్‌పార్లమెంటరీ కాదు. అయినా సభలో ఉన్న వాతావరణం దృష్ట్యా — సభ్యులను నేను అనలేదు. సభ్యులు బాధపడుతున్నారు కాబట్టి నేను విత్‌డ్రా చేసుకుంటున్నాను. యదార్థానికి నేను టోవియల్ మూడ్‌లో మాట్లాడినాను. సభ్యులు అనుకుని ఉంటే నేను బాధ పడుతున్నాను. అన్‌పార్లమెంటరీ పదము అని డిస్కషన్ వచ్చినప్పుడు దానిని ఇష్యూ చేయడము ఇటు కాని; అటు కాని మంచిది కాదు. యిటువైపు మంచిగా మాట్లాడేవారు ఉన్నారు. అటు వైపు మంచిగా మాట్లాడే వారు ఉన్నారు. ఇర్రిటేట్ చేస్తూ మాట్లాడడానికి అవకాశం యివ్వకూడదు.....

(ఇంటరప్షన్స్)

శాంతిభద్రతలు గురించి అందరూ మాట్లాడినారు. కొంత మంది కొంత వరకు నయము అని చెప్పినారు. కొంత మంది మధ్యతరహాలో మాట్లాడినారు. ఏమి జరగలేదని సభ్యులు శ్రీ సి. నర్సిరెడ్డిగారు అన్నారు, మహబూబునగరు జిల్లాలో వారు క్షేమంగా ఉన్నా కూడాను. కాబట్టి అందరితో ఏకీభవించడం లేదు. చాలా కొద్దిగా మాత్రమే చేయగలిగాము. చేయవలసినది యింకా చాలా ఉన్నది. పేరుకుని పోయింది. ఎన్నో సంవత్సరాల నుంచి.....

గౌరవ సభ్యులు:– 7 సంవత్సరాలుగా .....

(ఇంటరప్షన్స్)

శ్రీ యస్. జనార్ధన్‌రెడ్డి:– ఎన్నో సంవత్సరాల నుంచి పేరుకుని పోయింది. దీనిలో ఒకరిదే తప్పు అని అనడంలేదు అయినా కూడా. ఈ ప్రభుత్వము వచ్చిన తరువాత తక్కువ మాట్లాడి ఎక్కువ చేయాలనే ఉద్దేశ్యమే తప్ప – తక్కువ మాట్లాడి ఆ కార్యక్రమాలు చేపట్టిన తరువాత కొంత అదుపు అయింది. అదుపు అయినది చాలా తక్కువని నేను సవివరంగా విన్నవించుకుంటున్నాను. విద్యాధరరావు ఏమీ చేయలేదు అని అన్నారు. ఏమి జరిగిందో ఆయనకు బాగా తెలుసు. 7000 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వాటిని పూర్తి చేసినాము. 8 కోట్ల రూపాయలు యీ జనవరి నుంచి యిప్పటివరకు పోలీసు వారి గురించి, కమ్యూనికేషను సిష్టము డెవలప్ చేయడానికి వారికి కావలసినంత యిచ్చాము. పోలీసు వెల్ఫేరు-గురించి యివ్వడం జరిగింది. నక్సల్మైట్ల చేతుల్లో మరణించిన పోలీసు కుటుంభాల వారికి కలెక్టర్ను ద్వారా యిప్పించడం జరిగింది, అంత మాత్రాన వారి కుటుంబాల బాధ తీర్చగలిగాము అని కాదు. 27 టెర్రిటోరియల్ రూల్ క్రింద స్కెచ్లను బాధితులకు కలెక్టర్ను ద్వారా ఏవిధంగా అందచేస్తున్నారో, అదే విధంగా వీరికి కూడా కలెక్టర్ను ద్వారా యిప్పించుకుంటూ పోతున్నాము. 10 వేల రూపాయల నుంచి 25 వేల రూపాయల వరకు పెంచడం జరిగింది.

(ఫ్లోజరీ బెంచెస్ వైపు నుంచి బల్లలు చరిచారు)

ఆ విధముగా పెంచడమే కాదు. కలెక్టరు, యస్.పి.గారు స్వయంగా పోయి వారి చేతుల్లోకి అందించి వస్తున్నారు. దాని వలన ప్రభుత్వము వారి పేరు భూతిని పొందగలుగుతున్నది. నర్సిరెడ్డిగారు యిందాక చెప్పారు, నరసింహారెడ్డిగారి యిల్లు, చిన్నారెడ్డిగారి యిల్లు, సంతోష్‌రెడ్డిగారి యిల్లు బ్లాస్ట్‌చేసినారనే చెప్పారు. నష్టము కలిగించిన నక్సల్మైట్ల ఆలోచనకు

బుద్ధిచెప్పాలని, నష్టపడిన వారికి కాంపెన్‌సేషను యివ్వడానికి ప్రభుత్వము చిత్తశుద్ధితో ఉంది. నష్టపడిన వారు లేని వారు ఉన్నారు, ఉన్న వారు ఉన్నారు ప్రభుత్వము వారికి సహాయము చేయడానికి, వారి బాధలను పంచుకోవడానికి ఆస్కారం కలగచేయడానికి ప్రయత్నం చేస్తున్నామని మనవి చేస్తున్నాను. వెహికల్స్ గురించి 6.5 కోట్ల రూపాయలు యివ్వడం జరిగింది కమ్యూనికేషను ఎక్విప్‌మెంట్ కొరకు 1.3 కోట్ల రూపాయలు యివ్వడం జరిగింది. ఈ మధ్యన ఒక పోలీసు స్టేషనులో నక్సల్స్‌టు తుపాకులు ఎత్తుకుని పోయారు. వాటికి కాంపౌండు వాల్స్‌లేవు. మరమ్మత్తులు గురించి 31 లక్షల రూపాయలు యివ్వడం జరిగింది. ఎలక్ట్రిసిటికి 13 లక్షల 84 వేల రూపాయలు యివ్వడం జరిగింది. అర్మ్స్ అండ్ అమ్యూనిషను గురించి ఒక కోటి రూపాయలు ఖర్చుపెట్టడం జరిగింది. వారికి యివ్వవలసినది యిచ్చుకుంటూ సరియైన పంధాలో నడపాలని కోరిక. నేను మొదట నుంచి ఒక్కటే చెబుతున్నాను. మా ప్రభుత్వము తుపాకి చేపట్టదు. తుపాకితో రాజ్యము చేయనివ్వమని.... I do not want and I do not allow my police to liquidate any one in the name of encounter. I do not also allow, at the same itme, others and we will be firm in dealing with illegal activities, whom so ever it may be. టోల్‌రేట్ చేయము. ఈ విధముగా ప్రభుత్వ ఆదేశాలు యివ్వడము వలన – పోలీసులు ధైర్యముగా ఎదుర్కోవడానికి ముందుకు వస్తున్నారు. 30 పర్సంటు నక్సల్స్‌టు సరెండరు అయి ఉన్నారు. జీవన విధానములోనికి రావాలనే తపనలో ఉన్నారు. సమస్య పరిష్కారం చాలా అయినది – 20 పర్సంటు అయినది, 30 పర్సంటు అయినదని చెప్పుకోము. అందరూ సహకారం అందించవలసిన సమయం. ఓంకారుగారు మాట్లాడుతూ కొన్ని సలహాలు చెప్పారు. వారి కార్యక్రమాలు – భూమి పోరాటం పేరుతో, అభివృద్ధి కార్యక్రమాల పేరుతో ప్రభుత్వమే ఈ కార్యక్రమాలు రిమోట్ డెవలప్‌మెంటు ద్వారా చేపడుతున్నది. వారి భూమి పోరాటం లేకుండా మేమే చేస్తాము. రాఘవరెడ్డిగారికి – కూడా లేకుండా చేస్తాము. ఈ పోరాటములో యింకొకరికి ఎందుకు అవకాశం యివ్వాలి. ఈ సమస్య లేకుండా చేసేందుకు ప్రయత్నం చేస్తున్నాము. ఒక్క రోజుతో తీరే సమస్య కాదు. యిది ఎప్పటి నుంచో పేరుకుపోయిన సమస్య. తెలంగాణా భూముల విషయంలో చిత్తశుద్ధితో ప్రభుత్వము అమలుచేస్తుందని విజ్ఞప్తి చేస్తున్నాను. విద్యుత్ రంగము గురించి యిందాక నర్సిరెడ్డిగారు చెప్పారు.

నర్సిరెడ్డిగారు చాలా నిపుణులు. కరెంటు నా జేబులో లేదు. రామారావుగారి జేబులో లేదు. తెచ్చి యివ్వడానికి. ఈ రంగము గత కొన్ని సంవత్సరాలుగా నిర్లక్ష్యము చేయబడినది.

గౌరవ సభ్యులు:– గత 7 సంవత్సరాల నుంచి.....

శ్రీ యన్. జనార్ధన్‌రెడ్డి:– విద్యుత్ రంగములో ఏమి చేశారు అని విద్యాధరరావుగారు అడిగారు. 1983–84 నుంచి 1989–90 వరకు రాష్ట్ర ప్రణాళికలలో సగటు కేటాయింపు 18 పర్సంటు..... ఇంతకు ముందు కాంగ్రెసు ప్రభుత్వాలు చేసినప్పుడు, సగటు విద్యుచ్ఛక్తి కేటాయింపులు 32 శాతము. తరిగి ఈ బడ్జెటులో అంటే ఈ సంవత్సరం కూడా 30 శాతం పెట్టడం జరిగింది. ఈ ప్లాన్ ఎలొకేషన్ చూస్తే – 7వ ప్లాన్‌లో అంటే ఎవరు రాజ్యములో ఉన్నారో తెలుసు. 610 కోట్లు అయితే 1985 నుండి 90 దాకా 8వ ప్లాన్‌లో 1792 కోట్లు అంటే మూడు రెట్లు ఎక్కువ పెడుతున్నాము. ఇది ఏదో గౌరవ ప్రతిపక్షాక్షేపము పెట్టడంలేదు. రాష్ట్రముయొక్క అవసరానికి ఖర్చుపెడుతున్నాము. 3.10 సా.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. విద్యాధరరావు:– విదేశీ సహకారం?

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. జనార్ధన్‌రెడ్డి:– మనకుండే అతి ముఖ్యమైన సమస్య వివిధ ఇరిగేషన్ ప్రాజెక్టులు ఈ ఇరిగేషన్ ప్రాజెక్టులతోపాటు, ప్రపంచ బ్యాంకు సహాయంతో ఇప్పుడు డ్రెయినేజీ వరకు ఎత్తుకున్నాము. వారిని కూడా పిలిచి, మాట్లాడాము. మీరు రాలేదు. రఘుమారెడ్డిగారు వచ్చారు ఆ సభకు. టెండర్లు ఈ సంవత్సరము చూస్తే, మిత్రులు చెప్పినట్లు, రింగ్ ఫారం అయింది. ఏదో కొంత పర్సెంటేజీ వేసుకుంటే ఫర్వాలేదు. కానీ 200 కాదు, 300 కాదు. 8 కోట్ల 67 లక్షలు పిలువచేసే 22 పనులను 27 కోట్ల 73 లక్షలకు పాడారు. అంటే నాలుగు రెట్లు. అందువల్లనే ఈ సందర్భంలో ప్రభుత్వానికి ఉన్న అవసరాన్ని ఒక ప్రక్క పనులు – తొందరగా పనులు కావలెను. ఒక ప్రక్క లూటీ జరుగుతున్నట్లు నా భావన. ప్రతిపక్ష నాయకులను పిలిపించి నేనే మాట్లాడి చెక్కులను రద్దుచేస్తే రైతులకు ఇబ్బంది అవుతుందనే భావనతో ప్రపంచ బ్యాంకును సంప్రదించి 18 లక్షలకు యూనిట్‌ను తక్కువగా పెట్టి, షార్ట్‌టెండరు పిలిస్తే, దానివల్ల ఈ సమస్య

పరిష్కారం అవుతుందని నిర్ణయం తీసుకొని చేశాను. ఈ నెల 13వే తేదీ నాటికి 61 యూనిట్స్‌గా డివైడుచేసిన ఆ పని మొదటగా 8 కోట్ల 6 లక్షల పనిని 17 కోట్ల 71 లక్షలకు అంగీకరించడం జరిగింది. అంటే దగ్గర దగ్గరగా 12 కోట్ల రూపాయలు ఆదా చేయగలిగాము. ఈ నిర్ణయాలు ఇచ్చాము. ఇవ్వడమే కాదు. ఈ రోజుకూడా కనుగొన్నాను. Whether they are grounded or not, I have enquired.

(Interruptions)

అమావాస్యయని, రేపటి నుండి ప్రారంభించాలని కోరుతున్నారు. జూన్‌నాటికి ఏమైనాసరే, స్వయంగా నేనే పర్యవేక్షించి అయినా సరే పనులు పూర్తిచేసి రైతులను ఆదుకొని, వారి పంటలకు నష్టము కలుగకుండా చూడడానికి ఈ ప్రభుత్వము ఈ సభలో హామీ ఇస్తున్నదని మనవి చేస్తున్నాను. . . .

శ్రీ కె. విద్యాధరరావు:– శ్రీరాంసాగర్ ప్రాజెక్టు?

శ్రీ ఎన్. జానర్ధన్‌రెడ్డి:– వివిధ రంగాలలో నిజామ్‌సాగర్ కాలువ గురించి నాకు తెలుసు. నిజాంసాగర్ కాలువలో టైలెండులో ఉండే బాధలు నాకు తెలుసు. కృష్ణా జిల్లాకు, గుంటూరు జిల్లాకు, నల్గొండ, ఖమ్మం జిల్లాలకు పోయాను. అక్కడ ఈ బాధలున్నాయి. నేను ప్రతి జిల్లాకు పోతున్నాను. పాలేకాప్టరులో పోయి, ఉపన్యాసాలుచేసి రాకుండా, రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పనులు జరగాలి. ఇది మా పార్టీకి సంబంధించిన అభివృద్ధికాదు. రాష్ట్రాభివృద్ధిలో మీరు మేమూ, భాగస్వాములు కావాలి. అధికారులను పంపించి, అన్ని భావాలను తెలుసుకొని, తిరిగి ప్రభుత్వముయొక్క పనులను ప్రియారిటీ ప్రకారం చేస్తున్నాము. కొందరికి ఆర్డర్సురాలేదని రాఘవరెడ్డిగారో మరెవరో అన్నారు. ఆర్డర్సు వస్తున్నాయి. కొన్ని వచ్చాయి. పోతున్నాయి. వాటి మీద కూడా మానెటరీ చేస్తున్నాను నేను. రెడ్‌టేపిజం కొద్దిగా ఉంది. పని అయిపోవడం లేదు. చురుకుగా, కరకుగా పోవడంలేదు. కొద్ది వ్యవధి కావలెను. అంతేగానీ, మరేమీ కాదు. అయితే ఎన్.ఆర్.బి.సి. గాని, శ్రీరాంపాదసాగర్ ఫీడ్ ఇర్రిగేషన్ స్కీము పారెలెల్ కెనాల్‌వారు చెప్పినట్లు, ఇంకా బడ్జెటు సమావేశాలోనే కాదు, ఈ సంవత్సరమే ఒక రూపకల్పన చేయడం జరుగుతుందని చెబుతున్నాను. అట్లాగే గాలేరు–నగరి ఇవన్నీ కూడా. రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతం గురించి ప్రతి సమస్యను పరిష్కారము చేయాలనే కానీ ఇది కోస్తా ప్రాంతం, తెలంగాణా ప్రాంతం, ఇది ఆంధ్ర ప్రాంతం అని ఇన్ని

సంవత్సరాలయినా కూడా విభేదాలు పెట్టుకోవడం బాగాలేదు. నష్టము జరిగితే ఎక్కడయినా అది నష్టమే. కష్టము జరిగితే అది ఎక్కడయినా అది కష్టమే. ఆ విధంగా మనము కలిసి ముందుకు పోదాం. ప్రాంతాల అసమానతలను తొలగించడానికి ప్రభుత్వము సత్వర చర్యలు తీసుకొంటుంది. వెనుకబడిన ప్రాంతము అది ఎక్కడున్నా సరే, పెద్దలు చెన్నారెడ్డిగారు చెప్పేవారు – ప్రతి యొక్కరూ అది ఔదార్థమని చెబుతున్నారు.

విద్యుచ్ఛక్తి విషయంలో మొన్న బడ్జెటులో చెప్పాను. రూపాయలలో చెప్పాను. ఇప్పుడు పొడక్షన్‌లో చెబుతాను. 1989–90 నాటికి 3885 మెగా యూనిట్స్ మాకు అప్పజెప్పితే, ఇపుడు 4,131 మెగా యూనిట్స్ అయింది. ఇంత షార్ట్ పిరియడ్‌లో నాకే ఆశ్చర్యము వేసింది; ఇది ఎట్లా వచ్చిందని?

పలువురు టి.డి.పి. సభ్యులు:– విద్యుచ్ఛక్తి కోత .....

శ్రీ ఎన్. జనార్థనరెడ్డి:– ఇక నేను ఏదయినా అంటే .... నేను మాట్లాడుతున్నప్పుడు మాట్లాడనీయండి. థర్మల్ ప్లేషన్స్ చేశాము. మీ హయాములో చేసింది సబ్‌స్టేషన్లే.... (నవ్వులు) జ్ఞాపకం పెట్టుకోండి. ఏనాడైనా కాంగ్రెసు చరిత్రలో మంత్రిగా ఉన్నవారు ఆ ప్రాంతములోనే ఉన్నారు చూడండి. ఏనాడయినా సబ్‌స్టేషన్ ప్రారంభోత్సవం చేశామండీ? చంద్రబాబు నాయుడుగారు చంద్రగిరిలో ఉన్నప్పుడు, విద్యుచ్ఛక్తి మంత్రిగా చంద్రగిరికి పోతే, చంద్రగిరిలో నన్ను ఘెరావ్ చేశారు రైతులు. ఏమి కావలెనని అడిగారు. లోఓల్టేజి అన్నారు. 45 రోజులలో భారతదేశములోనే కాదు ప్రపంచ చరిత్రలోనే 220 కె.వి. సబ్‌స్టేషన్ ప్రారంభోత్సవానికి ఈ రోజు నుండి 45 రోజులలో నేను వచ్చి అటెండ్ అవుతానని అన్నాను. సబ్‌స్టేషన్ నిర్మిస్తానని అన్నాను. పని అయింది. సబ్‌స్టేషన్ ప్రారంభోత్సవమే కాదు. Sub-Station is a part of the Line. పునాది రాళ్లు వేసుకొన్నారు. సబ్‌స్టేషన్ ప్రారంభోత్సవం చేసుకొన్నారు; విద్యుచ్ఛక్తి పొడ్యూజ్ అయినట్లు. అసలు సంగతి జరగలేదు. కానీ మీరు పెంచారు, యింకో ప్రభుత్వము పెంచలేదని కాదు. ఈ రాష్ట్రానికి అవసరముంది. విద్యుచ్ఛక్తి ఉత్పత్తిని పెంచాలి అంటే థర్మల్ వర్సెస్ హైడల్ పవర్ డిస్ప్రపోర్షనేట్‌గా ఉంది. రేక్టిఫయి చేయాలి. ఈ కార్యక్రమం చేయడానికి పెద్దెత్తున ప్రయత్నం చేస్తున్నాము. రెండు సూపర్ థర్మల్ స్టేషన్లను విశాఖపట్టణములో, పోతే, విద్యుచ్ఛక్తి గ్యాస్ బేస్‌డుగా రెండు యూనిట్స్‌ను, ఇంకా ఎక్కువగా 2 కావలెనని ఇప్పటి ప్రధాని దగ్గరకు స్వయంగా వెళ్లి కావలెనని కోరాను. మా దగ్గరుండే వెర్‌మీరు

ఎక్కడికి తీసుకునిపోలేదు. మమ్ములను యూజ్ చేసుకోనీయండని అడిగాము. ఆలోచన చేస్తామని అన్నారు. ఎపుడు ఆలోచన చేస్తారో ఏమి చేస్తారో తెలియదు. ఏమయినా సరే అవి తొందరగా పెంచడానికి ఈ ప్రభుత్వము కృషిచేస్తుందని మనవి చేస్తున్నాను.

బలహీనవర్గాల గృహావసతి గురించి చాలా పెద్దగా ఎక్కువగా మాట్లాడారు. ఆ ప్రభుత్వాలుచేశాయి. ఈ ప్రభుత్వాలు చేయలేదని – దురదృష్టము ఏమిటంటే, ఆ ప్రభుత్వములో పనిచేసిన మంత్రులు ఇక్కడలేరు. అశోక్ ఉన్నారు కొంతకాలం.

(ఇంటరప్షన్స్)

మహానుభావులారా. ఎందుకు చెబుతున్నానంటే.....

(ఇంటరప్షన్స్)

33 మంది పోయిన వాళ్లు కాదు నేను చెప్పేది. తరువాత వచ్చిన వాళ్లను 1989లో నవంబరులో ఎన్ని గృహాలు ఇచ్చారు అనేది ఒకసారి తెలుసుకోండి. నవంబరు అంటే ఏమిటి? 1989 నవంబరు ఇయర్ బిగినింగ్ కాదు. ఎన్నికలు నవంబరులో – 57 కోట్ల రూపాయలు విలువచేసే ఇండ్లను మంజూరుచేసి ఒక నయాపైసా బడ్జెటు ప్రొవిజన్ చేయలేదు...

(ఇంటరప్షన్స్)

5.20 సా. 1990 నుంచి 91 దాకా మేము 104 కోట్ల ఖర్చు పెట్టాల్సివచ్చింది మహానుభావులారా? అయినా అందువల్ల ఏమైంది? గతంలో ఇచ్చినందువల్ల 57 కోట్ల రూపాయలు మేము ఖర్చు పెట్టవలసి వచ్చింది. మీరు ఏమీ ఇవ్వలేదు. మీరు మాట చెప్పేసి పోయినారు. పునాదిరాయి వేసేసి పోయినారు. మేము డబ్బులు ఇచ్చి కట్టిస్తున్నాము. 1989 డిసెంబరు నుంచి ఫిబ్రవరి 91 వరకు ఒక లక్ష 15 వేల 722 ఇళ్ల కట్టడం జరిగింది. అయితే ఇళ్ల కట్టడం అనేది మాకు ఇందిరాగాంధీ 20 సూత్రాల ఆర్థిక ప్రణాళికతో మాకు అబ్బినటువంటి పథకం. అందువల్ల నేను ఇంటర్వెన్షన్, ఫిగర్స్ చెబుతున్నాను రాసిపెట్టుకోండి విద్యాధరరావుగారూ, ఇవి రాసిపెట్టుకోండి, ఎందుకైనా మంచిది. 1987-88లో 52 కోట్ల 7 లక్షల రూపాయలు, 1988-89లో 83 కోట్ల 18 లక్షలు, 1989-90లో 75 కోట్ల 30 లక్షల

రూపాయలు, 1990-91 103 కోట్ల 90 లక్షల రూపాయలు. ఇది ఎందువల్ల జరిగింది ఆలోచించండి. దీనివల్ల ఈ 103 కోట్ల రూపాయలు ఇవి గ్రహించు చేయలేకపోయినాము. కారణం ఏమిటంటే కన్‌ఫ్యూజన్. ఇళ్లమో ఇచ్చేసి పోయినారు. ఈ ప్రభుత్వం రాగానే ఈ 57 కోట్ల రూపాయలు ఇళ్ల కట్టకపోతే నిలిపివేయమన్నాము. తిరిగి మరల పునరాలోచించినాము. మా శాసనసభ్యులు మీ శాసనసభ్యులు అందరు వచ్చి విజ్ఞప్తిచేశారు. పేదవాడు పేదవాడే ఎవరు మాట చెప్పినా. తన ఇల్లు కట్టుకోడానికి కొంత ఖర్చుపెట్టి చేసి ఉంటే అవి ఎన్ని ఇళ్లు అయినా సరే ఇవ్వమని చెప్పినాము. ఈ 57 కోట్ల రూపాయలలో కొన్ని కోట్ల రూపాయలు దాని కోసము ఖర్చుపెట్ట వలసి వచ్చింది అని ఈనాడు చెబుతున్నాను. ఇళ్లలో పోటీపడడంకాదు గాని ఇది పేదవాడికి అవసరమైన పథకంగా భావించి దానిని పెద్ద ఎత్తున కొనసాగించే దానికి మేము కృషిచేస్తున్నామని మనవి చేస్తున్నాను. పువ్వాడ నాగేశ్వరరావుగారు మరి కొంత మంది మిత్రులు ప్రమోషన్ గురించి చెప్పారు. నేను వారికి కూడ చెప్పినాను. ఖమ్మం ఉపన్యాసములోనే చెప్పినాను నా ఉద్దేశంలో ప్రమోషన్ అంటే అంతేగాని ఏ.పి.ఐ.డి.సి. భాగస్వామి అయి ఆ ఇండస్ట్రీ నడపడానికోసం కాదు. The very concept of the APIDC is - APIDC is there to develop the industries and not to invest in somebody's industries. మన డబ్బు ఇంకొకరి దగ్గరపెట్టి ఆయన వ్యాపారం బాగుచేయడాని కోసం కాదు. దానినే తరువాత మరొక యువకుడు ఉత్సాహవంతుడువస్తే ఇచ్చి ఆ ఇండస్ట్రీని డెవలప్ చేయడానికి. అందుకని డిస్-ఇన్‌వెస్ట్‌మెంటు స్టార్ట్ అవుతోందని చెబుతున్నాను. గవర్నమెంటు యూనిట్సు మయబుల్‌గా ఉన్నటువంటి వాటని వేటిని మేము తాకము, తాకడము మాకు ఇష్టములేదు కూడ. వేటిక్కైనా సరే. Government should not run the industries. We should help others to run the industries. అలాగే ఎక్కడైనా ఇండస్ట్రీ సిక్ అయి ఉంటే మేము వచ్చి దానిని సరిగా చేస్తాము అంటే మేము సిద్ధము. We failed. It is a fact. యిండస్ట్రీస్ నడపడానికి ప్రభుత్వము చాలా విధాలుగా నష్టపోయింది. మేనేజీరియల్ ఎక్స్‌పీరియన్సు లేక. ఒక ప్రక్కన షుగర్ ఫ్యాక్టరీలు అవీ ప్రభుత్వానివి అయితే నష్టము, ప్రక్కనే ఉన్న ప్రయివేటువి అయితే లాభాలు వస్తాయి. మాకు కావలసింది రైతులయొక్క శ్రేయస్సు దృష్ట్యానే గాని ప్రభుత్వం డబ్బు చేసుకోడానికి కాదు. ఆ డబ్బుని మరొక దగ్గర వినియోగపరచి తద్వారా పరిశ్రమలు పెంచి రాష్ట్రంలో

ఆదాయాన్ని పెంచి రైతులకు శ్రేయస్సు తీసుకురావాలి అనే దృష్టితోచేసే కృషి అని మనవి చేస్తున్నాను. అంతేగాని వయబుల్ యూనిట్సుని అమ్ముకుని వ్యాపారము చేయాలి అనే ఉద్దేశము మాకు లేదని మనవిచేస్తున్నాను. అగ్రి కల్చరల్ కనెక్షన్సు గురించి కూడ చెప్పినారు. నేను అన్ని చెప్పినాను. 87,000 యూనిట్ కనెక్షన్సు ఈ సంవత్సరం ఇస్తే అవి చాలవు రోశయ్యగారు లక్ష ఇస్తామని చెప్పినారు అంటే నేను లక్ష చేస్తాను అని చెప్పాను. లక్ష ఈ మార్చిలో ఎలోకేట్ అయి ఏప్రిల్ 30 లోపల రైతులు తీసుకోడానికి సిద్ధపడితే ఇవ్వడానికి సిద్ధముగా ఉన్నాము. ఏలోకేట్ చేస్తున్నాము. జిల్లాలవారిగా ఏలోకేట్ చేయాలని. మండలాలవారీగా పోదాము. ఆ కార్యక్రమంలో కూడ రైతులను దృష్టిలోపెట్టుకుని. నాగేశ్వరరావుగారు చెప్పినారు; 50 వేల ఉద్యోగాలు ఖళీగా ఉన్నాయని వాటిని ఫిలప్‌చేయండి అని తరువాత సంగతి తరువాత అని. నేను గతంలో కూడ వారి దగ్గర నుంచి ఈ మాట విన్నాను. తెలుగుదేశం ప్రభుత్వం మాకు హాండోవరు చేసిన నాటికి ఎకనామిక్ అండ్ స్టాటిస్టిక్సు ద్వారా – అవి అప్‌టు డేటుగా ఉండవనుకోండి వాటి ప్రకారం 35 వేలు ఖాళీలు ఉన్నాయి. కాని ఈ ఒక సంవత్సరం లోపల బాన్‌లు కూడ ఎత్తివేసినాము. ఇప్పుడు ఒక్క బాన్ కూడ లేదు. టి.టి.డి. ఎంప్లాయిస్ ఎప్పాయింటుమెంటు మీద ఉన్న బాన్ కూడ తొలగించినాము. అప్పాయింటుమెంట్సు జరుగుతూ ఉన్నాయి. గతములో కూడ తమకు తెలుసు. అగ్రికల్చర్ డిపార్టుమెంటులో 250 ఉద్యోగాలు ఫిలప్ చేయడం జరిగింది. హార్టికల్చర్ డిపార్టుమెంటులో కొన్ని ఉద్యోగాలు పూర్తి చేయడం జరిగింది. బాపట్ల ఇంజనీరింగు కాలేజి, అగ్రికల్చరల్ ఇంజనీరింగు కాలేజి విద్యార్థులు రిప్రజెంటు చేస్తే వారికి వెన్యూస్ క్రియేట్ చేసి వారికి రిక్రూట్‌మెంట్ ప్రాసెస్ కూడ చేయడం జరిగింది. అందువల్ల 50 వేల ఖాళీలు ఉన్నాయి అనడం సరి కాదేమో. కొన్ని ఖాళీలు ఉంటే అది అప్పటికప్పుడు భర్తి అవుతాయని కూడ మనవి చేస్తున్నాను. రాఘవరెడ్డి గారు పాపము ఒక పెద్ద పార్టీకి సబంధించినటు వంటి నాయకులు. ఈ వాపునులో చాల కాలం నుంచి ఉన్నారు. తెలుగుదేశం పుట్టని క్షితం నుంచి ఉన్నారు. తెలుగుదేశం పార్టిని ఎందుకు తిడతారు అని అడుగుతారు. వారు తెలుగుదేశం కి చాల లాయల్. వారు అంటే నాకు చాల గౌరవం. పుచ్చలపల్లి సుందరయ్యగారు వారు అంతా ఉన్నప్పటినుంచి తెలుసు. వీరు తెలుగుదేశం పార్టీ మీద ఒక్క ఈగను కూడ వాలనియ్యరు. మేము ఎందుకు వాలనిస్తామయ్య ఈగను మహానుభావా. స్కూల్సు ప్రయివేట్నైజేషన్ గురించి కూడ చెప్పారు రాఘవరెడ్డిగారు. నిన్ననే ఉగాది

రోజున రెండు విషయాలలో నిర్ణయం చేసినాము. ఒకటి, ఈ రాష్ట్రంలో గ్రామీణ క్రీడలు పెంపొందించేదానికి కొంత ఖర్చుపెట్టి అయినా సరే పిల్లలలో ఉత్సాహం ఉంది, ఈ రోజు అది ప్రోత్సహించాలని. రెండవది ప్రత్యేకంగా ఆడబిడ్డలు గ్రామాలలో హైస్కూల్సు లేక ప్రక్కన ఉన్న 5,6 మైళ్ళ పంప డానికి తల్లిదండ్రులకు నమ్మక చదువు మానిపిస్తున్నారు. అటువంటి పరిస్థితిలో అటువంటి వారికి అక్కడ ఉన్నటువంటి రిటైర్డు టీచర్సు ద్వారా వారికి నెలకు వంద రూపాయలు చొప్పున ట్యూషన్ ఫీజు ఇచ్చి అక్కడకు వెళ్ళి వారికి ట్యూషన్సు చెప్పి ప్రతివారము శని ఆదివారాలలో వారికి చెప్పి సంవత్సరంలో రెండు నెలలపాటు రెసిడెన్షియల్ స్కూల్సు హాస్టల్సుకి తీసుకు వెళ్ళి అక్కడ శిక్షణ ఇచ్చే దానికి ఓపెన్ స్కూల్సు సిస్టమ్ ఒకటి పెట్టాము. మూడు జిల్లాలలో అప్పుడే ప్రారంభం అయింది; నిన్నటి నుంచి. అప్పుడు నేను ప్రారంభిస్తూ ఏమి చెప్పాను అంటే ఒక డాక్టరు రిజిస్టరు చేసుకుంటే మెడికల్ ప్రాక్టిస్ చేసుకోవచ్చు; ఒక లాయర్ రిజిస్టరు చేసుకుంటే లాయర్ ప్రాక్టిస్ చేసుకోవచ్చు. అట్లాగే టీచర్ ఎందుకు చేసుకోకూడదు? బి.ఇ.డి. చదివిన క్వాలిఫైడు అయి నిరుద్యోగిగా ఉంటే దానికంటే ఆయన టీచర్లుగా రిజిస్టరు చేసుకుంటే ఆ గ్రామంలో ఉన్నవారిని సమీకరించుకుని ట్యూషన్‌షెప్పి 5వ తరగతి ఎగ్జామినేషన్సుకి తయారుచేస్తే వారికి సర్టిఫికేట్సు ఇస్తాము. దాని వల్ల తాను తన స్వంత కాళ్ళమీద నిలబడడమే కాకుండా గ్రామాలలో అతనే వెలుక్కుంటూపోయి విద్య చెబుతాడు. అవసరమైతే ప్రభుత్వం కూడ కొంత సహాయం చేస్తుంది.

దీనిలో ప్రభుత్వం చెప్పేది ఏమీ లేదని మనవిచేస్తున్నాను. వారు 5-30 ట్రాయిబల్ సమస్య గురించి చెప్పారు. నేను యిదివరకే హామీ యిచ్చి ఉన్నాను. సా. ఇక్కడ కొంత మిస్‌యూజ్ జరిగినపుడు 8 మంది అధికారులను సస్పెండు చేయడం జరిగింది. దీనిమీద 5 గురు ఆఫీసర్సును ఎంక్వయిరీకి వేయడం జరిగింది. ఇందులో కలెక్టరు నల్లగొండ, యాదగిరిరెడ్డి, రంగారెడ్డి సుదర్శన్‌రెడ్డిగార్లు యీ కమిటీలో ఉన్నారు. కాబట్టి వారి చేతిలోనే యీ అధికారులు భవితవ్యము పెట్టాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– మేము రివోర్టు కమిటీవారు పాస్‌చేసి ఒక తీర్మానం ద్వారా ప్లానింగు బోర్డువారికి అందించాము.

శ్రీ ఎన్. జానర్ధన్‌రెడ్డి:– ఇకపోతే సభ్యులు కమ్యూనల్ రెడ్స్ విషయంలో మాట్లాడారు. నరసింహారెడ్డిగారు మాట్లాడినది చూస్తే ఎట్లాగు ఉందంటే మొగుడిని కొట్టి మొగసాలె ఎక్కినట్లు ఉంది.

శ్రీమతి ఇ. సీతారామమ్మ (కూచినపూడి):– ముఖ్యమంత్రిగారు యిపుడు మాట్లాడిన మాటలకు నేను అభ్యంతరం చెబుతున్నాను. అవి మహిళను చాలా కించపరిచినట్లు ఉన్నవి. కాబట్టి వాటిని రికార్డుల నుంచి తొలగించాలని డెప్యూటీ స్పీకరుగారిని కోరుతున్నాను.

(శ్రీమతి కె. ప్రతిభాభారతి యింకా ఇతర టి.డి.పి. సభ్యులులేచి నిల్చొని సీతారామమ్మగారి మాటలను బలపరిచారు.)

శ్రీ కె. విద్యాధరరావు:– ఇపుడు ఓల్డ్‌లేడీ ఏదో చెప్పాలని అనుకొంటున్నారు. కాబట్టి డెప్యూటీ స్పీకరుగారు ఆమెను ఎలౌచేయండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. జనార్ధన్‌రెడ్డి:– తరువాత ఇంకొక ముఖ్యమైన విషయం ఏమిటంటే విద్యాధరరావుగారు మాట్లాడుతూ నా ప్రభుత్వం అవినీతిని తొలగించుతుంది అని వ్రాయలేదు యీ గవర్నరు ప్రసంగంలో అని చెప్పారు. అసలు అవనీతి అనేది ఉంటే కదా తొలగించడానికి యిందులో వ్రాయడానికి?

(నవ్వులు)

శ్రీ కె. విద్యాసాగరరావు:– తమ ప్రభుత్వంలో అవినీతే లేదని జనార్ధన్ రెడ్డిగారు చెబుతున్నారు. వారి గురించి యిక్కడ చెప్పలేదు. వారి గత ప్రభుత్వం గురించి మాట్లాడడం జరిగింది. ఎందుకంటే గత ప్రభుత్వంలో జి.ఓ.ల ద్వారా చట్టబద్ధమైన అవినీతి చేసారు.

శ్రీమతి ఇ. సీతారామమ్మ:– అధ్యక్షా, 'మొగుడిని కొట్టి మొగసాలె కెక్కినట్లు' అని అన్న ముఖ్యమంత్రిగారి మాటలను రికార్డుల నుంచి తొలగించాలని కోరుతున్నాను.

శ్రీ సివాచ్. విద్యాసాగరరావు:– బాధ్యతగల ముఖ్యమంత్రిగారు మొగుడినే కొట్టి అనడం మంచిది కాదు కదా. కాబట్టి ముఖ్యమంత్రిగారు ఆ మాటలను ఉపసంహరించుకుంటే బాగుంటుంది.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎం.ఓంకార్:–కాలాన్ని బట్టి సామెతలు కూడా మారుతూ ఉంటాయి మారాలి.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– నేను సభ్యురాలి ఆవేదనను అర్థం చేసుకొన్నాను. మయంలో ముఖ్యమంత్రిగారు మాట్లాడేటపుడు డిస్టర్బ్ చేయకుండా ఉంటే బాగుంటుంది.

శ్రీ ఎన్. జానర్ధన్‌రెడ్డి:– తరువాత విద్యాసాగరరావుగారు ఒక మాట చెప్పారు. టి.టి.డి. కళ్యాణ మండపాలు నిర్మాణంలో వారు చెప్పారు. నేను యీ విషయంలో చెప్పేది ఏమిటంటే మొన్న 11వ తేదీన మీటింగు పెట్టాము. ఎవర్నైతే యిదివరకే కళ్యాణ మండపాలు కట్టడానికి అనుమతింపబడ్డారో టి.టి.డి. దేవస్థానం వారు యిస్తామని కమిట్ అయ్యారో వారికి యీ కళ్యాణ మండపాలు కట్టుకోవడానికి కన్‌సాలిడేటెడ్ ఫండ్‌తో సంబంధం లేకుండా టి.టి.డి. దేవస్థానం వారే వీటిని తీసుకోవాలని చెప్పడం జరిగింది. ఆ ప్రకారంగా అవి కట్టబడతాయి.

ఇకపోతే హాండీకాప్డ్ పీపుల్ గురించి నేను యిదివరకే చెప్పడం జరిగింది. ఇక అంబేద్కర్ శతజయంతి ఉత్సవాల నిర్వహణ విషయంలో అవి జాతీయ స్థాయిలో ఆ ఉత్సవాలు చేయడానికి సిద్ధంగా ఉన్నాము. దీని విషయంలో చాలా సలహాలు వచ్చాయి. అవన్నీ కూడా అన్ని పొలిటికల్ పార్టీల ప్రతినిధుల నుంచి వచ్చాయి. ఇవన్నీ తీసుకొని ఏ విధంగా యీ అంబేద్కర్ శతజయంతి ఉత్సవాలు జరిపితే ఆ మహానాయకుడిని గౌరవించగలుగుతామో ఆ విధంగా వాటిని నిర్వహించగలుగుతామని చెబుతున్నాను. తొందరలోనే ఆ కార్యక్రమాలను విడుదల చేస్తామని మనవిచేస్తున్నాను. ఇక సర్దార్ గురించి చెప్పారు. వారు తెలంగాణా ఆఫీసర్సు అని చెబుతున్నారు. కానీ ఆఫీసర్సు అంటే ఆఫీసర్సుగానే ట్రీట్ చేస్తాముగాని తెలంగాణా, ఆంధ్ర, రాయలసీమ అనే భేదము ఐ.ఏ.ఎస్. ఆఫీసర్ల కేడర్లలో ఉండదని మనవిచేస్తున్నాను 5.40 స్రా. అట్లాగ మాట్లాడితే ఇక్కడ వాతావరణం అంతా కలుషితం అవుతుందని కూడా మనవిచేస్తున్నాను. దీని గురించి ఎంక్వయిరీకి వడక్కల్ అనేటటువంటి జడ్జిని తీసుకురావడం జరిగిందని మనవిచేస్తున్నాను. అయితే పెద్దలు ఓంకార్‌గారు 1979లో జరిగినటువంటి భూస్వాధీన వారోత్సవాల గురించి ప్రశ్నించారు. అప్పటి సంగతి ఇప్పుడు చెప్పనక్కరలేదు. వారు ప్రశ్నించారు కాబట్టి చెపుతున్నాను. వారికి తెలుసు. 1978లో అనాడు ప్రభుత్వం వచ్చేటప్పటికి నేను రెవెన్యూ శాఖను తీసుకున్నప్పుడు ఏ ఊరికి పోయినా కాగితం ఇటు ఇచ్చారు భూమి చూపించలేదన్నారు. మూడు నెలల టైము యిచ్చి ఈ మూడు నెలల లోపల ఆ భూమిని స్వాధీనం పెట్టండి, పెట్టకపోతే ఎందుకు పెట్టలేదో

చెప్పండి, తాలుకా లెవెల్లో ఒక రిజిస్టర్‌పెట్టి ఎమ్·ఎల్·ఏ· కాదు ఏ పౌరుడు అయినా వెళ్లి చూడడానికి ఫలానా రామయ్యగారికి ఒక ఎకరం భూమి ఇచ్చాము, భూమి ఫలానా నెంబరు కోర్టు వివాదములో ఉంటే ఉందని చెప్పాలి, లేదూ ఇచ్చేశాము అని చెప్పాలి అని ఈ విధంగా చర్య తీసుకోబట్టి కొన్ని లక్షల ఎకరాలు – ఆరోజు ఎమ్·ఆర్·పాయ్, కమీషనర్ ఆఫ్ లాండ్ రెవెన్యూగా ఉన్నారు· ఆయన చనిపోయారు, ఆయన భౌతిక దేహానికి ఈరోజు నివాళ్లు అర్పించడం, ఆయన కుటుంబానికి సానుభూతి తెలియచేయడం జరిగింది· ఆయన ఈ కార్యక్రమములో ఎంతో నిమగ్నమై ఎంతో మంచి పనిచేశారు· గ్రామగ్రామానికి వెళ్లాడు ఆయన· అంతా పూర్తి అయిపోయిందనేటటువంటి మాటలు చెప్పేవాడిని కాదు నేను· Tangible land has been distributed - handed over. ఇప్పుడు మళ్లా అదే పరిస్థితి ఉంది· అయితే ఇప్పుడు అదృష్టం ఏమిటంటే ఏడు సంవత్సరాల కాలములో ఒక పట్టా ఇచ్చినారు కాదు· అందువల్ల సమస్యే లేదు· ఇప్పుడు మళ్లా ప్రయత్నం చేయాలి· చేసి ఉంటే ఈనాడు రంగారెడ్డి జిల్లాలో 20 వేల ఎకరాలు ఎందుకు ఉందని మనవి చేస్తున్నాను– స్పెషల్ ఆఫీసర్స్‌నుపెట్టి ఎంక్వయిరీ చేయిస్తున్నాను· సుప్రీంకోర్టు ఆదేశాలు కూడా ఖాతరు చేయలేదే? మళ్లీ రాఘవరెడ్డిగారు గమ్ముని ఉంటారే, ఆయన జిల్లాలోనే ఎంతో భూమి ఉంది····

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– ప్రతి మీటింగులో వారిని కూడా అడిగాము·

శ్రీ ఎన్· జనార్ధన్‌రెడ్డి:– అందువల్ల ఈ భూసమస్యను యుద్ధ ప్రాతిపదిక మీద పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తామని మనవిచేస్తున్నాను· ఆఖరులో, నర్సిరెడ్డిగారు ఇక్కడ చాలా మందికి 'మామ' ఆయన· అయితే వారి పక్షములో శకునిగా వారి మీద పనిచేస్తున్నాడు మహానుభావుడు· లేకపోతే, నేను రాజీకయాలు మాట్లాడదలచుకోలేదు· కాని రాజకీయాలు ఎత్తాడు ఆయన· మాకు సలహాలు యిస్తున్నాను అన్నాడు· మీరు బాగుపడే దానికి ఇట్లా చేసుకోండని అన్నాడు· శకుని కాక ఎవరు చేస్తారు ఆ పని?

(ఇంటరప్షన్స్)

అయితే వారు ఎన్నికలలో ఓట్లువచ్చే దానికి కొన్ని మార్గాలు చెప్పారు· అయనకు కృతజ్ఞతతో ఉండాలి మేము· ఎన్నికలలో ఓట్లకు మేము ఏమీ మందిరమో ఇంకో మసీదునో పెట్టుకోలేదు· మేము పెట్టుకున్నదల్లా ఒక్కటే ఈ జాతి సమైక్యత· కేంద్రములో పటిష్టమైన ప్రభుత్వంలేని దానివల్ల జరిగే

ఇబ్బందులు ఇవన్నీ అని మనవి చేస్తున్నాను. అందువల్ల మీరు చెప్పేటట్టు వంటి.....

(ఇంటరప్షన్స్)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా....

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– మీకు చివరకు ఇస్తాము కదా....

శ్రీ ఎన్. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, నేను ఏ పార్టీని పేరు పెట్టలేదు. ఎవరయినా ఇక్కడ చెపితే న్యాయంకాదు. నా పార్టీ గురించి మాత్రము చెప్పుకున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– మందిరం మా పార్టీ పెట్టినది అంటే చంద్రస్వామిని పట్టుకొని వారు ప్రయత్నం చేస్తున్నారు.

శ్రీ ఎన్. జనార్ధన్‌రెడ్డి:– ఈ దేశములో ఒక పటిష్టమైనటువంటి కేంద్రములేని దాని వల్ల ఎన్ని అనర్థాలు జరిగాయో మీరు తెలుసుకోండి. అందువల్ల నర్సిరెడ్డిగారు ఇచ్చినటువంటి సలహా మంచిదని చెప్పి నేను వారికి కృతజ్ఞతలు చెపుతున్నాను. బాగా బ్రతకండి, శాశ్వతంగా, గట్టిగా ఉండండని ఆయన సలహా యిచ్చాడు. ఆయన చెప్పిన సలహా ఒకవేళ వారికి సంబంధము కలిగిన వారికి బాధకలిగినా ధైర్యముగా చెప్పగలిగినందుకు వారిని కృతజ్ఞతతో అభినందిస్తూ ఇంత కంటె....

శ్రీ సి. నర్సిరెడ్డి:– నేను ఎప్పుడూ అందరి మంచి కోరేవాడిని. మంచికోరి మంచి చెపితే తప్పులేదు కదా! వారు అంగీకరించినందుకు నేను కూడా వారికి కృజ్ఞతలు చెపుతున్నాను.

శ్రీ ఎన్. జనార్ధన్‌రెడ్డి:– నేను అహంకారపూరితములో ఆ పార్టీని భూస్థాపితంచేస్తాను, ఈ పార్టీని భూస్థాపితం చేస్తాను అనే మాటలు ఎక్కడా చెప్పను. అది మంచిది కాదు ఎవరికీ కూడా. ఈ ప్రజాస్వామ్యములో ఏ పార్టీని ఎవరూ భూస్థాపితం చేయలేరు. మమ్ములను భూస్థాపితం చేయాలంటే మళ్లా ఎదిగి ఇక్కడికి వచ్చాము. కాని ప్రజలను నమ్మకొని ప్రజల ఆదరణ, ఈ దేశములో సరయినటువంటి పరిపాలన చేయడానికి అర్హత సంపాదించుకోడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఇదిగో, ఈ పార్టీకి ఈ దేశాన్ని పరిపాలించేటటువంటి అర్హత ఉందని అనిపించుకోడానికి ప్రయత్నము

చేస్తున్నాము. ఆ ప్రయత్నంలో భాగంగానే ఈ రోజు ఈ ప్రభుత్వం సరయిన దారిలో నడవడానికి ప్రయత్నం చేస్తోందని చెప్పి మనవిచేస్తున్నాను. మీరందరు ఇచ్చిన సలహాలకు కృతజ్ఞతలు చెపుతూ.... .

(ఇంటరప్షన్స్)

శకుని నిన్నటివరకు మీతోనే ఉన్నారు. మీరే ఎడంగా పోయారు. కృతజ్ఞతలు చెపుతూ ముగిస్తూ నేను శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ఈరోజు ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ ఆయన మంత్రిగా ఉన్నప్పుడు చంద్రగిరి ఏరియాలో లో వోల్టేజి మొత్తంగా పరిష్కారం చేశానన్నారు. అది కరెక్ట్‌కాదు. ఇప్పుడు కూడా చిత్తూరు జిల్లాలో లో వోల్టేజి ఉంది. నిన్న కూడా రైతులు అంతా ఆందోళన చేశారు, అది వారి దృష్టికి తెస్తున్నాను. ఆ రోజు అడిగింది చంద్రగిరి ప్రాంతములో రైతాంగము సుమారు రూ. 7 కోట్లు ఎరియర్స్ ఉంటే బకాయిలు మేము కట్టలేమని విజ్ఞప్తిచేశారు. అది కూడా తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత మాఫీచేసిందని మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– 78లోది వదిలేసెయ్యండి. అప్పుడు మీ ఇద్దరు ఒకే పార్టీలో ఉన్నారు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అప్పుడు వారు ఏ పార్టీలో ఉన్నారు?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ఏ పార్టీలో ఉన్నా చేసినది తెలుగు దేశం ప్రభుత్వం అది మరచిపోకండి. రెండో విషయం ఇండస్ట్రీస్ గురించి మాట్లాడారు. ప్రైవేటు ఇండస్ట్రీస్ అయితే రైతులకు లాభం జరుగుతుందని ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది. ఇది వాస్తవం కాదని వారి దృష్టికి తెస్తున్నాను. ఈ షుగర్ ఫ్యాక్టరీస్ కోపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీస్ – చిత్తూరు జిల్లాలో చిత్తూరు కోపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ ఉంది. అది సహకార రంగములో ఉంది. రూ. 450 పే చేస్తున్నాము. ఈరోజు ఆంధ్ర రాష్ట్రములో ఏ ఫ్యాక్టరీ పే చేయనంత పే చేస్తున్నాము. ఆ విధంగా చేస్తున్నాము. అయితే కొన్ని షుగర్ ఫ్యాక్టరీలు సక్రమంగా పనిచేయడం లేదు. దానికి కారణం మీరు ఆలోచించాలి. రాజకీయ నాయకుల ఇంటర్ ఫియరెన్స్‌తో షుగర్ ఫ్యాక్టరీలు పనిచేయడం లేదని మీ ద్వారా తెలియజేస్తున్నాను. అన్ని షుగర్ ఫ్యాక్టరీలు రేపు రాబోయే రోజులలో మిల్లు

మిలియనర్స్‌కి, మల్టీ నేషనల్స్‌కి ఇచ్చినట్లయితే రైతులకు చాలా అన్యాయం జరుగుతుంది. దానిని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము. ఇప్పటికైనా ఆగ్రో బేస్డ్ ఇండస్ట్రీస్ రైతులకు ఉండే విధంగా మూడాలి. ఆ విధంగా చూస్తారా అని ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను. ఇక రెండవ విషయం–, ఈ రోజు ఎలక్ట్రిసిటీ గురించి ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది. లక్ష కనక్షన్స్ ఇస్తామన్నారు. ఇప్పటికి 27 వేలు మాత్రమే ఇచ్చారు. లక్ష ఏప్రిల్‌లో అంటున్నారు. ఇస్తారో ఇవ్వరో దేవుడికే తెలియాలి కాని నేను మీ ద్వారా ముఖ్యమంత్రిగారిని అడిగేది. ఇండస్ట్రీస్‌కి 25 శాతం పవర్‌కట్ అయితే వ్యవసాయానికి 50 శాతం పవర్‌కట్ ఉంది. దినానికి 18 గంటలు తక్కువ కాకుండా కరంట్ ఇస్తారా? కనీసం ఆ విధంగా ఇవ్వకపోతే ఇండస్ట్రీస్‌తో సమానంగా రైతులకు ఇస్తారా? అదే విధంగా ఈరోజు పవర్ టారిఫ్ 5 హెచ్.పి. వరకు తీసేస్తామని అన్నారు. ఈ రోజు తమిళనాడులో కాని ఇంకో రాష్ట్రములో కాని వ్యవసాయానికి కరంటు విషయములో మొత్తం మాఫీచేశారు. నేను వారిని అడిగేది కరంటు ఛార్జీలు 5 హెచ్.పి. పైన ఉంటే కూడా స్లాబ్ రేటయినా పెడతారా లేకపోతే ఉచితంగా ఇస్తారా అని అడుగుతున్నాను. అదే విధంగా ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది. ఈ రోజు లా అండ్ ఆర్డర్ మెయిన్‌టెయిన్ చేశామని చెప్పారు, చాలా సంతోషం.

ఎక్స్‌ట్రీమిస్ట్‌లను కంట్రోల్ చేశారేమోకాని, ఈనాడు కాంగ్రెస్‌వారి వెపన్స్ గన్స్ ఉన్నాయి. ఈ విధంగా మొత్తం రాష్ట్రాన్ని లూటీచేసే పరిస్థితికి వచ్చారు. ఈ లా అండ్ ఆర్డర్ వారికి వర్తిస్తుందా, లేదా, స్పష్టంగా తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, వారు షుగర్ ఫ్యాక్టరీస్ విషయం చెప్పారు. చిత్తూరు షుగర్ ఫ్యాక్టరీ బాగుందని నాకూ తెలుసు. ఏది బాగుండీ, ఏది బాగా లేనిదీ నాకు తెలుసు. విద్యుచ్ఛక్తి గురించి వోల్టేజ్ సమస్య గురించి అయన చెప్పారు. దాన్ని రెక్టిఫైచేశాము. తరువాత మరలా వోల్టేజ్ ప్రాబ్లం వచ్చింది. మరలా రెక్టిఫైచేయాలి. రైతులకు ఈనాడు యిస్తున్నటువంటి విద్యుచ్ఛక్తిని గురించి చెప్పారు. ఉన్నంతలో ఎంతవరకు చేయగలమో చేస్తాము.

శ్రీ కె. విద్యాధరరావు:– అధ్యక్షా, ముఖ్యమంత్రిగారి ఉపన్యాసము, గవర్నర్‌గారి స్పీచ్ ఎంత హాలోగా ఉందో, వారి జవాబు అంత షాలోగా ఉంది.

He has conveniently avoided all the points raised by us. రెండే రెండు ప్రశ్నలు ముఖ్యమంత్రిగారిని అడగదలచుకున్నాను. ఈ ప్రభుత్వం గత ముఖ్యమంత్రి చెన్నారెడ్డిగారి హయాంలో రైతులకు వడ్డీ రాయితీ యిస్తామని చెప్పి స్పష్టంగా అంగీకరించడం జరిగింది. ఇంటరెస్టు రేపే చేస్తూ చేస్తామని అన్నారు. నేను ప్రశ్నిస్తే సమాధానం చెప్పలేదు; కన్వీనియెంట్‌గా ముఖ్యమంత్రిగారు యిమీడియేట్‌గా గత సంవత్సరపు ఎరియర్స్‌ను ఏడ్జస్టు చేస్తారా? ఈ సంవత్సరం వడ్డీ రాయితీని మినహాయించి లోన్స్ వసూలుచేస్తారా? నిర్దుష్టమైన సమాధానం రావాలి.

ప్రపంచ బ్యాంకు టెండర్స్ గురించి స్కెకోల్లన్ రికన్‌స్ట్రక్షన్ ప్రోగ్రామ్ రూ. 8 కోట్లది రూ. 24 కోట్లకు వస్తే, తిరిగి నెగోషియేషన్స్‌చేసి, రికన్‌స్ట్రి డర్‌చేసి బిడ్స్ క్రింద మార్చి రూ. 12 క్రోట్లు సేవ్ చేశామని, నూటికి నూరు శాతం అనీ చెప్పారు. సంతోషం. ఈనాడు ప్రపంచ బ్యాంకు సహకారంతో శ్రీశైలం రైట్ బ్యాంచ్ కెనాల్, శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు 8 ప్యాకేజెస్ స్కీమ్స్ రూ. 148 కోట్ల వరకు ఉండేవి, కేవలం కొంత మంది కాంట్రాక్టర్లకు ఈ ప్రభుత్వం శ్వాలోచేయాలనే దురుద్దేశంతో, ప్రీక్వాలిఫికేషన్ టెండర్స్‌ను వారి యిష్టానుసారం ఎడ్జస్టుచేసి, రి ఎస్టిమేట్‌చేసి, అన్ని రకాలుగా మ్యానిపులేట్‌చేసి కేవలం ఐదుగురిని ప్రీ క్వాలిఫైచేసి, అన్ని కంపెనీలకు టెండర్స్ ద్వారా 50 నుండి 150 శాతం దాకా అదనంగా టెండర్స్ వస్తే, ఈ ముఖ్యమంత్రిగారు తాత్కాలికంగా ఆపి ప్రత్యేకంగా ప్రపంచ బ్యాంకుకు పంపించి ఆమోదం పొందడానికి ప్రయత్నం చేస్తున్న మాట వాస్తవమా? దీనివల్ల రాష్ట్ర ప్రభుత్వం మీద, పేద ప్రజానీకం మీద రూ. 90 కోట్ల అదనపు భారం పడుతున్న మాట వాస్తవమా? వెంటనే మీరు ఆ టెండర్స్‌ను క్యాన్సిల్‌చేసి, ప్రీక్వాలిఫికేషన్‌చేసి చేయగలరా? గతంలో ప్రిసిడెంట్స్ ఉన్నాయి. మీయొక్క నిజాయితీ బుజువు చేసుకుంటారా? కేవలం కాంగ్రెస్ పార్టీయొక్క ఎలక్షన్ ఫండ్స్ కోసం, పర్సెంటేజ్ వసూలు చేయడం కోసం రూ. 90 కోట్లు తీసుకుంటారా? స్పష్టంగా జవాబు చెప్పాలి. వరల్డ్ బ్యాంక్ టెండర్స్‌ను క్యాన్సిల్ చేయడం ఏమిటి? రూ. 90 కోట్లు అదనంగా వస్తే ఆమోదించడం ఏమిటి?

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, వారు కోఆపరేటివ్ లోన్స్ గురించి మెన్షన్‌చేశారు. అందులో రూ. 10 వేలది ఒకటి యిన్‌సెంటివ్, మీరు చెప్పక

పోయినా చేయడానికి సిద్ధంగా వున్నాము· చేస్తాము· I will implement it. వరల్డ్ బ్యాంకు గురించి, నేను యింతవరకు దాన్ని ఆపింది లేదు, దాని సంగతి నాకు తెలిసిందీ లేదు· దాన్ని ఆపితే ఆయనకు ఎంత వస్తుందో నాకు తెలియదు· ఆయన ఎందుకు మాట్లాడుతున్నారో, అటువంటి మాటలు మాట్లాడవద్దని మనవి చేస్తున్నాను· ఏదయినా వుంటే సబ్‌స్టాన్షియల్‌గా యివ్వమనండి స్పీకర్‌గారికి· I am prepared to enquire.

శ్రీ కె· విద్యాధరరావు:– అధ్యక్షా, ప్రీక్వాలిఫికేషన్ టెండర్స్ విషయం స్పష్టంగా అడిగాను·

శ్రీ యన్· జనార్ధన్‌రెడ్డి:– మీకు తెలియకుండా సభలో విషయం చెప్పినప్పుడు అది సరికాదని చెప్పవలసిన ధర్మం నాకు వున్నది· తాత్కాలికంగా కాదు కదా ఒక్క నిముషం కూడా నేను యింతవరకు ఆపలేదు· మీరు చెప్పారు, దాన్ని చేస్తే ఏదో వస్తుందని· మాకు కక్కుర్తి లేదు· అందువల్ల ఆ మాట దయచేసి అనకండి· ఆ పని చేసే పనయితే మీమ్ములను ఎందుకు పిలవవలసి వస్తుంది? మీ పార్టీ తరఫున రఘుమారెడ్డి వచ్చారు, టెండర్స్ ఎక్కువ వున్నాయి ఏమి చేద్దాము అని అన్నారు· ఇతరత్రా వ్యక్తుల మీద ఏదయినా వుంటే నాకు వ్రాసి పంపించండి· I am prepared to look into that. దానిలో మోటివ్స్ అట్రిబ్యూట్ చేయడం యిష్టం లేదు· ఇప్పుడు చెబుతున్నాను· వరల్డ్ బ్యాంక్ వర్క్స్ మీద కూడా మన ఎస్టిమేట్ సరిగా లేదు· I wrote on the file also to that extent. ప్రోపర్ ఎస్టిమేట్స్ లేవు, అందువల్ల కాంట్రాక్టర్లకు, వారికి వుండే నష్టం వారికే వుంది· ఆ విషయం సభ్యులకు మనవి చేయడం జరిగింది· 'మీ ఎస్టిమేట్స్ సరిగా లేవు' అని వరల్డ్ బ్యాంక్‌కు వ్రాయడం జరిగింది· ప్రజల డబ్బుకు కస్టోడియన్స్‌గా, ట్రస్టీస్‌గా వున్నాము కాబట్టి ఆ పనిలో న్యాయం చేయడంలో వెనుకాడము· ఎవరినీ విమర్శ చేయవలసిన అవసరం నాక్కైతే లేదు· మహానుభావులారా, మీకు వుందేమో, నాకు తెలియదు·

శ్రీ కె· విద్యాధరరావు:– అధ్యక్షా, సమాధానం రాలేదు· టెండర్స్ క్యాన్సిల్‌చేసి, రికాల్ చేస్తారా అని అడిగాను· మీరు యాంటిసిడెంట్ కదా· స్నెక్కోన్ కన్‌స్ట్రక్షన్ వర్క్, వరల్డ్ బ్యాంక్ ప్రోగ్రామ్ క్రింద, టెండర్స్ ఎక్కువ వచ్చాయని రికాల్ చేశారు· ప్రీక్వాలిఫికేషన్ సరిగా లేదని ప్రభుత్వం ఒప్పుకుంది· ఎవేల్యుయేషన్, రికాల్ చేసే విషయంలో సమాధానం చెప్పమనండి·

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– మీరు చెప్పింది కరెక్టు అయితే యాక్షన్ తీసుకుంటామని ముఖ్యమంత్రి చెప్పారు కదా.

శ్రీ కె. విద్యాధరరావు:– ఏడుగురు పీ క్వాలిఫై అయితే, మేము చెప్పిన దాని మీద యిద్దరిని డిలీట్ చేశారు. ఎవాల్యుయేషన్ తప్పు జరిగిందని ప్రభుత్వం అంగీకరించింది. సరిగా పీక్వాలిఫై చేస్తారా? రికాల్ చేస్తారా? ఔనా, కాదా, చెప్పమనండి. ప్రజలు అవగాహన చేసుకుంటారు. రాష్ట్రాన్ని సేవ్ చేయడానికి చూడండి. రూ. 90 కోట్ల భారం రాష్ట్రం మీద పడుతుంది. క్యాన్సిల్ చేసి రికాల్ చేస్తామని చెప్పండి. గతంలో ఇలా చేసిన ప్రిసిడెంట్స్ వున్నాయి. స్కామ్లోన్ రికన్స్ట్రక్షన్ ప్రోగ్రామ్ విషయంలో మొదట క్యాన్సిల్ చేసి రికాల్ చేయడం జరిగింది.

మిష్టర్ డిప్యూటీ స్పీకర్:– వారు కన్స్ట్రక్టివ్‌గా చెప్పారు.

శ్రీ కె. విద్యాధరరావు:– తమరే ఈ విధంగా చెబితే ఎలా? మీరు మా రెస్క్యూకి రావాలి. పీ క్వాలిఫికేషన్ సరిగా జరగలేదని మీ ప్రభుత్వం అంగీకరించి, డిలీట్ చేశారు. దాన్ని గురించి చేస్తారా? లేదా?

మిష్టర్ డిప్యూటీ స్పీకర్:– మీరు జనరల్‌గా అడిగారు. ఆయన జనరల్‌గా చెప్పారు. ఇంకా ఏదైనా అనుమానం వుంటే సమాచారం వుంటే యివ్వండి. దాని మీద యాక్షన్ తీసుకుంటామని అన్నారు.

శ్రీ కె.విద్యాధరరావు:– పరిశీలిస్తాను అని చెప్పమనండి. ఆ కమిట్‌మెంట్ కూడా లేకపోతే ఎలా? ఏడుగురు పీ క్వాలిఫై అయితే యిద్దరిని డిలీట్ చేశారు. ఈ హౌస్‌లోనే జరిగింది.

మిష్టర్ డిప్యూటీ స్పీకర్:– పబ్లిక్ యింటరెస్టు వున్న యిస్యూ. ముఖ్య మంత్రిగారు సమాధానం చెప్పారు కదా.

Sri K. Vidyadhara Rao:– In my speech on Governor's I have all the particulars and even the prequalification also. I have given the details categorically.

మిష్టర్ డిప్యూటీ స్పీకర్:– ఉపన్యాసం ఎందుకు?

శ్రీ కె. విద్యాధరరావు:– ఉపన్యాసం కాదు. వారు పరిశీలిస్తారా? లేదా? టెండర్స్ రికాల్ చేస్తారా? లేదా? వారికి చిత్తశుద్ధి వుంటే చెప్పమనండి. చేయకపోతే చేయను అని చెప్పమనండి.

శ్రీ ఎన్. జనార్ధన్‌రెడ్డి:- కాని, ఇది అంత మంచి పద్ధతి కాదేమోనని మనవి చేస్తున్నాను. ఈ ప్రొవిజన్స్ మీద హైకోర్టులో కేసు ఉన్నది. నన్ను హైకోర్టుకు వ్యతిరేకంగా మొమ్మంటారా?...యస్.. High Court said they are correct. 6.00 సా.

(ఇంటరప్షన్)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, గవర్నమెంటు ప్రాపర్టీని కాపాడడానికి రిక్వెస్టు చేస్తున్నాము.

మిష్టర్ డిప్యూటీ స్పీకర్:- మీరు మాట్లాడారు అయిపోయింది..... మధ్యలో మీరు ఎందుకు?.....

Sri N. Janardhana Reddy:- It was adjudicated by the High Court. There is nothing I can.

శ్రీ పి. నాగేశ్వరరావు:- చీఫ్ మినిష్టరుగారు కొన్ని విషయాలు అవాయిడ్ చేశారు. దయచేసి, ఇప్పుడు అయినాసరే చెప్పమనండి? ప్రజలకు అందరికి అర్థమవుతుంది. అవాయిడ్ చేయకుండా ఆన్సర్ చేస్తే బాగుంటుంది. ఇప్పుడు, హాస్పల్స్ బ్యాలెన్సు ఇంక్రీజ్ చేస్తారా; లేదా? (మెఫ్ ఛార్జీలు) లాండు రిఫారమ్స్ గురించి ఎమెండుమెంటు బిల్లు తీసుకు వాస్తారా లేదా? సుప్రీమ్ కోర్టు జడ్జిమెంటు ననుసరించి చేస్తారా? మినిమమ్ వేజ్ అన్ ఆర్గనైజ్డ్ సెక్టార్‌లో మీరు రిఆర్గనైజ్ చేస్తారా? వారికి వేజ్ బోర్డు వేస్తారా లేదా? different kinds of employees those who have helped you in 1989 elections are agitating, whether it is part-time lecturers, paid secretaries, etc. వారి సమస్యలను పరిష్కరించడానికి మాట్లాడడానికి పిలుస్తారా లేదా (ఎక్సిన్ ది టేబుల్) డా. అంబేద్కర్ సెంటినరి సెలెబ్రేషన్స్ సందర్భంగా లెఫ్ కన్‌వికుట్టుకు రెమిషన్ ఇస్తారా? డైరెక్ట్ క్వశ్చన్ అడుగుతున్నాను. చీఫ్ మినిష్టరుగారు నోట్ చేసుకోవాలని కోరుతున్నాను. లేదా ఒక్కొక్క దానికి సమాధానం చెప్పండి?

శ్రీ ఎన్. జనార్ధన్‌రెడ్డి:- వారు అడిగినదానికి - టుమారో దేర్ యీజ్ ఎ బడ్జెట్....అయాం నాట్ గోయింగ్ టు ఆన్సర్ నౌ...

శ్రీ పి. నాగేశ్వరరావు:- లెఫ్ కన్‌వికుట్ కూడా బడ్జెట్‌లో ఉంటుందా అండి?

ఎన్. జనార్ధన్‌రెడ్డి:– అది ఆలోచిస్తాము.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:– స్పీచ్ ఇవ్వను. పాయింట్ ఆఫ్ ఆర్డర్. లెజిస్లేటివ్ రూల్స్ ప్రకారం – ఒక ముఖ్యమంత్రిగారు కమిట్ అయ్యారు. రేపు బడ్జెట్ ఉన్నది కాబట్టి, ప్రకటన చేయలేనని చెప్పారు. నాగేశ్వరరావుకు, నేను ఆయన అడిగిన దానికి బడ్జెట్ ఉన్నది కాబట్టి, వాగ్దానం చేయలేమని ఇక్కడ చెప్పారు. కాని, జిల్లాలో పోయినప్పుడు ప్రతి పద్దు కింద ఇన్ని ఇస్తాను, ఇంత డబ్బు ఇస్తాను అని చెప్పారు ముఖ్య మంత్రిగారు అది వయలేషన్ కాదా?.....

మిష్టర్ డిప్యూటీ స్పీకర్:– జిల్లాలో చేసిన ఎనౌన్స్‌మెంట్....

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:– ముఖ్యమంత్రిగారు చెప్పారు. వారు టూర్‌లోగ్గాంట్స్ ఇస్తున్నామని ఎనౌన్స్ చేశారు. బడ్జెట్ ఎఫెక్ట్ అవుతుందా, లేదా అనేది వేరే విషయం. ఇప్పుడు, నాగేశ్వరరావు....

శ్రీ వి. నాగేశ్వరరావు:– లాండు రిఫారమ్స్‌కు బడ్జెట్‌కు ఏమి సంబంధం? How does the amendment to land reform law relate to the budget. The Chief Minister said that there is budget tomorrow. I heard Mrs. Laxmi Devi telling that they are going to enhance from Rs. 150 to Rs. 200/-. బయట ఏమో చెప్పుతున్నారు. బడ్జెట్ వచ్చేసరికి ఏదో చెప్పుతున్నారు. మాకు ఏమీ అభ్యంతరంలేదు. ఎలక్షన్స్ జరుగుతాయి; ప్రజలు అర్థం చేసుకుంటారు. మళ్లీమళ్లీ చీఫ్ మినిష్టరుగారిని అడుగుతున్నాను. లాండు రిఫారమ్స్ ఎమెండుమెంటు పెడతారా లేదా? బడ్జెట్ ఉంటుంది అంటున్నారు. లెవీ కన్వీకు గురించి ఏదో ఆలోచిస్తామంటున్నారు. అన్ ఆర్గనైజ్డ్ సెక్టార్‌లో వేజ్‌బోర్డు రివిజన్ పెట్టండి అంటే దానికి బడ్జెట్‌తో సంబంధం ఏమిటి అండీ? Are we not such an understanding people?

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– ముఖ్యమంత్రిగారు, నేను లేవనెత్తిన సమస్యలకు ఒక్కదానికి కూడా సమాధానం చెప్పలేదు – అంతా దాటేస్తూ చెప్పారు. ఎస్ఎల్బీసికి గత సంవత్సరం 10 కోట్లు కేటాయిస్తే వాటిలో మూడుకోట్లు మాత్రమే రిలీజ్‌చేసి 7 కోట్లు రిలీజ్ చేయకుండా ఉంటే, 7 కోట్లు ఏప్రిల్‌లోపల ఇస్తామని నల్లగొండలో ప్రకటించారు. ఆ తరువాత వారు ఇంజనీరింగు డివిజన్‌లను ఎత్తి పారేశారు. అసలు యీ శ్రీ శైలం –

ఎస్ఎల్బిసికు కేటాయించినది ఎక్కడకు పోయినట్లు? అని ఒక ప్రశ్న? రెండవది – ఇండ్లకు రూ. 104 కోట్లు కేటాయించారని చెప్పారు. 104 కోట్లతో అసలు ఇండ్లు ఎక్కడైనా కట్టారా? మొత్తం నిన్నటిదాకా ఆపి, మళ్లీ నిన్న మొన్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్రారంభించారు. ఏడాది మొత్తం కట్టిన ఇళ్లు ఎన్ని? ఇదివరకు కట్టిన ఇళ్లు బకాయిలు వసూలు చేసుకుంటూ కట్టండి, లేకుంటె లేదని ఆదేశించారు. మూడవది – కనేసం, ఇళ్లు దేవుడు ఎరుగు – భూమి సమస్య కాడికి వస్తే మేము దాన్ని ఎత్తేస్తున్నామని ప్రకటించారు. ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి ప్రభుత్వం కేటాయిస్తుందా?

శ్రీ ఎన్. జనార్ధన్‌రెడ్డి:– ఎస్ఎల్బిసి గురించి మాట్లాడింది – ఈ సంవత్సరం 10 కోట్లు పెట్టి ఉంటే, దాన్ని ప్రభుత్వం డైవర్టు చేశారు. తిరిగి నేను రెసోర్ చేసి-యీ సంవత్సరం ఎంతవరకు ఖర్చు చేయగలమో అంత ఖర్చు చేయమని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. 7.3 కోట్లు దాన్ని యీ సంవత్సరం రివైజ్ చేయడం జరిగింది. పై సంవత్సరం కూడా ఉంటుంది. అవసరమైతే, ఆ నిధులు కంటిన్యూ చేయడానికి అవకాశం ఉంటుంది.

శ్రీ సివాచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు జవాబులు ఎక్కువగానే చెప్పారు. ఒక్కటేప్రశ్న అడుగుతున్నాను వారిని, సమాధానం చెప్పాలి. షుగర్ సెస్సు ఒకటి ఉన్నది. షుగర్ ఫ్యాక్టరి జోన్‌లో పర్‌టన్ షుగర్ కేన్‌కు రూ. 5 కలెక్టు చేస్తున్నారు. దాన్ని రోడ్డు ఫండు అంటారు. ఆ డబ్బును ఫ్యాక్టరీ జోన్‌లో ఖర్చు వేయాలి. కాని, పంచాయతీ రాజ్‌కు సంబందించి, మునిసిపాలిటీలకు సంబంధించి ఖర్చు అవుతున్నది. కాని ఆర్ అండ్ బికి చెందినవి ఖర్చు కావడం లేదు. ప్రభుత్వం జీవో ఉన్నది – ఆ జోన్‌లో ఖర్చు చేయాలని ఉంది. ఆ జీవోకు భిన్నంగా జనరల్ బడ్జెట్‌లో హూల్ చేసి ఆ గ్రాంటును ఖర్చు చేస్తున్నారు. షుగర్ ఫ్యాక్టరీలకు 100 కి.మీ దూరంలో షుగర్‌సెస్ పేరుతో తీసుకుంటున్నారు. దానిని సంబంధిత ఫ్యాక్టరీ జోన్‌లోనే ఖర్చు చేయాలి. కానీ ఆ రకంగా జరగడం లేదు. దీనిని అధిగమించాలంటే బడ్జెట్ ఎలొకేషన్ అవసరం కనుక ప్రభుత్వం జి.వో. అన్నా తేవాలి, చట్టం అయినా చెయ్యాలి. 7 సంవత్సరాలుగా మేము ప్రయత్నం చేస్తున్నాము. గత ప్రభుత్వంలో ఎన్.టి. రామారావుగారు ఉండగా ఒక చీఫ్ ఇంజనీరును పెట్టారు. ఈ ప్రభుత్వంలో కూడా శ్రీనివాసులురెడ్డిగారు, మిగతా వారూ కూడా ప్రయత్నం చేశారు. జి.వోకు బిన్నంగా వసూలు చేస్తున్నారు. అధికారులు తయారుచేశారు. శాసన సభలో హామీ ఇవ్వండి. ఆ సంబంధిత జోన్‌లోనే ఖర్చు చేయాలి. ఆ డబ్బును. ఉదాహరణకు మా వద్ద

ఒక షుగర్ ఫ్యాక్టరీ వద్ద రూ. 50 లక్షలు ఖర్చు చేయవలసింది చెయ్య లేదు. ఈ విధంగా చాలా ఫ్యాక్టరీలుండవచ్చును. ఒక మీటింగ్ పెట్టండి. లేదా మంత్రి సంతోష్‌రెడ్డిగారికి అప్పగించండి. ఏదో ఒక ప్రయత్నం ఈ సమస్యకు చెయ్యాలి. ముఖ్యమంత్రిగారు చెప్పాలి.

శ్రీ ఎన్. జనార్ధన్‌రెడ్డి:– గౌరవ సభ్యులు చెప్పిన వాటిలో ప్రతి సబ్జెక్టును షేను అన్సర్ చేయడం కొంత కష్టం. ఎక్కడ సమాధానం చెప్పాలో, ఎక్కడ క్లారిఫికేషన్ కావాలో అక్కడ చెబుతాను. ఈ విషయంలో క్లారిఫికేషన్ అవసరం లేదు. వారు చెప్పింది యదార్థం. ప్రభుత్వం పరిశీలిస్తోంది. జవాబు చెప్పనంత మాత్రాన వారు చెప్పిన సమస్యలకు అటెన్షన్ ఇవ్వలేదని కాదు. నోట్ చేసుకోవడం జరుగుతోంది. చాలా మంది ఈ సమస్యను నా దృష్టికి తెచ్చారు. ఇది చాలా క్రానిక్ డిసీజ్. దీని పరిష్కారానికి ప్రయత్నం చేస్తాను.

శ్రీ సి. నర్సిరెడ్డి:– మహబూబ్‌నగర్ జిల్లాకు ఇరిగేషన్ విషయంలో చాలా అన్యాయం జరిగింది. ఈ విషయం ఎక్స్‌పర్ట్స్ చెప్పారు, రిపోర్టులలో వ్రాయబడింది. మహబూబ్‌నగర్ జిల్లాలో జూరాల కరువు ప్రాంతం క్రింద నిర్మాణం జరుగుతోంది. దీనికి గత సంవత్సరం బడ్జెట్‌లో కేటాయించినది రూ. 24 కోట్లు అయితే రూ. 12 కోట్లు కూడా ఖర్చు చేయలేదు. పోగ్రెస్ చాలా పూర్‌గా ఉంది. దీనికి అనుబంధమైన భీమా ప్రాజెక్టు కూడా తీసుకురావాలని ముగ్గురు ఇంజనీర్లతో కమిటీ వేస్తే, వారు ఆలోచించి, గవర్నమెంటుకు రిపోర్టు పంపారు. అది గవర్నమెంటు వద్ద పెండింగులో వుంది. ఈ రెండు విషయాలపైన ప్రభుత్వం త్వరగా ఆలోచించి సరైన నిర్ణయం త్వరగా తీసుకునే ఆలోచన ఉందా? వెనుకబడిన ప్రాంతాలను గుర్తిస్తారా? వీటికి ప్రాముఖ్యత ఇస్తారా?

శ్రీ ఎన్. జనార్ధన్‌రెడ్డి:– జూరాల గురించి ప్రభుత్వం తీవ్రంగా పరిశీలిస్తోంది. అలాగే మిగతా విషయాలకు కూడా పరిశీలిస్తుంది.

శ్రీ సయ్యద్ అలీ:– మధ్యలో స్పీకర్ సాహబ్ ఆజ్ హీ చీఫ్ మినిస్టర్ సాహబ్ కే చేంబర్ మే హమ్ లోగ్ మిలే థే ఉస్ వక్త్ ఉన్కీ తవజ్జో మబ్‌జూల్ కరానే థే కి ఫ్రైడే కో తమామ్ మసాజిద్ సే లౌడ్ స్పీకర్స్ నికాల్ దీజియే గయే థే అబ్ లగానే కీ ఇజాజత్ దీజియే తాకి రమదాన్ కా మహీనా భీ షురూ హో చుకా హై. లౌడ్ స్పీకర్స్ అజాన్ ఔర్ ఇఫ్తార్ కే వక్త్ సైరన్ బజానే కీ ఇజాజత్ దీజియే తో ఉస్ వక్త్ చీఫ్ మినిస్టర్ నే హమ్‌సే యకీన్ దిలాయే థే కి అజాన్ వగైరా దే సకతే హైం. లేకిన్ కలెక్టర్ సాహబ్ నే సిర్ఫ్ 23 మసాజిద్ మే హీ లౌడ్ స్పీకర్స్ ఇస్తేమాల్ కరనే కీ ఇజాజత్ దీ హై. మైం చీఫ్ మినిస్టర్ సాహబ్ సే మతాలబా కరతా హూం కి జితనే భీ లౌడ్ స్పీకర్స్ సర్‌కార్ నే సీజ్ జబ్త్ కియే గయే హైం వహ్ వాపస్ కర్ దీజియే ఔర్ తమామ్ మసాజిద్ మే లౌడ్ స్పీకర్స్ ఇస్తేమాల్ కరనే కీ ఇజాజత్ దీజియే.

శ్రీ ఎన్. జనార్ధన్‌రెడ్డి:– వారు, మరికొందరు నా ఛేంబర్‌కు వచ్చి రిప్రజంట్ చేశారు. నేను సాయంత్రం కమీషనర్‌ను రమ్మని చెప్పినాను. వారు వచ్చిన తరువాత మాట్లాడి సెట్‌రైట్ చేస్తాను.

శ్రీ సయ్యద్ సజ్జాద్ (ఆసిఫ్‌నగర్):– మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాదుకు ఎలక్షన్స్ పెడతారా? 31వ తేదీ మార్చికి టర్మ్ అయి పోతుంది.

శ్రీ ఎన్. జనార్ధన్‌రెడ్డి:– మార్చి 31 తరువాత తెలుస్తుంది.

శ్రీ వి. జగపతిరావు:– అధ్యక్షా, కొన్ని ప్రాజెక్టులకు సంబంధించిన ముఖ్యమైన విషయాలని సభ దృష్టికి తెచ్చాను. ముఖ్యమంత్రిగారు ప్రేమతోనో, పక్షపాతంతోనో నేను రైజ్ చేసిన వాటిలో ఏ ఒక్క పాయింట్‌కు సమాధానం చెప్పలేదు. నేను ప్రేమతోనే అనుకుంటాను. చిన్న క్లారిఫికేషన్ కావాలి. ఎస్.ఆర్.ఎస్.పి. ప్రాజెక్టుకి ప్రపంచ బ్యాంక్‌తో ఎగ్రిమెంట్ చేసుకున్నాము. డేట్ ఆఫ్ కంప్లిషన్ ఇప్పటికి నాలుగుసార్లు మారి, 1995కి కంప్లీట్ చేస్తామన్నారు. దీనికి రూ. 475 కోట్ల ఖర్చు చేయాలి. 1995 కి ఈ మొత్తం ఖర్చుచేసి, పూర్తి చేస్తారా? బడ్జెట్ ప్రొవిజన్ సఫిషియెంట్‌గా పెట్టారా? వరల్డ్ బ్యాంక్ టెండర్స్ పిలిచారు. కొన్ని ఫైనలైజ్ చేశారు. కొన్ని చెయ్యలేదు. రెండు సంవత్సరాల క్రితం ఫైనల్ చేసినవి కూడా 17 శాతం, 18 శాతం మాత్రమే వర్క్స్ కంప్లీట్ అయినాయి. వాటి మీద ఏ చర్య తీసుకో బోతున్నారు? మూడు సంవత్సరాలలో పూర్తి చేయడానికి ఏ చర్య తీసుకో బోతున్నారు? ఇక స్టాఫ్ విషయం చూస్తే, ఒక్క చీఫ్ ఇంజనీరు ఉన్నారు. అయనకే మరొక సి.ఇ. పోస్టు ఉంది. అది 'టాడా'ది. దానికి అయన ఇన్‌ఛార్జి. ఎస్.ఆర్.ఎస్.పి.సి.ఇ. డిజైన్స్, ఆదిలాబాదుకు కూడా ఇన్‌ఛార్జి అయనే. జి.వి.సి. డ్యాం సైట్‌కి కూడా అయనే ఇన్‌ఛార్జి. జి.వి.సి. – 4 కరీంనగర్‌కు కూడా అయనే ఇన్‌ఛార్జి. మెయిన్‌టెనెన్స్ డివిజన్స్, జుక్కల్‌కి కూడా అయనే ఇన్‌ఛార్జి. అయన రెండు చీఫ్ ఇంజనీర్ పోస్టులకు 5 యస్.ఇ పోస్టులకు ఇన్‌ఛార్జిగా ఉన్నారు. 5 ఎస్.ఇ. పోస్టులు వేకెంట్‌గా ఉన్నాయి. డి.ఇ. పోస్టులు 15 వేకెంట్‌గా ఉన్నాయి. ఎ.ఇ. పోస్టులు 55 వేకెంట్‌గా ఉన్నాయి. గత రెండు సంవత్సరాలుగా వేకెంట్‌గా పెట్టారు. ఎప్పుడు ఈ పోస్టులను ఫిలప్ చేస్తారు? ఈ ప్రాజెక్టును 1995లో పూర్తి చెయ్యడానికి రూ. 475 కోట్లు ఏ రకంగా ప్రొవైడ్ చేస్తారు? నేను 10 పాయింట్స్ అడిగాను. ఒక క్లారిఫికేషన్ అయినా ఇవ్వండి.

శ్రీ ఎన్. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, ఎస్.ఆర్.ఎస్.పి. పూర్తి చెయ్యడానికి బడ్జెట్‌లో ఎంత పెడతారు అంటే చెప్పను. రేపు తెలుస్తుంది. ఇరిగేషన్ విషయంపై వారు చెప్పిన ప్రాజెక్టుల క్రింద ఎక్స్‌పిడైట్ చెయ్యడానికి చర్య తీసుకుంటాము వీటిని మానిటర్ చెయ్యడానికి ఒక సెల్‌ను ఏర్పాటు చేయబోతున్నాము. త్వరత్వరగా పూర్తి చెయ్యాలని కూడా గట్టిగా కృషి చేస్తున్నాము. వేకెంట్ పోస్టుల విషయంలో కోర్టుల మూలంగా కొంత జాప్యము జరిగినా ఇటీవల ఫిలప్ చేయడానికి డి.పి.సి. మీట్ అయింది. త్వరలోనే ఆ పని పూర్తి అవుతుంది. నేను కూడా ఆ కొరత గ్రహించాను. ఇరిగేషన్ శాఖ పూర్తిగా పేరలైజ్ అయింది. ఒకచోట అని కాదు. చాలా చోట్ల ఉంది. వేకెన్సీలను ఫిలప్ చేయడానికి వెంట వెంటనే చర్యలు తీసుకుంటాము.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ (డోర్నకల్):– 1981 జనాభా లెక్కల ప్రకారం మన రాష్ట్రంలో గిరిజనుల జనాభా దాదాపు 37 లక్షలు. అందులో మైదాన ప్రాంతంలో నివసించే వారి సంఖ్య 23 లక్షలుంటుంది. మిగతా వారు ఏజెన్సీ ప్రాంత గిరిజనులు. కానీ ఇంతవరకూ ప్రభుత్వ పరంగా రెసిడెన్షియల్ స్కూల్స్, ఆశ్రమ స్కూల్స్ కానీ మైదాన ప్రాంతాలలో ఒకటి కూడా ఇవ్వలేదు. వచ్చే సంవత్సరం బడ్జెట్‌లో 10 రెసిడెన్షియల్ స్కూల్స్ తీసుకుంటామన్నారు. వాటిలో ఏమయినా మైదాన ప్రాంతంలో ఆశ్రమ స్కూల్సు తీసుకుంటారా? రెసిడెన్షియల్ స్కూల్సు తీసుకుంటారా?

శ్రీ ఎన్. జనార్ధన్‌రెడ్డి:– వారు చెప్పిన సలహా ఆలోచిస్తాను.

6.20 సా. శ్రీ పి. రామయ్య:– అధ్యక్షా, వందల, వేల కోట్ల రూపాయల డబ్బును అడిగి ముఖ్యమంత్రిగారిని నేను ఇబ్బంది పెట్టదలచుకోలేదు. రెండు సామాజిక విషయాలని వారి దృష్టికి తెస్తాను. ఈనాడు ప్రతి రాజకీయ వేత్త, ప్రతి నాయకుడు, ప్రతి మంత్రి వ్యవసాయ కార్మికుల గురించి మాట అనకుండా లేరు. ఇన్ని ప్రణాళికలు అయిపోయాయి. ఇన్ని పథకాలు అయిపోయాయి. అయినా కూడా దరిద్రం అట్లాగే ఉంది. వారి ప్రయోజనాలను రక్షించడానికి సమగ్రంగా ఒక చట్టం లేదు. ఒక అనధికార బిల్లు మన అసెంబ్లీ ముందే ఉంది. దాని గురించి ప్రభుత్వం ఏమి ఆలోచించింది? చర్చకి తెస్తారా? పక్కకి పెడతారా? వారే మరొక బిల్లు తెస్తారా? మరొక విషయం. నేను చెప్పబోయే విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారు

సోర్టివ్‌గా తీసుకోవాలి. ఇందాక ఓంకార్‌గారు 1978 సంవత్సరపు భూ పోరాటం గురించి చెబితే కొంత ఆన్సర్ చెప్పారు. ఆ సందర్భంలో నేనూ ఉన్నాను. అప్పుడు సుందరయ్యగారి నాయకత్వంలో వెళ్లిన రాయబార వర్గాలలో వారిని నేను కూడా మూడు, నాలుగు సార్లు కలిశాను. వారు చెప్పింది వాస్తవం. అటువంటి ల్యాండ్స్ గురించి వివరాలు బుక్‌లెట్ క్రింద అచ్చు వేయించి ఇచ్చాము. పరిశీలించారో, లేదో? ఇప్పుడు వారు చెప్పిన దానికి రెలెవెంట్‌గా ఉందో లేదో వారే పరిశీలించుకోవాలి. ఆ సందర్భంగా మేము ఆ రోజు కోరిందేమంటే, మేము భూములను అధిగమించడానికి వెళ్లలేదు. ఇది బినామీ ట్రాన్స్‌యాక్షన్‌లో ఉంచుకున్న భూమి అని గుర్తింప చేయడానికి జండాలు పాతే ఉద్యమమే ఆ రోజున కొనసాగించాము. ఆ ఉద్య మానికే తాళలేక నెల్లూరులో పోలీసులు కాల్పులు జరిపి ఒక హరిజన యువకుని పొట్టన పెట్టుకున్నారు. మరొక హరిజన యువకుని చేయి తీసేశారు. 1978-79లో ఇది జరిగింది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- ఇప్పటి సంగతి చెప్పండి.

శ్రీ పి. రామయ్య:- అదే చెబుతున్నాను. రెండు తాలూకాలలోని గ్రామ సీమలలో దాదాపు వారం రోజుల పాటు 144వ సెక్షన్ కొనసాగించారు. ఆ రోజు ఆ సందర్భంగా, ఇదే సభలో, అప్పుడు రెవెన్యూ మంత్రిగారయిన జనార్ధన్‌రెడ్డిగారు, ఒక డిక్లరేషన్ ఇచ్చారు. నిజమే. కొన్ని ట్రాన్స్ యాక్షన్స్ జరిగినట్లుగా ఉన్నాయి. సుయోమోటోగా కలెక్టరుతో విచారణ చేయించడానికి పూనుకుంటాము, దానికి అనుగుణంగా సీలింగ్ చట్టానికి సవరణలు తెస్తామని ఆనాడు రెవెన్యూ మంత్రిగా ఉన్న, ఈ ముఖ్యమంత్రి గారే చెప్పారు. కావాలంటే రికార్డు చూడండి. మేము అడిగేది ఇప్పుడు అదే

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- ఈ మధ్యన గవర్నమెంట్స్ మారాయి.

శ్రీ పి. రామయ్య:- సరే, రెలవెంట్‌గా ఉంటే తీసుకోండి. సర్‌ప్లస్ ల్యాండ్ పంపకములో చల్లపల్లి రాజాగారు 7 సంవత్సరాలు మమ్మలిని ముప్పుతిప్పలు పెట్టి, కోర్టులకు ఈడ్చి, నానా ఇబ్బందులూ పెట్టారు అటువంటి సందర్భాలలో వారి ప్రభుత్వమే వారికి అండగా నిలిచింది. ఒక చిన్న అవకాశం వచ్చినప్పుడు, ఈ ప్రభుత్వమే 2,600 ఎకరాల సర్‌ప్లస్ ల్యాండ్‌ని పంచింది. అప్పుడెంత పంచారు, ఇప్పుడెంత పంచారు?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:– ఉపన్యాసం కాదండీ క్లారిఫికేషన్ అడగాలి

శ్రీ పి. రామయ్య:– అందరూ ఉపన్యాసమే చెబుతున్నారు. చట్టానికి సవరణ తెస్తారా లేదా?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్.– ఇక వదిలేయండి. మరీ ఎక్కువయితే కన్ ఫ్యూజ్ అవుతారు. అంతవరకూ ఆన్సర్ వస్తే చాలు.

శ్రీ పి. రామయ్య:– నక్సలైట్స్ దాడి చేసిన సందర్భాలలో సంబంధీ తులకు నష్టపరిహారం ఇస్తామన్నారు. అది కాంగ్రెస్ పార్టీవారికేనా? మిగతా వారికి కూడానా?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:– అందరికీ అని చెప్పారు.

శ్రీ పి. రామయ్య:– మహబూబ్‌నగర్ జిల్లాలో రహీం అనే, శ్రీనివాస్ అనే కార్యకర్తలు నక్సలైట్స్‌తో హత్యగావించబడితే, వారి కుటుంబాలకు ఏమయినా నష్టపరిహారం ఇచ్చారా? చెప్పమనండి.

(ఇంటరప్షన్స్)

అది కూడా బడ్జెటుకు సంబంధించినదే అంటారా?

శ్రీ ఎన్. జనార్ధన్‌రెడ్డి:– గౌరవ సభ్యులు రామయ్యగారు చెప్పింది నాకు ఏమీ తెలియడం లేదు. రెవెన్యూ మంత్రిగా కొన్ని పనులు చేశారన్నారు. ఏం కావాలో తెలియలేదు.

శ్రీ పి. రామయ్య:– 1978 భూ పోరాట సందర్భంగా రెవెన్యూ మంత్రిగా ఇదే సభలో ల్యాండ్ సీలింగ్ చట్టానికి సవరణ చేస్తామన్నారు. 1979లో వారు రెవెన్యూ మంత్రిగారు. ఇప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఇప్పుడు ఆ చట్టానికి సవరణ తెస్తారా లేదా?

శ్రీ ఎన్. జనార్ధన్‌రెడ్డి:– నేను అప్పుడు చెప్పాను. చట్టానికి సవరణ బిల్లు పెట్టాను. తరువాత ప్రభుత్వాలు మారాయి. అయినా సుప్రీం కోర్టును దృష్టిలో పెట్టుకుని వీటన్నిటినీ పున:పరిశీలించడానికి ప్రయత్నం చేస్తున్నాము.

శ్రీ పి. రామయ్య:– మంచిదే. అగ్రికల్చర్ లేబర్ చట్టం గురించి అడిగాను

కృతజ్ఞతా ప్రతిపాదనపై చర్చ.

మిష్టర్ డిప్యూటీ స్పీకర్:– నాన్ అఫిషియల్ రెజల్యూషన్‌లో వస్తుంది కదా?

శ్రీ ఎన్. జనార్ధన్‌రెడ్డి:– వ్యవసాయ కార్మికుల గురించి నేను వ్యవసాయ శాఖ మంత్రిగా ఉండగానే చెప్పాను. వ్యవసాయ ఉత్పత్తులు పెరగాలి అంటే విత్తనాలు, టెక్నాలజీ, నీరు, ఎరువులు, పురుగుల మందులు వీటితో పాటు, వ్యవసాయ కార్మికుల సంక్షేమం కోసం పథకాలు తెస్తామని చెప్పాను. వేచి చూడండి. చేసి చూపిస్తాను.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ:– అధ్యక్షా, నాకు తెలియని విషయం ఒకటి తెలుసుకోవాలి అనుకుంటున్నాను. భూ సమస్యల గురించి చెప్పమని అంటే బడ్జెటుకు ముడేశారు. తరువాత దానిని దాటేశారు. ఈ సందర్భంగా నేను ఒకటి మనవి చేస్తున్నాను. సుప్రింకోర్టు మన రాష్ట్ర ప్రభుత్వానికి కొన్ని ఆదేశాలు ఇచ్చి ల్యాండ్ రిఫార్మ్స్ అమలు చేయాలని చెప్పారు. ఆ తరువాత ఇంత వరకూ అమలు జరగలేదు. అందువల్లనే గవర్నరుగారి ప్రసంగం పైన ప్రతిపక్షాల వారు దీనిని ఎక్కువగా ప్రెస్ చేసి మాట్లాడారు. దాని ఊసు ఎత్తలేదు. దాని వల్ల అర్థం అయ్యేదేమంటే ఇప్పుడు పార్లమెంటు ఎన్నికలు వస్తున్నాయి. వారయినా, మేము అయినా పోవలసిందే. ఈ రాష్ట్రంలో 10 లక్షల ఎకరాల మిగులు ఉందని ఆల్‌రెడీ కన్‌ఫర్మ్ అయింది: దానిని దాచి, భూమి లేని పేదలకు పంచకుండా మీరు రిజర్వేషన్‌లో ఉన్నారనే అపోహకు దారి తీయకుండా, చూడాలి. దాటవేయడం సరికాదు. సర్వేనదే అని చెబితే, దానికి కన్‌విన్స్ కావడానికి నేను సిద్ధంగా ఉన్నాను.

శ్రీ ఎన్. జనార్ధన్‌రెడ్డి:– దాని గురించి సుప్రింకోర్టును కూడా దృష్టిలో పెట్టుకుని కావలసిన మార్పులు, చేర్పులు తప్పకుండా చేస్తాము.

శ్రీ ఎం.బి. చౌహాన్ (దేవరకొండ):– ఎప్పుడు చేస్తారు. ఒక టైం 6.30 సా. చెప్పండి.

శ్రీ ఎన్. జనార్ధన్‌రెడ్డి:– వాళ్ల అడిగేంత సేపు నేను ఉండను. ఎప్పుడు చేస్తారూ అని అడిగి అదేదయినా మీరు చెయించినట్లు అనుకోవడానికి ఆ విలువ మీకు మేము ఇవ్వం.

శ్రీ మహ్మద్ రజబ్ అలీ:– క్రియా రూపంలో రావాలి.

(అంతరాయం)

మిష్టర్ డిప్యూటీ స్పీకర్:- ఇంక వదిలేయండి. ఉదయం నుంచీ ఉన్నాం.

(అంతరాయం)

ప్రతి దానికీ కాలిక్యులేషన్, కొలత, తూకం అంటే ఎలా? దయచేసి వదిలేయండి.

శ్రీ పి. కనకసుందరరావు (తాడేపల్లి గూడెం):- అధ్యక్షా, ఇంతకు ముందు ముఖ్యమంత్రిగారు మాట్లాడేప్పుడు ప్రపంచ బ్యాంకు రుణ సహాయంతో డ్రైనేజీ బాగా చేస్తాము, రైతులను ఆదుకుంటామని అన్నారు. ఈ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నానను అనుకుంటున్నారేమో, విమర్శించడం లేదు. ప్రజా ప్రతి నిధులుగా వారి బాగోగులు చూడాలి కనుక, వారు కూడా చేస్తాము అంటున్నారు కనుక నేను చెబుతున్నాను. వెస్ట్ గోదావరిని మూడు జోన్సుక్రింద విభజించారు. ఫస్ట్ జోన్ కొల్లేరు బేసిన్, రెండవది అత్తిలి ఏరియాకు పోస్ట్ చేసారు. మూడవ బేసిన్ నర్సాపురం. ఫస్ట్ బేసిన్ ఈ ప్రభుత్వం చేద్దాము అనుకున్న తరువాత ఇప్పటి వరకూ ఒక లక్షా 50 వేల ఎకరాలలో సెకండ్ క్రాప్ అపివేసి తీరని నష్టం కలుగ జేసింది. ప్రభుత్వాన్ని విమర్శించడం లేదు. అక్కడ చాలా బాధ పడుతున్నారు, జూన్‌లో.

మిష్టర్ డిప్యూటీ స్పీకర్:- మీ ఉపన్యాసం మాకు అర్థం కావడం లేదు.

